Vol. VIII

No. 2.

7th September, 1978.
(Thursday)
16 Bhadra, 1900 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

	PAGES
Oral Answers to Questions.	75
Short Notice Questions and Answers	100
Written Answers to Questions (Starred)	108
Written Answers to Questions (Unstarred).	108
Matter under Rule 329 :	
re: Shifting of Vocational Training Institute, Anantapur	115
Calling Attention to Matters of Urgent Public Importance :	
re : Non-regularisation of services of the Assistant Lecturers appointed after 1—1—1971 in Govt. Colleges	117
re : Eviction of poor people cultivating lands in Venkatagiri Taluq, Nellore District by declaring these lands as "Reserved Forest"	121
Government Bill :	
The Land Acquisition Act, 1309, Fasli (Revival and Validation) Bill, 1978	123
Annual Financial Statement (Budget) for 1978-79: Voting of Demands for Grants. Transport Department, Public Works Road Development Minor Port Development	125
Announcement :	
re: Extention of time for the receipt of withdrawals of nominations for the Financial Committees	196
Discussion on the report of Muktadar Inquiry Commission	196

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1978

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
PRINCIPAL OFFICERS

Speaker:	Sri D. Kondiah Chowdary
Deputy Speaker:	Sri K. Prabhakar Reddy
Panel of Chairmen:	1. Sri A. Eswara Reddy
	2. Smt. M. N. Vijayalakshmi Devi
	3. Sri S. Alwardas
	4. Sri K. B. Siddayya
	5. Sri S. Sambiah
	6. Sri K. Govinda Rao
Secretary:	Sri K. Sriramachari
Joint Secretary:	Sri E. Sadasiva Reddy
Deputy Secretary:	Sri D. L. Narasimham
Assistant Secertaries:	1. Sri M. Ramanadha Sastry
	2. Sri S. Purnananda Sastry
	3. Sri R. N. Sharma
	4. Sri Md. Ghouse Khan
	5. Sri T. L. Balaram
	6. Sri M. Viswanatham
	7. Sri P. Bashaiah
	8. Sri A. V. G. Krishna Murthy
	9. Sri V. S. R. Sarma
Chief Reporter:	Sri Habeeb Abdur Rahman

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Twenty third day of the Second Session of the
Andhra Pradesh Legislative Assembly.

Andhra Pradesh Legislative Assembly.

Thursday the 7th September, 1978.

The House met at Half—Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Starting of a Polytechnic College in Nalgonda Dist.

404—

*1862 Q.–Sri N. Raghava Reddy (Nakrikal):–Will the Minister for Technical Education and Indian Medicine be pleased to state:

(a) whether the Government will take steps to start a polytechnic college in Nalgonda district; and

(b) whether the Government will sanction at least a polytechnic college for this district in view of the fact that Nagarjuna Engineering college had been shifted to Hyderabad from this district?

Minister for Technical education (Tri T, Hayagrivachari) : — (a) & (b) In view of limited Plan allocation to Technical Education Department, it is not possible to sanction establishment of any new Polytechnics in the state now.

(శ్రీ ఎ. వాసుదేవరావు (కోదాడు):—నల్గొండ జిల్లాలో పాలిటెక్నిక్ కళాశాలను పెడితే 5 లక్షల రూపాయలు విరాళంగా ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారు. ఇదివరకు నాగార్జునసాగర్ లోఉన్న ఇంజనీరింగు కాలేజీని హైదరాబాదులో పెట్టారు. కాబట్టి కనీసం ఒక పాలిటెక్నిక్ కాలేజీని నల్గొండ జిల్లాలో ఎక్కడో ఒక చోట పెట్టడానికి ప్రయత్నం చేస్తారా?

(శ్రీటి హయగ్రీవాచారి: ఇదివరకు ఒక ప్రశ్నకు జవాబు చెప్పడం జరిగింది. ప్రస్తుతం ప్లానులో కాని నాన్ ప్లానులో కాని మాదగ్గర డబ్బు లేదు. కనుక ఎవరైనా విరాళం ఇస్తే స్థలం ఇస్తే తప్పకుండా కాలేజీ పెడతామని చెప్పాను. 5 లక్షల రూపాయలు, 10 ఎకరాల భూమి ఇస్తే పెడతాము. దానిని తరువాత గవర్నమెంటు తీసుకొంటుంది అని మనవి చేసాను. ఇప్పుడు కూడా అదే సమాధానం మనవి చేస్తున్నాను. నాగార్జున ఇంజనీరి గు కాలేజీ పెట్టి 10,15 సంవత్సరాలు అయింది. అది అప్పటినుంచి హైదరాబాద్ లోనే ఉంది. దానిని తరలించే సమస్య లేదు. ఇప్పుడు గౌరవనీయులైన సభ్యులు చెప్పినట్లు అక్కడ ఎవరైనా ముందుకు వస్తే పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేస్తాము.

*An asterisk before the name indicates confirmation by the Member.

(శ్రీ) కె. గోవింద రావు (అనకాపల్లి) :—మన రాష్ట్రంలో అసలు పోలిటెక్నిక్ కళాశాలలు లేని జిల్లాలు ఎన్ని ఉన్నాయి?

(శ్రీ) టి. హయగ్రీవాచారి:—కొత్తగా ఏర్పడిన హైదరాబాద్ జిల్లాతో తెలంగాణాలో ఆరు జిల్లాలలో, ఆంధ్రప్రాంతంలో ప్రకాశం జిల్లాలోను కళాశాలలు లేవు. మొత్తం 8 జిల్లాలలో లేవు. ఆరవ ప్లానులో కొంత రావచ్చు. ఇప్పుడు ఎవరైనా దాతలు ముందుకు వస్తే అక్కడ వాటిని ఏర్పాటు చేస్తామని మనవిచేస్తున్నాను

(శ్రీ) సిహెచ్. లక్ష్మయ్య (లక్సెట్టిపేట) :—అదిలాబాద్ జిల్లాలో మధోల్ నుంచి 4 లక్షల రూపాయలు ఇస్తామని గడ్డన్నగారు అన్నారు. దానిని గురించి ఆలోచిస్తారా?

(శ్రీ) టి.హయగ్రీవాచారి —అంతవరకూ చెప్పడమే కాని వరూ ఏ ప్రాతిపాదికలకంగా అడగలేదు. ప్రాతిపాదికలకంగా ముందుకు వస్తే అక్కడ ఏర్పాటు చేస్తాము.

(శ్రీ) ఎస్. అల్వార్ దాస్ (విశాఖపట్టణం-1) —విశాఖపట్టణంలో ఉమెన్స్ పోలిటెక్నిక్ కాలేజి పెట్టాలనే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా ?

(శ్రీ) టి. హయగ్రీవాచారి :—ప్రస్తుతం ఆ అవకాశం లేదు.

Shifting of T.B. Hospital, Vizag to out skirts of the Town

405—

*610 Q –Sri Bhattam Sriramamurthy (Paraveda):—Will the Minister for Health and Medical be pleased to state:

whether the Government propose to shift the T B Hospital, Visakhapatnam to the outskirts of the town ;

ఆరోగ్య, వైద్య శాఖమంత్రి (శ్రీ ఎ. మదన్ మోహన్) లేవండి.

(శ్రీ) భాట్టం (శ్రీ)రామమూర్తి :—విశాఖపట్టణంలోని టి. బి. ఆసుపత్రి పట్టణం మధ్యలో ఉంది. ఇది అలాగుండడం మంచిది కాదు. అక్కడినుంచి ఒక ప్రక్కకు షిఫ్ట్ చేస్తే బాగుటుంది దాని ఆలోచన చేస్తారా ?

(శ్రీ) ఎ. మదనమోహన్ —ఈ విషయంలో రిప్రజంటేషన్స్ వస్తే నిపుణులు డిస్కస్ చేయడం జరిగింది. ఇంతవరకు పట్టణం మధ్యలో అది ఉంటే ఆ వ్యాధి ఇంకొకరికి సోకే అవకాశం ఉంటుంది కనుక దూరంగా ఉంచాలనే ఆలోచన ఉండేది. ఇప్పుడు లేటెస్ట్ థియరీ ప్రకారం అది ఏమీ లేదు. ఇతరులకు ఆ వ్యాధి సోకే ప్రసక్తే రాదు. ఔన్సు-మధ్యలో ఉన్నా వేరే వాళ్ళకు సోకే సమస్య రాదు. అందుచేత అది అక్కడ ఉంచడం జరిగింది.

(శ్రీ) భాట్టం (శ్రీ)రామమూర్తి :—అది పట్టణం మధ్య ఉంటే పరవా లేదంటారా ?

Sri A. Madan Mohan :—That is the latest concept Sir.

(శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట) :—ఈ టి. బి.లో కొన్ని అంటు వ్యాధులని, కొన్ని అంటు వ్యాధులు కానివని ఉన్నాయి. ఆ హాస్పిటల్స్ గ్రామం మధ్యలో ఉంటే ఇతరులకు సోకదని కొత్త నిశ్చయమా? ఇప్పుడు అది ఇతరులకు సోకే అవకాశం లేకుండా పోయిందా?

Sri A Madan Mohan :—That is the latest concept Sir. If the Member wants the latest information about the likelihood of spreading the disease...

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—అసలు ఈ టి బి. స్ప్రెడ్ అవుతుందా లేదా? అంటువ్యాధి అవునా కాదా? వారు కాటగారికల్‌గా ఎనెక్ట్ చేస్తున్నప్పుడు పబ్లిక్‌ను ఎన్‌లైట్‌న్ చేయండి మాకు అయినా తెలియ జేయండి. దేనిని బేస్ చేసుకొని అలాగ చెబుతున్నారో మాకు చెప్పండి. హౌసులో పేపరు పెట్టండి. Let us know about this.

(శ్రీ ఎ. మదన మోహన్ :— ఈ విషయంలో డిపార్టుమెంటుకు ఇనస్ట్రక్షన్సు ఇవ్వడం జరిగింది. పేపర్ల ద్వారానే కాకుండా వాటికి సంబంధించిన నిపుణుల చేత ఆల్ ఇండియా రేడియో ద్వారా ఉపన్యాసములు ఇప్పించి ప్రజలకు తెలిసే టట్లు చెప్పమని చెప్పడం జరిగింది

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :— ఈ హౌసును కూడా చెప్పండి.

(శ్రీ ఎ. మదన్ మోహన్ :— చెప్పాను కదా.

(శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—మీ ఒపినియన్ మాకు అవసరం లేదు. మంత్రిగారు యాజ్ లే మాన్ యాస్ వైసల్ను హెడికల్ ఎక్స్‌పర్ట్సు వారి ఒపినియన్ ఏరకంగా ఇచ్చారు డిస్క్లోజ్ చేస్తారు. మొదినుంచి ఉన్నటు వంటి మెడికల్ హిస్టరీని మారుస్తూ డిస్క్లోజ్ చేస్తారు. అదేటో అంతా మాకు ఇస్తే మాకు కూడా అర్థమౌతుంది. లేకపోతే చేసుకుంటాము.

Sri A. Madan Mohan :—Sir, at the same time, I would like to submit to the Hon'ble member, through you, that it will never be my opinion because I do consider that I am as much layman as the Hon'ble member—

Abolition of entrance examination for admission into M.B.B.S. Course

06—

*1734 Q.—Sri Nallapareddi Srinivasul Reddi (Venkatagiri):—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether there is any proposal to abolish the entrance examinations for admission into M.B.B.S. course in Andhra Pradesh; and

(b) if so, when the proposal will be materialised?

(శ్రీ ఎ. మదన్ మోహన్:—(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

8-40 a. m. (శ్రీ నల్ల పరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి —ఇంటర్ మీడియట్ బోర్డు ప్రభుత్వ అధ్వర్యంలో ఉంది, బోర్డువారు ఇంటర్ మీడియట్ పరీక్షలు కండక్టు చేస్తున్నారు. మరి ఇంటర్ మీడియట్ లో వచ్చిన మార్కులను బట్టి ఎం.బి.బి.ఎస్ లో అడ్మిషన్ ఇవ్వాలి గాని మళ్ళీ ప్రత్యేకంగా ఈ ఎంట్రెన్స్ పరీక్ష ఎందుకు? రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ మీడియట్ బోర్డును నమ్మలేకుండా ఉందా? మెరిట్స్ మీద వరుస క్రమంలో ఇంటర్ మీడియట్ లో వచ్చిన మార్కులను బట్టి ఎందుకు సీట్లు ఇవ్వకూడదు?

(శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఈ విషయంపై చాల తర్జనభర్జన జరిగింది. దాని తరువాత 1976 లో ఈ విషయం కాబినెట్ లో ప్రస్తావన జరిగింది. వారు కూడా అప్పుడు ప్రత్యేక పరీక్ష తీసివేసి మార్కుల ద్వారా తీసుకోవాలని ఆలోచన వచ్చినప్పుడు దీనిని ఎగ్జామిన్ చేయమని డిపార్టుమెంటుకి చెబితే డిపార్టుమెంటువారు ఇతర స్టేట్సులో ఏమీ జరుగుతోంది అని సమాచారం తెప్పించారు. కర్ణాటకలో ఒక పద్ధతి, టామిల్ నాడులో వేరొక పద్ధతి, మహారాష్ట్రలో మరొక పద్ధతి ఇట్లా ప్రతి రాష్ట్రంలో వేరువేరు పద్ధతులు వారు అవలంబించినారు అందు చేత అది నిర్ణయంకాదని 25-1-77 నాడు మొత్తం మన రాష్ట్రంలో ఉన్న వైస్-చాన్సలర్స్ అందరిని పిలిపించి మాట్లాడడం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీరిద్దరు ఒక అభిప్రాయానికి వచ్చినారు. ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అసలు ఎంట్రెన్స్ టెస్టు తీసివేయమన్నారు. కాకతీయ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ 50 శాతము ఇంటర్స్ ఇంకో 50 శాతం వెయిటేజి ఇంటర్ మీడియట్ కి ఇవ్వడం మంచిదని అభిప్రాయ పడ్డారు. (శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వారొక అభిప్రాయం వెలిబుచ్చారు. Since there was no unanimity of the opinion among the Viee-Chancellors ... .

మరల దీనిని ఆలోచించినప్పుడు 25-1-1977 వ తేదీన ఇది కాబినెట్ లోపెట్టిన వచ్చింది, దీనిని డిస్కస్ చేసినప్పుడు వారు ఏమి అన్నారు అంటే Basing on the recommendation of the Director, and the other Principal and Superintendents of the Hospitals, entrance examinations is the safe system. ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ టెస్టు సిస్టమ్ అన్నారు, ఇంటర్ మీడియట్ బోర్డు వారి మీద నమ్మకం లేకపోవడం అని కాదు. మన దగ్గర ఇంటర్ పాస్ అయిన వారు వస్తారు. బి.ఎస్.సి పాస్ అయిన వారు వస్తారు. వీరి ఇవల్యూషన్ వేరు. వేరే యునివర్సిటీలనుంచి పాస్ అయినవారు వస్తారు. ఇంకా ఇండియన్ స్కూలు సర్టిఫికెట్ వారు వస్తారు. వారి వారి ఇవల్యూషన్ వేరు వేరు గా ఉంటాయి. కనుక ప్రొఫెషనల్ కోర్సులో ఎంట్రెన్స్ ఇవ్వాలని ఒక యార్డు స్టిక్ ని పెట్టుకొని వారి డిజైగపబిలిటిని దృష్టిలో పెట్టుకొని ఒక అబ్జెక్టివ్ టెస్టు పేట్టే ఆలోచనతోవే ఈ కసుయం జరిగింది. ప్రొఫెషనల్ కోర్సులో

మనం నిజంగా మంచి నిపుణులుగా డాక్టర్లను తయారు చేయవచ్చును అనే ఆలోచన తో ఈ నిర్ణయం జరిగింది. ఇప్పటివరకు ఎక్కడనుండి కంప్లయింట్స్ కూడ రాలేదు అవుట్ సైడ్ ఇన్ ఫ్లూయన్స్ జరిగిందా అంటే that being the situation it was thought that it is the best system of examining and bringing the candidates with equal merits, so that they can really become good officers.

(శ్రీ నల్లపరెడ్డి (శ్రీనివాసుల్ రెడ్డి :-ఇంటర్ మీడియట్ బోర్డుని తిరస్కరించడానికి వైస్ ఛాన్సలర్స్‌కి సంబంధించినది కాదు. ఇంటర్ మీడియట్ బోర్డు రాష్ట్ర పరిధుత్వపు కంట్రోలులో ఉంటుంది రక రకాల అభ్యర్థులు వస్తారని అంటున్నారు అటువంటప్పుడు రేపియో పెట్టండి. అంతేగాని మన బోర్డునే మనం నమ్మలేకుండా ప్రతిచోటా మళ్లి పరీక్షలు పెడుతూ ఉంటే బిఎస్‌సి. పాస్ అయిన వారికి ఎడ్వాంటేజి ఉంటుంది. ఇంటర్ మీడియట్ వాడికి ఉండదు. అందుచేత శ్రమియో ఫిక్సు చేసి ఇంటర్ మిడియట్‌లో వచ్చిన మార్కులు బట్టి చేస్తే న్యాయంకదా?

(శ్రీ ఎ. మదన్ మోహన్.- క్వేరియస్ ఎస్పెక్టుని దృష్టిలో పెట్టుకొని ఆలోచించిన తరువాతనే ఇప్పటివరకు మన దగ్గర జరిగిన ఎంట్రెన్సు లో కంప్లయింట్స్ రాలేదు కదా ఒకటే స్టాండర్డులో ఉన్న పిల్లలను సెలెక్టుచేసి మెడికల్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని ఆలోచిస్తున్నాము గాని వేరే ఆలోచన ప్రభుత్వం దగ్గర లేదు. ఇంటర్ మీడియట్ ఎగ్జామినేషన్ మీద నమ్మకం లేక గాని, అనుమానించి గాని కాదు. అందుచేత ప్రస్తుతం అటువంటి ఆలోచన మా దగ్గర లేదు.

(శ్రీ ఎం ఓంకార్ :- 976-77 లో ఇది ఒక జనరల్ సమస్య డిస్కషన్ వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు ఇంటర్ పీ అయి పోస్టు గ్రాడుయేట్స్‌కి ఎంట్రెన్సు పెట్టినప్పుడు అది చాలతప్పు అని మేము అందరము ఖండించినప్పుడు ఫిన్ మినిస్టరుగారు ఇది ఎం.కాం. కి కాని ఎం ఎస్. కి గాని ఇది అన్నిటికి రద్దు చేస్తాము. అదే సమయంలో ప్రొఫెషనల్ కోర్సెస్‌కి కూడా రద్దు చేస్తాము అని క్లేరిఫికల్ స్టేటుమెంటు ఇచ్చారు. ఈ ఎంట్రెన్సు పరీక్షలు కండక్టు చేస్తున్న సందర్భంలో కూడా అనేక అవకతవకలు జరిగినాయని ఆ స్టేటుమెంటులో చేయడం కూడా జరిగింది. కంప్లయింట్స్ లేవని అనవద్దు. చాలా కంప్లయింట్స్ వచ్చినవి, చాలా గందరగోళాలు జరిగినాయి, లేవనకండి. మంత్రిమండలిలో చర్చలు జరిగినాయని అన్నారు. నేను మనవి చేసేది ఏమిటంటే దీనివల్ల అనేక అనర్థాలు కలుగుతున్నాయి. విద్యార్థికులు దినిని తీసివేస్తే మంచిదని చెబుతూ వచ్చారు. ఆచరణలో ఇది అనేక అనర్థాలకు దారితీస్తూ ఉంది. ఇప్పటికైనా పునరాలోచన చేసి దీనిని తీసివేస్తారా?

(శ్రీ ఎ. మదన్ మోహన్ :-గౌరవ సభ్యులు వేసిన ప్రశ్న మెడికల్ ఎగ్జామినేషన్ విషయంలో గౌరవ సభ్యులు చెప్పేదేమో పోస్టు గ్రాడ్యుయేషన్ విషయం. అనాటి ప్రభుత్వం ఏమిచెప్పిందో మాకు తెలవదు. అది చూసి కావాలి అంటే I will task them to re examine the whole thing but as it is I do not know that such categorical assurance has been given by the then Chief Ministe on the floor of the house.

శ్రీ పి వెంకటరావు(నూజివీడు):—పోనీ 75 పర్సంటు దాటి వచ్చి వారు అంటారా అంటే అది కాదు. ఎవరు పడితే వారే కూర్చోవచ్చు. దీంట్లో బాగా మార్కులు వచ్చిన వారు కూడా డిప్రైవ్డ్ అయ్యే పొజిషన్ ఉంది. నేషన్ వైడుగా ఉన్నటువంటి సిస్టమ్ ఏమిటో మీరు ఆలోచించారా? దీంట్లో ఫస్టు క్లాసు వచ్చినవాళ్లు కూడా ఎంతమంది డ్రాప్ అవుట్ అవుతున్నారో ఆలోచించారా? అవి అన్నీ ఏమీ ఆలోచించకుండా మంచిది అంటే ఎట్లా? అందుచేత తిరిగి మీరు ఆలోచించి మార్కుల బేసిస్ మీదనో తీసుకొని కావాలంటే తరువాత మీరు ఏదైనా ట్రయినింగు పెట్టుకునేటట్లుగా దీనిని పునరాలోచిస్తారా?

శ్రీ ఎ. మదన్ మోహన్:—ఈ నాడు అటువంటి పరిస్థితి ఏమి లేదు. గౌరవ సభ్యులు ఇచ్చిన సలహాలను దృష్టిలో పెట్టుకొని నేను మా ఆఫీసర్స్‌తో తప్పకుండా డిస్కస్ చేస్తాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు (వుయ్యూరు) :—ప్రొఫెషనల్ కోర్సులో అగ్రికల్చర్ బి.ఎస్‌సి. విషయంలో గాని వెటరనరీ విషయంలో గాని ఇటువంటి వాటిలోనూ లేనటువంటిది ఒక మెడికల్ లోనే ఎందుకు పెట్టాలో అర్థం కావడం లేదు. మంత్రిగారు కంప్లయింట్సు లేవు అంటున్నారు గాని దాదాపు 80, 40 వేలవరకు రూపాయలు ఈ మెడికల్ ఎంట్రన్స్ లేస్టు విషయంలో జరుగుతోందని చెప్పే జన వాక్యం. అందుచేత దీనిని తీసివేసి, ఎండకని మన యూనివర్సిటీ మీద ఇతర స్టేట్సులోగాని, ప్రభుత్వాలలో గాని విలువ లేకుండా పోతోంది. మార్కుల ప్రకారంగా సీట్లు ఎలాట్ చేయాలనే దానిమీద ఒక హామీ ఇస్తారా?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—మన యూనివర్సిటీ డిగ్రీలు మన మెడికల్ డిగ్రీలు బయట విలువ లేకుండా పోతున్నాయి అనే విషయం దేని మీద అధారపడి గౌరవ సభ్యులు అంటున్నారో నాకు తెలియదు. In fact ours is the most recognised University not only here, even abroad. అదిగాక 10 వేలు 50 వేలు ఎదో సీటుకి తీసుకోవడం జరుగుతోందని బజారులో ప్రచారంలో ఉంది అన్నారు. ఏమీ ఆధారము లేకుండా చెప్పడం చాల కష్టము. అందుచేత డిటేల్సు ఉంటే ఏదైనా రిప్రజెంటేషన్ వస్తే దయచేసి నాకు ఇవ్వమని కోరుతున్నాను.

I will see even before conducting the examinations. Sir, with your permission, I would like to take the House into confidence that I was new to the whole thing By the time the examinations were fast approaching and there were rumours and there is possibility of leakage. When I discussed and re-discussed with all officers about the examination system I asked them about the method and as to how tht method has been made footproof. They all gave me an assurance thae it was going to be a foolproof method, where nobody irrespective of those who would like to supervise the examination, will have any say, what so ever. So, I am giving to the Hon'ble member and the entire House, the assurance that if there is any specific allegation is brought to my notice, I will see that no officer however high, will be spared.

8-50 a. m.

శ్రీ కె. వెంకట్రామయ్య (గూటి):—ఈ ఎంట్రెన్సు పరీక్షల విషయంలో ఆ పరీక్షలు జరగడానికి ముందే నేను మంత్రిగారికి ఒక రిప్రజంటేషన్ ఇచ్చి ఈ

ఎంట్రెన్సు పరీక్షలు రద్దు చేయమని, వాటిలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని చెప్పాను. ఈ ఎంట్రెన్సు పరీక్షలలో ఉన్న ఒక సెక్యూలియర్ పిక్టం ఏమంటే ఒక ప్రశ్నకు 4 ఆన్సర్లు ఎ.బి.సి.డి. అని ఇచ్చి ఛాన్స్‌లెంద ఎ.సి టిక్ పెడితే ఎ రైటు అవుతే మార్కు వస్తుంది. వారికి తెలివితేటలు ఉన్నాయా లేదా అనేది లేదు. ఇంటర్ మీడియట్ రెండేళ్ళు చదివి ఫస్టు క్లాసులో ప్యాసయి, యూనివర్సిటీలో డిస్టింక్షన్ వచ్చిన తరువాత కూడా వాళ్ళు ఈ ఎంట్రెన్సు పరీక్షలో ప్యాసు కాకపోవడం అంటే ఒక పెద్దరాకెట్ ఉందని ప్రజలలో అభిప్రాయం ఉంది. ఇప్పుడు నేను ఆ రాకెట్ విషయం ఏమీ చెప్పదలచుకోలేదు. కానీ కంప్యూటర్ సిస్టం మాత్రం పరీక్ష పేపర్లలో పెట్టిన దానివల్ల ఒకరి మార్కులు ఇంకొకరికి పడి చాలా అవకతవకలు జరిగి చాలామంది బాధపడుతున్నారు ఎంతో మంది విద్యార్థులు కష్టపడి చదివిన తరువాత కూడా ఈ ఎంట్రెన్సు పరీక్షలో బాధపడుతున్నారు. ఇంతకుముందు ఎంట్రెన్సు పరీక్షలు లేనప్పుడు హేమా హేమీలు డాక్టర్లుగా తయారయ్యారు. ఇప్పుడు థర్డ్ క్లాసు విద్యార్థులు కూడా ఈ ఎంట్రెన్సులో మార్కులు తెచ్చుకునే అవకాశం వచ్చింది కాబట్టి ఈ గెస్ మార్కు లేకుండా ఎంట్రెన్సు పరీక్ష తీసివేస్తే బాగుంటుంది. ఇది యూనివర్సిటీ ఛాన్సిలర్లకు సంబంధంలేదు కాబట్టి ఇంటర్ మీడియట్ బోర్డుకు సంబంధం కాబట్టి, ఇంటర్ మీడియట్ బోర్డువారు తమ విద్యార్థులనే నమ్మకపోతే ఎలా?

It is better that the entire exmination should be removed as it is not the fool-proof system.

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఇంత కేటగారికల్‌గా నేను మనవిచేశాను, ఎదో బజారులో ఉంది ఒక అభిప్రాయం అంటే ఎలా? ప్రతివాడికి ఈనాడు, ఇష్టమొచ్చినట్టు వ్రాస్తే వాళ్ళను బజారులో బట్టకాల్చి నెత్తిన వెయ్యడం చాలా తేలిక, విషయం మనకు ఒక బాధ్యత ఉంది. ఇంతకు ముందు క్లియర్‌గా చెప్పాను. మీరు అవకముందు నాకూ ఇటువంటి అనుమానాలు వచ్చి ఆఫీసర్లను కూర్చోపెట్టి గట్టిగా ఫూల్ ప్రూఫ్ విషయంలో నేను అడిగాను. They took the full responsibility. మా ప్రభుత్వాన్ని ఎవరు కూడా ఇన్‌ఫ్లుయన్సు చేయలేదు.ఎవరూ దాంట్లో ఇంటర్‌ఫియరెన్సు చేయలేదు.అలాంటి ఎస్యూరెన్సు వారు ఇచ్చినప్పుడు అబాధ్యత వారిమీదనే పెట్టాలి, ఆ రెస్పాన్సిబిలిటీ వాళ్ళకే అప్పచెప్పాలి అమలుచేస్తున్నాము. దయచేసి ఏవన్నా అవకతవకలు జరిగివుంటే నా నోటీసుకు తీసుకురండి. ఇంతకుముందే హామీ ఇచ్చాను. ఎంత పెద్ద ఉద్యోగస్తుడు అయినాసరే తప్పుచేసినట్లు రిపోర్టు చగలిగితే నేను వాణి స్పేర్ చేసేది లేదు. కావాలని ఎవరిని టార్గెట్ చేస్తామో వలసిన అవసరం మాకు ఏమీ లేదు.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి (నరసాపూర్)—ఇంటర్ మీడియట్‌లో 75, 80, 85 శాతం మార్కులు వచ్చిన వారికి కూడా ఈ ప్రవేశ పరీక్షలో సీట్లు వొచ్చే అవకాశం లేదు. ఈ విషయం ప్రభుత్వం తిరిగి ఆలోచిస్తుందా?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—దాని విషయంలో ఆలోచన ఏమి ఉన్నట్టుంది? ఎంట్రెన్సులో ఎవరు ప్యాసయితే వాళ్ళని తీసుకుంటారు. ఇంటర్ మీడియట్‌లో 50 శాతం వచ్చిన వారిగురించి పునరాలోచన అంటే, మేము కొన్ని సీట్లు రిజర్వుడ్ నుండి తీసుకుపోతామా?

(శ్రీ ఎన్. ఆళ్వార్ దాస్ :—మంత్రిగారు ఇది ప్రొఫెషనల్ కోర్సు కాబట్టి డిఫరెంట్ అన్నారు. ఇంజనీరింగ్ లో గానీ, వెటర్నరీలో గానీ ఇటువంటి సెలెక్షన్ కనిపించలేదు. ఇది పూల్ ప్రూఫ్ కాదని అనడం లేదు.

But it is entirely different from the system of examination they have passed in their Intermadiate examination So, the bright students who got very good marks are not getting selection and the people who got less marks are getting selection. There is something and it should be corrected immediatly, View it in this light and taken necessary action.

Sri A Madan Mohan :—Similar questions are being put by the Hon'ble Members నేను ఒకసారి చెప్పాను. ఆళ్వార్ దాస్ గారు చెప్పినది 60 శాతం వచ్చినవారు సెలక్టు కాలేదు, 45 శాతం వచ్చినవారు సెలక్టు అయారంటే కాలేజీకి వచ్చిన తరువాత ఒక అయిక్యూలో చదివి బాగా మగవ్ చేసి ఉంటారని చెప్పడం ఒకటి, నేచురల్ ఇంటలిజన్స్‌తో వచ్చి ఉంటారని చెప్పడం ఒకటి. I would like to submit that those who got good mark, have not proved successfull the later part of their life I did my B A. I was only a second class student They are not successfull, I think, when compared to me. it is all a matter of osenion. We cannot just say.

(శ్రీ కె. చెన్నమల్లప్ప (రాయదుర్గ) :—మంత్రిగారు ఎంత పెద్ద ఉద్యోగి అయినా గట్టి చర్య తీసుకుంటాము అన్నారు. అయితే ప్రజలకు న్యాయం జరగడం లేదు. అవకతవకలు ఉన్నమాట వాస్తవం. ఇప్పుడు డాక్టర్ల కొడుకులకు మాత్రమే ఎక్కువ సీట్లు వస్తున్నాయి. అలాంటి అభిప్రాయం ప్రజలలో ఉంది. డాక్టర్ల కొడుకులకు ఎంతమందికి సీట్లు వచ్చాయో మీరు స్టాటిస్టిక్స్ ఇవ్వగలరా?

(శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఎక్కడన్నా ప్రత్యేకంగా అనుమానం ఉండి, ఏ డాక్టరు కొడుకు అయినా మొద్దు అబ్బాయి అయినా కూడా సీటు వస్తే అలాంటి సందర్భాలు ఏవన్నా దృష్టికి తెస్తే తప్పకుండా ఆలోచిస్తాము. Some times by environment we pick up so many things. I think, I have got the medical knowledge because of the day to-day touch with the medical people.

(శ్రీ కె. గోవిందరావు :—సభలో అన్ని వైపులనుండి ఇంత గట్టిగా దీని పైన అభిప్రాయం వడుతున్నప్పుడు దయచేసి మంత్రిగారు ఈ అనర్థాలకు తావిచ్చే టటువంటి ఈ ఎంట్రెన్సు పరీక్షలు తీసివేయడానికి పునరాలోచన చేస్తారా?

(శ్రీ ఎ. మదన్ మోహన్ :—గౌరవసభ్యులు ఎందుకు ఇలా ఆలోచిస్తున్నారో తెలియదు. Neither I am holding brief for this examination, nor I am contradicting it. ఉన్న వాస్తవం ఏమిటో చెబుతున్నాను. నాకు ఈ పరీక్షలు పెట్టాలని మోజు ఉండి వారికొరకు వకాలా చేసింది లేదు. పరీక్షలు తీసివేయాలని గట్టిగా వాదించింది లేదు. ఉన్న పరిస్థితులలో మేము తీసుకున్న చర్య ఇది. ఆవాడు తీసుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఆచరణలో ఉంచడం మంచిది అనుకున్నప్పుడు, ఎంత గట్టి చర్యలు తీసుకోడానికి అవసరం ఉంటే అంత గటి చర్యలు తీసుకొని, వాటిని కూడా మందలింప చేయడం జరిగి ది. ఇది అనర్థాలకు

దారితీస్తుందనే ఒక స్వీపింగ్ రిమార్క్ తప్ప ఒక పర్టిక్యులర్ ఇన్సిడెంట్ కూడా గౌరవసభ్యులు చెప్పింది లేదు. అది లేకుండా ఇనంలో అనుమానం ఉందని ఒక మంచి సిస్టమును తీసివేయడం కూడా బాగుండదు. కాకపోతే మీరు ఉన్న ఆలోచనలు ఇవన్నీ కూడా దృష్టిలో పెట్టుకొని డిపార్టుమెంట్ వారితో మళ్లీ ఒకసారి చర్చించడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ ఎన్. ఎస్. ఎన్ రెడ్డి (విశాఖపట్నం—II):—మంత్రిగారు ఒక ఉదాహరణ చెప్పినట్లయితే బాగుంటుంది అన్నారు వారికి తెలిసునో తెలియదో గానీ లేక సభను తప్పదోవ పట్టించడానికి ప్రయత్నం చేశారో ఏమో తెలియదు గాని విశాఖపట్టణంలో మెడికల్ కాలేజి ప్రొఫెసర్ కొడుకు ఇద్దరికి, గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ కొడుకు ఒకరికి, గుంటూరు మెడికల్ కాలేజి గైనకాలేజి ప్రొఫెసర్ కూతురు ఒకరికి ఈ నలుగురికి కూడా చాలా అక్రమంగా కొన్ని సంవత్సరాల క్రితం సీట్లు దొరికాయని, వారిని నలుగుర్ని సస్పెండ్ చేసి ఆఫీసర్లను ట్రాన్స్ఫరు చేసిన పరిస్థితి ఈ ఎంట్రన్సు పరీక్షలలో జరిగింది. వారి పేర్లు నాకు తెలుసు ఆ పేర్లు చెబితే సక్రమంగా ఉండదు కాబట్టి బాగుండదని మనవిచేస్తున్నాను పాలిటెక్నిక్కులో గానీ ఐ. టి ఐ లలో గానీ ఈ ఎంట్రెన్సు పరీక్షలు లేవు. కొందరు సభ్యులు చెప్పినట్లు ఫస్టు క్లాసులో వచ్చిన వారికి సీట్లు కాకుండా సెకండు థర్డు క్లాసులలో వచ్చినవారికి సీట్లు వచ్చే పరిస్థితి ఇందులో తప్పకుండా ఉంది. మంత్రిగారు అంత పట్టుదలగా ఉండడం ఎందుకు? సభను తప్పదోవ పట్టించడానికి, సభలో అందరూ కోరినప్పటికి, ప్రజలందరు కోరినప్పటికీ ఎందుకు అలా చేస్తున్నారో అర్థం కావడం లేదు ఈరోజు ప్రశ్నపత్రాలకు ఏవైతే ఒరిజనల్ ఆన్సర్ పేపర్లు ఇస్తున్నారో వాటికి లెక్క లేదు. జరుగుతున్నాయి కాబట్టి దీనిని తప్పకుండా మరొకసారి ఆలోచించి, పట్టుదలకు పోకుండా ఈ ఎంట్రెన్సు పరీక్షలను రద్దుచేస్తే పార్లమెంటరీ కమిటీని మన్నించినట్లవుతుందని, దానికి అంగీకరించమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎ మదన్ మోహన్ :—సభను తప్పుదారి పట్టించాలనే అభిప్రాయం నాకు ఏమీ లేదు. ఎటువంటి భాధ్యతారహితమైన విషయాలు గౌరవసభ్యుల ముందు చెప్పడానికి నేను పూనుకోను I will never dare to do that. ఒకటి వారు అర్థం చేసుకోవాలి ఎప్పుడో 3 సంవత్సరాల క్రితం జరిగిన విషయాలు వారు చెప్పారు. వారు అప్పుడు సభలో ఉన్నారో లేరో గాని నేను అప్పుడు సభలో ఉన్నాను నాకు తెలుసు ఆ విషయాలు. ఆనాడు ఉన్న పరిస్థితి, విధానం ఈనాడు ఉన్న పరిస్థితి, విధానం వేరని చెబుతున్నాను ఆనాడు ఉన్న పరీక్షా, విధానంలో ఎక్స్పోజర్కు, లీకేజికి స్కోప్ ఉంది. కాబట్టి ఆ అనర్థాలు జరిగిన మాట వాస్తవమే. వారు చెప్పింది నేను తప్పకుండా అంగీకరిస్తున్నాను ఈనాడు ఒక కంప్యూటరైజుడు సిస్టం చేసి ఫూల్ప్రూఫ్ మెథడ్ చేశారని వారు అంటున్నారు. దాని తరువాత ఒక్క అనర్థం జరిగినట్లుగా కూడా మా నోటీసులోకి రాలేదు. ఏవైనా జరిగి వుంటే నా నోటీసుకు తీసుకురమ్మని కోరుతున్నాను. I am not standing on the prestige. I am with an open mind. Whatever system is going to really help the students and at the same time really brings out the officient people as doctors I am for it.

9.00 a.m

(శ్రీ. కె బి. చెన్నమల్లప్ప :-డాక్టర్సు కొడుకులకు ఎంత మందికి సీట్లు వచ్చాయి.

Sri A Madan Mohan —I will find out from my own information source as to how many doctors children got it and what is the percentage.

(శ్రీ కె. బి. చెన్నమల్లప్ప :-నా నియోజక వర్గములో యం బి.బి.యస్. లో ఒక్కరికి కూడా సీటు రాలేదు.

మిస్టరు స్పీకరు .-ఏమి చేస్తాము.

కె. బి. చెన్నమల్లప్ప .-డాక్టర్సు కొడుకుల గురించి స్టాటస్టిక్స్ మీ దగ్గర లేవా? లేకపోతే మేము ఇస్తాము.

మిస్టర్ స్పీకరు .-ఒక్కొక్క కానిస్టిట్యూయన్సీకి ఇన్ని సీట్లని చెప్పేస్తె సరి.

(శ్రీ ఎ. మదన్ మోహన్ :-అది ఏదయినా సభ వారు కూర్చొని ఒక రిజల్యూషన్ పాస్ట్ చేసి ఇస్తే నేను కాబినేట్ ముందు పెట్టి I will get it approved. None of us will have anything against it.

Setting up of Medical Shops in Hospitals

407—

*1045 Q.—Sri K. Venkataramaiah :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether the Government propose to set up Medical Shops in Hospitals to enable the patients to have timely medicines :

(b) if so, when and

(c) if not, the reasons therefor?

(శ్రీ ఎ. మదన్ మోహన్ :—(ఎ) అవునండి.

(బి) త్వరలో నెలకొల్పబడతాయి.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(శ్రీ కె. వెంకటరామయ్య :—ఈ హాస్పిటల్సులో రోగులకు మంచి మందులు దొరకడం లేదు. అందువల్ల పేపెంట్సు.....

మిస్టర్ స్పీకర్ :—పాపు చెడతామంటున్నారు.

(శ్రీ కె. వెంకటరామయ్య :—ప్రొవైడు చేస్తామంటే గవర్నమెంటువారా' ప్రయివేటు వారా ?

(శ్రీ ఎ. మదన్ మోహన్ :—గవర్నమెంటు వారే వారితో సంప్రదించి they will allow such shops to come up which can sell the medicines.

(శ్రీ కె. వెంకటరామయ్య :—మంచి మందులు దొరక్కపోవడం వల్ల పేషెంట్లు చచ్చిపోతున్నారు. నకిలీ మందులు దొరుకుతున్నాయి.

(శ్రీ ఎ. మదన్ మోహన్ :—చూస్తాము.

PROPOSALS TO WRITE OFF ALL LOANS GIVEN TO WOMEN'S CO-OPERATIVES IN CYCLONE-AFFECTED DISTS.

408—

*1418 Q.—Sri K. Govinda Rao :—Will the Minister for Tourism be pleased to state :

(a) whether the Government oppose to write off all loans given to women's Co-operative by the Andhra Pradesh Women's Welfare Corporation in the Cyclone-affected districts Andhra region: and

(b) if so, the total number of such cooperatives and the amount involved in this regard ?

పార్లమెంటరీ సెక్రటరీ (శ్రీమతి టి. సత్యవతి) :—(ఎ) తుఫానుకు గురియైన ప్రాంతాలలో మహిళలకు ఇచ్చిన ఋణాలను, వారికి ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు, వసూలు చేయడాన్ని కొంతకాలం నిలిపివేశారు ఈ ప్రాంతాలలోని ఇతర ఋణగ్రహీతలకు వర్తించే సాధారణ విధానమే, తుఫానుకు గురియైన ప్రాంతాలలోని అన్ని సంధర్భాలలోను వైనాన్సు కార్పొరేషను వర్తింపజేస్తుంది.

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(శ్రీమతి మల్లు స్వరాజం (తుంగతుర్తి) :—ఈ ఋణాలను రద్దు చేయడానికి ఏమయినా యోచన చేస్తున్నారా ? వారు తుఫాను బాధితులు. గవర్నమెంటు ఇంకా వారికి సహాయము చేయవలసి యున్నది. ఆ సంస్థలకు ఇచ్చిన ఋణాలు రద్దు చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—వారు అడుగుతున్నది రద్దు చేస్తారా అని ?

Minister for Tourism, Women and Child Welfare (Smt Roda Mistry):-The Hon'ble Member has been informed already that we have suspended the collection and we are awaiting the outcome of the other institutions in the same area. Whatever steps are taken by other Institutions, we will also follow the same;

(శ్రీమతి రోడామిస్త్రీ :—మిగతా కోపరేటివ్ సంస్థలు, వైనాన్సియర్ కార్పొరేషన్సు కూడా లోన్స్ ఇచ్చాయి. వారు ఏ విధమైన పోలసి అవలంబిస్తే మేము కూడా అదే అవలంబిస్తాము.

Sri E. Subba Rao (Kuchanapudi) :-For how long you have suspended the loans ?

Smt. Roda Mistry :-Until a decision is taken.

Implementation of certain G.Os. in the case of Health Staff of Grampanchayats

402—

*1746 Q.—Sri Poola Subbaiah (Markapuram) :—Will the Minister for Panchayati Raj be pleased to state :

(a) whether G.O.Ms. No. 598, Health Dated 22-5-57 G.O. Ms No. 1064, LA dated 24.4.59 and G O.Ms. No. 3336 Health dated 13 10 64 are implemented in case of the Health Staff of gram panchyat by various panchayats in the State; and

(b) if not, the reasons therefor?

పంచాయత్ రాజ్ శాఖ మంత్రి (శ్రీ) యం బాగారెడ్డి —(ఎ) 6-10-60 తేదీగల మునిసిపలు పరిపాలన జి.ఒ.ఎం.ఎస్ నెం 28 లో జారీ అయిన ఉత్తరువుల దృష్ట్యా, 22—5—57 తేదీగల ఆరోగ్య శాఖ జి. ఓ. ఎం. ఎస్ . నెం. 598 మరియు 24—4—59 తేదీగల స్థానిక పరిపాలన జి. ఓ. ఎం ఎస్ నెం. 1064 అమలు రద్దు అయినది.

13—10—64 తేదీగల హెచ్.హెచ్. అండ్ ఎం.ఏ. శాఖ జి.ఓ.ఎం ఎస్. నెం. 33336లో జారీచేయబడిన ఉత్తరువులు గ్రామ పంచాయతీల ఆరోగ్య సిబ్బంది విషయంలో వర్తింపు చేయబడలేదు.

(బి) 13—10—64 తేదీగల ఆరోగ్య. గృహనిర్మాణ. మునిసిపలు పరిపాలన శాఖ జి. ఓ. ఎం. ఎస్. నెం. 33336 లోని నిబంధనలు విస్తరింపు చేసేవిషయం పరిశీలించబడి, గ్రామ పంచాయతీల ఆర్థిక స్థితి సంతృప్తికరంగా లేనందున 1978లో వాయిదా వెయటం జరిగింది. అయినప్పటికి, ఈ విషయాన్ని ప్రభుత్వం తిరిగి పరిశీలిస్తున్నది.

(శ్రీ) పూల సుబ్బయ్య :—ఈ జి. వోను అన్ని శాఖలకు అనువర్తింపజేసిరి. కాని హెల్తు స్టాఫ్‌కు మాత్రము అనువర్తింపచేయలేదు. దానిని మరల అమలు చేయకుండా చేశామని చెప్పడం చాలా అన్యాయం. హెల్తు స్టాపు వారు నికృష్ట మైన జీవనం గడుపుతున్నారు. కాబట్టి వారికి కూడా అనువర్తింపచేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నదా ?

(శ్రీ) యం. బాగారెడ్డి :—పూల సుబ్బయ్య గారు అన్నట్లుగా ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి ఈ మధ్యనే వీరికి కూడా అటువంటి అవకాశం ఏర్పాటు చేయాలనే పంచాయతీరాజ్ డిపార్టుమెంటు నుంచి రికమెండు చేయడం జరిగింది. ఇది ఫైనాన్సు డిపార్టుమెంటు వారి పరిశీలనలో ఉన్నది.

(శ్రీ) పూల సుబ్బయ్య :—ఈ 33336 జి.వోను వారికి విస్తరింప చేయలేదు. అందరికీ ఇచ్చారు. వారికి కూడా విస్తరింప చేసేటట్లు చేస్తారా ?

(శ్రీ) యం బాగారెడ్డి :—అది కూడా పరిశీలిస్తాము.

(శ్రీ) పూల సుబ్బయ్య:—పరిశీలన చేయడం కాదు. ఆ పోస్టు స్టాఫు చేసే పని ఎవరూ చేసేది కాదు. అందువల్ల ఆలోచిస్తాము, చూస్తాము చేస్తాము అంటే కాదు. తప్పకుండా ఈ జి. వోను అమలు పర్చాలి. వారు నికృష్టమైన జీవనం గడుపు తున్నారు. మీరు కేటగారికల్‌గా చేస్తామని చెప్పాలి. వారి యొక్క పని అందరికీ తెలిసినదే. మంత్రివర్యులు ఆలోచిస్తాము, చూస్తాము, చేస్తాము అని చెప్పడం కాకుండా దీనిని వర్తింపచేయాలని కోరుతున్నాను.

(శ్రీ) ఎమ్. భాగారెడ్డి :—ఈ మధ్యనే శానిటరి వర్కర్స్ రిప్రజంటేషన్ పంచాయితీ రాజ్ డిపార్టుమెంటులో యిచ్చారు. అవన్నీ పరిశీలించి, మనిసి పాలిటీస్‌లో ఉన్న శానిటరి వర్కర్స్‌కు ఏరకమైన ఫెసిలిటీస్ దొరకుతున్నాయో అవి వీరికి కూడా కలుగజేయాలని పంచాయితీ రాజ్ డిపార్టుమెంటు రికమెండ్ చేసినది. ఫైనాన్స్ డిపార్టుమెంట్ పరిశీలిస్తున్నది. మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ నుంచి ఒరిజినల్ జి. ఓ కాపి దొరకడం లేదు. దొరికిన తోడనే అది జరుగుతుంది. 9-10 a. m.

Misappropriation of Funds Percherla Panchayat

403—

*1842Q.—Sarvasri V.Sobhanadreeswara Rao, E. Subbarao, M. Venkaiah Naidu (Udayagiri)V. Ranga, Rao (Bandar) K.B. Siddaiah (Puttur) and Ch Janga Reddy (Shyampet) :—Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that the funds of Percherla Panchayat in Guntur District were misappropriated by some officials;

(b) if so by whom and to which extent; and

(c) the action has been taken against the persons responsible for misappropriation of above funds?

(శ్రీ) యం. భాగారెడ్డి :—(ఎ), (బి) మరియు (సి) గ్రామ పంచాయితీ నిధులు దుర్వినియోగ పరచినట్లు ఆరోపణలు వచ్చిన మీదట, గుంటూరు డివిజినలు పంచాయతీ అధికారి పాథమిక విచారణ జరిపారు. రూ. 21,86,000లు ఖర్చుకు సంబంధించి, 1984, ఆంధ్రప్రదేశ గ్రామ పంచాయతీల చట్టంలోని 56(1) వ విభాగం క్రింద గుంటూరు జిల్లా కలెక్టరు, నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ఆయనను పదవి నుండి ఎందుకు తొలగించరాదో కారణము తెలుపవలసిందని ఆ పంచాయతీ సర్పంచ్‌కు నోటీసు జారీచేశారు. పంచాయతీల విస్తరణ అధికారిని సస్పెండు చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు నల్లపాడు పంచాయతీ విస్తరణాధికారి గ్రామ పంచాయతి దుర్వినియోగంలో భాగస్తుడయినందున ఆ విషయంపై డెప్యూటీ కలెక్టర్ విచారణ జరిపి ఆరోపణలు తయారుచేసి, నివేదికను ప్రభుత్వమునకు సమర్పించుటకై విచారణ అధికారిగా గుంటూరు జిల్లా పంచాయతీ అధికారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.

(శ్రీ) పి. శోభనాద్రీశ్వరరావు :—చర్య తీసుకోడానికి ఈ నోటీసు ఎంత కాలం క్రిందట యిచ్చారు ?

(శ్రీ) ఎమ్. బాగారెడ్డి .—ఈ నెల రెండవ తేదీన జారీ చేయబడింది. ఆయనతోపాటు ఆ రోజు ఉన్న డివిజనల్ పంచాయితీ ఆఫీసర్, ఏ పీరియడ్‌లో అయితే మిస్ ఎప్రొప్రియేషన్ జరిగిందో ఆ పీరియడ్‌లో యిన్‌స్పెక్టు చేయకుండా ఉన్నందుకు ఆయననుంచి కూడ ఎక్స్‌ప్లనేషన్ కాల్‌ఫర్ చేసి ఆయన మీద చర్య తీసుకోవాలని ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసినది.

(శ్రీ) వి. శోభనాద్రీశ్వరరావు .— దానాపు 30 లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగిన మాట యథార్థం. దీనిలో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్, పంచాయితీ అధ్యక్షులు వీరందరికీ భాగం ఉన్నదని అర్థం అవుతున్నది ఇప్పటికే మూడు నాలుగు సంవత్సరాలు అయిపోయింది. ఇప్పటికైనా సాధ్యమైనంత త్వరలో ఆ విషయం పైన తగు విచారణ పూర్తి చేసి నేరం చేసిన వారిని శిక్షించేందుకు హామి యిస్తారా ?

(శ్రీ) ఎమ్. బాగారెడ్డి :—ఒక్క సర్‌పంచే కాదు. ఇందులో ప్రభుత్వోద్యోగస్థులు ఎవరెవరికి సంబంధం వున్నదో వారందరి పైన ఎంక్వయిరి పెట్టించి తొందరగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్స్ ఆర్డర్స్ యివ్వడం జరిగింది

(శ్రీ) వి. రంగారావు :— దానితోపాటు సొమ్ము రాబట్టడానికి కావలసిన ఏర్పాట్లు ఏమి జరుగుతున్నాయి ?

(శ్రీ) ఎమ్. బాగారెడి :—ఇప్పుడు 51 క్రింద నోటీసు యివ్వబడింది. 21 దినములు గడువు యిచ్చినాము. నేను రికార్డు చూసుకుంటాను ఇంకొక 5 రోజులు గడువు యివ్వమని ఆయన కోరినారు. దానిపై కలెక్టరు ఒప్పుకున్నాడు. యాక్షనే కాకుండా ఎంత లాస్ వున్నదో ఆ రికవరీకి కూడ ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

(శ్రీ) ఎమ్. వెంకయ్య నాయుడు :—ఈ దుర్వినియోగం జరిగి మూడు సంవత్సరాలు అయింది. రెండవ తేదీ ఆర్డరు యిచ్చారు. డివిజనల్ పంచాయితి ఆఫీసరు, డిస్ట్రిక్టు పంచాయితీ ఆఫీసరు, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్. పంచాయితి సర్‌పంచ్ ఈనలుగురు కలిసి దుర్వినియోగం చేశారు అని పెటిషన్ పెట్టడం జరిగింది. పెటిషన్ పెట్టిన వెంటనే డిస్ట్రిక్ట్ పంచాయితీ ఆఫీసర్ ఎందుకు చర్య తీసుకోలేదు. డివిజనల్ పంచాయితీ ఆఫీసర్‌కు ఇందులో మేరు వున్నదనే అనుమానం వచ్చినదని చెప్పుతున్నారు. వెంటనే న్యాయం జరగడం కోసం వీరిని సస్పెన్షన్‌లో పెట్టి విచారణ కొనసాగిస్తారా?

(శ్రీ) ఎమ్. బాగారెడ్డి :—రిపోర్టుచేసిన డివిజనల్ పంచాయితీ ఆఫీసర్ వేరు. ఇంకొక డివిజనల్ ఆఫీసర్ రెండు సంవత్సరాల మొదలు యిన్‌స్పెక్ట్ చేశాడు. మిస్ అప్రొప్రియేషన్ జరిగిన పీరియడ్‌లో యిన్‌స్పెక్ట్ చేయకుండా వదలి వేసిన డివిజనల్ పంచాయితీ ఆఫీసరు వేరు. తరువాత ఉన్న డివిజనల్ పంచాయితి ఆఫీసర్ డిలెయిలుగా రిపోర్టు యిచ్చారు కలెక్టరు ఆర్డరు చేయబడింది. ఎవరు బాధ్యులో

ఎవరి కోఆపరేషన్ వల్ల జరిగిందో వారందరి మీద చర్య తీసుకుంటుంది. ప్రభుత్వం ఆర్డరు జారీ చేసినది.

(శ్రీ ఇ. సుబ్బారావు .—తుఫాను వచ్చిన కూడ సెస్సు రద్దు చేయకుండా కరినంగా వసూలు చేసిన నిధులను పంచాయితీలో ఉన్న వారు నూటికి 50 మంది పైగా దుర్వినియోగం చేస్తున్నారు, కాబట్టి కమిషన్ వేసి విచారించడానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

(శ్రీ ఎమ్ భాగారెడ్డి :—ప్రపంచంలో ఉన్న వాళ్లందరు, సర్ పంచ్‌లు చెడ్డవారు అని ప్రభుత్వం అనుకోదు. వారు ఎవరైనా నేరం చేస్తే ప్రభుత్వం దృష్టికి తెచ్చినట్లయితే, వారు ఎవరైనా కూడ తప్పకుండా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది

New Guidelines on Utilisation of T.T.D. Funds on Religious and Non-Religious Purposes

410—

*1345 Q —Sri Bhattam Srirama Murthy :—Will the Minister for Planning and Endowments be pleased to state·

(a) whether the new guidelines were evolved for expanding the income earned by T.T. Devasthanam and for its utilisation on religious and non-religious purposes;

(b) the details of such new lines of approach;

(c) whether any particular percentage of its income is proposed to be earmarked for utilisation on Primary Education, publication of religious books and promoting Sanskrit language, etc, and

(d) if so, the details of the same?

పర్యాటక, దేవాదాయశాఖ మంత్రి (శ్రీ వి. వెంకటనారాయణ):—

(ఎ), (బి), (సి) మరియు (డి)·—తిరుమల తిరుపతి దేవస్థానాల చైర్‌మన్ మరియు అధికారులతో ముఖ్యమంత్రిగారి ఛాంబర్స్‌లో 18-6-78 న జరిగిన సమావేశంలో తిరుమలతిరుపతి దేవస్థానాల నిధులను వినియోగించే విషయంలో కొన్ని మార్గదర్శక సూత్రాలను పరిశీలించడం జరిగింది. అవి సూచనలిచ్చేటందుకు ఉద్దేశించబడ్డాయి. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

Discrimination for the Teachers working in private and local bodies and in Govt. services in contesting for elections to the Assembly and Council

411—

* 875 Q.—Sri K. Narasaiah (Etchalla):—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that teachers working in Private and local bodies are given the chance of contesting for election to the

Legislative Assembly and Council while on leave, whereas the teachers working in Government Service have to tender resignation before filing their nomination to the above election; and

(b) if so, the reasons for not removing the discrimination immediately?

పార్లమెంటరీ సెక్రటరీ (శ్రీ బి. కృష్ణ):—

(ఎ) ప్రయివేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు శాసన పరిషత్తుకు ఉపాధ్యాయుల నియోజకవర్గం నుండి పోటీ చేయవచ్చు ప్రభుత్వ పాఠశాలలలోను, స్థానిక సంస్థల పాఠశాలలలోను పని చేస్తున్న ఉపాధ్యాయులు, వారికి వర్తించే నియమావళి ప్రకారం ఎన్నికలలో పోటీ చేయడానికి వీలులేదు.

(బి) ఈ విషయం పరిశీలించి, త్వరలో ఒక నిర్ణయం గైకొనడం జరుగుతుంది.

శ్రీ కె. నరసయ్య :— ఎంతకాలంలో వీరికి అవకాశం కలుగజేస్తారు ?

శ్రీ బి. కృష్ణ :—అతి త్వరలో డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ వారిని సంప్రదించి ప్రైవేట్ సంస్థలకు, వీరికి మధ్యన ఉన్న వ్యత్యాసాన్ని తొలగించడానికి ప్రయత్నం చేస్తాము.

Permission to the students to take English medium in Intermediate Course

412—

*1843 Q.—Sri V. Sivarama Krishna Rao (Badvela) :—Will the Minister for Edueation be pleased to state

(a) whether the Government will relax the rule and permit the students to take English Medium in Intermediate Course irrespective of any limit of marks in Engilsh subject as they have ample opportunities to develop their standard in English;

(b) if so, whether orders will immediately be issued to the Educational Institutions in that direction in view of admissions;

(c) if so, when, and

(d) if not, the reasons therefor?

శ్రీ బి. కృష్ణ):—

(ఎ) లేదండి.

(బి), (సి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

(డి) ఇంగ్లీషులో 40 శాతం కన్న తక్కువ మార్కులు తెచ్చుకొన్న విద్యార్థులు, పెద్ద తరగతులలో బోధించే ఇంగ్లీషును బాగా అర్థం చేసుకోలేదు.

(శ్రీ వి. శివరామకృష్ణారావు :—40 పర్సంటేజ్ మార్క్స్ అని ఒక డెడ్ లైన్ ఫిక్స్‌చేసి యింత వచ్చిన వారికి మాత్రమే ప్రవేశార్హత ఉన్నది యింగ్లీష్ మీడియమ్‌లో, 39 మార్కులు వచ్చిన వారు చదవడానికి వీలులేదని చెప్పడం దురదృష్టకరం. దీనిని గురించి డెడ్ లైన్ పెట్టకుండా ఏదైనా ఒక కాంపిటిటివ్ ఎగ్జామినేషన్ పెట్టి చేసేదానికి ప్రయత్నం ఉన్నదా ? లేక రేంజ్ ఆఫ్ మార్క్స్ 35—40 అని పెట్టడానికి ఉన్నదా ? దీనిని గురించి వేరే ఆలోచన ప్రభుత్వానికి వున్నదా ?

(శ్రీ బి. కృష్ణ :—అటువంటి ఆలోచన లేదు. పర్సంటేజ్ ఆఫ్ మార్క్స్ ఇంగ్లీష్ మీడియమ్‌లో చేరేదానికి తగ్గించే అవకాశం లేదు. కనీసం 40 పర్సంటేజ్ రావలసిన అవసరం వున్నది.

(శ్రీ పి. శ్రీరామమూర్తి (ఆముదాలవలస) :—మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలో కంప్లీట్‌గా యింగ్లీష్‌లో ఉంటుంది ఆ పేపరు. దానిని ఇంగ్లీషులో తీసివేయాలి లేదా ఇంగ్లీషులో చదువుకోడానికి అవకాశం యివ్వాలి.

(శ్రీ బి కృష్ణ :—ఇది ఇంటర్ మీడియేట్‌కు సంబంధించి 40 మార్కులు లేనిదే ఇంగ్లీషు మీడియమ్ తీసుకొనేదానికి వీలులేదని పెట్టాముగాని వేరే ఏమీ కాదు.

మిస్టర్ స్పీకర్ :— నెం. 418 ప్రశ్నను పోస్టుపోన్ చేస్తున్నాను. 9-20 a. m.

(శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, కారణమేమిటి ?

మిస్టర్ స్పీకర్ :— ఆన్సర్ రాలేదట

(శ్రీ ఎం. ఓంకార్ — ఈ ప్రశ్న నేను మార్చిలో పంపించాను. నాలుగే ళ్లుగా అక్కడ వారికి జీతాలు లేవు. మంత్రిగారు రాలేదు కాబట్టి పోస్టుపోన్ చేస్తున్నారంటే అర్థం చేసుకోవచ్చుగాని, ఆన్సర్ రాకపోవడమేమిటి ?

Mr. Speaker :-I will ask the Education Minister to look into this.

(శ్రీ యస్. జైపాల్ రెడ్డి (కల్వకుర్తి) :— అధ్యక్షా, ఇదే సెషన్‌లో ప్రభుత్వం నుంచి సమాధానం రానందువల్ల ఎన్నో ప్రశ్నలు వాయిదా పడినవి. షార్ట్ నోటీస్ క్వొశ్చన్‌కో, 329 కో, కాలెటన్‌షన్ మోషన్‌కో సమయానికి సమాధానం రాలేదంటే అర్థం చేసుకోవచ్చు, కాని స్టార్డ్ క్వొశ్చన్స్ రెండు మూడు నెలలు ముందు యిస్తారు. వాటికి కూడా ప్రభుత్వం సమాధానం యివ్వలేకపోతే ఎట్లా?

(శ్రీ పూల సుబ్బయ్య:— చాలా మంది హిందీ పండిట్స్ పని చేస్తున్నారు గాని, వారికి జీతాలు యివ్వడంలేదు. వారు మాకు లెటర్సు రాస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ :— ఎడ్యుకేషన్ మినిస్టర్ రేపు వస్తారు వారు రాగానే యీ విషయం వారి దృష్టికి తెస్తాను

(శ్రీ పూల సుబ్బయ్య:—వారికి ఆక్కడ జీతాలు యిచ్చే విధంగా చూడాలి. ప్రత్యేకించి హిందీ పండిట్స్‌కు నాలుగు సంవత్సరాలుగా, మూడుసంవత్సరాలుగా.

రెండు సంవత్సరాలుగా యీ విధంగా జీతాలు యివ్వడంలేదు. మేము పోయి డిపార్టుమెంటులో అడిగాము. ఇదిగో జీ. ఓ. యిస్యూ చేస్తున్నాం అని చెప్పడమేగాని, ఆ జీ. ఓ. యిస్యూ కావడంగాని, వారికి జీతాలు యివ్వడంగాని జరగడంలేదు. అందుచేత యీ ప్రశ్న చాలా ముఖ్యమైనది. స్టార్డ్ కొశ్చన్‌కు ఆన్సర్ రాలేదు అని అంటే అది ప్రభుత్వ నిర్లక్ష్యంతప్ప యింకేమి సూచిస్తున్నది?

మిస్టర్ స్పీకర్:— రేపు రెయిజ్ చేయండి.

Sri S. Jaipal Reddy:— I have framed a specific issue. It is a matter of dignity of the House.

ఈ ప్రశ్నకు సమాధానం రాలేదు. సరే, స్పీకర్ గారు మంత్రిగారికి చెప్పి, సమాధానం చెప్పిస్తారు. కాని, యీ సెషన్‌లోనే, యీ విధంగా, కనీసం పది ప్రశ్నలు వాయిదా పడినవి. 'Therefore, serious view should be taken in this matter'.

శ్రీ ఇ. సుబ్బారావు :— ఆన్సర్ రాని కొశ్చన్స్ యిక్కడ అచ్చువేసి మాకు సర్క్యులేట్ చేయడం కూడా అవమానకరమే.

మిస్టర్ స్పీకర్:— మీకు ఏస్టేజ్‌లో తెలపాలి ?

శ్రీ పూల సుబ్బయ్య:— అచ్చువేసి యిక్కడ సర్క్యులేట్ కాబడింది అని తప్పకుండా సమాధానం వస్తుందని మేము అనుకుంటాము. జవాబు రాకుండానే ఎట్లా అచ్చువేసి, సర్క్యులేట్ చేశారు ?

మిస్టర్ స్పీకర్ :—ఒక్కొక్కసారి యిక్కడకు వచ్చిన తరువాత ఆన్సర్స్ వస్తున్నాయి

శ్రీ సి హెచ్. పరశురామనాయుడు (పార్వతీపురం) : — అధ్యక్షులవారే మేము అడిగిన వాటికి సమాధానం చెబుతున్నారు; అటువైపు నుంచి ప్రభుత్వం వైపునుంచి సమాధానం రాదేమిటి ?

శ్రీ పూల సుబ్బయ్య : — ఎప్పుడయితే కొశ్చన్ అడ్మిట్ అయిందో, సర్క్యులేట్ కాబడిందో, ఎజెండాలో చేర్చబడిందో, తప్పకుండా ఆన్సర్ వచ్చిందని మేము అభిప్రాయపడతాము. ఆన్సర్ రాలేదంటే అది ప్రభుత్వం యొక్క అసమర్థతనే సూచిస్తుంది. దీనికి సమాధానం మీ నుంచి గాక, ప్రభుత్వం నుంచి రావాలి. ఇందులో రైట్ ఆఫ్ మెంబర్స్ ఇన్‌వాల్వ్ అయివున్నది. ఒక ప్రశ్న వేశాము, దానికి సమాధానం రాలేదు, రాకపోతే యిక్కడ రైట్ ఆఫ్ ది మెంబర్ ఇన్‌వాల్వ్ అయిందా, లేదా ? అందుచేత, వారు తప్పకుండా దీనికి సమాధానం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:— ఆన్సర్ రాలేదని ఆఫీసు వారు చెప్పారు. రేపు యీ విషయం రెయిజ్ చేయండి. నేను వారి దృష్టికి తీసుకువస్తాను.

Filling up the Posts of Asst. Agricultural Officers in the Districts

414--

*1672 Q.-Sri K B Chenna Mallappa:- Will the Minister for Agriculture be pleased to state:

(a) whether it is a fact that there are 10 to 15 vacancies of the post of Asst.Agricultural Officers in each district:

(b) If so, the reasons for not filling up of the said vacancies so far, and

(c) the period by which these post will be filled up;

వ్యవసాయశాఖా మంత్రి (శ్రీ వై. వెంకటరావు):-

(ఎ) శ్రీకాకుళం, విశాఖపట్టణం, కర్నూలు, అనంతపురం, ఖమ్మం, కరీంనగరు–ఈ ఆరు జిల్లాలలో ప్రస్తుతం 10 లేక అంతకంటె ఎక్కువ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి.

(బి) షెడ్యూల్సు కులాలు, షెడ్యూల్సు తెగల అభ్యర్థులు లభ్యం కాక పోవడం వల్లను, ఉద్యోగులను ఆయా మండలాలను చేసిన బదిలీలపై హైకోర్టు స్టే ఉత్తరువులు జారీచేయడం వల్లను, ఈ ఖాళీలు భర్తీ చేయటంలో ఆలస్యం జరుగుతున్నది.

(సి) వ్యవసాయ శాఖ డైరెక్టరు ఈ పదవులను భర్తీ చేసేందును 1978, ఆగస్టు 24, 26 తేదీలలో అభ్యర్థులను ఇంటర్ వ్యూ చేశారు. త్వరలో ఉత్తరువులు జారీ చేయబడతాయి

(శ్రీ కె. బి. చెన్నమల్లప్ప :-కొన్ని జిల్లాల విషయమే మంత్రిగారు చెప్పారు మొత్తం రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయి? ఇవన్నీ రిజర్వేషన్ యస్. సి కేనా? లేక జనరల్ వేనా? ఇవన్నీ ఎందుకు నింపలేరు?

(శ్రీ వై.వెంకట్రావు:-ఆగస్టు 24,26 తేదీలలోదాదాపు 642 కాండేట్స్‌ను ఎంప్లాయిమెంట్ ఏక్స్‌చేంజ్ నుంచి స్వీకరించడం జరిగింది. అందులో 105 మంది తెలంగాణా నుంచి, 145 మంది ఆంధ్ర నుంచి ఇంటర్ వ్యూ చేయ బడ్డారు, అప్పియర్ అయిన వారు 85 మంది ఆంధ్ర, 21 మంది తెలంగాణా నుంచి, అందులో నలుగురు షెడ్యూల్డు కాస్ట్, తెలంగాణా ఆరుగురు షెడ్యూల్డు కాస్ట్స్ ఆంధ్ర నుంచి వచ్చారు. షెడ్యూల్డు ట్రైబ్స్ నుంచి ఒక్కరు కూడా ఇంటర్ వ్యూకు అపియర్ కాలేదు. కొద్ది రోజులలోనే వీరికి ఉత్తర్వులు పంప బడతాయి.

Defalcation of three lakhs of Rupees in a Kothagudem Divisional Forest Office

15—

*166 Q .—Sri M. Yerraiah Reddy (Badhrachalam) :—Will the Minister for Forests be pleased to state:

(a) whether it is a fact that 3 lakhs of rupees has been defalcated in Kothagudam Divisional forest office through wrong entries;

(b) the person responsible for it;

(c) when the case has been detected; and

(c) the action taken thereon?

(శ్రీ నిజాంవలి (అటవీశాఖమంత్రి) :—

(ఎ) వాస్తవమేవండి. కొత్తగూడెం డివిజనులోని డివిజనల్ రికార్డులలో తప్పుడు నమోదులు చేయడం ద్వారా రూ. 2,27,051 87లు దుర్వినియోగ పరచినట్లు కనుగొనబడింది.

(బి) అప్పటి డివిజనులు అటవీ అధికారులు, హెడ్ గుమాస్తాలు, కాలు గుమాస్తాలు, బీడి ఆకుల గుమాస్తాలు మరియు అకౌంటెంటు ఈ దుర్వినియోగానికి వివిధ పరిమితుల మేరకు బాధ్యులని కనుగొనబడింది.

(సి) 1977 అక్టోబరు, నవంబరు, నెలలో సి.ఎఫ్. ఆఫీసు ఇంటర్నల్ ఆడిట్ పార్టీ, కొత్తగూడెం డివిజను అకౌంట్లను ఆడిట్ చేసేటప్పుడు ఈ దుర్వినియోగం కనుగొనబడింది.

(డి) ఈ దుర్వినియోగానికి బాధ్యులైన అధికారిపైన, ఇతర సిబ్బంది సభ్యులపైన క్రమశిక్షణా చర్యతీసుకొనేందుకు ఈ విషయంలో విచారణ జరపడానికి ఒక విచారణాధికారి నియమించబడ్డారు. అంతేకాకుండా సంబంధించిన అకౌంటెంటును, హెడ్ గుమాస్తాను, ఒక అప్పరు డివిజని గుమాస్తాను, ఒక లోయర్ డివిజను గుమాస్తాను సస్పెండు చేయడం జరిగింది పోలీసు దర్యాప్తు జరుగుతున్నది. అకౌంటెంటుపై సివిలు, క్రిమినలు కేసులు కూడా దాఖలుచేయబడినాయి.

(శ్రీ యస్ జైపాల్ రెడ్డి :—ఇక్కడ 2 లక్షల 70 వేల రూపాయలు దుర్వినియోగం చేయబడింది, రాంగ్ ఎంట్రీస్ ద్వారా. ఈ రాంగ్ ఎంట్రీస్ ఒక్క ఎకౌంటెంటే చేయడు ఫారెస్టు ఆఫీసర్ యొక్క కొల్యూజన్ కూడా వుంటుంది, యింత పెద్ద మొత్తంలో కాబట్టి, ఫారెస్టు ఆఫీసర్‌పై ఎందుకు చర్య తీసుకోలేదు ? యిప్పుడయినా ఏమి చర్య తీసుకోవాలనుకుంటున్నారు ?

(శ్రీ నిజాంవలీ :—డైరక్టుగా ఇన్‌వాల్వ్ అయిన వ్యక్తి ఎకౌంటెంట్ మాత్రమే, డి. ఎఫ్. ఒ బాధ్యత కూడా వుంది. వారిపై కూడా విచారణ జరుగుతున్నది వారిపై కూడా కేసు పెట్టడానికి ఏ మేరకు సాధ్యమవుతుందో పోలీసు విచారణ జరుగుతున్నది

(శ్రీ యస్. జైపాల్ రెడ్డి:—అధ్యక్షా, ఇది చిన్న మొత్తంకాదు, 2 లక్షల 70 వేల రూపాయలు, ఇంత మొత్తం దుర్వినియోగం జరిగిందంటే, ఇందులో ఏకాంటెంట్ రెస్పాన్సిబిలిటీ మాత్రమే కాదు he could not have defalcated so much amount on his own without the collusion or cooperation of the D. F. O Therefore' D F. O. should be suspended immediately.

(శ్రీ నిజాంవలి :—డి. ఎఫ్. ఒ కొల్యూడ్ అయినాడా, లేదా అనేది పోలీసు వారు విచారణ చేస్తున్నారు ఇద్దరు డి. ఎఫ్. ఒలను సస్పెండ్ చేశారు.

ఎవరు యీ కేసులో బాధ్యులు అనే విషయం పరిశీలిస్తున్నారు. ఎవరు బాధ్యులో తేలితే వారిపై తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్. జయపాల్ రెడ్డి :- సస్పెన్షన్ అనేది పనిష్‌మెంట్ కాదు. ప్రైమా ఫేసీ కేసు ఉంది. ఇది డివిజనల్ ఆఫీసులో జరిగింది పెద్ద మొత్తం డి.ఎఫ్. వోను సస్పెండ్ చేయవచ్చును, If he is found innocent he can be reinstated. What is the difficulty? 9.30 a. m.

శ్రీ నిజాం వలి :— ప్రైమ ఫేసీ కేసు విషయం ఉంది కనుకనే వారిని సస్పెండ్ చేసి క్రిమినల్ కేసు పెట్టడం జరిగింది, అతని ఆస్తులను బంధువుల ఆస్తులను అమ్మడానికి వీలులేదని సివిల్ కేసు పెట్టాం. డిఎఫ్ వో కూడా తప్పని సరిగా బాధ్యుడే ఈ ఎక్కౌంటెంటు కంట్రాక్టర్లు చెల్లించిన సెక్యూరిటీ డిపాజిట్లను పోస్టు ఆఫీసులో డిఎఫ్ వో పేరుతో ఉన్న వాటిని కంట్రాక్టు కాల పరిమితి ఐన తరువాత డ్రా చేసి ట్రెజరీలో కట్టకుండా తప్పుడు ఎంట్రీలు వేసి తప్పుడు రిమార్కులు వ్రాసాడు ఎప్పటికప్పుడు చెక్ చేయవలసిన బాధ్యత డి.ఎఫ్.వో పైన ఉంది? ఐనప్పటికి డి.ఎఫ్.వో. డైరెక్ట్‌గా ఇన్‌వాల్వ్ కాలేదు కదా. బాధ్యత తప్పి తిన్న వాడు వాడు. దీనిపై చర్య తీసుకోవలసిన బాధ్యత డి.ఎఫ్.వో.కు ఉంది. ఇన్‌డైరెక్ట్‌గా ఉన్న బాధ్యతపై ఏ మేరకు చర్య తీసుకోవాలి, ఎవరిపై క్రిమినల్ కేసు పెట్టాలి అనేది పోలీసు విచారణలో ఉంది

శ్రీ ఎమ్. ఓంకార్ :— బీడీ ఆకులు వ్యాపార సంబంధమైనవి. దీనికి స్పెషల్ డిఎఫ్‌వో, స్పెషల్ స్టాఫ్ ఉంటుంది. ఇది 1977 మే, జూన్ నెలల్లో జరిగింది. అక్టోబరు నెలలో కనుక్కున్నారు. మంత్రిగారు చెప్పిన దానిని బట్టి మాకు రెండు విషయాలు స్పష్టం అవుతున్నాయి. కంట్రాక్టర్లు, డి.ఎఫ్.వో. కాల్యూడై ఉన్నారు. సుమారు 270 వేలు దుర్వినియోగమైనది ఇటువంటి పరిస్థితులలో స్పెషల్ ఆఫీసరును ఎప్పుడు వేసారు? ఆ డిఎఫ్‌వో మహానుభావుల పేర్లు చదువుతారా ?

శ్రీ నిజాం వలి:— ఆ కాలంలో ఉన్న డి ఎఫ్.వో.లు శ్రీ పి. వి. వెంకట రెడ్డి, శ్రీ ఎమ్.ఏ హసీం, శ్రీ పి. గాదెయ్య. వీరందరు ఐ.ఎఫ్.ఎస్. ఆఫీసర్లు. వారిలో ఒకరు చనిపోయారు. మిగిలిన వారు ఇద్దరు. ఇద్దరు ఎంతవరకు డైరెక్ట్ ఇన్‌వాల్వ్‌మెంట్ ఉందనేది పరిశీలనలో ఉంది. ఎవరు ఇన్‌వాల్వ్ ఐనప్పటికి తప్పనిసరిగా చర్య తీసుకోడం జరుగుతుంది. ఇక్కడ ఇంకా ఎక్కువగా చర్చించడం వల్ల విచారణకు అవరోధంగా ఉంటుంది కనుక లోతుపాతులకు పోవద్దని న్యాయం జరుగుతుందని గౌరవ సభ్యులకు హామీ ఇస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :— విచారణ జరపకుండా చర్య తీసుకోవాలని నేను అడగడం లేదు. స్పెషల్ ఆఫీసరును ఎప్పుడు వేసారు? ఎంత కాలంలోపల రిపోర్టు తెప్పించుకుంటారు?

శ్రీ నిజాం వలి :— ఇంటర్నల్ ఆడిటులో ఈ విషయం కనుగొనబడింది. వేరే స్పెషల్ ఆఫీసరును వేయలేదు. కన్సర్వేటరునే రిపోర్టు ఇవ్వాలని అన్నారు. త్వరలోనే, సాధ్యమైతే ఒక నెలలోపల, తప్పనిసరిగా రిపోర్టు వచ్చేట్లు చూస్తాను.

(శ్రీ) యస్. జయపాల్ రెడ్డి :—ఎక్కౌంటెంటు ప్రాపర్టీ ఎటాచ్ చేసాం అన్నారు.

మిస్టర్ స్పీకర్ :—అందుకు అనుగుణంగా సివిల్ కోర్టులో వేశామని—

(శ్రీ) యస్. జయపాల్ రెడ్డి :—అతని ప్రాపర్టీ రెండు లక్షలు విలువ ఉండదు. Can the Accountant draw the money without the knowledge or signature of the D.F.O. If the money had been drawn with the signature of the D.F.O, the D.F.O. has to be held responsible directly.

(శ్రీ) నిజాం వలీ :—డి.ఎఫ్.వో. సంతకం లేకుండా డ్రా చేయడానికి లేదు డ్రా చేసిన ఎమౌంట్ రెకవరీలో కట్టాడా లేదా అనేది చెక్ చేయవలసిన బాధ్యత డి.ఎఫ్.వో.కు ఉంది ఆ విధంగా చెక్ చేయలేదు. అతడు కూడా తప్పించుకోడానికి లేదు. డి ఎఫ్.వో ఐ.ఎఫ్.ఎస్. ఆఫీసరు. వారిపై చర్య తీసుకుంటాము.

(శ్రీ) గొంతు లచ్చన్న (సోంపేట) :—డిఎఫ్ వో సంతకం చేసినట్లు మంత్రి గారు అంగీకరించినప్పుడు ఇన్ డైరక్ట్ ఇన్ వాల్వ్ మెంటు ఏమిటి? అట్లా అయితే అంతా లూప్ లైన్ లో పడుతుంది. డి.ఎఫ్.వో డైరక్ట్ గా రెస్పాన్సిబిల్ అని మంత్రి గారి సమాధానంవల్ల ఎస్టాబ్లిష్ అయది. కనుక తక్షణం సస్పెన్షన్ లో పెట్టడానికి అభ్యంతరం ఏమిటి?

(శ్రీ) నిజాం వలీ :—ఈ విషయంలో డైరక్టు, ఇన్ డైరక్టు ఇన్ వాల్వ్ మెంట్ అని కాకుండా డి ఎఫ్.వో. బాధ్యుడా కాదా అనే విషయంలో బాధ్యుడే అని సభ్యులు చెప్పిన అభిప్రాయంతో ఏకీభవిస్తున్నాను. కాని ఏ మేరకు బాధ్యుడు అనేది విచారణలో ఉంది కనుం పరిశీలన అన తరువాత రిపోర్టు అందిన తరువాత తప్పనిసరిగా చర్య తీసుకుంటాము.

(శ్రీ) ఎస్ జయపాల్ రెడ్డి :—ఆన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్—నా దృష్టిలో డి ఎఫ్.వో బాధ్యుడే అని మంత్రి గారు సెలవిచ్చారు. ఏ మేరకు బాధ్యుడో నిర్ణయిస్తున్నాం అనడం విచిత్రంగా ఉంది. మంత్రిగారు ఆ నిర్ణయానికి వచ్చిన తరువాత ఏ మాత్రం బాధ్యత ఐనప్పటికి పెద్ద మొత్తం కనుక అతని నాలెడ్జితోనే జరిగింది కనుక there is a prima facie case for his immediate suspension. We demand suspension, otherwise we think the Government is shielding the officer, because he is highly placed, he is an I.F.S. officer.

(శ్రీ) నిజాం వలీ :—డి ఎఫ్.వోను కూడా సస్పెన్షనులో పెట్టాము.

(శ్రీ) యస్. జయపాల్ రెడ్డి :—మంత్రిగారు డిఎఫ్ వోనుకూడా సస్పెన్షనులో పెట్టాం అంటున్నారు. ఆయన పేరేమిటి?

(శ్రీ) నిజాం వలీ :—పొరపాటు. మిగతా వారిని పెట్టారు. ఐ.ఎఫ్.ఎస్. ఆఫీసరు కనుక కన్ సర్వేటరు చర్య తీసుకోడానికి లేనందున ప్రభుత్వానికి రిఫర్ చేసారు. విచారణ చేసిన తరువాత సస్పెన్షనులో పెడతాం.

Sri S. Jaipal Reddy :—The Minister has not prepared. Whether he is an I.F.S. or I A.S. officer he is not heaven born Officer. Everybody is under the direct disciplinary control as a head of the department. He is a Class I officer and the Government can keep him under suspension. The I.G.P, Andhra Pradesh was kept under suspension.

శ్రీ నిజాం వలి :—పరిశీలన చేస్తాను.

శ్రీ యస్.జయపాల్ రెడ్డి:—డి.ఎస్.పి నోను సస్పెండ్ చేసినట్లు మంత్రిగారు మొదట చెప్పారు. నోట్‌ను చూసి క్లర్క్‌ను చేసారు. అతడు ఐ.ఎఫ్.ఎస్. ఆఫీసరు కనుక డైవాంశ సంభూతుడు అన్నారు. ఎట్లా ఇది?

శ్రీ నిజాం వలి:—డైవాంశ సంభూతుడు అనలేదు. అది ప్రపోసిజరు. ఐ.ఎఫ్.ఎస్. ఆఫీసరుపై ప్రభుత్వం చర్య తీసుకోవలసి ఉంటుంది. అందుకే కన్ సర్వేటరు గవర్నమెంటు లెవెలుకు పంపారు.

శ్రీ గౌతు లచ్చన్న :— ఎంక్వయిరీ రిపోర్టు గురించి వెయిట్ చేస్తున్నాం అన్నారు. ఎంక్వయిరీ రిపోర్టుగురించి ఎప్పుడు అడిగారు. ఫలానా తేదీలోగా యివ్వాలని ఏమైనా పెట్టగలరా? ప్రైమా ఫేసీ కేసు ఎస్టాబ్లిష్ అయిన దని మంత్రిగారు ఒప్పుకున్న తరువాత ఐ.యఫ్.యస్. ఆఫీసరు కాబట్టి వెంటనే మంత్రిగారు ముఖ్యమంత్రి గారికి రిపోర్టు యిచ్చి సస్పెన్షన్‌లో పెట్టాలని ప్రపోజల్ పెట్టకపోవడంలో కొంత బాధ్యతారహితమైన వ్యవహారం జరిగిందని మంత్రిగారు ఒప్పుకొంటారా? 9.40 a.m.

శ్రీ నిజాం వలి :— అప్పుడు ఏమి జరిగింది, ఎవరు బాధ్యులు, ఎవరు బాధ్యతా రహితంగా ప్రవర్తించారో చెప్పలేను. ఈరోజే దీనికి సంబంధించిన ఆఫీసర్లను చట్టము అంగీకరిస్తే తప్పనిసరిగా సస్పెన్షన్‌లో పెట్టాలని ఉత్తర్వు యిస్తానని హామీ యిస్తున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— 2 లక్షల 72 వేల చిల్లర దుర్వినియోగం ఉందని ఇంటర్నల్ ఆడిట్‌లో బయటపడింది. డి.ఎఫ్.ఓ సంతకం పెట్టిన తరువాత హెడ్‌క్లర్క్ చేస్తున్నారని చెప్పారు. దీనిలో హెడ్‌క్లర్క్, డి.యఫ్.ఓ ఇద్దరూ పరీక్ష అయి చేసినట్లు ఇంటర్నల్ ఆడిట్‌లో కనుగొన్నట్లు తెలుస్తున్నది. వెంటనే సస్పెన్షన్‌లో పెట్టడానికి ఎందుకు నిర్ణయం తీసుకోనలేదు?

శ్రీ నిజాం వలి :— ఇది ఈ మధ్య కనుక్కొనబడిన విషయం కాదు. చాల రోజుల క్రితం జరిగింది. ఎందుకు చర్య తీసుకొనలేదో పరిశీలన చేస్తాను. ఈ రోజే దానికి సంబంధించిన ఆఫీసర్లను సస్పెండ్ చేస్తామని సభ్యులకు హామీ యిస్తున్నాను.

శ్రీ యస్.జయపాల్ రెడ్డి :— అప్పుడు యాక్షను తీసుకొనలేదనిచెప్పి గౌరవ సభ్యులు ప్రశ్న వేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అయినా ఎందుకు చర్య తీసుకొన్నలేదు?

(శ్రీ) నిజాం వలి :— గౌరవ సభ్యుల అభిప్రాయముతో నేను కూడ ఏకీభవిస్తున్నాను. వెంటనే ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రాత మూలకముగా అడిగాను.

Mr. Deputy Speaker: – "A sum of Rs. 600 per annum". It is there.

(శ్రీ సిహెచ్. జంగారెడ్డి :— లాండు ఎక్విజేషన్ ఏక్టులో క్లియర్‌గాఉంది. ఏమిటంటే ఇప్పుడు కనుక మనము ఈ తాలుకాదారుని కలక్టరు అని డిఫైన్ చేయకపోతే ఇప్పుడు ఏ రేటు అయితే ఉందో దాని ప్రకారంగా డబ్బు ఇవ్వవలసి ఎస్తుంది. ఇప్పుడు ఈ తాలూకాదారుని కలక్టరు క్రింద రీ వాలిడేట్ చేస్తూ ఏక్టు తెస్తున్నారు. కాబట్టి ఫైనాన్సియల్ ఇన్‌వాల్వుమెంటు ఉంది. దానివల్ల ఎంత లాభం అవుతుంది ఏ విధంగా చేయవలెనో స్పష్టముగా వారు వ్యక్తపరచవలసి ఉంది కాని వారు ఇందులో చెప్పలేదు. కాబట్టి దీనిని దయచేసి వాపస్ తీసుకోవలసినదిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— మెన్షన్ చేశారు. మూడవ పేజీలో If it involves any financial commitment then, in that case, they will have to show the financial memorandum also. Does it involve financial commitment?

(శ్రీ సిహెచ్. జంగారెడ్డి :—అధ్యక్షా, ఫైనాన్సియల్ స్టేట్‌మెంటు లేదు. కేవలం కాంపెన్సేషన్‌కు సంబంధించిన వివరాలు మాత్రం ఇచ్చారు. ఈ బిల్లు వల్ల ప్రభుత్వానికి ఎంత లాభం అన్నది చెప్పలేదు. ఇప్పుడు ఈ బిల్లు తేవడంలో ఉద్దేశము ఏమిటంటే తాలూకాదారు లాండు ఎక్విజిషను ఏక్టు ప్రకారంగా

కలక్టరు మాత్రమే ఈ లాండు ఎక్విజిషన్ చేయాలని ఉంది. అయితే తాలూకా దారు డిస్ట్రిక్టు కలక్టరుగా సమానమైన హోదా కలిగిన వాడిని అంటే తాలూకా దారుకు డిస్ట్రిక్టు కలక్టరుకు సమానమైన రైట్సు ఉన్నాయని ఆ నాడు తాలూకా దారే ఈనాడు కలక్టరు సమానమని ఈ విషయంలో ఈ చట్టం తీసుకు రాబోతున్నారు. కోర్టులో తాలూకా దారును లాండు ఎక్విజిషన్ పట్టు కేసు కిందకాంపెన్సేషన్ పే చేసినట్లయితే అది తప్పని ఇన్వాలిడ్ చేసిన తరువాత జడ్జిమెంటును వేలిడ్ చేయడానికి ఈవేళ తాలూకా దారుకు సమానమైన వారుగా డిస్ట్రిక్టు కలక్టరు అనే దానిని తీసుకు వస్తున్నారు. ఒకవేళ తీసుకురాకపోతే ఇప్పుడు ఉన్న డిస్ట్రిక్టు కలక్టరుకు పవర్సుఇచ్చి లాండు ఎక్విజిషను చేస్తే మార్కెటు వాల్యూ ప్రకారంగా డబ్బు ఇవ్వవలసి వస్తుందని చెప్పి ఒక కేసు గురించి ఇది చేస్తున్నారు. దీనిలో ఫైనాన్సియల్ ఇన్వాల్వుమెంటు ఉంది. వారు వెంటనే దీనిని వాపసు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు :-ఫైనాన్సియల్ ఇన్వాల్వుమెంటు ఏమయినా ఉందా ?

(శ్రీ) యస్. జైపాల్ రెడ్డి :—ఫైనాన్సియల్ ఇన్వాల్వుమెంటు ఉంది.

(శ్రీ) సి హెచ్. జంగారెడ్డి :—మంత్రిగారు మౌనంగా ఉన్నారు.

(శ్రీ) పి. నాగేశ్వరరావు :—ఏమీ లేదు.

(శ్రీ) యన్.యస్ యస్. రెడ్డి :—ఇది ఫైనాన్సియల్ ఇన్వాల్వుమెంటుకు సంబంధించినది. ప్రభుత్వానికి ఇది లాభసాటిగా ఉందా, ఖర్చు ఎంత అవుతున్నదీ స్పష్టముగా తెలుపుతూ ఫైనాన్సియల్ స్టేటుమెంటు ఉండాలి. రూలు 98 స్పష్టంగా చెబుతోంది. ఇదే విషయంలో ఎలక్ట్రిసిటీ బిల్లులో రు. 500 లంప్సమ్ చూపెడితే ఫైనాన్సియల్ స్టేటుమెంటు లేకుండా పనికిరాదని నిర్ణయించాము. ఇప్పుడు ఇది ఫైనాన్సియల్ స్టేటుమెంటు లేకుండా తేవడం సబబు కాదు. దీనిని విత్డ్రా చేసుకోమని కోరుతున్నాను.

Sri S. Jaipal Reddy :—Let me refer to the second para of the Statement of Objects and Reasons: "Commencement of acquisition proceedings de novo with a fresh notification under the Land Acquisition Act, 1894, will involve payment of compensation with reference to market value as on date of the notification. As this value would be far in excess of the market value prevailing at the time of the original acquisition in 1933. there will be very heavy financial commitment on the Government...." They are admitting that there is financial involvement.

(శ్రీ) నాగేశ్వరరావు :—వాల్యుయేషన్ ప్రకారంగా ఇంతకు ముందే ఉంది.

డెప్యూటీ స్పీకర్ :—లేదు. సెకండు పేరాలో You have mentioned in the Statement of Reasons and Objects that you will have to pay in the form of compensation with reference to the market rate prior to 1933. You have specifically stated.

(శ్రీ) వి. నాగేశ్వరరావు :—కొత్తగా ఏమి ఉంది. పాతదే కదా ఇది!

Mr. Deputy Speaker :—I think it is already clear in the third para. Therefore, no point of order is involved.

Sri V. Nageswara Rao :—Sir, I beg to move

"That leave be granted to introduce Land Acquisition Act, 1309 Fasli (Revival and Validation) Bill, 1978."

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

The question is :

"That leave be granted to introduce the Land Acquisition Act, 1309 Fasli (Revival and Validation) Bill, 1978".

The Motion was adopted and leave was granted to introduced the Bill. The Bill was introduced.

Annual Financial Statement (Budget) for 1978-79
Voting of Demands for Grants

Transport Department
Public Works
Road Development
Minor Port Development

Sri A. Vengal Reddy :—Sir, I beg to move :

Sri S. Jaipal Reddy :—Sir, point of order. Before a Demand is moved, 24 hours in advance the Note on working of the Department must be furnished to the Members. '24 hours' here do not literally mean 24 hours, but the previous working day. On the previous working day we were not given the Note. Some of us do not stay in the stay in the M.L.A. Quarters. It appears some Note was furnished to M.L.As. staying in the Quarters. To-day we came to the House and Notes were furnished to us in the House. We are supposed to make use of the Notes, formulate our views and then given impressions on the particular Demand. For all practical purposes we were given Notes on all these three Demands only to-day. This, apart from amounting to contempt of the House, is also violative of the established convention. I do not know why the Ministers, who know fully well as to when the Demands have to be moved, could not furnish the Notes to us on the previous working day. Therefore, my point of order is that no discussion on the Demands can be initiated to-day.

If the Ministers are so pleased, they can move the Demands but the discussion cannot follow.

Mr. Deputy Speaker :—That is why he is moving the Demand.

10-50 a m. Sri S. Jaipal Reddy.— Would the discussion follow?

Mr. Deputy Speaker:— Discussion would continue but the voting of the Demands would be taken up later.

Sri S. Jaipal Reddy:— Let the voting be taken up at any time. How would the discussion continue. We cannot continue the discussion. The notes was not circulated to us before 24 hours. Let the office guide.

Mr. Deputy Speaker:— I am aware of it. It must be circulated 24 hours in advance.

Sri S Jaipal Reddy.— It should be circulated on the previous day. On the previous day, the Members were not present. There was no sitting of the House. The notes might be circulated to a few Members and large number of Members were out of city due to holidays. It seems some copies of the notes were circulated to individual M L.As in M L As. Quarters and so we cannot continue the discussion. Otherwise, we will be establishing a unhealthy and un-sound convention.

(శ్రీ ఎ. వెంగళ రెడ్డి :—ఇవన్నీ నిన్ననే సర్ కూ్యలెట్ చేశాము. జైపాల్ రెడ్డిగారు చెప్పినట్లు హాలిడే. చాలామంది సభ్యులు లేకపోవచ్చు.

Mr Deputy Speaker.—Atleast, in future, see that they are circulated 24 hours in advance.

Sri S Jaipal Reddy :—It is not only with the Transport Ministers notes All the three Ministers failed to furnish notes to us in advance. The Ministers fully know that they have to furnish the notes to the members one day in advance. They know fully well that their demands would come up for discussion on so and so date and the notes should be furnish to the Members on the previous day, i e. on the previous working day and the time of the business schedule was also known to the Ministers. If this is so, how was the failure occurred and there is the statutory responsiblity. So, I would like to know that under the circumstances,s how can the discussion take place. Under the rules, they can move the Demands and there is no objection. I am not preventing them from moving the demands. But the discussion cannot take place today since the Members have not received the notes. We do not know what is contained in the notes.

Mr. Deputy Speaker: Let me explain...

Sri S. Jaipal Reddy:—My point of order is very clear. Under the present circumstances, the discussion cannot follow. That is tha convention It is also the statutory obligation on the part of the Ministers to furnish notes before one day.

Sri M. A. Aziz :—Such of the Members who have received the votes in time within 24 hours and who are prepared to speak may be allowed to speak and such of the other Members to whom the notes were not circulated in time, may be allowed to speak tomorrow, Sir.

Sri S. Jaipal Reddy:—According to the Schedule, the discussion has to be completed today. I am afraid with the tendency among our Ministers in furnishing the notes and continuing the discussions without fulfilling the statutory obligation. Members were not present in the City because it was a holiday.

Sri M. Manik Rao:—Rule 155 says—

"The Minister shall furnish to the House an explanatory note regarding the working of the department during the year atleast one day before the day on which he moves the demand for the grant...'. I agree with this. But, I also request the Honourable Members that this would not happen always. 4th September has been declared as holiday by the B.A.C. So, we could not supply the notes on that day and 5th and 6th are declared as general holidays We are prepared even to furnish the notes on 4th itself. But because of the holiday, we could not supply. However, we have tried our level best to circulate the notes to all the Members even sending them to their Quarters during the holidays. Before one day, we have circulated the notes to each and every Member. Some Members have also received the notes and some might not have received. Even Mr. Jaipal Reddy as already sent his cut-motions Some times, it happens so. But I will assure the Members that in future it would not be repeated. In future, if holidays come, we will see that they are sent well in advance, even before one day. We are prepared to discuss in on 8th also. So, I hope all the Members would agree with me.

Sri S. Jaipal Reddy :—So long as Rule 155 is there, there is no use and we cannot continue the discussion. Unless it is suspended, nothing can be done. If you want, this is the way out. You can suspend it. Then, we can proceed.

Sri M. Manik Rao :—I am very much understanding Mr. Jaipal Reddy. He is an educated and knowledgeable Member. Without even reading the notes, he can speak.

Sri S. Jaipal Reddy:—It is the privilege of the Minister so speak without reading the notes.

Sri M. Manik Rao:—We have already explained, Sir. We have taken special care to furnish the copies of the notes to each and every Member in the M.L.As. Quarters.

Sri Ch. Parasurama Naidu . —Mr. Manik Rao and Mr. Jaipal Reddy may be friends. It is a different matter But we are here and even if Mr. Jaipal Reddy keeps silence, we are here to assert. The point is whether there is violation of rules or not. The suspension of rule can take place only by a motion passed by the House. As it is the rule is in force. When once one rule is there, no violation can be permitted. Therefore, let the rule be suspended through a motion.

Sri M. Manik Rao:—As I have already requested, I am again assuring that such thing would not happen in future, and we shall take care in future. Let the discussion be taken up.

Mr. Deputy Speaker:—In view of the assurance given by the Minister, let us proceed.

Sri S. Jaipal Reddy :—Please refer to Rule 343 about the suspension of Rules Unless the Rule 155 in suspended. the proceedings of ours would become irregular.

Sri M Manik Rao —I have already explained. Sir. There were two days holidays and on 4th the B.A.C. declared holiday and hence certain members could not receive the notes. Actually. we have tried to furnish the notes much earlier.

Mr. Deputy Speaker :—Atleast in future, the Government should be very careful.

11-00 a.m. Sri S. Jaipal Reddy :—Let the Rule 155 be suspended. Otherwise, we cannot conduct the proceeding and it would become irregular.

Sri Ch. Parasurama Naidu :—Let there be temporary suspension of that Rule.

Sri P.Subbaiah .—Let the Chief Whip move the motion.

Sti M. A. Aziz :—As explained earlier, there is no breach of rule. One day before, we have circulated. Some of the Members have also received.

Sri S. Jaipal Reddy :—i am prepared to accept the regrets. But again if the Chief Whip says that the notes was circulated to every member, it is not good.

Sri M. A. Aziz :—One day earlier, the notes have to be furnished. Whether it is working day or holiday, it has to be furnished and the notes was circulated.

Sri Ch. Parasurama Naidu :—I was in may Quarters yesterday and I received it at 6 00 p.m. That is not before 24 hours. Atleast they have not followed "24 hours advance information", whether it is working day or holiday. Why this unnecessary controversy?

(శ్రీ సిహెచ్. శ్యామలరావు (చీపురుపల్లి):— అధ్యక్షా, ఈ కాపీస్ అంద లేదని పరశురామనాయుడుగారు అంటున్నారు. వారు ఊరికి వెళ్ళిపోయి వుండవచ్చు. నాలుగు రోజుల క్రిందట స్పెషల్ మెసెంజర్‌తో, మా సంతకాలు కూడా తీసుకుని సర్వ్ చేసిన సందర్భం వున్నది. నాతో పాటుగా యింకా చాలా మంది కూడా రిసీవ్ చేసుకున్నారు. వారు ఊరిలో లేక పోవడం వల్ల రిసీవ్ చేసుకోలేకపోయి వుండవచ్చు. సఫిషియెంట్లీ ఇన్ ఎడ్వాన్స్ మాకు రిసీప్ అయినవి. స్పెషల్ మెసెంజర్‌తో సంతకాలు తీసుకుని అంద జేయడం జరిగింది.

Sri M. Venkiah Naidu:—It seems some people have received 4 days back and some people have received yesterday. I do not know the reason. It should be enquired in to.

Mr. Deputy Speaker:—There is some thing wrong in distribution, I suppose.

Sri A. Veerappa:— As per the rule, the notes were distributed on the previous day and even earlier. Let there be discussion on the demands.

Sri M. Venkaiah Naidu:—The point is that some Members have not received the copies even yesterday. They should have distributed atleast yesterday.

Sri S. Jaipal Reddy:—In respect of officers, earlier day means the earlier working day and the next day means the next working day. I would like to bestow thought on this, Sir.

(interruption)

Sri Ch. Parasurama Naidu:—The Rule 155 reads as follows: " 155 (i) The Minister shall furnish to the House an explanatory note regarding the working of the department during the year atleast one day before the day on which he moves the demand for that grant ..."

The word "House" is significant here. The Minister shall furnish to the HOUSE... So, it has to be handed over to the House 24 hours earlier. That means on the Previous working day, the notes has to be supplied to the House. When we are sitting in the House, it has to be placed on our Table. This is the correct interpretation. No other interpretation is allowed.

Sri M. Manik Rao :-I have already mentioned about it and I also assured and requested.

Sri S. Jaipal Reddy :—We are requesting you to suspend the rule. Follow the rules and we are generous to agree for suspension of the rule and conducting of the further proceedings. Otherwise, we will go out and you conduct the proceedings. Without any discussion you pass your demands.

(శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్:—రూలు పొజిషన్ ఉంది. క్లియర్ గానే 11-10 a.m. పీరియడ్ డే అని ఉంది. దానిని వర్కింగ్ డే అంటున్నారు. అన్ని సందర్భాలలోనూ వర్కింగ్ డే కానక్కర లేదు. On the thirteenth day they have to attend the Assembly.

Sri Ch. Parasurama Naidu :—You are a lawyer. You read the Rule.

(శ్రీ ఎన్. ఆళ్వార్ దాసు :—డిమాండు మూవ్ చేస్తున్నప్పుకు ఫర్నిష్ చేయాలి అన్నారు. అంటే మూవ్ చేసే ముందు అన్న మాట. జస్టిఫికేషన్ While moving the demand for a grant, shall furnish to the House an explanatory note. ప్రతి వాళ్ళకి అందినట్లు పంతకాలు తీసుకున్నారో లేదో జాగ్రత్తగా ఉండవలసింది. రూలు సస్పెండ్ చేయవలసిన అవసరం లేదు. తమరు రూలింగ్ ఇస్తే సరిపోతుంది.

(శ్రీ పి (శ్రీరామమూర్తి :—ఒకరోజు ముందుగా ఇవ్వాలనే దానిపై జయపాల్ రెడ్డి గారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేసారు. ఒక తారీఖున బిజినెస్ ఒరిగింది. బిఏసి నిర్ణయాలు గురించి ముఖ్యమంత్రి గారు లేబిలు పై పెట్టారు. ఈ రోజున వచ్చే డిమాండ్లు గురించి అందులోనే ఉన్నాయి. ప్రతి సభ్యునికి ఈ రోజున వచ్చే డిమాండ్లు గురించి తెలుసును. మధ్యలో నాలుగు రోజులు సెలవలు వచ్చాయి. నాకు 4 న సాయంత్రం అందాయి. నేను ఓల్డ్ ఎమ్ ఎల్.ఏ. క్వార్టర్సులో ఉంటున్నాను. బిఏసి నిర్ణయాలు అందరికి ఇది వరకే తెలిసినప్పుడు అప్పట్లో ఎవరూ పాయంట్ రైజ్ చేయలేదు. ఇప్పుడు ఈ విధంగా రైజ్ చేయడం సరైనది కాదు. చర్చలో అందరికి అవకాశం కావాలి. తమరు డిమాండు మూవ్ చేయడానికి పర్మిషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

(శ్రీ పి. వెంకట్రావు :—అధ్యక్షా, ఈ పాయంట్ ఆఫ్ ఆర్డర్‌లో పాయంట్ లేదు అంటున్నాను. సోమవారం క్వశ్చన్ అవర్ ఉంటే ఆదివారం నాడు మా క్వార్టర్సులో వేస్తున్నారు.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—క్వశ్చను అవర్‌కు ఈ రూలు అప్లయి కాదు

(శ్రీ సిహెచ్. పరశురామనాయుడు :—పంచాయతీ తీర్పు చెబుతున్నారు చెట్టు కిందన.

(శ్రీ పి. వెంకట్రావు :—వర్కింగ్ డే అని కాకుండా ప్రివియస్ డే ఇవ్వడం అనే ఆచారం మనకు ఉంది. ఆ ప్రకారం జరిగింది. ఇందులో పాయంట్ ఆఫ్ ఆర్డర్ లేదు.

(శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు :—రూల్సుకు సంబంధించి రెండు పుస్తకాలున్నాయి. పాత పుస్తకంలో While moving a demand for a grant, shall furnish to the House an explanatory note regarding the working of the department during the year and may make a statement explaining the policy underlying the demand. అని ఉంది. వన్ డే ముందుగా అనేది ఇందులో లేదు. తరువాత, ఆ అవసరాన్ని గుర్తించే అనుకుంటాను, రూల్సులో ఈ విధంగా పెట్టారు. The Minister shall furnish to the House an explanatory note regarding the working of the department during the year atleast one day before the day on which he moves the demand for that grant and he may make a statement explaining the policy underlying the demand while moving the demand for grant.

వర్కింగ్ డే అవుతుందా కాదా అనే విషయం అటూ ఉండగా నన్ను సాయంత్రం కూడా ఇవ్వలేదు. అందువల్ల ఈ బిజినెస్ తీసుకోడానికిలేదు.

Sri Ch. Parasuram Naidu :— It cannot be given to the Members individually. At this rate all Ministers will have notes furnished to the M.L.A. Quarters and not to the House.

Sri M. Manik Rao .— I requested them already. I told the Hon. Member also We have supplied the copies and as some of the Hon Members have said, they received it. Mr Venkaiah Naidu received yesterday It happened like that, because there were two or three holidays. I told them that we will take care to see that such a mistake will not happen in future. It is not the intention of the Ministers to do like that.

Sri S. Jaipal Reddy :— The stand of the Government is ambivalent and self-contradictory. In one breath it says that this mistake shall not be repeated.

Sri M. Manik Rao :— I am not saying this mistake....

Sri S. Jaipal Reddy :— In that case we are not prepared to accept, because, his request can be considered only when it is followed by an admission of a mistake. But if the Minister confesses his mistake to be an achievement, then we cannot concede to the request. The rule is very clear. There is absolutely no equivocality about the working of the rule The question is, since there had been some holidays, this could not have been done. Under these Circumstances that particular rule can be suspended temporarily for the purpose but that does not mean to say that the rule is being observed. When the Government stands on considerations of prestige even with regard to suspension of rules, then why should we agree to anything?

Sri M. Omkar:—Sir, there is no use of prolonging this discussion. I have got one submission. You have got vast inherent and discretionary powers.

Mr. Deputy Speaker:—I cannot be arbitrary and at the same time the House is supreme for me. We are going for good conventions.

Sri M. Omkar:—The Minister is clear in his expressions. He has given a categorical answer. Of course, he has not admitted openly. He has committed some mistake and that should not be repeated in future. In view of his assurance, please suspend the rule and see that in future it will not occur.

Mr. Deputy Speaker:—I agree with you and also having heard the members and the Minister I have come to the conclusion that

efforts are made actually to see that one day before the notes is circulated to the Members. I am sorry to say that the office or the ministerial staff is responsible for not having really despatched in time and to see that the members receive them by one day before. That is the rule Now I permit the Minister to move the Demand with an instruction to the members and to the Government particularly, that in future they must be careful to see that they must receive them in time. You are at liberty to change but till such time you must see that they reach in time, atleast one day before. I agree with your sentiments.

Sri S. Jaipal Reddy:—The ruling has to be categorical. I have raised a point of order. Whether my point of order is valid or not? The Dy. Speaker did not give a ruling.

Mr. Deputy Speaker:—According to your argument they should give one day in advence. There is no dispute about it. I will not give any exemption The rule is there, but they have made efforts to see that all the reports are circulated well in time. I am sorry to say that some members have not received. For that Ministers also regretted.

Sri S. Jaipal Reddy:—The point is, if your ruling has to be taken seriously .

Mr. Deputy Speaker:—I have not given a ruling. I can exempt that.

Sri S. Jaipal Reddy:—It would mean that henceforth the notes will be furnished to the MLAs in MLAs Quarters and not to the House.

Mr. Deputy Speaker:—They are also anxious to see...

Sri S. Alwar Dass:—One day need not be a working day.

Sri A. Vengal Reddy:—Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 7,97,14,000 under Demand No. XI—Transport Department".

Sri M. Manik Rao:—Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 10,42,10,000 under Demand No. XVI—Public Works".

I further beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 62,45,20,000 under Demand No. XLVIII—Road Development".

Sri N. Bhasker Rao:—Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1,46,62,000 under Demand No. XLVII—Minor Port Development".

Mr. Deputy Speaker:—Motions moved.

Sri Ch. Rajeshwara Rao :-Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7,96,14,000- for Transport department by Rs. 100/-

For the failure of the State Government to nationalise the transport in all over the State.

Sri Poola Subbaiah :-Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7,96,14,000 for Transport Depatment by Rs. 100/-

మార్కాపురం నుండి హైదరాబాదుకు, మాచెర్ల నుండి మార్కాపురంనకు, మార్కాపురం నుండి వినుకొండకు తగినన్ని బస్సులను వేయక ప్రజలను కష్టపెట్టు చున్నందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000 for Transport Department by Rs. 100/-

రాష్ట్రములో అన్నిరూట్లలో తగినన్నిబస్సులులేక ప్రజలు నానాయిబ్బందులకు గురి అగుచున్నందున నిరసనగా—

Sri M. Omkar :-Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7,96.14,000 for Transport Department by Rs. 100/-

Since the Government have failed to provide adequate buses in the existing rules, provide bus facilities to all important villages, to nationalise all private bus routes in the State, to provide amenities and other facilities such as Bonus, increments etc., to the APSRTC Workers and employees.

Sri Poola Subbaiah:-Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

ప్రకాశం జిల్లా మార్కాపురంతాలూకాలో ఎన్నియోసార్లు బస్సులు వేస్తామని వాగ్దానము చేసిన మార్కాపురం నుండి తంగిరాల్లపల్లి, ఆమాని గుడిపాడు నుండి కోలకుల రూటుమల్లంపేట నుండి గజ్జెలకొండ మీదుగా కాల మూతళ్ల, గుండంచెర్ల బస్సు రూట్లకు యింతవరకు బస్సులు వేయక ప్రజలను యిబ్బందుల పాలు చేస్తున్నందుకు—

Sri A. Vasudeva Rao :--Sir, I beg to move;

To reduce the allotment of Rs. 7,96,14,000 for Transport Department by Rs. 100/-

బస్సులలో ఓవర్ లోడ్ లేకుండా ప్రయాణీకుల రద్దీ మరియు పెరుగుచున్న ప్రయాణీకుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని ప్రతి రూటులో అదనపు బస్సులను ప్రవేశ పెట్టుటలో విఫలత చెందినందులకు—

To reduce the allotment of Rs. 7,96,14,000 for Tsansport Department by Rs. 100/-

నిర్ణీతమైన కాలంలో రాష్ట్రం మొత్తంలో పూర్తిగా బస్సు రూట్లను జాతీయం చేయుటలో ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి—

To reduce the allotment of Rs. 7,96,14,000 for Transport Department by Rs. 100/-

ముఖ్యమైన బస్సు స్టాండులలో ప్రజా ఉపయోగము నిమిత్తం నిర్మాణం చేసిన మరుగు దొడ్డను మూత్రశాలలో సరియగు పారిశుద్ధ్యాన్ని మెయిన్ టేయిన్ చేయడంలో విఫలత చెందినందుకు—

Sri K. B. Siddaiah.--Sir, I beg to move;

To reduce the allotment of Rs. 7,96,14,000 for Transport Department by Rs. 100/-

పుత్తూరు ఎ.పి.ఎస్. ఆర్.టి.సి డిపోకు తిరుమలలో వాడిన పాత బస్సులను కేటాయించినందున నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000 for Transport Department by Rs. 100/-

పుత్తూరు ఎ పి.ఎస్. ఆర్.టి.సి డిపోకు అవసరమైనన్ని క్రొత్త బస్సులు కేటాయించనందున నిరసనగా—

To reduce the allotment of Rs. 7.96,14.000 for Transport Department by Rs. 100/-

పుత్తూరు తాలూకాలో పుత్తూరు ఎ.పి.ఎస్. ఆర్.టి సి డిపో వారు నియమిత వేళలో బస్సులు నడపనందున నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000- for Transport Department by Rs. 100/-

చిత్తూరు జిల్లా, పుత్తూరు తాలూకాలో నరశింహ్మాపురం, కోదండరామ పురం గ్రామములకు బస్సు సౌకర్యములు కల్పించనందున నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000 for Transport Department by Rs. 100/-

పుత్తూరు నుండి సురేంద్రనగరం—యినుములకుంద, ఆళ్ళమడుగు దేవళం వేట మీదుగా క్రొత్తపల్లె వరకు బస్సు సౌకర్యం కల్పించనందుకు—

To reduce the allotment of Rs. 7 96,14,000/- for Transport Department by Rs. 100/-

చిత్తూరు నుండి చాలగంగనపల్లి, నరశిమ్మాపు'ం మీదుగా పాపిరెడ్డి పల్లెకు బస్సు ప్రయాణ సౌకర్యము ఏర్పించనందున నిరసనగా —

To reduce the allotment of Rs. 7,96,14 000/- for Transport Department by Rs. 100/-

పుత్తూరు నుండి ఉదరులకుడితికి బస్సును వేయనందున నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/-for Transport Department by Rs. 100/-

పుత్తూరు నుండి అనుపుల్లెకు బస్సు సౌకర్యము కల్పించనందున నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs 100/-

పుత్తూరునుండి పాదిరేడుకు బస్సు ప్రయాణ సౌకర్యము కల్పించనందున నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transfort Department by Rs, 100/-

పుత్తూరు నుండి బాల కృష్ణాపురము గ్రామమునకు పుత్తూరు మీదుగా బస్సును వేయనందుకు నిరసనగా —

To reduce the allotment of Rs. 7,96,14,000/- by Transport Department by Rs. 100/-

చిత్తూరు నుండి పుత్తూరుకు పాలసముద్రం చిలకండెగిల మీదుగా బస్సును నడపనందున నిరసనగా —

To reduce the allotment of Rs. 7,96,14,000/– For Transport Department by Rs. 100/-

తిరువతి నుండి నడమూరుకు, రాయిల్ చెరువులు ప్రత్యేకమైన బస్సులు వేయనందున ప్రయాణీకులు బస్సుటాపులపై ప్రయాణం చేస్తు నా నా యిబ్బందు లకుగురి అవుతున్నందున నిరసనగా—

Sri M. Jagannadham:— Sir, I beg to move:

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజక వర్గంలో (1) హన్మకొండ టూ సన్నూర్ (2) హన్మకొండ తిర్మలాయవల్లి (3) బండేచాపురం, సాగరం, (4) హన్మకొండ టూ చవిటిపల్లి. రామాపురం, కోడూరులకు బస్‌లు నడపటానికి నోటిఫికేషన్ జరిగినా ఇంతవరకు చర్యలు తీసుకోనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

వరంగల్ జిల్లా నర్సంపేట తాలూకా చిన్నకొండ టూ వర్షతగిరి వరకు జిల్లా పరిషత్ మెటల్ రోడ్ వున్నా ఆర్. టి. సి. వారు ప్రైవేటు యజమానులకు జంకి బస్‌లు వేయనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

హన్మకొండలో కొత్తగా నిర్మాణం అయిన బస్ డిపోలో టెలివిజన్ మరియు గ్రామఫోన్ సెట్లు ఏర్పాటుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/-for Transport Department by Rs. 100/-

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజక వర్గంలో ప్రసిద్ధ మల్లికార్జున దేవాలయం వున్న అయినవూర్ కు ఆర్ టి. సి. మొదట బస్ వేసి తిరిగి రద్దుచేసినందుకు నిరసనగా—

Sri C. Janga Reddy:— Sir, I beg to move :

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 1/-

ఆర్. టి. సి. వాండ్లు కేవలము ఎన్. జి. ఓలకు బస్ పాసు యిచ్చి మిగతా వుద్యోగులైన ఉపాధ్యాయులకు బస్‌పాస్ యివ్వనందులకు నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

వరంగల్ జిల్లా నుండి పర్కాలకు దామెర ద్వారా, మరియు మల్లారెడ్డిపల్లి ద్వారా బస్సులు నేటి వరకు నడుపనందులకు నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

వరంగల్ జిల్లాలోని పెద్దకొడెపాక [పర్కాల తాలూకా] మొగుళ్ళపల్లి, గరిమిళ్ళపల్లి, కొత్తపల్లిగాని, కొత్తపల్లి [మోదతల] వరకు బస్సులు నడుపనందులకు నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

హైదరాబాదు నుండి పర్కాల సూపర్ ఎక్స్‌ప్రెస్ గాని సూపర్ డీలక్స్ గాని ప్రజలకు కోర్కెలను మన్నించనందులకు నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

గ్రామీణ ప్రాంతములలో ఉద్యోగస్తులకు పట్టణ ప్రాంతములలో మాదిరిగా బస్ పాస్ సౌకర్యము కల్పించనందుకు నిరసనగా-

To reduce the allotment of Rs 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

నర్సంకేల నుండి పర్కాలకు వరంగల్లు జిల్లాలలో రామాముల్లంపల్లి ద్వారా బస్సు వేయనందుకు నిరసనగా-

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

వరంగల్లు జిల్లా పర్కాలకు అవసరమున్న బస్సులు నడుపనందుటకు నిరసనగా-

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

వరంగల్లు (స్టేషను) నుండి పర్కాలకు బస్సు నడుపుమని ప్రజలు ఎన్ని విజ్ఞప్తులున్నా నడపనందులకు నిరసనగా-

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

వరంగల్లు జిల్లాలో పర్కాల తాలూకా జగ్గయ్యపేట గ్రామమునకు రోడ్డు బాగుగానున్నా నేటి వరకు ఆర్. టి. సి. బస్సు వేయనందులకు నిరసనగా-

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

వరంగల్లు డిపో సూపర్ డీలక్స్ బస్సు వానకు కురిసినందుకు దానిని యింత వరకు బాగుచేయనందులకు నిరసనగా-

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs 100/-

సూర్యపేట డిపో, కడప డిపో వారు వరసగా 18-9-78 మరియు మే నేలలో బస్సులు నడుపకుండా ఆర్.టి.సి. ఉద్యోగులు చిన్న విషయమునై సమ్మె చేయుటకు నిరసనగా-

Dr. V. S. R. Krishna Rao :— Sir, I beg to move:

To reduce the allotment of Rs 7,96,14 000/- for Transport Department by Rs. 100/-

For not providing sufficient amenities for passengers in the district level. Bus stations are not constructed at Badvel and Porumamilla in Cuddapah District.

Mr. Deputy Speaker :—Cut motions moved.

Sri Ch. Rajeshwara Rao : —Sir, I beg to move:

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs. 100/-

For failure to construct a cause way across Sarada river at Venkupalem, hamlet of Sitanagaram, Anakapalli Taluk, Visakhapatnam District. so as to unable transportation of sugar-cane to the Thummapalle Sugar Factory.

To reduce the allotment of Rs 10,42 10,000 for Public Works by Rs 100/-

For failure to take up the construction of by-pass road at Anakapalli, Visakhapatnam district despite the acute congestion of traffic in the town.

Sri S. Jaipal Reddy : —Sir, I beg to move·

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs.100/-

The bad condition of the roads in the state including the, National Highways.

To reduce the allotment of R. 10,42,10,000/- for Public Works- by Rs 100/-

To highlight the need to undertake a crash programme of laying rural roads and connecting villages with the market centres within a period of 5 years.

To reduce the allotment of Rs. 10,42,10,000- for Public Works by Rs. 100/-

To emphasize the urgency to take up the coastal road, if necessary with the help of International Agencies

Sri Poola Subbaiah : —Sir, I beg to move:

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs 100/-

ప్రకాశం జిల్లాలోని పొదిలి తాలూకా, కనుమల కనమ రోడ్డును తగినంత వెడల్పు చేయక, తగిన వర్షాట్లు చేయనందున ప్రమాదాలు జరుగుచున్నందున నిరసనగా—

Sri M. Omkar : —Sir, I beg to move:

To reduce the allotment of Rs. 10, 42,10,000/-for Public Works by Rs. 100/-

Since the Government have failed to get the Narsempet–Warangal P W D. road repaired which is in dialapilated conditions

To reduce the allotment of Rs 10,42,10,000/- for Public Work by Rs 100/

Since the Government have failed to re-pay all national highway roads, state high-way roads and district High-ways roads in State in general in Warangal district in particular and for the failure of taking over the Z.P. Roads.

Sri Ch Vittal Reddy :—Sir. I beg to move.

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs 100/-

మెదక్ జిల్లా నర్సాపూరు తాలూకాలోని గ్రామం కవుడిపల్లిలో ఉస్మానియా మెడికల్ కాలేజీ శిక్షణ కేంద్రము భవన నిర్మాణములో జాప్యము జరుగుతున్నందుకు గాను నిరసనగా—.

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూరు తాలూకలోని నూతిమూరులోవున్న హాస్పిటల్ భవన రిపేరుచేయటలో నర్సాపూరు హెడ్ క్వార్టర్స్‌లో వున్న పోలీసు స్టేషను రిపేరు చేయుటకు, సంపూర్ణంగ విఫలమైనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 10,42,10,000/—for Public works by Rs. 100/—

అవినీతి దూబరా, లంచగొండి విధానము అరికట్టటానికి తీవ్రమైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా–

To reduce the allotment of Rs, 10,42,10,000/— for Public Works by Rs. 100/—

మెదక్ జిల్లాలో, జిల్లా పరిషత్తు నుండి అప్పగించిన రహదారులకు అవుసరమైన రిపేరును చేయుటములో వున్న మెటలి గు కాపాడుటలో తీవ్రంగా విఫలమైనందుకు నిరసనగా–

To reduce the allotment of Rs. 10,42,10,000/— for Public Works by Rs. 100/—

మెదక్ జిల్లా నర్సాపూర్ తాలూకాలోని చిటుకలాగు పట్నం చెర్వు వరకు వున్న రహదారిని రిపేరు చేయుటలోను, నిర్మించటంలో విఫలమైనందుకు నిరసనగా–

Sri K. B. Siddaiah:— Sir I beg to move.

To reduce the allotment of Rs. 10,42,10,000/— for Public Works by Rs. 100/—

చిత్తూరు జిల్లాలో తడుకు రైల్వే స్టేషను నుండి సీతారామపురం - కుటుంబాదుల మీదుగా అనుపల్లె వరకు వుండు రోడ్డును ఆర్. అండ్ బి. వారు తీసుకొనుటలో విఫలమైనందున నిరసనగా-

To reduce the allotment of Rs. 10,42,10,000/— for Public Works by Rs. 100/—

చిత్తూరు జిల్లాలో కొత్తపల్లె మిట్టనుండి పెదురకుప్పం వరకు - పచ్చిక పల్లం నుండి తిరుపతి వరకు వున్న రోడ్డును ఆర్. అండ్ బి. తీసుకొనుటలో విఫలమైనందున నిరసనగా

To reduce the allotment of Rs. 10,42,10,000/— for Public Works by Rs. 100/—

చిత్తూరు జిల్లాలో గంగాధరం నెల్లూరు నుండి బలిజకండిగ వరకు వున్న ఆర్. అండ్ బి. రోడ్డును మరమ్మత్తు చేయనందున నిరసరగా -

To reduce the allotment of Rs. 10,42,10,000/— for Public Works by Rs, 100/—

చిత్తూరు జిల్లాలో వడమాలపేట నుండి-నడవలూరు మీదుగా రామచంద్రాపురం వరకు వున్న రోడ్డును ఆర్. అండ్ బి. లో చేర్చుకొనుటలో విఫలమైనందున నిరసనగా -

Sri C. Janga Reddy :— Sir I beg to move.

To reduce the allotment of Rs. Rs. 10,42,10,000/— for Public Works by Rs. 100/—

As the Government could not take up this construction o the following roads which have been taken from the Zilla Parishad vide G.O.Ms. No. 626, dated 22-9-77.

1. Olkullu to Madipalli link road.

2. Rangasaipet to Chinta Nekkarda.

Sri N. Raghava Reddy :— Sir, I beg to move.

To reduce the allotment of Rs. 10,42,10,000/— for Public Works by Rs. 100/—

జిల్లా పరిషత్తులనుండి తీసుకొబడిన రోడ్డుపై పనిచేయు గ్యాంగ్ మెన్స్‌ను తీసుకోకుండా రిటైర్ అయిన వారి స్థానములు భర్తీ చేయకుండా చెంపరరీగాను మూతన గ్యాంగ్ మెన్స్‌ను నియమించుకొని వారికి హక్కు లేర్పడకుండా ప్రయివేటు

యజమానులు ప్రభుత్వ చట్టాలనుండి తప్పించుకోజూచినట్లు వ్యవహరిస్తూన్న ప్రభుత్వ విధానానికి నిరసనగా-

Sri A Vasudeva Rao :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 10,42,10,000/— for Public Works by Rs. 100/—

జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులలోని రోడ్లను (ఆర్. అండ్ బి.) స్వాధీనం పరచుకొని అవసరమైన యింప్రూవ్ మెంట్స్ మరియు మెయిన్ టెనెన్స్ కార్యక్రమములు చేపట్టుటలో ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి-

Sri C. Janaga Reddy:— Sir, I beg to move:

To roduce the allotment of Rs 10, 42, 10,000/- for Public works by Rs 100/-

వరంగల్లు జిల్లాలో పి. డబ్ల్యు డి ములుగు రోడ్డు ఆకెపల్లి నుండి కంతాత్మకూరు పి. డబ్ల్యు డి రోడ్ వరకు మరియు పి. డబ్ల్యు. డి రోడ్ ములుగునుండి పి. డబ్ల్యు. డి రోడ్ రాజిపేటవరకు లింకురోడ్డు వరసగా 14 కి.మీ. 18 కి.మీ.లను పి. డబ్ల్యుడి జెడ్. పి.నుండి తీసుకొని పూర్తిచేయనందులకు నిరసనగా-

Sri B. Machandra Rao:— Sir, I beg to move:

To reduce the allotment of Rs.10,42 10,000/-for public works by Rs.100/-

As no repairs and maintenance done for PWD road from Malakajigiri railway Station to Moulali Hyderabad District.

Dr V.S.R Krishna Rao:— Sir, I beg to move :

To reduce the allotment of Rs.10,42,10,000/— for Public works by Rs.100/—

For not taking up the important road linking the two pilgrim centres via. ahobilam (kurnool Dist) and Jyoth in Cuddapah (Dt.).

Mr. Dy. Speaker :— Cut motions moved.

Sri N. Raghava Reddy:- Sir. I beg to move:

To reduce the allotment of Rs 63 ,45 20,000/- for Road Development by Rs. 100/-

సూర్యాపేటనుండి చూపాడు వరకు ఉన్న రోడ్డు బస్సులు నడవని స్థితిలోపడి బాధ పడుచున్న ఇప్పటికి మరమ్మతు చేయబూనుకోని విధానానికి నిరసనగా-

Sri C. Janga Reddy :—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 63,4 5,20,000/-for Road Development by Rs.100/-

కోల్ మైన్ రోడ్, జెల్లంపల్లి నుండి కోత్తగూడెం వరకు చేయవలసిన రోడ్డును ప్రధమప్రతిపాదనకు వ్యతిరేకముగా వున్న రోడ్డునే గోదావరిఖని ఏటూరునాగారం వరకువిస్తరింప చేయుటకు నిరసనగా-

Sri N. Raghava Reddy .—Sir, I beg to move.

To reduce the allotment of Rs. 63,45,20,000/- for Roads Development by Rs 100/-

నల్లగొండ జిల్లాలోని మూసిరోడ్డు చేపట్టకుండా జాప్యం చేస్తూ కట్టంగూరు నుండి ఈతులాంరోడ్డు కడపరిను డి గురిజాలరోడ్డు మరమత్తులు చేసి ఆర్ .టి సి. బస్సుల రాకపోకలకు తోడ్పడని విధానానికి నిరసనగా—

Sri V.Sobhanadreeswara Rao :—Sir, I beg to move:

To reduce the allotment of Rs 63,45 20,000 for Roads Development by Rs.100/—

For the failore of the Government in alloting necessary funds for laying back top roads between (I) Manta do and Lankapalli via Krishnapuram (ii) Vuyyuru and Illuru via Penamakuru which are at present in worst condition and most essential for transportation of sugar cane to K C.P. Sugar Factory at Vuyyuru.

Sri A. Venkateswarulu :—Sir, I beg to move;

To reduce the allotment of Rs. 63,45,20,000/- for Roads Development by Rs.100/—

For not providing funds for widening of Guntur Kurnool Road and forming any new road in Vinukonda taluk.

Deputy Speaker :—Cut motion moved .

శ్రీ సి హెచ్.వరుసురామనాయుడు :-అధ్యక్షా, మనకు వున్న ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటులో ఎపియస్ ఆర్‌టిసి చాల ప్రాముఖ్యమైనది, చాల ప్రధానమైనది అనేక విప్లవ నిర్ణయాలతో గొప్ప సేవా కార్యక్రమం కొరక్తె రోడ్ ట్రాన్స్ పోర్టు కార్పొరేషనుని ఏర్పాటు చేశారు. 11-1-1958 నాడు ఏర్పాటు చేశారు. అంటే 20 ఏండ్ల కాలము అయినది. అంతకుముందు 26 సంవత్సరాలుగా ఇక్కడ వుంది. అంటే మొత్తము 46 ఏండ్లు దీని జీవితకాలము. 46 ఏండ్ల జీవితకాలములో చేతలకంటే మాటలలోనే ఎన్నో మెరుపులు చూపిస్తున్నారు. దాని ఆబ్జెక్టివ్స్ చాల బ్రహ్మాండగా చెప్పారు. To exercise its power as progressively to provide or secure or promote the provision of an efficient, edoquate,economical land properly co-ordidinated system of Road Transport Serviceses in the State ఎంత చక్కగా నడుస్తున్నాయి అంటే విశాఖపట్టణం నుంచి పార్వతీపురం వచ్చే లోపల బస్సు మూడు సార్లు ఆగిపోతూ వుంటుంది. బస్‌లో 60,70 మందిని కూరుతారు. ప్రైవేట్ ఆపరేటర్స్‌కంటె అన్యాయంగా వుంది. ఇంతకంటె ఆశ్చర్యంగా కన్పించే సంస్థ యింకొకటి కన్పించదు పెద్ద సంస్థ. దేశములో

నాలుగవ సంస్థ. మన రాష్ట్రములో మొదటి సంస్థ. జాతీయం చేయబడిన సంస్థ. కవర్షియల్ అండర్ టేకింగ్ మాత్రమే కాకుండా సోషల్ సర్వీస్ ఎంత బాగా వుంది? బస్‌లు దారిలో ఆగిపోతే రిపేరు చేసే దిక్కులేదు. మెకానిక్ ఎప్పుడు వస్తాడో, ఎప్పుడు రిపేరు చేస్తాడో తెలియదు. ఇంతలో ఇంకొక బస్ ఏదైనా వచ్చి, దానిలో స్థలము వుండి, తీసుకువెళితే వెళ్ళడం, లేకపోతే లేదు. అట్లాగే పడిగాపులు పడి కూర్చొనడం, ఇది దీని ఎఫిషియన్సీ. 85 కోట్ల రూపాయల ఇన్వెస్ట్‌మెంటు. అక్టోబరు 2 నుంచి అన్ని రూట్స్‌లో జాతీయం చేస్తున్నామని అన్నారు. అక్టోబరు 2 నుంచి గ్రామ ప్రాంతాలలో కూడ బస్‌లు నడుపుతున్నామని మంత్రిగారు అన్నారు. అన్ని గ్రామాలకు చేయడం అంటే అది పట్టి అభూత కల్పన. ఎందుకు యిటువంటి ప్రకటనలు చేస్తారు? అమలు చేయగలిగితే చెప్పాలి. లేకపోతే మంత్రుల స్థాయిలో అట్లా చెప్పడము మంచిది కాదు. 6 మాసాలలో అన్ని గ్రామాలకు బస్‌లు నడిపిస్తున్నామని ప్రభుత్వం తరపున ట్రాన్స్‌పోర్టు మంత్రిగారు చెప్పిన విషయం అందరికి తెలుసు. కొత్తగా చెప్పే విషయం కాదు. ఎంతో హాస్యాస్పదమైనది. దిగువ లెవెల్‌కి పోయి ప్రచారపు మాటగా చెబితే హాస్యాస్పదమవుతుంది. కంచెప్పు అవుతుంది. గవర్నమెంటు అంటే ప్రజలలో గౌరవము రావాలి. కాని కంచెప్ట్ వచ్చే విధంగా ప్రకటనలు చేయడం చాల అన్యాయం, అవాంఛనీయమని మనవిచేస్తున్నాను.

ఇక, పాసెంజర్స్‌కు ఎమినిటీస్ ఎంతవరకు కలుగచేశారనేది చూస్తే 11.30 a.m. ముందుగా బస్ షెల్టర్స్ గురించి చెప్పాలి. ప్రైవేటు వారు దానధర్మాల ద్వారా అయినా వసూలు చేసి చిన్న చిన్న షెడ్స్ కట్టారు. ఆర్.టి.సి. వారు బస్ షెల్టర్స్ విషయంలో శ్రద్ధ తీసుకోవడం లేదని మనవిచేస్తున్నాను. పర్తి పది మైళ్ళకు ఒక బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అక్కడ ప్రయాణీకులకు భోజన సౌకర్యం కూడా కలుగచేయాలి. నాలుగు బస్ స్టేషన్స్‌లో రెస్టు హౌసెస్ కట్టారు. విశాఖపట్టణ, విజయవాడ, హైదరాబాదు, వరంగల్లులలో కట్టారు. మిగిలిన దేశం సంగతి ఏంచేశారో తెలియదు. కట్టిన చోట కూడా స్టాఫ్‌కు ఒక రేటు, పాసెంజర్స్‌కు ఒక రేటు ఏర్పాటు చేశారు. స్టాఫ్ అంటే ఎక్కువ జీతాలు తీసుకుంటూ పొజిషన్ బాగా వున్నవారు వారికి సగం రేటుకు ఇస్తున్నారు. మిగిలిన వారు ఫుల్ రేటు చెల్లించాలి. లెజిస్లేటర్స్ ఎంత చెల్లించాలో నిర్ణయించలేదు. లెజిస్లేటర్స్‌కు కూడా అవసరమైన ఎమినిటీస్ అండ్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేయాలని మంత్రిగారు ఎందుకు మర్చిపోయారో తెలియదు.

ఇక బస్సుల కెపాసిటిని ఫిక్స్ చేసినా కూడా ఎక్కువ పాసెంజర్స్‌ను ఎక్కించుకుంటున్నారు. గవర్నమెంటు తరపున నాను వైయొలేట్ చేయడం జరుగుతున్నది. మేనేజిమెంటువారు ఎక్కువ మందిని తీసుకోవలసిందని చెబుతున్నారని స్టాఫ్ వారే అంటున్నారు. ఏది చేయదలచుకున్నా దానిని లీగలైజ్ చేయండి. 50 మంది కూర్చొనటానికి 20 మంది నిలబడటానికి వీలున్నదని చెప్పండి. ప్రభుత్వ పైడ్ నుండే అరాచకం రావడం మంచిది కాదు. ఇక

స్టాఫ్‌లో డిసిప్లైన్ చూస్తే పూజ్యంగా వుంది. ప్యాసెంజర్స్‌ను గౌరవంగా చూడటం లేదు. వారు పబ్లిక్ సర్వెంట్స్‌గా వ్యవహరించడం లేదు వారు మర్యాదగా వ్యవహరించకపోవడం వల్లనే తంటాలు వస్తున్నాయి. స్టూడెంట్స్ కంసే అన్యాయంగా తయారై కొట్లాటలకు దిగుతున్నారు. సొంపేటలో అలా జరిగింది, హైదరాబాదులో అలా జరిగింది, విశాఖపట్టణంలో అలా జరిగింది స్టాఫ్ రిజర్వాలతో పోట్లాడుతున్నారంసే డిసిప్లైన్ ఎంత తగ్గిపోయిందో ఆలోచించండని కోరుతున్నాను. దీనిని గురించి తీవ్రంగా ఆలోచించి చర్యలు తీసుకోవాలని కోరుకున్నాను. ఈ సంవత్సరంలో నేషనలైజేషన్ పూర్తిగా అన్ని ప్రాంతాలలో చేస్తామని చెప్పారు, ఎట్టి ఆలస్యమూ, జంకూ లేకుండా తప్పకుండా చేస్తామని హామీ ఇవ్వాలని కోరుతున్నాము. 11 వందల బస్సులలో 600 రిప్లేస్ చేస్తామని, 500 బస్సులు కొత్తవి వేస్తామని చెప్పడం వల్ల కొంత అనుమానం కలుగుతున్నది. శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో వెనుకబడిన ప్రాంతాలు చాలా వున్నాయి అక్కడ నేషనలైజేషన్ ప్రవేశపెడతామని 1975 లో అప్పటి ట్రాన్స్‌పోర్టు మంత్రి చొక్కారావుగారు చెప్పారు ఆయన మాటగట్టిగా వుంటుంది కాని ఆయన ఆ పని చేయలేకపోయారు. విశాఖపట్టణంలో నేషనలైజేషన్ ఇంట్రడ్యూస్ చేస్తామన్నారు, అది వాయిదా పడింది. ఇప్పటికైనా వాయిదా వేయకుండా నేషనలైజేషన్ పూర్తి చేస్తామని మంత్రి గారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

ఇక, ఇంటర్ స్టేట్ బస్ రూట్స్‌కు సంబంధించి 41 స్కీములు కనబడుతున్నాయి. 81 బస్సులు నడుపుతున్నామని చెప్పారు. ఇంత తక్కువగా ఎందుకు వున్నాయో వివరించాలి. నా తాలూకాకు మూడు స్టేట్సులో సంబంధం వుంది. అదేవిధంగా శ్రీకాకుళం జిల్లాలో, విశాఖపట్టణం జిల్లాలో చాలా సైబిల్ ఏరియాస్ వున్నాయి. అక్కడ నేషనలైజ్ చేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వాటిగుండా ఇంటర్ స్టేట్ వెళ్ళే బస్సు రూట్స్ వున్నాయి. ఆ రోడ్లు అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. 20 సంవత్సరాలైనా వాటిని బాగు చేయకపోవడం ప్రభుత్వ ఇనెఫిషియన్సిని చూపుతున్నది. ఇక లాభాలు చూస్తే కూడా సంవత్సర సంవత్సరానికి తగ్గిపోతున్నది. అలాగే ప్రజల సౌకర్యాలు కూడా తగ్గిపోతున్నాయి.

ఇక అన్నింటికంటే ప్రధానమైనటువంటిది. విలేజ్ రోడ్సు డెవలప్‌మెంటు. వారికి ఫండ్సు ఎక్కువయివ్వాలి. లేకపోతే ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు ఫేల్ అయిపోతుంది. హైదరాబాదులోనో విశాఖపట్నంలోనో 30,40 బస్సులు వేస్తారు, పట్టణాలలోనే వేస్తున్నారు. నోరు వున్న వారిదే రాజ్యం? సర్వ సౌకర్యాలు అన్ని వారికేనా? ట్రాన్స్‌పోర్ట్ మినిస్టరు గారు రూరల్ ఏరియానుండి వచ్చినవారు కార్యదక్షత కలిగిని వారు. పట్టుదలతో గ్రామాలలో బస్సులను వేసే ఏర్పాటును చూడాలి అని కోరుతున్నాను. పార్వతీపురములో ఒక బస్సు స్టేషను కట్టాలని స్థలం తీసుకొని 15 ఏండ్లు అయింది. ఆ వది ఎకరాల భూమిని తీసుకొని కట్టించమంసే కట్టించడం లేదు. నత్తనడకగా

వ్యవహారం సాగుతున్నది. ఎ.పి.ఎస్. ఆర్.టి.సి వ్యవహారం సోషల్ సర్వీసు కోరకు త్వరగా జరగడం లేదని మంత్రిగారికి చెబుతున్నాను. ఈ విషయాల గురించి యోచించి తగినటువంటి హామీలు ప్రజలకు యివ్వవలసిందిగా మనవి చేస్తున్నాను.

మరో విషయం ఆర్ టి.సి కి కావలసిన యింజన్లను పై నుండి కొనుగోలు చేయడం జరుగుతున్నది. అవసరమైతే ఎడిషనల్ గ్రాంటు యిచ్చి మనమే ఎందుకు తయారు చేయకూడదు? దానివల్ల లాభం వస్తుందని చెబుతున్నారు. ఈ సంస్థకు యింజన్లు కొనడం వల్లే ఎక్కువ ఖర్చు అవుతున్నది. ఆ సంస్థకు కావలసిన యంత్రాంగం లేనందున ఎక్కువ బస్సులు కట్టడానికి అవకాశం లేకుండావుంది. వర్క్‌షాపు లేక ఫ్యాక్టరీ కట్టి కావలసిన మెషినరీ కనస్ట్రక్ట్ చేయడానికి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

పోతే ఎం.ఎల్.ఎ. లకు బస్సు పాసులు యిస్తున్నారు. ఎం.ఎల్.ఎ లు వారి సతీమణులను అవసరమైతే ఒక అటెండెంటును తీసుకుపోవడానికి స్టేటు మొత్తం మీద అన్ని ప్రాంతాలకు పోవడానికి ఏర్పాటు చేయడం కనీస న్యాయం. ఎం.ఎల్.ఎ లు వారి డ్యూటీస్ నిర్వాహణ చేయడానికి పనికి వస్తుందని ఆ విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

ఇక పబ్లిక్ వర్క్స్. డిపార్టుమెంటు ప్రఖ్యాతి ఎల్లప్పుడు చెప్పుకుంటున్నాము. దాని ఖ్యాతి దేశమంతా పోతున్నది. ప్లండరు వేస్ట్ డిపార్టుమెంటు అనే పేరు వుంది. పబ్లిక్ ఖజానాను డేబులో వేసుకునే నిపుణత కలిగినటువంటిది అనే ప్రఖ్యాతి వుంది. పూర్వము పి డబ్ల్యు డి. లో యిరిగేషను వుండేది. ఇప్పుడు పంపకం, అబ్జార్వ్ ఎక్కువ అయ్యాయి. అందుచేత బడ్జెటులో సగము ప్రజా కార్య కమాల నిమిత్తం వినియోగపడితే చాలా సంతోషం ఈ విషయములో ప్రభుత్వమువారు మంత్రిగారు యింకా ఎక్కువ శ్రద్ధ తీసుకొని బడ్జెటరీ ఎలాట్ మెంటులో ఎక్కువ పనులకు వెళ్ళి ఎక్కువ యితరత్రా పోయే విధంగా చూడాలని కోరుతున్నాను. 68 కోట్ల 45 లక్షల 20 వేల రూపాయలు రోడ్సు డెవలప్ మెంటు కొరకు 10 కోట్ల 42 లక్షలు బిల్డింగ్సు కొరకు పెట్టారు. ఆ 68 కోట్లలో పది కోట్ల చిల్లర పంచాయతీరాజ్ ఎలాట్ మెంటు. అంటే 10 కోట్ల 98 లక్షలు పంచాయతీరాజ్‌కు మున్సిపాల్టీలకు ఎలాట్ మెంట్ అయితే గ్రామాలలో రోడ్సు డెవలప్ మెంటు ఏ విధంగా జరుగుతుంది? ఎంత కాలము పట్టణ వాసులకే సౌకర్యాలు. గ్రామాలలో వుండేవారు పట్టణవాసుల ఎక్స్ ప్లాయిటేషన్ కొరకు వినియోగపడుతున్నారు. వారిని అన్ని విధాల వినియోగించుకుంటున్నారు. ఇక్కడ అసెంబ్లీలో వుండే సభ్యులలో నాల్గింట మూడు వంతులు గ్రామాల నుండి వచ్చి శ్రద్ధ తీసుకోనప్పుడు We are guilty of gross dereliction of duty. We have conscience, we have individuality. They have come from a stock for which there is highest injustice done by this House continously for so many years. We have to raise our voice, we have to protest and see that justice is done

అని వినవి చేస్తున్నాను. అందుచేత యీ 11 కోట్లు కాదు. 68 కోట్లలో 58 కోట్లు అయినా గ్రామాల రోడ్ల కొరకు వినియోగింపబడే ఎలాట్ మెంటు కావాలి. ఆ విధంగా రోడ్ల కొరకు వినియోగపడినవాడే మీరు చెప్పినట్లు యింకా ఆరు నెలల్లో అన్ని గ్రామాలకు బస్సులు పంపిస్తామని చెప్పిన డాంబికము కార్యరూపం దాల్చదు. పట్టణాలకు తారు రోడ్లు వేస్తారు. గ్రామాలలో ఎన్ని వేశారు? డబ్బు వారి నుండి వస్తుందా? పంటలు పండించి తిండి పెట్టేది వారు, అది తిని వారి నెత్తిన ఎక్కుతారా? ఇంతకంటే అక్రమమైన విషయం మరొకటి లేదు. కాబట్టి పట్టణాల రోడ్ల రిపేర్లు ఒక సంవత్సరం మాని వేయండి. పెవన్స్ ఆర్ నాట్ ఫాలింగ్. గ్రామాలకు బస్సులను పంపిస్తామని వాగ్దానం చేశారు గాబట్టి ఆ విధంగా చేయాలి. ఇక జిల్లా పరిషత్తు రోడ్లను కేంద్రం చేశారు. జిల్లా పరిషత్తులు 1959లో వచ్చినవి. 20 ఏండ్లు అయింది. 22 జిల్లాలలో 8976 కి.మీటర్లు వున్నాయంటే ఇంతకంటే హాస్యాస్పదమైన విషయం మరొకటి లేదు, ఈ మాట చెప్పడం సిగ్గు కలగజేసే పరిస్థితి. ఇటు వంటి పరిస్థితి లేకుండా జిల్లా పరిషత్ రోడ్లను పంచాయతీలు వేసిన రోడ్లను వెంటనే ఆర్ అండ్ బి కేంద్రం చేయాలని మనవి చేస్తున్నాను వారు రోడ్లు వేయాలంటే యింత మన్ను పోస్తారు. అది పోతుంది, బండ్లు పోలేవు, మనుష్యులు నడవ లేరు. కంకర, రాయి, యిసుక పట్టణవాసులు అనుభవించడానికే నోచుకున్నారా? బాధపడడానికే గ్రామీణులు నోచుకున్నారా? కంప్లీటుగా గ్రామాలు అంతా పంచాయతీరాజ్ నుండి కేంద్రం చేసిన రోడ్స్‌కే వినియోగించేట్లు చేయాలని మనవి చేస్తున్నాను.

ఇక టోల్స్ విషయం బ్రిడ్జెస్, ఓవరుబ్రిడ్జెస్ వున్నాయి. పది లక్షలు ఖరీదు చేసే బ్రిడ్జిపైన వెళ్ళే వెహికల్స్‌కు టోల్ టాక్స్ అన్నారు. ఆనాడు పది లక్షలు అని నిర్ణయం చేశారు. అదే బ్రిడ్జి యిప్పుడు 20 లక్షలు అవుతుంది. అందుచేత 20 లక్షల వరకు ఆ లెవలును పెంచి టోల్ టాక్సు వసూలు చేయడం న్యాయం. ఆ విషయం ఆలోచన చేయాలి. రైల్వే లెవల్ క్రాసింగు వద్ద ఓవరు బ్రిడ్జెస్ విషయం ఉంది. మనము సగము డబ్బు యివ్వడం, సెంటరును సగము యివ్వమని చెప్పడం జరుగుతున్నది. మనము దాని కొరకు ఎక్కువ ఎలాట్ మెంటు చేసి సెంటరు నుండి కూడ ఎక్కువ కోరాలి. ఓవరు బ్రిడ్జెస్ చాలా అవసరం. గ్రామాల నుండి వెహికల్స్ మీద వెళ్ళాలంటే గంటల కొద్దీ క్రైము వేస్ట్ అవుతున్నది. గేటు వేశారంటే అరగంట పైన క్రైము వేస్ట్ అవుతుంది. లేబరు, క్రైము రెండు వేస్ట్ అయిపోతున్నవి. యటిలైజేషను ఆఫ్ క్రైము పోతున్నది. We must take them in to value. అందుకని ఎక్కువగా కాన్సెంట్రేట్ చేసి ఓవరు బ్రిడ్జెస్ కొరకు మనము ఎక్కువ ఎలాట్ మెంటు యిచ్చి సెంటరు నుండి ఎక్కువ తెప్పించాలని కోరుతున్నాను. సంతలకు కావలసిన రోడ్లు లేవు. గ్రామాలలో ఎన్నో షాండీన్ వుంటాయి. రోడ్లు లేవు, ఎక్నామిక్ యింపార్టెన్స్ అంటే ఏ మైల్స్ ఉన్నచోట నే మీరు ఎక్నామిక్ యింపార్టెన్సు అంటున్నారా?

సంత ఉండేది కూడా ఎకనమిక్ ఇంపార్టెన్సేనని నేను అంటాను. అది గ్రామానికి అవసరమైనది. సామాన్య జనం ప్రతిదినం పోయేది అది. అక్కడికి నిత్య అవసరాలకు పోతారు. వాటి కోరకు రోడ్లు లేకపోవడం మనకు సిగ్గుచేటని మనవి చేస్తున్నాను. దానిని గురించి ఆలోచించి సంతలకన్నింటికి, గ్రామాలలో ఉన్నటువంటి శాండీలకన్నింటికి రోడ్లు వేసే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మెయిన్ లెనెన్సు ఆఫ్ ది రోడ్సు గురించి రెండు విషయాలు చెప్పాలి. మనం మద్రాసువారి దగ్గర నుంచి ఈ విషయాలు మనం నేర్చుకోవాలేమో, మనకున్నటు వంటి చీఫ్ ఇంజనీరు మంచివాడే. అయినా ఎందుకు రోడ్లను క్రమంగా చేసుకోలేక పోతున్నామో నాకు అర్థం కావడం లేదు దీనిని గురించి మంత్రిగారు ఆలోచించాలి. మద్రాసునుంచి ఆంధ్రప్రదేశ్‌లోకి వచ్చేటప్పటికి కారు చప్పుడు డిఫర్ అవుతుంటట ఈ విషయం శ్రీ నీలం సంజీవరెడ్డి గారు చెప్పారు. నా కారు మద్రాసు నుంచి ఆంధ్ర ప్రదేశ్‌లోకి అడుగు పెట్టేటప్పటికి చప్పుడు తెలుస్తుందని అన్నారు Erstwhile Chief Minister of Andhra Pradesh who is now the President of India said that Now it is our common experience. .. ఈ సిటీలో ఆటోలో వెళ్ళితే నడుం విరిగిపోతుంది. నాలాంటి వాడికి కారులో వెళితే ఛార్జి ఎక్కువ. ఆటోలో వెళితే నడుం విరిగిపోతుంది. ఎమ్. ఎల్. ఎ క్వార్టర్సుకు వస్తూ ఉంటే ఆ రోడ్డు దగ్గర రెండు సార్లు ఆటో పైకెగురుతుంది. తారు రోడ్లకు కూడా లాంగ్ రేంజి పాలసీని డిస్‌పెన్స్ చేయాలని చెబుతున్నాను. సిమెంటు రోడ్లు వేస్తే బాగుంటుంది. మన ఆంధ్రప్రదేశ్‌లో సిమెంటు ఫాక్టరీలు ఎస్టాబ్లిష్ చేయటకు కావలసిన రా మెటీరియల్ ఉంది. సిమెంటు తక్కువ ధరకు వచ్చేటటువంటి పాలసీని ఎస్టాబ్లిష్ చేసి సిమెంటు రోడ్లు ఎందుకు చేయకూడదు? ఒక సంవత్సరం కాన్సి రెండు సంవత్సరాలు కాని రిపేర్సు మానివేసి ఆడబ్బుతో వేయండి. విశాఖపట్టణం రోడ్డు అధ్వాన్నమైన పరిస్థితిలో ఉంది. మనుష్యులు వెహికిల్సు మీద వెళుతూ ఉంటే ఎగిరిపోతారు. కాబట్టి ఈ రోడ్లు అనేవి లాంగ్ రేంజి పాలసీలో సిమెంటు రోడ్లు క్రింది ఎస్టాబ్లిష్ చేస్తే బాగుంటుంది. ఒక సిమెంటు రోడ్డు వేస్తే 80 సంవత్సరాల వరకు రిపేరు అక్కరలేదని నిపుణులు కూడా ఉన్నాయి. బిడ్జెస్‌మీద సిమెంటు రోడ్డు వేస్తున్నారు. ఒక బిడ్జిమీద 1934 లో సిమెంటు రోడ్డు వేశారు. దానిని బొబ్బిలి రాజుగారు ఓపెన్ చేశారు. అప్పుడు వేసినటువంటి రోడ్డు శిథిలం కాకుండా ఈనాటికీ చక్కగా ఉంది—కొద్ది కొద్ది రిపేర్సుతో. సిమెంటు రోడ్లవల్ల ఎక్కువ వదుపాయం ఉంటుందని ప్రభుత్వము ఎందుకు ఆలోచించడం లేదో తెలియదు. కాబట్టి దీనిని ఆలోచించాలని కోరుతున్నాను. 11-50 a.m

పోర్టస్, లైట్ హౌసెస్, షిప్పింగు ఉన్నాయి. ఇప్పుడు మూడు పోర్టులను బాగు చేస్తున్నామని అంటున్నారు. వాటికి అదెండు అవుతున్నాము అంటున్నారు. కళింగపట్టణం పోర్టు ఉంది. దీనివల్ల చాలా లాభం ఉంది. బోట్ ట్రాఫిక్‌కు అవకాశం ఉండేటటువంటిది. ఎక్కువమందికి ఎంప్లాయిమెంటు ఇచ్చేటటువంటిది. విశాఖపట్టణం హార్బరైతే అక్కడ ట్రేడ్సు ఉండి, మెషినరీఉంటుంది కనుక ఎక్కువ

ఎంప్లాయిమెంటుకు అవకాశం ఉండదు. కాని కళింగపట్టణం పోర్టు దగ్గర క్రేడ్ ఎక్కువవేస్తే ఎక్కువ బోట్సు ఆపరేషను ఉంటుంది. ఎక్కువమందికి ఉద్యోగాలు దొరుకుతాయి. కాని దానిని గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. అలాగే భీమునిపట్టణం ఉంది. నేను కన్యాకుమారి వెళ్ళాను. కన్యాకుమారి కంటె ఈ బీచ్ బాగుంటుంది. ట్రాన్స్‌పోర్టు మినిష్టరుగారు, పోర్టు మినిస్టరుగారు వెస్టిండీస్‌లో అక్కడికి విజిట్ చేస్తే దాని ప్రాముఖ్యత తెలుస్తుంది. యీ ప్రదేశాలను ఒకసారి చూసి వాటిని బాగుచేయడానికి, వాటిని అభివృద్ధి చేయడానికి ప్రయత్నించేయాలని మనవిచేస్తున్నాను. మన విశాఖపట్టణం పోర్టులోనే ఇంపోర్టెడ్ వస్తువులన్నీ దించడం జరుగుతున్నది. అలాగే విశాఖపట్టణం నుంచి ఎక్స్‌పోర్టు జరుగుతున్నది. ఏదో ఒకటి మరొక పోర్టునుంచి చేస్తే అక్కడ అభివృద్ధి అవుతుంది కదా. మన రాష్ట్రానికి డబ్బు వచ్చే పరిస్థితి, మన రాష్ట్రానికి ప్రాముఖ్యత వచ్చే పరిస్థితి, అభివృద్ధి చెందడానికి వీలైనటువంటి మార్గం ఉండగా దానిని గురించి ప్రభుత్వం ఎందుకు ఆలోచించదు. మంత్రివర్గం ఎప్పుడూ రాజకీయ ఎత్తుగడలతోనే వ్యవహారం చేస్తుందా? లాభదాయకమైన విషయాలలో మనసు పెట్టి దేశ శ్రేయస్సు కోసం పాటు పడాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఎ. ఎన్. శుక్ల (హరిశ్చంద్రపురం):—ఈ మధ్య రోడ్డుమీద యాదగిరి గుట్ట వెళుతూ ఉంటే ఒక స్లోగను కనిపించింది. "Communications speak of our civilisation" . . . దానిని గురించి నేను ఏమి అనుకోవాలో అర్థం కాలేదు. మనకు మంచి చీఫ్ ఇంజనీరుగారు ఉన్నారు. వారితో ఏమైనా చెబితే దానికి నిధుల కొరత ఉంది, లెజిస్లేటర్సు బాగా దెబ్బలాడి నిధులు తీసుకొని వచ్చి రోడ్లు బాగుచేయించాలి. అది మీ చేతులలో ఉందని చీఫ్ ఇంజనీరుగారు అంటారు. నిధుల కొరతవల్లనే రోడ్లు పని జరగడం లేదని నేను అనుకోవడం లేదు. మన ట్రాఫిక్ 20, 30 సంవత్సరాలలో 20 రెట్లుదాకా పెరిగింది. హెవీ వెహికిల్సు తిరగడం ఎక్కువ అయింది. అప్పుడు ఉన్న పరిస్థితులలోనే ఇప్పుడు కూడా రోడ్లు వేస్తున్నారు కాని కొత్త పద్ధతి ఆలోచించ లేదు ఏవిధంగా చేస్తే రోడ్లు బాగుంటాయని రిసెర్చి చేయాలి. ఈ హెవీ లోడ్సు తట్టుకోనడానికి రోడ్లు ఏవిధంగా ఫాం చేయాలి అని రిసెర్చి చేయటకు ఒక యూనిట్‌ను క్రియేట్ చేయాలి. 10, 15 టన్నుల లోడుతో లారీలు వస్తున్నాయి. ఆ హెవీ లోడుకు తారు రోడ్లు వేసినా పాడై పోతున్నాయి కాబట్టి దీని నిమిత్తం ఒక రిసెర్చి యూనిట్‌ను క్రియేట్ చేయాలని మనవిచేస్తున్నాను అదీ గాక ఇప్పుడు బిటుమిన్‌లో క్వాలిటీ అని విన్నాను, అందుచేత ఆ తారు రోడ్లు మానివేసి అస్ఫాల్ట్ రోడ్సు వేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. మద్రాసు రాష్ట్రంలో, కర్నాటక రాష్ట్రంలో ఆ విధంగా ఉన్నాయి. బెంగుళూరు టు బోంబే హైవే రోడ్డు ఉంది. దానిమీద గంటకు 60, 70 మైళ్ళ స్పీడులో వెళ్ళినా మనిషి శరీరం కదలకుండా వెళతాడు. మన రోడ్లమీద గంటకు 5, 6 మైళ్ళ స్పీడులో వెళ్ళడం కష్టం. దానికి మన ఇంజనీర్సు యొక్క, డిపార్టుమెంటుయొక్క లోపం కాదు దానికి కొత్త పద్ధతి, కొత్త ఆలోచన చేయాలి. ఎందువల్ల హెవీ ట్రాఫిక్‌కు, హెవీ లోడుకు మన రోడ్లు తట్టుకోలేకపోతున్నాయని ఆలోచించి దానికి తగినట్లు

కొత్త రోడ్లు ఫారం చేయాలని మనవిచేస్తున్నాను. పంచాయతీ రాజ్ రోడ్లు అని, ఆర్ అండ్ బి రోడ్లు అని, జిల్లాపరిషత్ రోడ్లు అని—ఇన్ని రకాల రోడ్లు మనకు ఉన్నాయి.అలాగ కాకుండా ఆ రోడ్లన్నిటిని ఒకే డిపార్టుమెంటు క్రిందకు తీసుకొని రావాలి. నా నియోజక వర్గంలో ఒక రోడ్డు ఉంది. అది కొంతవరకు ఆర్ అండ్ బి వారిది, కొంతవరకు పంచాయితీవారిది, కొంతవరకు జిల్లాపరిషత్ వారిది, మిగిలినది ఎవరిదో తెలియదు ఇంతమందిది ఈ రోడ్డు కావడంవల్ల దానిని ఎవరు మెయిన్‌టెయిన్ చేయడం లేదు ఎవరికివారు మాది కాదు, మాది కాదు అంటున్నారు. ఈ మధ్య దానిని ఆర్ అండ్ బి కి హ్యాండ్ ఓవర్ చేశారు. ఇంకా చానిలో కొన్ని బిట్లు ఉండిపోయాయి. ఆర్ అండ్ బి వారు, జిల్లా పరిషత్ వారు క్లెయిమ్ చేయని బిట్లు కొన్ని ఉన్నాయి. అది 32 కిలో మీటర్ల రోడ్డు. 1943 లో బ్రిటిష్ గవర్నమెంటు ఫ్యామిన్ రిలీఫ్ కోసము వేసిన రోడ్డు అది. అది సముద్ర ప్రాంతములో ఉన్న 50, 200 గ్రామాలకు కనెక్టెడ్ రోడ్డు. ఇప్పుడు తడమంచి ఇచ్చాపురము దాకా కొత్త రోడ్డు వేస్తాము అన్నారు గాని 12.00 noon
ఆ రోడ్డు వేస్తారో లేదో గాని ఇది కొంత భాగు చేస్తే అది వేయకపోయినా అనుమానం నివృత్తి అవడానికి ఇది ఒక కారణం అవుతుంది. ఈ డోలా పోలా రోడ్డు అనేది మాత్రం ఈ 32 కిలోమీటర్ల రోడ్డు అప్‌గ్రేడ్ చేయమని భాగు చేయమని కోరుతున్నాను. దీనిమీద 8 బస్సులు తిరుగుతున్నాయి. అది 1948 లో వేసింది. ఫిషర్ మెన్‌కి వచ్చే ట్రాఫిక్ అంతా దీనిమీద ఉన్నది. కాని మనిషి కూర్చుంచే కనపడనంతటి గోతులున్నాయి దీనిమీద. ఈ రోజువరకు ఒక్క రూపాయికూడా దీనిమీద ఖర్చు పెట్టలేదు. ఇది ఇమీడియట్‌గా ఈ సంవత్సరంలో చేకప్ చేయమని మనవి చేస్తున్నాను. మా శ్రీకాకుళం జిల్లాలో జి. ఎన్. టి. రోడ్డు, మరి ఏ మహానుభావుడు ప్రారంభించేడో గాని ఈ జి ఎన్. టి రోడ్డు 8 సంవత్సరాలు అయింది. ఒక ప్రక్క క్రెంచెన్ త్రవ్వేశాడు, వైడెన్ చేయడం కోసం, ఇంకో ప్రక్క మెటల్స్ వేసి పెట్టారు. అది 10 అడుగులు వెడల్పు రోడ్డు. ఈ గోతులలో దిగితే బండి పైకి రాదు. మనిషి రాడు. మెటల్ మీద వెడితే బండి తిరగబడి పోతుంది. ఎలాగ ఈ ట్రాఫిక్ వెళ్ళడం. ఆ కంట్రాక్టరు చాల పెద్ద ఆయన. ఆయనకు ఒక 20 లక్షల రూపాయలు గవర్నమెంటు ఎడ్వాన్సుగా యిచ్చింది, రోడ్డు వేగం వేయమని. ఆ 20 లక్షలు ఖర్చు పెట్టాడు. ఆయన కనిపించకుండాపోయాడు. 8 సంవత్సరాలు అయింది. దగ్గర దగ్గరగా 60, 70 మైళ్ళు రోడ్డు వివిధమైన ట్రాఫిక్‌కి అనుకూలముగా లేకుండా ఉంది. నర్సన్నపేట దాటి కాశిబుగ్గ చేరేలోపల ఏ బండి అయినా చెడిపోతుంది, అందులో ఉన్న మనుషులు అయినా పనికిరాకుండా పోతారు. అంత అధ్వాన్న స్థితికి దిగిపోయింది. దీనికి కారణం ఏమిటో నాకు అర్థము కాలేదు. మంత్రిగారు ఇమీడియట్‌గా వచ్చి ఇది పరిశీలన చేయాలి. కనీసం ఒక లక్ష రూపాయల చొప్పున ఒక ఎం. ఎల్. ఏ కు ఒక రోడ్డు చొప్పున ఇస్తే దానికి రెండు కోట్లు మూడు కోట్లుకన్న ఎక్కువ కాదు. మా ప్రయారిటీస్ ఫిక్సు చేసుకొని మేము ఇస్తాము. కనీసం కొన్ని రోడ్లయినా బాగుపడతాయి. తరువాత కాలేజీ బిల్డింగ్సు, జూనియర్ కాలేజస్, సీనియర్ కాలేజ్ బిల్డింగ్సు, రోడ్లు అండ్ బిల్డింగ్సువాళ్లకు అప్పజెప్పారు.ఆ బిల్డింగ్సు అప్పజెప్పిన రికార్డ్సు వాళ్ళ దగ్గర లేవు.

అప్పజెప్పేశాము అని చెప్పి జిల్లా పరిషత్తువాళ్లు సమితి వాళ్లు అంటున్నారు. మొన్న మా కొక్కిలి కాలేజీలో నేను కూర్చొని మాట్లాడుతూ ఉంటే ప్రిన్సిపాల్ తలక కొంచెం ప్రక్కగా కొంచెము పెంకులు, సున్నముతో ఉన్న ముక్క పడింది. కొద్దిలో తప్పింది కాని ఆయన తల బ్రద్దలు అయిపోయే పరిస్థితి వచ్చింది. ఆయనను అడిగితే ఇది ఆర్ అండ్ బి వారిదండి జిల్లాపరిషత్తు వారు చేయరు అంటారు. ఈ ఆర్ అండ్ బి వారు మాకు పౌండోవర్ కాలేదు అంటారు. అందుకోసం ఈ పరిస్థితి లేకుండా ఈ జూనియర్ కాలేజెస్ బిల్డింగ్సు పెంటనే కనీసం పెంకులు మన తలమీద పడిపోకుండాను గోడ పెచ్చులు రాలిపోకుండా గోడలు బ్రద్దలయిపోయి పిల్లలమీద పడిపోకుండా అది మాత్రం ఇమీడియట్‌గా చేకవ్ చేయాలి. దానికి దీనిలో ప్రొవిజన్ ఏమీ లేనట్లుగా ఉంది. కాబట్టి అది కూడా కల్పించవలసిందిగా కోరుతున్నాను తరువాత ట్రాన్స్‌పోర్టు. 78 అక్టోబరు 2 వ తేదీనాటికి అన్ని గ్రామాలకు బస్సులు నడిపిస్తామని అన్నారు. చాల సంతోషమైన విషయం. చాల ఏంబిషన్ ప్రొగ్రాము చేకవ్ చేశారు. మా జిల్లాలో 78 రోడ్లు మొత్తం అన్ని తాలూకాల నుంచి ప్రపోజు చేస్తే ఈ రోజువరకు ఒక్క రోడ్డుకి ఆపరేటు అయ్యే పరిస్థితి లేదు. దానికి కారణం మనం తయారు చేసిన రూల్సే మనకు అడ్డము రావడం. మనం పెట్టిన రూల్స్ కొత్త రోడ్డులు ఓపెన్ చేయడానికి అడ్డము వస్తున్నాయి. ఆర్. టి. సి వారు వారి బస్సులను వేసే పరిస్థితిలో లేరు. అది అందరూ తెలుసుకున్న యదార్థం దీనిలో క్రొత్తగా చెప్పేది ఏమీ లేదు. ఎందుకంటే ఉన్నబస్సులను రీప్లేసు చేయడానికి గాని ఉన్న సర్వీసులు సక్రమంగా మెంటెనెన్ చేయడానికి గాని దీనితోనే సరిపోతున్నది. క్రొత్తగా రూట్స్ ఓపెన్ చేసే అవకాశం లేదు. వారికి క్రొత్తగా ప్రయివేటు ఆపరేటర్స్‌కి ఇవ్వడానికి ఈ నేషనలైజేషన్ పాలసీ అడ్డు వస్తుంది. ఈ స్కీమ్స్ ఇచ్చేదానిలో ఒక గెజిట్ నోటిఫికేషన్ ఒక చిన్న మాట ఒకటి ఉంది. "The Existing holders of State Carriage Permits in respect of such routes or roads, which overlap not more than eight on the proposed route'..ఎగ్జిస్టింగు ఆపరేటర్ అన్నప్పుడు, కొత్త రోడ్డులో ఎగ్జిస్టింగు ఆపరేటర్ ఉండడు. ఆర్.టి.సి. వారు వెళ్ళరు. అమ్మ పెట్టదు. అడుక్కు తిననివ్వదు. బస్సు ఎట్లా వచ్చేది. అందుకని ఆ ఎగ్జిస్టింగు అన్నది తీసివేస్తే కొత్త అపరేటర్ రావడానికి అవకాశం ఉంటుంది లేదా మీరు వేయడానికి మీరు వేస్తాము అంటే అడ్డు ఏమీ లేదు. మీరు వేసే అవకాశం లేదు కనుక మా శ్రీకాకుళం జిల్లా గురించి నేను చెబుతున్నాను. క్రొత్త రోడ్డులు లేనిదే ఆర్. టి. సి. బస్సులు వేయడానికి అవకాశం లేదు కనుక ఎగ్జిస్టింగు ఆపరేటరు అన్న ప్రొవిజన్ అక్కడ తీసివేయకపోతే క్రొత్త బస్సు వేసే అవకాశం లేదు. క్రొత్త బస్సు వేసే అవకాశం లేనప్పుడు మన స్కీము అంతా కూడా పాడయి పోతున్నది. మనం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మరి నిలబెట్టుకోలేని వాళ్ళము అవుతాము కనుక ఆ మాట తొలగింపు చేసి కొత్త రోడ్డులో కనీసం ఎడ్యుకేటెడ్ అన్ ఎంప్లాయిడ్ అనేకమంది ఉంటారు. కాబట్టి మినీ బస్సు లాంటిది అయినా ఇవ్వమని కోరుతున్నాను. తరువాత తెలంగాణా ప్రాంతంలో మినీ బస్సులకు

20 సీటర్స్ 16 సీటర్ ఇస్తున్నారు. కాని మా జిల్లాలో 7 సీటర్స్, టాక్స పర్మిట్ ఇస్తున్నారు. పెద్ద వాన్ వేసుకున్నా టాక్సీ పర్మిట్ ఇస్తున్నారు. వారు ఒకరిని ఎక్కువ ఎక్కించినా ఓవర్ లోడ్ అవుతున్నది. అందుకోసం అక్కడ కూడా విలేజస్ కి పోయే మినీ బస్సులకు పర్మిట్స్ ఇస్తే అది కొంతవరకు సక్రమముగా ఆపరేటు అవుతుంది. ప్రజలకు సౌకర్యం కలుగుతుంది. ఆర్. టి. సి. బస్సుల విషయంలో మాత్రం ఈ తెలంగాణా ప్రాంతంలో బాగానే నడుస్తున్నాయి. రాయలసీమలో నడుస్తున్నాయి గాని మా శ్రీకాకుళం విశాఖపట్టణం జిల్లాలో మాత్రం దిక్కూ మొక్కూ లేకుండా ఉన్నది. ఏ విధంగా చెప్పాలో తెలియడం లేదు. ఎందుకంటే వాగు ఓవర్ లోడు చేయరు ఓవర్ లోడు చేయకపోతే పాసెంజర్లకు ఇబ్బంది. తగినన్ని బస్సులు లేవు ఉన్న ప్రయివేటు బస్సులు తీసివేశారు. పాసెంజర్స్ పెళ్ళిళ్ళ సీజనులో ఎండాకాలంలో ఎంత బాధపడుతున్నారో చెప్పడానికి వీలు లేదు కొన్ని బస్సులు మధ్యమధ్య తీసివేస్తారు. ఏ బస్సు ఉంటుంది ఏ బస్సు ఉండదు అనేది ప్రయాణీకులకు తెలియదు. అల్లా రద్దు చేయబడుతూ ఉంటాయి. అక్కడ మంచి బస్సులు వేయించమని కనీసం అక్కడ లాస్టు బస్సు అయినా కొత్తది వేయించమని చెబుతూ ఉన్నాను.

కళింగ పట్టణం గాని బారువాగాని పోర్టు సేకప్ చేయలేదు, పోర్టు మినిస్టరుగారు మా శ్రీకాకుళంగురించి,పోనీ బ్యాక్ వర్డు కాకపోయినా నెగ్లెక్టెడ్ డిస్ట్రిక్టు కనుక— బ్యాక్ వర్డు అని చెప్పడానికి మేము అంత సిద్ధముగా లేము. ఎందుకంటే వనరులు ఉన్నాయి గాని అవి ఎక్స్ప్లాయిట్ చేయడం లేదు. అందుకోసము కళింగ పట్టణం, బారువా ఈ రెండు పోర్టు డెవలప్ చేయమని కోరుతున్నాను.

శ్రీ పూల సుబ్బయ్య—డిప్యూటీ స్పీకర్ సర్, ఏ యే పద్దులకు సంబంధించిన మినిష్టర్లు ఆయా పద్దులమీద వచ్చిన కట్ మోషన్స్‌కి జాగ్రత్తగా చూడాలి. అందులో గౌరవనీయసభ్యులు కోరేటటువంటి అంశాలు అన్నీ కూడా పొందువరచబడతాయి. అధ్యక్షా. మొట్టమొదటి అంశం ఏమిటంటే ఆర్.టి.సి. జాతీయము కోరాము. చేయబడ్డది. ఇంకా విస్తరించాలి, ఇప్పుడు 78 శాతమే వచ్చింది. విస్తీర్ణంలో 55 శాతము వచ్చింది అది. నూటికి నూరు శాతము విస్తరింపబడాలి. ఒక్క ప్రయివేటు బస్సు కూడా ఏ రూటులో లేకుండా అంతా ఆర్.టి.సి. క్రిందకు రావాలి. దీనిని మేము బలపరుస్తున్నాము. దీంట్లో రెండవ అభిప్రాయము ఉండవక్కరలేదు. కాని దీంట్లో లోపాలు చాలా ఉన్నాయి: యీ లోపాలు సరిచేయనందువల్లనే ఆర్.టి.సి. మీద రిఫ్లెక్షన్ ఉంది. ఏమిటి అది? ఈ లోపాలు అన్నీ కూడా చూస్తే ఆర్.టి.సి. కన్నా ప్రయివేటు మేనేజిమెంటు మంచిదే అన్న ఆలోచన వస్తూ ఉన్నది. దీనికి కారకులు ఎవరు? ఆ కారకులు ఎవరో తెలుసుకోకుండా ఆ లోపాలు సరిచేయకుండా పోతే వచ్చేటటువంటి రిఫ్లెక్షన్ నేషనలైజేషన్ ఆఫ్ ట్రాన్స్‌పోర్టు మీద వస్తుంది. అందువల్ల తప్పకుండా ఆందులో ఉన్నటువంటి లోటుపాట్లను సవరించాలి.

(Sri A. Eswara Reddy in the Chair)

అది ప్రథమ కర్తవ్యం. ఆ లోట్లు చెప్పాలి అంటే మెయింట్ నెన్స్ ఆఫ్ వెహికిల్స్ దగ్గర నుంచి రన్నింగ్ ఆఫ్ వెహికిల్స్ దగ్గరనుంచి తరువాత వర్కర్సుని శ్రమ్ము

చూసే ట్రీట్ మెంటు దగ్గరనుంచి మనకు అన్నీ డిఫెక్ట్సు కనబడతాయి అందుచేత బస్సు పోతూ పోతూ ఎక్కడ ఆగిపోతుందో ఎవరికీ తెలియదు బస్సులు లేక జనం నానా అవస్థలు పడుతూ ఆ స్టాపులదగ్గర లాకోవడం వాళ్ళను పోలీసు స్టేషన్లకు తీసుకు పోవడం అన్నటువంటివి కూడా ఉన్నాయి డిపోలనుంచి రావు. ఎవరికి ఎవరు రెస్పాన్సిబుల్ కొన్ని సందర్భాల్లో తెలియడం అవస్థలుపడుతూ ఉన్నారు. ఇట్లాంటివి చాలా ఉన్నాయి. ఈ డిఫెక్ట్సును రెక్టిఫై చేసే దానికి ఒక కమిషన్ వేయాలి. ఆ కమిషన్ ఇచ్చే రికమెండేషన్స్ ఎనం ఎంత డబ్బు అయినా సరే వాటిని ఒకటి ఒకటిగా రెక్టిఫై చేస్తే తప్ప నేషనలైజేషన్‌కి అర్థం ఉండదు. ఈ కమిషన్‌లో ఎవరు ఎవరు ఉండాలి. సరే మంత్రిగారు అధ్యక్షులుగా ఉండవచ్చును. అట్లాగే ఎంప్లాయిస్ కూడా దీంట్లో ఉండాలి. తరువాత ట్రాన్స్‌పోర్టులో అనుభవం ఉన్నటువంటి వారిని కూడా కొంతమందిని తీసుకుందాము. గౌరవసభ్యులను కొంతమందిని తీసుకుందాము మొత్తం అందరితోటి ఒక కమిషన్ వేయాలి. కమిషన్ వేసి ఆయా స్థలాలలో జరుగుతున్నటువంటి లోపాలు అన్యాయాలు వాటినన్నిటిని కూడా సేకరించి వాటికి రెమిడియల్ మెజర్స్ చేయాలి. ఇది చాలా ప్రధానమైనది. లేకపోతే నేషనలైజేషన్‌వల్ల జనానికి ఇక్కట్లు వస్తున్నాయని

12-10 p.m.

ఇబ్బందులువస్తున్నాయని బస్సులు సరిగాలేవు అనేటటువంటిది రాకుండాచూడాలి. అది చాలా ప్రధానమైన విషయం కార్మికులే మనకు లాభాలు సంపాదించేది కాబట్టి వారి సంక్షేమం దృష్టిలో ఉంచుకొని మీరు ఆలోచించారా? వారి బోనస్ విషయం, ఇంక్రిమెంట్సు విషయం, ఓవర్‌టైమ్ విషయం, లీవ్సు విషయం ఇవన్నీ ఉన్నాయి కదా? వాళ్ళు రాత్రింబవళ్లు వెహికల్సుతో కష్టపడుతూ ఆదాయాన్ని సంపాదించే ఈ కార్మికవర్గాన్ని మనం క్రమంగా చూడకుండా, వాళ్లకు వసతులు కలుగజేయకుండా ఉంటే వచ్చే నష్టం మనకే, అందువల్ల ఆర్. టి. సి. ఎంప్లాయిస్‌కు సంబంధించిన విషయాలలో తప్పనిసరిగా వారిని కూడా ఇన్‌వాల్వ్ చేసి, వారిని కాన్‌ఫిడెన్సులోకి తీసుకొని, వారి సమస్యలు ఏమిటో ప్రధానంగా చూసి, ప్రయారిటీ బేసిస్ మీద మీరు పరిష్కారం చేయాలి. నేషనల్ పర్మిట్సు విషయంలో జరుగుతున్న కుంభకోణాలు కొన్ని ఉన్నాయి. ఇది చాలా ప్రధానమైన అంశం. నేషనల్ పర్మిట్సు మంత్రిగారి కంట్రోల్‌లో ఉన్నాయి అంటున్నారు. ఇది చాలా అన్యాయం. మంత్రిగారి కంట్రోలులో నేషనల్ పర్మిట్సు ఎందుకు ఉండాలి? దానికి సెక్రటరీ ఉన్నాడు, ట్రాన్స్‌పోర్టు కమీషనర్ ఉన్నాడు, ఇతరులు ఉన్నారు. ఆఫీసర్లు ఉన్నప్పుడు ఆఫీసర్లకే గైడ్‌లైన్స్ ఇచ్చి వదిలివేయండి. దాంట్లో ఏమన్నా అక్రమం జరిగితే మీరు పట్టండి కానీ మంత్రిగారే నేషనల్ పర్మిట్సు ఇస్తున్నారనే పరిస్థితికి వస్తే ఇది చాలా అనర్థాలకు దారితీస్తుంది కాబట్టి గైడ్‌లైన్స్ ఏర్పాటు చేయండి, గైడ్‌లైన్స్ సక్రమంగా అమలు జరుగుతున్నాయా లేదా అన్న దానిమీదనే మీరు ఆలోచన చేయాలి. ఇతర రాష్ట్రాలకు వెళ్ళే లారీలకు ఇచ్చే పర్మిట్సు మంత్రిగారే నేరుగా ఇస్తున్నారని చాలామంది మాకు చెబుతున్నారు. అట్లా మంత్రిగారే ఎందుకు ఇవ్వాలి? వారు న్యాయంగా ఇవ్వవచ్చు, అన్యాయంగా ఇవ్వచ్చు, ఫేవరిజమ్ చూపవచ్చు, చూపకపోవచ్చు. అందుకని గైడ్‌లైన్స్

పెట్టి ఆఫీసర్లకు వదిలివేస్తే, వాళ్లు తప్పుచేస్తే వాళ్ల మీద కంట్రోలుగా, సక్రమంగా నడిచే విధంగా మంత్రిగారు చూడాలి. కానీ అందులో మంత్రి అనే రిప్లక్షను రాకూడదు. చాలామంది కోఆపరేటివ్ సొసైటీస్ పెట్టుకున్నారు. వాటికి తప్పకుండా కొంత శాతం ఇవ్వవలసియుంది. ఆ శాతం ప్రకారం వాటికి వెహికల్స్ ఇవ్వకపోవడం ఎంత అన్యాయం కదా? మీరే సహకార సంఘాలు పెట్టుకోండి, వర్కర్స్ అంతా దానిలో భాగస్వాములుండి, దాంట్లో వచ్చే ఆదాయాన్ని పొంది మీ ఆర్థిక పరిస్థితి బాగుచేసుకోండి. వాహనాలు ఎక్కువగా నడపండి అని చెబుతూనే వాళ్ళకు ఇవ్వవలసిన వెహికల్స్ ఇవ్వకపోవడం వాళ్ళకు కోటా ఉన్నా కూడా ఇవ్వకపోవడం సరైన పద్ధతి కాదు. గుంటూరులో శ్రీనివాసా కోపరేటివ్ లారీ ఎసోసియేషన్ ఉంది. అది బాగా నడుస్తున్నదని అందరూ చెబుతున్నారు. వాళ్ళకు వెహికల్స్ ఇవ్వకపోవడం కండిషన్స్ ప్రకారం అమలు చేయకపోవడం అనేది సరైన పద్ధతి కాదని మనవిచేస్తున్నాను. నేషనల్ హైవేస్ ఉన్నాయి. కరీంనగర్ జిల్లాలో ముస్తాలాపురం దగ్గిర ఒక హైలెవెల్ కాజ్‌వే ఉన్నది. అది బ్రిడ్జ్ అయింది. అందువల్ల 50 మైళ్ళు తిరిగిరావాలి. ఎంత నష్టమో దానివల్ల, పాసింజర్సుకు ఎంత నష్టమో దానివల్ల, వెహిక్యులర్ ట్రాఫిక్ ఎంత నష్టానికి గురవుతున్నది. ప్రజలు ఎంత కష్టపడుతున్నారు అనేది గమనించడం లేదు దానికి అయ్యే ఖర్చు ఎంత? ఖర్చుకు చూడక ఆట్టాంటివి వెంటనే తప్పక తీసుకుని చేయించాలని కోరుతున్నాను. కనుమల కనుమ ప్రకాశం జిల్లా పొదిలి తాలూకాలో ఉంది. అక్కడ ఆటోవలనే ఒక బస్సు ఏక్సిడెంట్‌కు గురైంది. ముగ్గురు చనిపోయారు, 30 మంది గాయాలయ్యాయి. అక్కడ గతంలోకూడా అయిదారు ఏక్సిడెంట్సు జరిగాయి జరిగినప్పటికీ, ప్రభుత్వం దృష్టికి వచ్చినాకూడా దానిని ఎందుకు బాగుచేయరు? సేఫ్టీని ఆలోచించి ఇంకా వెడల్పు చేయడమో, లేక ఏ కోర్సు చేస్తే ఏక్సిడెంట్సు జరగకుండా ఉంటాయో అనే దృష్టిపెట్టుకొని చేయాలి బస్సుడిపోలు ఉన్నాయి. బస్సు డిపోలకు స్థలం ఎక్వయిర్ చేయడంలో రాజకీయాలు వస్తున్నాయి. మార్కాపురంలో బస్సు డిపోకు స్థలం ఎక్వయిర్ చేయడంలో సంవత్సరాలుగా ఎందుకు ఆలస్యంచేస్తున్నారు? ఎవరు అడ్డం వస్తున్నారు? దానికి ఎవరు ప్రతిబంధకంగా నిలబడుతున్నారు? ఎందుకు ఇట్లాంటి ప్రజాహిత కార్యక్రమాలలో రాజకీయాలు తీసుకువచ్చి వాయిదా వేస్తున్నారు? నేను ఈ విషయం మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చినా కూడా ఆయన ఏమీ పరిష్కారమార్గం చూపించడం లేదు. మార్కాపురంలో 100 పాయింట్సు ఉన్నాయి. ఎవరు ఉన్నాసరే ఆ బస్సు డిపో తీసుకోవాలి. ఆ ల్యాండును ఎక్వయిర్ చేయడంలో ఈ రాజకీయాలను సహించడానికి వీల్లేదు. ఎవరు దానివెనక ఉన్నాసరే ఇట్లాంటివి రాష్ట్రంలో ఎక్కడ ఉన్నాసరే వాటిలో రాజకీయాలకు తావివ్వకుండా వెంటనే తీసుకోవాలి. ప్రజల ప్రయోజనాలు కాపాడేటటువంటి బస్సు డిపోల విషయంలో రాజకీయాలా? ఆ రాజకీయాలతో ప్రజలకు నష్టం కలుగజేయడానికే మీరు ఇక్కడ కూర్చున్నారా అని నేను అడుగుతున్నాను. ప్రతి తాలూకాకు ఒక కోర్టు అన్నారు. జస్టిస్ నియరర్ హోమ్. దానిని తప్పకుండా అంగీకరించవలసిందే. కాని కొన్ని తాలూకాలలోకి కోర్టులు పెట్టడం లేదు. మంత్రిగారిని అడిగితే తప్పకుండా కోర్టులను నెలకొల్పుతామ

అన్నారు. అవి నెలకొల్పి ఆయన చెప్పినమాట నిలబెట్టుకోవాలని కోరుతున్నాను న్యాయాన్ని పరిష్కారం చేయాల్సిన ఈ కోర్టులలో ఫర్నిచర్ లేదు. న్యాయానికి విఘాతం కలిగే విధంగా అక్కడ వాతావరణం ఉంది. ఫర్నిచర్ లేకుండా కోర్టులలో మీరు ఎలా న్యాయాన్ని పరిపాలించాలో అర్థం కావడంలేదు. కోర్టు భవనాలు చాలా పాతవి లీక్ అవుతూ ఉన్నాయి. వాటినికూడా చక్కబరచాలి. గవర్న్‌మెంట్ ప్లీడర్సును, ఎ. పి పి. లను వేస్తున్నారు ఇక్కడ జరుగుతున్న అన్యాయం తప్పకుండా మీ దృష్టికి తీసుకురావాలి. ల్యాండు రిఫారమ్సు విషయంలో మనం వేసిన గవర్న్‌మెంట్ ప్లీడర్సు సక్రమంగా కౌంటర్సు ఫైల్ చేశారా? ఎన్నో కేసులలో వాళ్ళు కౌంటర్సు ఫైల్ చేయలేదు. ఎన్నో కేసులలో వాళ్ళు హాజరు కాకుండా కొట్టివేయబడి పేదలకు అన్యాయం జరిగింది. దానిని మీరు ఆలోచన చేస్తారా? చేయరు, పరిష్కారం చేస్తారా? చేయరు పైకిమాత్రం సాంఘిక న్యాయం అంటారు, భూములు పంచుతాము అంటారు. ఆ పంచే కార్యక్రమంలో కోర్టుకు వెళితే మీరు భూస్వాములకు అనుకూలంగా ఉంటారా? లేకపోతే ఎ.పి.పి. లను, గవర్న్‌మెంటు ప్లీడర్లను జాడించి పేదల తరపున న్యాయాన్ని పోట్లాడేట్లుగా కౌంటర్సు ఫైల్ చేయడం, కోర్టుకు హాజరవడం, లా పొజిషన్ వగైరాయి కూడా మీరు చూడకుండా పోతే తప్పకుండా చాలా అన్యాయం జరిగిపోతున్నది. అందువల్ల ఈ విషయాలు తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని నేను కోరుతున్నాను. రోడ్లుగాని, కోర్టులు కానీ బస్సు డిపోలుగానీ ఈ ప్రభుత్వం సక్రమంగా నిర్వహించకపోవడంవల్ల ప్రజానీకానికి ఇబ్బంది కలుగుతున్నది. ఈ నేషనలైజేషన్ అనేది లాడబుల్ ఆబ్జక్టివ్. ఈ నిర్వహణలోపంవల్ల మంత్రుల క్రింద ఉండే డిపార్టుమెంట్స్ పరిపాలన నిర్వహణలో లోపంవల్ల దానికి విఘాతం కలిగే ప్రమాదం ఉంది. ఈ ప్రమాదం ఏమి వచ్చినాసరే ఈ మంత్రిమండలిదే బాధ్యత అని స్పష్టంగా చెబుతూ నెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె వెంకటరామయ్య :—అధ్యక్షా, ఈనాడు డిమాండ్సు ప్రవేశపెట్టిన రవాణా శాఖామాత్యులు వెంగళరెడ్డిగారు మంచి అభ్యుదయ భావాలతో ముందుకుపోతూ ప్రజలకు సేవ చేయాలనే అభిప్రాయంతో కొన్ని ప్రతిపాదికలు చేశారు. వాటిని అభినందిస్తూ, వాటిని ఖచ్చితంగాను, చురుకుగాను అమలు చేసినట్లయితే ప్రజలకు మనం సేవ చేసినవారమవుతామని మనవిచేస్తున్నాను. ఈనాడు ప్రవేశపెట్టిన డిమాండ్సులో ఒకటి చాలా విచిత్రంగా ఉంది. అది నేను వారి దృష్టికి తెస్తున్నాను. 5,880 బస్సులు అమలులో ఉన్నట్టు 48,760 మంది పనిచేస్తున్నట్లు ఇక్కడ కనపడుతున్నది. దీనిని లెక్కవేసినట్లయితే ఒక బస్సుకు 10 మంది వర్కర్సు ఉన్నట్లుగా తేలుతుంది. అంటే ఒక బస్సును 10 మంది చేపట్టినట్లు. ఇది చూసినట్లయితే చాలా శోచనీయమైన విషయం. వెంగళరెడ్డిగారు యవకులు, ట్రాన్స్‌పోర్టు విషయంలో చాలా అనుభవం ఉన్నవారు. ఎందుకు ఇంతమందిని అక్కడ పెట్టవలసి వస్తున్నది ఒక బస్సు నడపడానికి? అందరికి తెలిసిన విషయమే నేషనలైజేషన్‌కు ముందు ప్రయివేటు ట్రాన్సుపోర్టులో ఒక కండక్టరు ఒక డ్రయివరు, ఒక టికెట్ కలెక్టరు ఉంటే మహా ఎక్కువ. అటువంటప్పుడు

ఒక బస్సుకు 10 మందిని ఉపయోగించడం, దానిపైన ఎంతో డబ్బు వెచ్చించడం చాలా శోచనీయమైన విషయం.

దీని గురించి మన మంత్రివర్యులు, ఇక్కడ ఉన్న డిపార్టుమెంటు అధికారులు 12.20 p. m.
యోచించి ఈ వర్క్ షార్సు 6,880 బస్సులకు 48760 మంది పని చేస్తున్నారూ అంటే ఇదేమిటో చక్కు తోచకుండా ఉంది. దీని విషయంలో కాస్త మోచించాలి. ఎకనామిక్ ఏస్పక్టు చూడాలి. ఇది కమర్షియల్ అండర్ టేకింగు, పబ్లిక్ యుటిలిటీ. కమర్షియల్ అండర్ టేకింగు లాభసాటిగా ఉన్నా వంగా, అభివృద్ధికరంగా చేసే అవకాశం ఉంటుందని కాబట్టి ఈ విషయంలో కొంత శ్రద్ధ వహించవలసినదిగా మనవి చేస్తున్నాను. ఈనాడు జరుగుతున్నటు వంటి ట్రాన్సపోర్టు విషయంలో ప్రజలలో చాలా విచిత్రమైన భావాలు ఉన్నాయి—ఆ ప్రజలు పడే బాధలు పబ్లిక్ యుటిలిటీ గుర్తించకుండా మనము ఏదయినా చేసినట్లయితే నేషనలైజేషను ఫెయిల్యూర్ అవుతుందని నాకు చాలా భయంగా ఉంది. ఎందుకంటే మంచి ఉద్దేశముతో నేషనలైజేషన్ చేశాము. దానిని సరయిన పద్ధతిలో మనము నడపకపోతే ప్రజలకు ఉపయోగంకోసం ఉన్న పబ్లిక్ యుటిలిటీ కోసం ఉంచబడిన ఈ సంస్థ ప్రజలకు అందుబాటులో లే పోతే అది దెబ్బ తీటుందని నా అభిప్రాయం. నా నియోజక వర్గం గుత్తి గుంతకల్ కు డి గుత్తికి 16 మైళ్లు దూరం. ఉదయం 6 7 బస్సులు పోతూ ఉంటే ఒక్క బస్ కూడా రోడ్డు ప్రక్కల ఉన్న గ్రామ ప్రజల కోసం ఆపడం లేదు. నేను ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు వారితో చెప్పాను. మొగళరెడ్డి గారితో కూడా చెప్పాను. అక్కడ ప్రజలకు ఏమాత్రం సౌకర్యం జరగడం లేదు. పేద ప్రజల ఓట్లతో ప్రభుత్వం ఏర్పడింది. వారికోసం పని చేస్తామని మనం హామీలు ఇచ్చాము. ముఖ్యంగా, ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి గారు విలేజి లింక్స్ రోడ్స్ పెట్టి వారికి సర్వీసు చేస్తే బాగా ఉంటుందని చెప్పారు. కాబట్టి ఈ గ్రామ ప్రజల కోసం స్పెషల్ అలెన్‌షన్ ఇచ్చి వారికి ఆదేశాలు ఇచ్చి గ్రామ ప్రజలు ఎక్కడయితే రోడ్డు ప్రక్కన నిలబడతారో అక్కడల్లా తప్పనిసరిగా బస్సులను ఆపుచేసి ఎక్కించుకోవాలని, అటువంటి పరిస్థితి రావాలని నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే డబ్బు ఉన్న వారు ఏ విధంగానైనా కార్ల మీద, స్కూటర్ల మీద వెళ్లగలరు. చిన్న చిన్న గ్రామాలలో ఉండే ప్రజలు, చారి, డొంకలు లేని గ్రామ ప్రజలకు మనము బస్ సౌకర్యం కలుగచేయక పోయినటయితే చాలా ప్రమాద పరిస్థితి వస్తోంది ప్రమాద పరిస్థితి ఏమిటంటే రోడ్లమీద చెట్లు వేయడం, బౌల్డర్స్ పెట్టడం జరుగుతుంది రోడ్లకు అడ్డంగా పండుకున్నారు. బస్సులు తప్పకుండా ఆపుచేయించాలని కోరుతున్నాను. బస్సులు ఆగకపోవడం వల్ల ప్రజలు లారీల పైనకూడా ఎక్కి వెడుతున్నారు. దానివల్ల ఎన్నో ఏక్సిడెంట్లు జరుగుతున్నాయి. మొన్ననే గుంతకల్లు మార్కెట్‌లో ఎక్సిడెంటు జరిగి ముగ్గురు వ్యక్తులు క్రింద పడి చనిపోవడం జరిగింది. ఈ విషయం కూడా నేను వారి దృష్టికి తెచ్చినాను. ప్రయాణీకులకు జాగ్రత్తగా సౌకర్యములు కల్పించకపోతే ప్రమాదము వచ్చే పరిస్థితి వస్తోంది. దీనిని దృష్టిలో పెట్టి కోవలసినదిగా కోరుతున్నాను. ప్రతి రోజు తెల్లవారి నుంచి ఉరవకొండ పోయేదానికి 6 బస్సులు ఒకేపారి

వస్తున్నాయి. అందువల్ల అక్కడ ప్రయాణికులు ఉండడం లేదు. ప్రయాణికులు వచ్చినప్పుడు బస్సులు ఉండడం లేదు. వరుసగా 5 బస్సులు ఒకేసారి ఫుల్ అయ్యే ప్రారంభములో ఈ విధంగానే కొన్ని అవకతవకలు ఉంటాయని అనుకున్నాము. కాని ఆ బస్సులు అయిదూ ఇంకా ఒకేసారి రావడం, పోవడం వల్ల ప్రజలకు ఏ మాత్రం ఉపయోగం లేదు, ఈ స్కీము గురించి ఆ ఏరియా మేనేజరు, డిప్యూటీ మేనేజర్సుకు ఆదేశాలు ఇచ్చి ఈ అవకతవకలు లేకుండా చూడవలసినదిగా కోరుతున్నాను. ముఖ్యంగా బస్సులలో ఆడవారికి ముందు 2, 3 సీట్లు కేటాయించడం జరుగుతోంది. ఆ రెండు మూడు సీట్లలో పెద్ద బైరుతీసుకు వచ్చి పెడుతున్నారు, అది పెట్టడం వల్ల అడవారు కూర్చొనే దానికి వీలులేకుండా పోతోంది. ఎన్నో సార్లు నేను చూశాను ఆ పెద్ద బైరును, పదిమంది లేవదీస్తే లేవని బైరును ఆ సీట్ల మీద పెడుతున్నారు. అది చాలా శోచనీయమైన విషయం. అటువంటి ఇబ్బంది ప్రజలకు కలగకుండా చూడాలని మనవి చేస్తున్నాను. మనుష్యులకోసం ఉంచిన సీట్లపై బైర్లు పెట్టడం చాలా అసమంజసంగా ఉంటుంది

కర్నాటక రాష్ట్రములో లాంగ్ డిస్టెన్స్ ప్రయాణీకుల కోసం బెంగుళూరులో బస్సులలో 2-టయిర్ సిస్టమ్ పెట్టారు. దూర ప్రయాణీకులు పండుకొనే దానికి ఇది సౌకర్యంగా ఉంటుంది వారు ఎక్స్‌పెరిమెంటల్‌గా చేశారు. అది చాలా బాగా ఉంది. నా దగ్గర రిపోర్ట్‌లు కూడా ఉన్నవి. ఆర్.టి.సి వారు కూడా దూర ప్రయాణీకుల సౌకర్యార్థము 2-టయిర్ సిస్టమ్ పెడితే వారు పండుకొనే దానికి సౌకర్యముగా ఉంటుందని మనవి చేస్తున్నాను. ఈ లారీ ట్రాన్సుపోర్టును సరిగా కంట్రోలు చేయకపోవడం అనేక ఆక్సిడెంటులు జరుగుతున్నాయి. ఈ మధ్య నేను అనంతపురం జిల్లాలో చూశాను. ప్రతి చోటా ఆక్సిడెంట్లయి లారీలు పడిపోయాయి. బస్సులు కూడా పడిపోయాయి. లారీ ట్రాన్సుపోర్టు గురించి ఇందులో ఏమాత్రం కనపడలేదు. దీనికి వేరే సెపరేట్‌గా ఏదయినా ఉందా? ఈ లారీ ట్రాన్సుపోర్టు వల్ల చాలా ఇబ్బందులు కల్గుతున్నాయి. అందువల్ల ఈ లారీలు, పెట్రోలు వెహికిల్స్ను పోవడానికి సెపరేట్ టైమింగ్సు పెట్టి. బస్సులు పోయేటప్పుడు ఇవి పోకుండా చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఇంక బస్సులో 45 సీట్లు ఉంటే 80 మందికి తక్కువ కాకుండా ఎక్కిస్తున్నారు. ఈ బస్సులు టైముకు రావడం అంటూ ఉండదు. సేవనలై జేషనుకు ముందు ఓవర్‌లోడ్ చేస్తే రు. 100 ఫైను వేసే వారు. టైముకు సరిగా రాకపోయినా రు 100 ఫైను వేసేవారు. వారి పర్మిట్లు కూడా కేన్సిల్ చేయడం జరిగేది ఆ రూల్సు అన్నీ మట్టుమాయమయ్యాయా? ఆ రూల్సు ఇప్పటికి రోడ్ ట్రాన్సుపోర్టు ఏక్టు క్రింద ఉన్నాయి కాని వాటిని అమలుపరిస్తే బీద ప్రజలకు బస్సులలో ఎక్కే అవకాశం రాదేమో నన్న భయం ఉంది ఒక బస్సులో 40, 45 మంది కెపాసిటీ అయితే 80, 90, 100 మందిని కూడా ఎక్కించుకుంటున్నారు. బస్సులు చాలా తక్కువగా ఉన్నాయి. మా అనంతపురం జిల్లాలో చాలా తక్కువ బస్సులు ఉన్నాయి, బస్సులు సరయిన టైములో వస్తేనే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది ఫుల్ అన్నీ ఖాళీ ట్రిప్పులుగా వస్తాయి. బస్సులు టైముకు రాకపోవడం వల్లనే సైడు పెట్టిరున్ లేకపోవడం

వల్ల చిన్న చిన్న పిల్లలను ఎత్తుకున్న తల్లులు రోడ్ల ప్రక్కన రెండు, మూడు గంటలు ఎండలో నిలబడి ఎదురుచూడవలసి వస్తోంది. వే సైడు షెల్టర్సు నిర్మించే కార్యక్రమం చేపట్టాలి. తరువాత గ్రామాలకు అక్టోబరు రెండు నుంచి బస్సులను వేస్తామన్నారు. వీటి కోసం గ్రామాలలో ప్రజలు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. కమీసం 10 గ్రామప్రజలకు ఒక్క బస్సయినా వేయాలి. దానివల్ల వేద ప్రజలకు బస్ సౌకర్యము లేకపోవడం తప్పుతుంది. ముఖ్యంగా నేను వెంగళరెడ్డిగారికి మనవి చేసేది ఏమంటే అన్ని బస్సులు ఒక్కసారి కాకపోయినా పది గ్రామాలకు ఒక బస్ చొప్పున అయినా వేస్తే గ్రామ ప్రజలు ఎంతో సంతోషిస్తారు, మిమ్ములను హర్షిస్తారు, కాబట్టి ఆ విధంగా చేయాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) కె.వి. చెన్నకేశవ రెడ్డి :—బస్ స్టాండుల దగ్గర మాట్లాడుకుంటూ ఉంటారు. ఆర్.టి.సి అంటే రాదు, తెలియదు, చెప్పలేము అనే పద్ధతి ఉక్కడ కూడా ఉంది. కాబట్టి దయచేసి సైము అందరికి ఇచ్చి అవసరమైతే దీని మీద చర్చ లేకు కూడా కొనసాగాలని కోరుతున్నాను.

శ్రీమతి మల్లు స్వరాజ్యం :—అధ్యక్షా, ఈ బడ్జెటు ప్రజల కోర్కెలను, ఆశలను నెరవేర్చే విధంగా లేదు. చాలా ఖర్చు పెట్టడమే తప్ప ఈనాడు ఉన్నటువంటి బస్, రోడ్ల యొక్క యంత్రాంగాన్ని పూర్తిగా మార్చితే తప్ప వీరు ఎవరికీ ఏ ఒక్క పని చేయడానికి సిద్ధముగా లేరని మనవి చేస్తున్నాను. ఒక్కొక్క తాలూకాలో తోవల ఉన్న గ్రామాలకు పోయేటటువంటి రోడ్లు ఒకటి రెండు తప్ప మంచి రోడ్లు అంతకు మించి లేవు. ఆ ఒకటి రెండు రోడ్లు కూడా ఎడ్ల బండ్లు నడవడానికి వీలులేని పరిస్థితులలో ఈనాడు బస్సులు నడిపించబోతున్నారు. ఆ బస్సులు వెడితే తిరిగి వస్తాయో రావో అనే పరిస్థితి వర్ధడింది. అవి వస్తాయని ప్రజలు ఎంతో ఆతృతగా చూసి చూసి పనికి చెదుతున్నారు, వాళ్ళు వెళ్ళవలసిన చోటికి చేరుకోవటములేదు. దాని వల్ల వారు చికాకు పడి ఆందోళన చేందుతున్నారు. మీన ముఖ్యమంత్రిగారు, మంత్రులు వాగ్దానాలు ఇాగా చేశారు. వారి మాటలు మాత్రం కోటలు దాటాయి. వారు చెప్పిన మాటలు ఇకి వాపసుకూడా తీసుకోలేదు. ఈ నాడు 12-30 p.m. రోడ్లకు కేటాయించిన డబ్బు మీ పద్ధతిని బట్టి చూస్తే ఆ కార్యం గడవ కూడ దాటలేదు. మీరు యిండ్లలోనే ఉండిపోతారు. ఇది యిట్లానే వీన్నట్లీయితే చాల ఆందోళన కైలుచేస్తుంది. మీరు ఆలోచిస్తే బాగుంటుంది. మీరు ఏమి చేశారు? చేసేటప్పుడు మీ పరిస్థితి చూసుకొన్నారా? ఆ డిపోది పరిస్థితి చూసుకొన్నారా? ఆ డిపోల పరిస్థితి ఏమిటో చూసుకొన్నారా? మూడు బస్సులతో ఒక డిపో నడుస్తున్నది. నేను శనివారం రోజున నేర్యాపేట బస్ స్టాండుకు వచ్చాను. జనం దాదాపు 700 మంది అక్కడ బస్సుల కోసం చూస్తున్నారు. నేరేడుచెర్ల, మద్దిరాల వెళ్ళే బస్సుల కోసం 700 మంది జనం చూస్తున్నారు. ఉదయం 10 గంటలకు వచ్చిన బస్ తప్ప మరొకటి రాలేదు. తిరుగు ప్రయాణం 1 గంటకు వెళ్ళాను. అయినకే కంట్రోలర్ తో జరిపి పుష్టపాడి

వున్నారు. నన్ను చూసి బహుశ: పరిష్కారం చేస్తుంది. ఈ ఎమ్.ఎల్.ఎ. గారు అనుకొన్నారు. మీరు ఫోన్ చేసి ఒక బస్ పెప్పించండి అని నన్ను అడుగుతున్నారు. ఇలా ఒక్కసారే కాదు. ఈ ఆరు నెలలలో మూడుసార్లు యిటువంటి సంఘటనలు ఎదురుఐడ్డాయి. మేనేజరు దగ్గరకు వెళ్ళి నేను యింతదూరం వచ్చినందుకైనా ఒక బస్సు పేయమన్నాను. లేకపోతే ఆ జనం సంతృప్తి పడేటట్లు లేరు. ఆ మేనేజరు చేతులెత్తాడు. ఉన్నవే 7 బస్సులు. 7 బస్సులలో మూడు బస్సులు వెళ్ళి అక్కడనే ఆగి ఉన్నాయి. మూడు బస్సులు యిక్కడనే ఆగి ఉన్నాయి. ఒక బస్సు ఎక్కడ తిరుగుతున్నదో నాకు తెలియదు నన్ను ఏమి చేయమంటారు అని చేతులు ఎత్తాడు. ఇట్లాంటివి యాక్సువల్‌గా వస్తున్నాయి. ఇక్కడున్నటువంటి మంత్రులుగాని, దానికి సంబంధించిన వారు గాని యిక్కడ విమర్శిస్తూ ఉంటే వీరు ఎప్పుడూ విమర్శిస్తూ ఉంటారు అని మొద్దుబారే పరిస్థితి ఏర్పడుతుంది. వాస్తవమైన విషయాలు చెబుదాము అంటే చెప్పిచెప్పగా మొద్దుబారి పోతారేమోననే అభిప్రాయం వస్తున్నది. అవతల పరిస్థితి చూసి మనం మొద్దుబారి పోతామేమో గాని ప్రజలు మొద్దు బారరు. ప్రజలకు నిత్య నూతనంగా వస్తున్న యిబ్బందులు. రోజు రోజుకు ఎక్కువ అయి పోతున్నాయి. చాల తీవ్రంగా ఆలోచించి తీవ్రంగా పూనుకుంటే తప్ప ఈ పనులు అయ్యేవి కావు. 5 ఏళ్ళలో రెండు రూట్స్‌ను అయినా బాగుచేసి రెండు బస్సులు అయినా పేయగలిగారా అనేది చూస్తే అది సాధ్యమయ్యేటట్లు ఆ యంత్రాంగం చూడడం లేదు. ఈ పరిస్థితులు చూస్తే అర్థం కావడం లేదు. కొంత ఎమౌంట్ యిచ్చారు. ఏ రోడ్స్ చేయదలచుకొన్నారు అనేదిలేదు. నేషనల్ హైవేకూడ అట్లాగే వున్నది ఎక్కడ ఏమిబాగా లేదు. జనగాంయాట్. సూర్యాపేట నుంచి హైదరాబాద్ రెండు రూట్స్. ఒకటి ఖమ్మం, రెండవది జనగాం. ఈ రూట్స్ కూడ బాగా లేవు. బసులు చెడిపోయే పరిస్థితి వున్నది. వాటిని బాగు చేస్తారా? ఇంటీరియర్ ప్రాంతాలకు వెళ్ళే రోడ్స్ వేస్తారా? అవేవో చేస్తారని ఆశించడానికి ఈ సరుకు సరిపోయేటట్లు లేదు. చాల లోతుగా ఆలోచించి చేస్తే తప్ప కాదు. ఆహారం క్రింద పని లెక్కన కొన్నిరోడ్స్ వేస్తామని అంటున్నారు. ఎగ్రోచ్‌రోడ్స్ క్రింద దీనిని ఉపయోగించ బోతున్నట్లు నాకు అర్థం అయింది. ఎగ్రోచ్ రోడ్స్ కన్న మెయిన్ రూట్ రోడ్డే రోడ్‌గా లేదు. మట్టితో వేసే ఎగ్రోచ్ రోడ్స్ వరద వచ్చి కొట్టుకుపోయే పరిస్థితి పర్వడితే మూడు నెలలలో మెయిన్ రోడ్డే కానరాదు. ఎగ్రోచ్ రోడ్ కాన రాదు. మెయిన్ రోడ్ బాగు చేసి బస్‌ను పంపించే స్థితి లేనప్పుడు ఎగ్రోచ్ రోడ్ వేసి పెద్దగా ఉపయోగ పడే పరిస్థితి కనబడడం లేదు. కంకర లేకుండా మట్టితో వేసి చాల ఎస్టిమేట్స్ వేసుకొని దానిమీద చాలా లాభాలు సంపాదించే పద్ధతిన కంట్రాక్టర్స్ తయారు అవుతున్నారు. ఈ పద్ధతి బాగా లేదు దీనివల్ల యిచ్చినది యిచ్చినట్లు బూడిదలో పోసినట్లు అవుతుంది. దీనివల్ల ప్రభుత్వం నష్ట పడుతున్నది. ఈ పని పద్ధతినే మార్చాలి. బస్సులు కన్‌వీనియంట్‌గా రావాలి. రెండు బస్సులు ఉంటాయి. రెండూ ఒకేసారి ఉదయం వెళ్ళిపోతాయి. మళ్ళీ రాత్రి తొమ్మిదింటి దాకా బస్సు ఉండదు. అందుచేత రెండు బస్సులను రెండు

బస్సులను రెండు సార్లు నడిపించండి అంటే ఆ కంట్రోలర్స్ వినిపించుకోరు, మేనేజర్స్ వినిపించుకోరు దానికి ఏదో కారణం చెపుతారు. నమ్మడానికి వీలు లేదు. వారు ప్రజల యిబ్బందులను గమనించే స్థితిలో లేదు. బస్సులు డిపోలులేని, తలకాయలు లేని మేనేజర్స్ ప్రజల యిబ్బందులను గమనించని మేనేజర్లు. ఈ స్థితిలో ఉన్న వాటికి ఏమి చెప్పి అరణ్యరోదనగా ఉంచే ప్రజలు మాత్రం ఆవేశపూరితులై ఎదురుగా ఉన్న కండక్టరు, లేదా కంట్రోలర్ మీదనే పడే పరిస్థితి వచ్చింది. మొన్న నేను చెప్పబోతే కూడ వినిపించుకోలేదు. కంట్రోలర్ ఏమి చేస్తారు. చెపితే వినిపించుకొనే స్థితి లేదు. పిల్లల తల్లులు ఉన్నారు. రాత్రి 9 గంటలు అయింది. ఈ పరిస్థితిలో కొంచెం చేంజ్ అయినా రాలేదు. ఈ మంత్రివర్గం ఏర్పడ్డ దగ్గర నుంచి. కొన్ని చిట్కాలు కనిపెట్టినట్లుగా నాకు అర్థం అయింది. జనగాం రూట్‌లో మూడు నాలుగు బస్సులు నడుస్తున్నాయి. ఆ బస్సులను దగ్గర ఉన్న ఊళ్ళ దాకా వెళ్ళిరండి, రోడ్డుపై అందుబాటులో రెండు ఫర్లాంగుల దూరంలో ఉండే ఊళ్ళకు వెళ్ళి రండి అని చెప్తున్నారు. ఆ ఊళ్ళకు కూడ రోడ్స్ లేవు. అది చూసి ప్రజలు నవ్వుతున్నారు. ఇంటీరియర్ ప్రాంతానికి బస్ వెళ్ళాలంటే గతి లేదు. ఆ ఫర్లాంగు నడవగలము మా కాళ్ళలో శక్తి వున్నది. ఎవరో పెద్ద వాళ్ళ కోసం పోతున్నాము. రెండు ఫర్లాంగులు నడవలేనివారు ఎవరున్నారు? రెండు ఫర్లాంగుల కోసం బస్ ఆడగ లేదు దూర ప్రాంతాలకు మాత్రం అడిగారు. రెండు ఫర్లాంగులు పంపించి ఆ రోడ్‌ను 10 గ్రామాలకు పంపాము అని లెక్కలు పెట్టారు, ఏమిటి ఈ సంగతి అని మేనేజర్స్‌ను అడిగాను. క్రొత్త ఊళ్ళకు బస్ వేస్తాము అని చెప్పాము. ఏదో ఊళ్ళ లిస్టు కావాలి గదా? ప్రక్కన ఊళ్ళకు బస్ పంపించి క్రొత్త ఊళ్ళ లిస్టు పంపిస్తున్నామని చెప్పారు. ఇట్లాంటి స్థితిలో మనకు మనమే మోసం చేసుకొని క్రొత్తగా 10 ఊళ్ళకు వేళ్లాము అంటే యిది మూలమైన మార్పు కాదు. కనీస సౌకర్యం కూడ ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం వారుసంతృప్తి పడడానికి పనికి వస్తుంది తప్ప ప్రజల అవసరాలను తీర్చడానికి పనికి రాదు. వెంటనే యింటీరియర్ ప్రాంతానికి రోడ్స్‌లేని చోట మెయిన్‌రోడ్స్ వేసి ఆ మెయిన్ రోడ్స్ పైన పైముకు బస్సు నడిపించే ఏర్పాటు చేయాలి. 20 బస్సులు లేనిది డిపో తాలుకా సెంటర్‌లో పెడితే అది అనవసరం. ఆ డిపో మేనేజరు, ఆ యంత్రాంగం తినడానికి, కంపిట్‌గా బిల్డింగ్‌లకు డబ్బు ఖర్చు అవడంతప్ప ప్రజలకు ఉపయోగపడని పరిస్థితే అవుతుంది, మార్కాపేటలో బస్ డిపో బిల్డింగ్ కట్టారు. రెండు లక్షల రూపాయలు కట్టి పెట్టారుట్ట కట్టడం పూర్తి కాలేదు. అది కాస్తా యిచ్చి కారి కూలిపోయే స్థితికి వచ్చినది. ఆది ఎందుకు విచారించరు? వారిని ఎందుకు శిక్షించరు? పిమెంటు కరకర అంతా బుక్కే కంట్రాక్టర్స్‌ను ఎందుకు పెట్టుకుంటారు? వారు మన్ను కూడ బుక్కేస్తారు. ఈ రాజ్యాన్నే దివాళా తీయిస్తారు. ఇట్లాంటి స్థితి నుంచి వెంటనే మేలుకోకపోతే చాలభయంకరమైన పరిస్థితులు ఏర్పడతాయి. కాబట్టి చాల తీవ్రంగా ఆలోచించి ప్రజలకు ఉపయోగించే విధంగా చూడమని కోరుతున్నాను.

(శ్రీ) డి చిన్నమల్లయ్య(యిందుర్తి):— క్రైమ్ ఎక్స్టెన్షన్ గురించి అడిగాము, ఏమి జవాబు రాలేదు.

చైర్మన్:— గం. 12-45 నిముషాలకు వైండ్ అప్ చేస్తున్నారు.

(శ్రీ) ఎ. వెంగళరెడ్డి:— ఒకరు చెప్పినదే అందరు చెపుతున్నారు, రిపిటిషన్ వస్తున్నది. 90 పర్సంట్ రిపిటిషన్, ఒక పర్సంట్ న్యూపాయింట్.

12-40 p.m.

(శ్రీ) ఎం. మాణిక్ రావు:—అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రత్యేకంగా రోడ్ రవాణా సంస్థ, యితర డిమాండ్లు గురించి అభిమానంతో ఎక్కువ సూచనలు, సలహాలు చేయడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. ఒక రోజు కాదు, అందుకు రెండు రోజులయినా యివ్వాలనే వారిలో నేను ఒకరిని, కాని, మీకు తెలుసు సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి మనం సమావేశం అవుతున్నాము. వేరే కార్యక్రమం వుంది. టపిగ్గా వారు చెప్పే సలహాలన్నీ నోట్ చేసుకోవడానికి నేను తయారుగావున్నాను. మంత్రులు మమ్మల్ని మాట్లాడనివ్వలేదని, మా అభిప్రాయాలు చెప్పటానికి అవకాశం యివ్వలేదని వారు అనుకోకూడదు. మనం నిర్ణయించుకొన్న కార్యక్రమం ప్రకారం మనకు ఎక్కువ సమయంలేదు. గౌరవ సభ్యులందరు ఏ విధంగా అనుకుంటే ఆ విధంగా చేయడానికి నేను తయారుగా వున్నానని మనవిచేస్తున్నాను.

(శ్రీ) నారాయణరెడ్డి(మంథని):— అధ్యక్షా, రోడ్డు రవాణా శాఖా మంత్రిగారు తరువాత, ఆర్ అండ్ బి మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును బలపరుస్తూ మీ ద్వారా మాకు కలుగుతున్న కష్టాలను, యిబ్బందులను వారి దృష్టికి తీసుకు రాదలచుకున్నాను.

కరీంనగర్ జిల్లాలో ఎప్పుడో నైజాం నవాబు కాలంలో వేసిన రోడ్లు తప్ప ఆ తరువాత మళ్ళీ కొత్త రోడ్లు వెయ్యలేదని చెబితే అందులో అతిశయోక్తి ఏమీ లేదు. ఉన్న రోడ్లుకు కూడా సకాలంగా రిపేర్లు జరగడం లేదు. ఈ మధ్యనే మహాదేవపురం రోడ్డు సరిగా చేయాలని ప్రయత్నం చేసి మట్టిపోసి, బళ్లు, బస్సులు పదిహేనురోజులపాటు అటు పోకుండా చేశారు. అక్కడకు పోయి చిక్కుకున్న బస్సులను తీసుకురావడానికిపోయిన మరో మూడు బస్సులు కూడా అక్కడే చిక్కుకపోయాయి. ఈ విధంగా రవాణా సౌకర్యం లేక ప్రజలు చాలా బాధ పడ్డారు, కష్టపడ్డారు.

తరువాత, కర్ణాటక ప్రాంతంనుంచీ అనంతపూర్ జిల్లాలో ప్రవేశించేటప్పుడు అక్కడ వున్న రోడ్డు నిర్మాణం చేసి డిపార్టుమెంటువారు Roads depict culture అన్నారు. అదిచూస్తే చాలా సంతోషం కలిగింది కర్ణాటకలో మైలుస్టోన్ పై వారి భాషలో ఒకేభాషలోవుంటుంది. మన ప్రాంతంలో మాత్రం మూడు భాషలలో ప్రకాశిస్తారు. ఫలానా గ్రామం యిన్ని కిలోమీటర్లు వున్నది అని ప్రకాశం తప్ప రోడ్ల పరిస్థితి మాత్రం చాలా బాధాకరంగావున్నది. అదే విధంగా మా నియోజకవర్గంలో—There are no roads which are in proper condition. Even the existing roads are in a very bad condition. ఒక కాంట్రాక్టులో చీఫ్ ఇంజ

నీర్పు రాత్రిపూట ప్రయాణం చేస్తూ, వారి కారు లైట్లు ఎట్లా వంపులు వస్తున్నవో చూసి, ఆ ప్రకారంగా చెయ్యడానికి ఆజ్ఞలు యిస్తుండేవారట. ఫూణిక్ రావుగారి ఆధ్వర్యంలో యిప్పుడు కూడా అట్లా చేస్తారని, ఆయా ప్రాంతాలు పర్యటించి పరిస్థితులు తెలుసుకుని, సరి చేస్తారని ఆశిస్తున్నాము. ఇప్పుడున్న చీఫ్ ఇంజినీర్ గారు మంచివారని వింటున్నాము. మంత్రిగారు, వారు ఒకసారి కరీంనగర్ ప్రాంతం పర్యటిస్తే అక్కడ పరిస్థితి ఏ విధంగావున్నది వాకి అర్థమవుతుంది. ఆ విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇంక బస్సుల విషయం, క్లైమ్ చెబుల్ పెడతామన్నారు. అసలు బస్సులు స్టేజెస్‌లో ఆగుతున్నాయా? బహుశా, కండక్టర్సు, డ్రైవర్సుకు సంతోషంగా వుంటుందనుకుంటాను .స్టేజెకి అరమైలు దూరంలో ఆపుతారు. పిల్లలు, పిల్లల్ని చంకన వేసుకున్న తల్లులూ పరుగెత్తుతూవుంటారు, బస్సు ఎక్కడానికి, కండక్టర్లకు, డ్రైవర్లకు పరిహాసంగా వుంటుంది, సిటీలో కూడా స్టేజ్ వద్ద రోడ్డుపక్కన ఆపరు. నట్టనడుమన ఆపుతారు. దీనివలన ట్రాఫిక్‌కు చాలా ప్రమాదం ఏర్పడుతుంది. ఇక మా ప్రాంతంలో స్టేజెస్ లేవు. షెల్టర్సు లేవు, చాలా అధ్వాన్నమైన పరిస్థితిలో వున్న బస్సులను నడుపుతున్నారు. రోడ్సు రిపేరు చేయకపోవడంవలన, బస్సులను పూర్తిగా మార్చివేయడమో డైవర్టు చేయడమో చేస్తున్నారు. రామగుండం నుంచి వయా పెద్దపల్లి నడిపే బస్సులో ఎక్కువ చార్జి తీసుకుంటున్నారు. అట్లాగే హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే బస్సులను డైవర్టు చేస్తున్నారు. చాలా బాధపడుతున్నారు. సమయం ఎక్కువ, తీసుకుంటుంది. చార్జి ఎక్కువ కలెక్ట్ చేస్తున్నారు. మహాదేవపురం మాకు 40 మైళ్లదూరంలో వున్నది ఆ ప్రాంతంలో వుండేవారంతా గిరిజనులు మరీ వెనుకబడినవారు, కమ్యూనికేషన్స్‌లేవు, ఎడ్యుకేషన్ లేదు.వారెలా బ్రతకాలో ఆలోచించడి, ఏ ముఖం పెట్టుకని వారిదగ్గర టాక్సులు వసూలు చేయాలనేది కూడా ఆలోచించవలసిందిగా నేను మనవిచేస్తున్నాను. తప్పనిసరిగా ఉన్నతాధికారులు—చీఫ్ ఇంజనీర్స్—యిలాంటి ప్రాంతాలకు వెళ్లి, పర్యటన చేసి, యిది నిజమవునో, కాదో కనుక్కుని అక్కడ వారికి రోడ్డు సౌకర్యం కలగజేస్తారని ఆశిస్తున్నాను.

ఇప్పుడే సుబ్బయ్యగారు చెప్పారు—ముస్తాపురంపోయే దానిలో డైవర్షన్ చేసి, పాసెంజర్లను నానా బాధలకు గురి చేశారు. ఎక్స్‌ప్రెస్ బస్సులో పాసెంజర్ల నుండి అదనంగా ఆరు రూపాయలు వసూలు చేశారు. ఇది ఎంతవరకు సమంజసం? ఎంతవరకు సబబో విచారించండి. ఇక, లోయరు మానేరుడాం కట్టబోతున్నారు. అక్కడికి లారీలు పెద్దపెద్ద బోల్డర్సు, రాళ్లుఎత్తుగా నిర్లక్ష్యంగా తీసుకుపోతున్నారు. త్రోవపై పడిన రాళ్లు తీసెవారు లేరు, కాళ్లు, బస్సుల కాళ్లు యాక్సిడెంట్సుకు గురి అవుతున్నాయి. ఇది ఎవ్వరు చెయ్యాలి, ఆర్ అండ్ బి వారా, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వారా, ఎల్.ఎం.డి. వారా? అనే వివాదంలోకి వెడుతున్నారు. మంత్రిగారుగాని, చీఫ్ ఇంజనీరుగారుగాని వెళ్ళిచూస్తే పరిస్థితి తెలుస్తుంది. ఎవరికి మొరపెట్టుకోవాలో ఆర్థం కావటం లేదు, కనీసం రోడ్ ట్రాన్స్‌పోర్టు వారయినా. త్రోవపై పడెయ్యడానికి వీల్లేదవి, పడితే మీరే బాధ్యత అని వారిని హెచ్చరించవాలి. ఇంక, మైలుస్టోన్స్ వుంటున్నాయి, వాటిపై కాగితాలు పోస్టర్సు అంటిస్తున్నారు.

ఇంక వీటి పురయోరం ఏమిటి? ఇలా అతికించకూడదని హెచ్చరికో, లేక ఏదయినా ఒక అరేంజ్ మెంట్ చేయించవలసిందిగా కోరుతూ, యీ అవకాశం యిచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ జి. వి. రత్తయ్య (మంగళగిరి):— అధ్యక్షా, మాకు అవకాశం యిస్తారో, లేదో చెప్పాలి. లేకపోతే మేం వెళ్ళిపోతాం. మేము ఛాంబరులోకి వెళ్ళి స్పీకర్ గారిని అడగము.

చైర్మన్:— ఇంకొక స్పీకర్ కు అవకాశం వుంది.

(పెక్కుమంది సభ్యులు మాట్లాడడానికి సమయం యివ్వాలని అన్నారు)

(శ్రీ వి. రంగారావు:— మేమెందుకు ఇక్కడికి వచ్చాము? మమ్మల్ని లక్ష్యం ది ఎందుకని ఎన్నుకుని యిక్కడికి సంపించినట్లు మాట్లాడడానికి అవకాశం యివ్వకపోతే ఎట్లా? ప్రతి సభ్యుడు మాట్లాడడానికి అవకాశం యివ్వవలసిందే.

మిస్టర్ చైర్మన్:—మీరు సూచనలు చెయ్యాలి.

(పెక్కుమంది సభ్యులులేచి అవకాశం యివ్వాలని మాట్లాడసాగారు)

(శ్రీ జి. వి. రత్తయ్య:— అధ్యక్షా, అక్కడ ప్రభుత్వ పక్షంనుంచి సభ్యులు మాట్లాడాలనుకుంటున్నారు. యిటు ప్రతిపక్షం నుంచి మాట్లాడాలనుకుంటున్నారు. మూడు డిమాండ్సు ఒకే తడవ మూవ్ చేశారు. మాట్లాడడానికి అవకాశం లేదు. మేం టైము ఫిక్స్ చేశాము అని అనడం భావ్యం కాదు. మీరు అవకాశం యివ్వాలి. ఛాంబరులోకి వెళ్ళి స్పీకర్ గారితో మాట్లాడము; వారు కనుకుని మాట్లాడతారు; వారికి, మాకు తగువు తప్ప యింకేమీ లేదు.

చైర్మన్:— బి.ఎ ని లో మనం నిర్ణయించుంన్నాం. నిర్ణీత కాలములోగా....

(శ్రీ జి. వి. రత్తయ్య:—మమ్మల్ని ఎలవ్ చేస్తారా, లేదా? మీరు రూలింగ్ యివ్వండి.

మిస్టర్ చైర్మన్:—ఒక స్పీకర్ ను మాత్రం పిలుస్తాను. ఇంకా టైండింగ్ అవ్ వుంది.

12-50 p.m.

(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— మేము కట్ మోషన్సు ఇచ్చాము. వాటిపై మాట్లాడే అవకాశం ఉందా లేదా?

(శ్రీ జి. వి. రత్తయ్య:— మీరు అవకాశం లేదంటే మేము వెళ్ళి పోతాము. అంతకంటె చేసేది ఏమి ఉంది?

(శ్రీ వి. రంగారావు:— మేము ఇక్కడకు రావడం దేనికి? మా ప్రాంతం సమస్య చెప్పుకోడానికి వచ్చాం.

Mr. Chairman.— Shall we sit till 2 p. m. Mr. Manik Rao?

Sri M. Manik RAO.— You have to give us also some time to reply.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు:— అవసరమైతే సాయంకాలం కూర్చోండం లేదా? కావాలంటే టైం పెంచండి. మా ప్రాంతాలలోని కష్ట సుఖాలు చెప్పడానికి అవకాశం లేకపోతే ఎట్లా?

చైర్మన్:— అర్ధ గంట పెంచి మరి కొంతమందికి అవకాశం ఇస్తాను. మీరు పాయింట్లు మాత్రం చెప్పండి.

శ్రీ జి. వి. రత్నయ్య — మేమూ మానవ మాత్రులం. ఆటోమేటిక్ మెషిన్స్ కాము.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్హాపూర్):— అధ్యక్షా, ప్రస్తుతం ట్రాన్స్ పోర్టు, రోడ్లు, బిల్డింగ్స్ డిమాండ్లపై జరుగుతున్న చర్చలో ఇంతవరకు పాల్గొన్న గౌరవ సభ్యులు ఏదో పదే పదే ఆర్. టి. సి. వ్యవహారాల గురించి పునశ్చరణ చేస్తూ వచ్చారు. ఆర్ టి. సి. విషయంలో నేను కూడా కొన్ని సలహాలను అందిస్తున్న జిల్లాకు చెందిన వాణ్ణి. ఆర్. టి సి. ట్రాన్స్‌పోర్టు నిర్వహిస్తున్న మంత్రివర్యుల పాలనా వ్యవస్థ దురవస్థల పాలై ఈ నాడు ఈ గతికి రాష్ట్రం వారుణ్ణి తీసుకు వచ్చింది. ని చెప్పడానికి నేను ఏం చేయడం లేదు. ఎన్ని విమర్శలు వచ్చినప్పటికి. ఎన్ని సందర్భాలలోనో ప్రజా ప్రతినిధులు, ప్రయాణికులు అనేక విధాలుగా అనుభవిస్తున్న దుస్థితి గురించి వారి దృష్టికి తెచ్చిన వాటికి జాప్యంచేస్తూ, నిర్లక్ష్యం చేస్తూ, పాడిభావంతో చాలా ఏహ్య భావంతో తృణీకరిస్తున్నారు. మన మహబూబ్‌నగర్ జిల్లాలో ఆర్ టి టి. వారి ఆధీనంతో మహబూబ్‌నగర్ ప్రాపర్‌లో ఒక డిపో, వనపర్తిలో మరొక డిపో ఉన్నది. మహబూబ్‌నగర్ డిపో పరిస్థితి గురించి సందర్భం వచ్చినప్పుడు అనేక మందిమి శాసనసభ ఫ్లోర్ మీద చెప్పాము పాలనా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. ప్రతి రోజూ బస్సు స్టేషనులో బస్సుల రాకపోకల నిమిత్తం నిరీక్షిస్తున్న జనం, వారు పడే బాధలు చూస్తే చాలా హృదయ విదారకంగా ఉంది గంటల తరబడి బస్సుల రాకకోసం వెయిట్ చేస్తారు. వారి పరిస్థితి చూసే నాధుడు లేడు. ప్రయాణం చేస్తుండగా బస్సు ఎక్కడ ఆగిపోతుందో తెలియదు ఆగిపోయిన చోట పసిపాపల తల్లుల పరిస్థితి చాలా దుర్భరంగా ఉంటుంది. బస్సు చెడిపోతే రిపేరు చేయటానికి మెకానిక్కు సమీపంలో లేని కారణంచేత ఎప్పటికి చేరుకుంటారో తెలియదు, మహబూబ్‌నగర్—కొల్హాపూర్ బస్సులు సకాలంలో ఒక్కటి కూడా వెళ్ళడం లేదు, గంటల తరబడి ఎయిట్ చేయవలసి ఉంటుంది. ఆర్. టి సి. చూస్తున్న మంత్రిగారే మోటార్ వెహికల్స్ చట్టాన్ని ఇంప్లిమెంట్ చేయవలసిన బాధ్యత కలిగి ఉన్నారు. చట్టాన్ని ప్రశ్నించగా వాహనాలు మెంటు వారే ఉల్లంఘించి బస్సులలో ఓవర్‌లోడ్ చేసి తీసుకుపోతుంటే ఎవరూ అడుగులో వెళ్ళేవారు లేదు. చట్టాలు చేసేది మనమే, ఉల్లంఘించేది మనమే ఏనాడు దేశం ఈ పరిస్థితిలో ఉందో తెలుసుకోవాలి. ఎంతవరకు సివిక్ సెన్స్ మనలో ఉందో అర్థం చేసుకోవాలి. బస్సు మెట్లను నిర్మాణం చేసామని లెక్కలు

చెబుతున్నారు. తాలూకా హెడ్ క్వార్టర్సు ఐన కొల్లాపూర్‌లో నేటికి బస్సు మెల్టరు లేదు. ఎన్ని సార్లు ఆర్.టి.సి. వారికి చెప్పినప్పటికి నిర్మాణానికి పూను కోడం లేదు. పట్టించుకోడం లేదు. కొల్లాపూర్ పరిస్థితి చెప్పాలంటే ఏ రోడ్డు పరిస్థితి బాగా లేదు రోడ్లు, భవనాల డిపార్టుమెంటు వారు సక్రమంగా మెయింటేన్ చేయడం లేదు అని ఒకసారి జిల్లా పరిషత్తు రివ్యూ కమిటీ జరిగినప్పుడు మేము అన్నట్లే ఆ ఏరియా డిపో మేనేజరు ఏమి చెప్పారంటే మా బస్సులు బాగానే ఉన్నాయి, రోడ్లు బాగా లేనందుకు నడిపించలేకపోతున్నాము, బస్సులు చెడిపోతున్నాయి అన్నారు. It was like the pot calling the kettle black. రోడ్లు పరిస్థితి అంతే ఉన్నది బస్సుల పరిస్థితి అంతే ఉన్నది. బస్సుల పరిస్థితి దారుణంగా ఉంటే రోడ్ల పరిస్థితి దారుణాతి దారుణంగా ఉంది. కొన్ పూచ్ తా కొల్లాపూర్ అని అక్కడ అంటూంటారు. ఎందుకు అంటారంటే అక్కడ పరిస్థితిని పట్టించుకునేవాడు లేక, నాధుడు లేక, పరికించే వ్యక్తి లేక, ప్రభుత్వం లేక తాము ఎన్ని మైళ్ళ కంట్రోలు చేస్తున్నది మాకిచ్చిన నోట్‌లో తెలియచేసారు. కొల్లాపూర్ తాలూకాలో రోడ్లు, బిల్డింగ్సు వారు 100 మైళ్ళ రోడ్లు మాత్రమే తమ కంట్రోలులో పెట్టుకుని నడిపిస్తున్నారు. ఇంకా చాలా భాగం కవర్ చేయవలసి ఉంది కొల్లాపూర్ దగ్గరగా రామపూరం వాగు వద్ద బ్రిడ్జి కడుతున్నారు అది ఏనాడో కంప్లీట్ కావలసి ఉంది. రెండు సైడ్సు ఎప్రోచ్‌లు మిగిలి పోయాయి, వాటిని ఫిలప్ చేయాలి. చేస్తే బస్సుల రాకపోకలకు అవకాశం ఏర్పడుతుంది, ఇప్పుడు వర్షాకాలంలో ట్రాఫిక్ డిప్‌లో కేట్ అవుతున్నది మంత్రిగారికి రిపెా జెంటేషను ఇచ్చాము. డిపార్టుమెంటు వారు పట్టించుకోడం లేదు. దానిని పూర్తి చేయాలని కోరుతున్నాను.

1-00 p.m.

శ్రీ కె. చినమల్లప్ప :—అధ్యక్షా, నేషనలైజేషన్ పాలసీ మంచిదే. మన ఉద్దేశ్యానికి ఇప్పుడు జరుగుతున్న విధానము చూస్తే ఏనుగుకు దోమకు వున్నంత తేడా వుంది దీన్నిగురించి చాలామంది గౌరవసభ్యులు తమ తమ తాలూకాలను గురించి లేవదీసిన అభ్యంతరాలు చాల వున్నాయి. చెప్పాలంటే రెండు దినాలు కూడ పడుతుంది. అయితే కొన్ని ముఖ్యవిషయాలను చెబుతాను. ఈ నెల 2న ఇక్కడనుంచి ఆదోని ప్రయాణము చేయవలసివచ్చింది డీలక్స్ బస్ రాత్రి 9-30 గంటలకు బయలుదేరవలసినది గం 11-30 లకు బయలు దేరింది. నేను స్వయంగా స్టాండ్ మేనేజరును మూడుతూర్లు అడిగాను, వస్తుంది, వస్తుంది అని చెప్పడముతో గం. 11-30 వరకు కాలము జరిగింది. 33 సీట్లకు టికెట్స్ ఇస్యూచేస్తే 22 సీట్లుగల బస్ వచ్చి నిలబడింది. నేషనలైజేషన్ శాసన సభ్యులను చిన్నబుచ్చడానికా అన్నిస్తున్నది. 22 సీట్లుగల బస్ వస్తే ఆ ప్యాసెంజెర్స్ రేబు అల్లాడిస్తూ రాయలసీమ శాసనసభ్యులు వారి 3, 4 సీట్లతోసము ప్రాధేయపడుతున్నారు. అక్కడకు పోయి బస్ ఏవిధంగా వుంది, ఎట్లా వని చేస్తున్నాయి అని అడిగే అర్హత వీరికి లేదని ఆ ప్యాసెంజర్స్ అంటూవుంటే అక్కడ ఏముఖము పెట్టుకు మేము కూర్చోవాలి? మంత్రిగారికి, శాసన సభ్యులకు తెలుసునో తెలియదో కాని ఆర్. టి. సి. అంటే ప్రజలలో ఒక నిర్వచనం వుంది. బస్ వస్తుందో రాదో తెలియదు, ఎప్పుడు వస్తుందో తెలియదు, ఆర్

అంటే రాదు, టి అంటే తెలియదు, సి అంటే ఎప్పుడు వస్తుందో తెలియదు అని మా జిల్లాల్లో ప్రజలు చెబుతూవుంటారు. ఇటువంటి అపవాదును తొలగించి, 15 నిమిషాలు అటు, ఇటు టైములో బస్ రావడం, పోవడం జరగాలి. బస్ ఎక్కడకు పోతుందో తెలియని పరిస్థితులలో కండక్టర్సు వున్నారు ఒక పాసెంజరు వచ్చి డామ్‌కి బస్ పోతుందా అని అడుగుతూవుంటే కండక్టర్ చెప్పలేని పరిస్థితిలో వున్నాడు. బి. టి. ప్రాజెక్టు అన్నా, డామ్ అన్నా ఒకటే అని ప్యాసెంజర్స్‌కి చెప్పవలసిన పరిస్థితి ఏర్పడింది. కండక్టర్సే తెలుసుకోలేని పరిస్థితిలో వున్నారు వారు కండక్టర్సు కాదు. వారు కలెక్టర్సు అవుతున్నారు. బస్‌లను సక్రమమైన పద్ధతిలో నడపాలి అంటే జిల్లా కమిటీలను వేయాలి. కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటేతప్ప బాగుపడదు. మాజీ శాసనసభ్యుని గొల్లపల్లి అనే గ్రామం వుంది 8 నెలల క్రితము అటువైపు వెళ్ళే బస్సులో 20 మంది స్టాండింగు ప్యాసెంజర్లను కండక్టరు ఎక్కించాడు, 20 మందికి టికెట్సు యివ్వను, ఎక్కితే ఎక్కండి, లేకపోతే దిగండి అంటున్నాడు కండక్టరు అందుకని కండక్టర్సు మీద, డ్రైవర్స్ మీద తగిన చర్య తీసుకోకపోతే నేషనలైజేషన్ అనవసరం. ఇందిరాగాంధి వైన సమ్మకముపుంచి ప్రజలు ఓటువేశారు. దానిని పాడుచేసుకొనే పరిస్థితి వస్తుంది. బస్‌ల పరిస్థితి ఇదేమిటని ప్యాసెంజర్స్ అంటూవుంటే ప్రతిపక్షాల సభ్యులు ప్రభుత్వాన్ని అడగండి. ఈ ప్రభుత్వము వచ్చినందువల్లనే అధ్వాన్న పరిస్థితి వచ్చింది, ప్రైవేటు ఆపరేటర్స్ అయితే మంచిగా ఎక్కించుకొంటూ పోయేవారు అంటూవుంటే మనకు సిగ్గుచేటు. దీనికి గట్టి చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. వి. రత్తయ్య:—అధ్యక్షా, ట్రాన్సపోర్ట్, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ కలిపి మూవ్ చేశారు. బాగానే వుంది. ఒకే శాఖ క్రిందకు ఈ రెండూ తీసుకుని పోతే బాగుంటుంది. బస్‌లు సరిగా నడవాలంటే రోడ్స్ బాగా వుండాలి వారి శాఖ వారికి, వీరి శాఖ వీరికి వుంటే రోడ్స్ బాగా లేకపోవడంవల్ల బస్‌లు ఎక్కువ నష్టపడుతున్నాయి అనేది అందరికి తెలుసు. రాష్ట్రము మొత్తమంతా నేషనలైజ్ చేశాము తగు సిబ్బంది, తగు బస్‌లు ఏర్పాటు లేకుండా, ప్రోపర్ ప్లానింగ్ లేకుండా ఎందుకు చేశారో అర్థము కాదు. నేను ఎవరినీ విమర్శించడం కాదు. వాస్తవాలు వారి దృష్టికి తీసుకువస్తున్నాను. మేము ప్రయాణము చేసే 1, 2 సూపర్ డిలక్స్ బస్‌లు తప్ప గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళే బస్‌ల స్థితి చాల శోచనీయంగా వుంది. తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో తిరిగే బస్‌లకు గతి లేకుండా వుంది. హైదరాబాదులోను, విజయవాడలోను కనపడే బస్‌లు తప్ప గ్రామీణ ప్రాంతాల సర్వీసును చూస్తే ఎప్పుడు బస్ ఆగిపోతుందో తెలియదు. ఎండాకాలములో ఎక్కడ వడితే అక్కడ బస్‌లు చెడిపోతాయి. గుంటూరు-విజయవాడ మధ్య ప్రతి మైలుకు బస్‌లు ఆగిపోయినట్లు కన్పిస్తాయి. అందువల్ల ముందు బస్‌లను కండిషన్‌లో పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కార్పొరేషన్ చైర్మన్ వేరు, ట్రాన్సపోర్ట్ మినిష్టరు వేరుగా వుండే బదులు వీరే దానికి చైర్మన్ అయితే కొంచెము సులువు చేసే అవకాశంఉంటుందేమో ప్రభుత్వం ఆలోచించాలని మనవిచేస్తున్నాను. వారి గోల వారిది. వీరి గోల వీరిది. అయన జేమీవ

తప్పులను ఈయన యిక్కడ సమాధానం చేప్పాలంటే కొంచెము కష్టమవుతుంది. అందువల్ల మంత్రిగారే దానికి చైర్మన్‌గా వుంటే బెస్ట్. ఏమైనా లోటు పాట్లు వుంటే నిర్దుబాటు చేయడానికి వీలుంటుంది. మంగళగిరి తాలూకా కేంద్రం. విజయవాడ-గుంటూరు మధ్యలో వున్నాం బస్‌లు ఒర్, బుర్ మని పోతూ వుంటాయి. కాని అక్కడ ఏ బస్సు ఆగదు. విసేవారు ఎవరూ లేరు. జనరల్ మేనేజరు గాని, ఏరియా మేనేజరుకు గాని చెబితే విన్పించుకునే స్థితిలో లేరు మధ్యలో వున్నాం కాబట్టి ఆటు విజయవాడకు గాని, ఇటు గుంటూరుకు గాని వెళ్ళడానికి సౌకర్యము కలుగచేయాలని కోరుతున్నాను. మంగళగిరి-తుళ్ళూరు బస్‌లు మంగళగిరి డిపోలోనందువల్ల ఖాళీగా వున్నా కూడా భోజనసమయానికి తెనాలికి పోవాలి మధ్యలో భోజనం దొరకదు బస్‌లు 3, 4 గంటలయినా రాకపోవడం, వచ్చే 3, 4 నిమిషాలకే రావడం జరుగుతూవుంటుంది దీనిని కూడ రెక్టిఫై చేయాలి మంగళగిరిలో బస్ డిపో తరువాత పెట్టినా కనీసము బస్ స్టాండ్ అయినా ముందు పెట్టించాలి. రోడ్స్ అండ్ బిల్డింగ్స్ మంత్రిగారు తీసుకుంటే రోడ్స్‌తో పాటు బస్‌లు కూడా సరిగా నడుస్తాయి తీసుకున్న రోడ్లకు మెయింట్‌నెన్స్ లేదు పోయిన సంవత్సరం గాలి, వాన, ఇటీవల అధిక వర్షాంవల్ల రోడ్స్ చాల చెడ్డగా తయారైనాయి, నా నియోజకవర్గములోని తాడేపల్లి-తెనాలి రోడ్డు బకింగ్‌హామ్ కెనాలు మీదుగా వెళ్ళే ఒక రోడ్‌ని తీసుకున్నారు. గుండమేడ-నూతక్కి రోడ్సు తీసుకుని చేక్ అప్ చేశారు. ఫండ్స్ విడుదల చేయలేదు. నూతక్కి రామచంద్రాపురం రోడ్స్ 4 అడుగుల లోతున వుంటుంది మనుష్యులు నడవడానికి వీలువుండదు. పడవలలో పోవలసిన పరిస్థితి వుంది. దానిని రెక్టిఫై చేయాలని మనవి చేస్తున్నాను.

1-10 p.m. కేంద్ర ప్రభుత్వ గ్రాంటులో మంగళగిరి టు తాడికొండ వయా రాయపూడి రోడ్లు వేయ బడింది కాని వర్షాల వల్ల పూర్తిగా దెబ్బతిన్నది. మైంటైనెన్స్ సరిగా లేదు. ముఖ్యంగా మాది సబ్ మెర్జిడ్ ఏరియా, కృష్ణా సదరీన్ ఫ్లడ్ బ్యాంక్ వుంది. కృష్ణానది బడ్డున అమరావతి వుంది. అక్కడ బౌద్ధుల కాలం నుండి మ్యూజియం వుంది. విజయవాడ వచ్చినటూరిస్టులు వెడుతూవుటారు. ఆ కరకట్ట సరైన స్థితిలో లేదు. దాని గురించి ఆలోచించాలని, ఆ రోడ్డును అభివృద్ధి చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) ఎన్. అల్వార్ దాస్ :—అధ్యక్షా దేశంలో లంచగొండితనం సర్వే సర్వత్రా వున్నది. ఈ డిపార్టుమెంటులో మరీ అధికంగా వున్నది, మంత్రిగారు దీనిని ఆరికట్టించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ డిపార్టుమెంటును డిసెంట్రలైజ్ చేయాలని కోరుతున్నాను. విశాఖపట్టణంలో ఆటో రిక్షాలకు సంబంధించి 60 కిలోమీటర్ల వరకూ సిటీ పరిమితి వుండాలని; 2 కిలోమీటర్స్‌కు 70 పైసలు చేయాలని అనేకసార్లు కోరినా దానిపై నిర్ణయం తీసుకోలేదు. ఇక్కడకు ఎన్నిసార్లు వ్రాసినా శ్రమాధానం రావడం లేదు కనుక దీనిని డిసెంట్రలైజ్ చేసి అక్కడి డిప్యూటి కమీషనర్ కు పవర్స్ ఇవ్వాలి.

ఇక ఆర్. టి. సి. నేషనలైజేషన్ కార్యక్రమం ఇంతవరకూ పూర్తి కాలేదు, విశాఖపట్టణంలో నవంబర్ ఒకటవ తేదీకి చేస్తామని చెప్పారు. తిరిగి

వాయిదా వేయకుండా అది పూర్తి చేయాలని కోరుతున్నాను నేషనలైజేషన్ వుద్దేశంతో ఉద్దేశంతో ప్రైవేటు ఓనర్స్ వారిదగ్గర పని చేస్తున్న వారిని తీసివేసి వారిబంధువులను వేసుకుంటున్నారు నేషనలైజ్ చేస్తాము అని ప్రభుత్వం ఏరోజు ప్రకటించిందో ఆ రోజుకు ఉద్యోగాలలో వున్నవారినే ఉద్యోగాలలోకి తీసుకోవాలని కోరుతున్నాను. ఆర్. టి. సి. లో చాలా మంది ఉద్యోగులు వున్నారు. తమిళనాడులో 7 కార్పొరేషన్స్ వున్నాయి మరకు 7 కాకపోయినా కనీసం నాలుగు కార్పొరేషన్స్ అయినా చేస్తే ఎఫిషియంట్‌గా నడపటానికి అవకాశం వుంటుంది ఓమిలి నుండి విశాఖపట్టణంకు బస్సు నడపాలి. వా ఏరియాలో 8 పంచాయితి సమితులు వున్నాయి మూడు రూట్స్ మాత్రమే వున్నాయి. అక్కడ రోడ్లు వెడల్పు చేయటానికి బస్సులు నడపటానికి, ఏమీ పొవిజన్ చూప బడలేదు. దాని గురించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నక్కపల్లి నుండి పాయకరావు పేట వెళ్లే బస్సు మధ్యలో ఎక్కడ ఆగదు. అందువల్ల మధ్యలో ఉండే ప్యాసెంజర్స్ చాలా ఇబ్బంది పడుతున్నారు కనుక మధ్యలో ఎక్కే పరియాశీకులకు కూడా సదుపాయాలు కల్పించాలి. ఏరియా మేనేజరు ఆఫీసు విజయనగరంలో పెట్టారు. ఆయన మూడు రోజులు వైజాగులో మూడు రోజులు విజయనగరంలో వుంటారు. హెడ్ క్వార్టర్స్ విశాఖపట్టణంలో వెడితే బాగుంటుంది

ఇక ఆర్. అండ్ బి. విషయం చూస్తే ఎండకాలంలో వేసిన రోడ్లు వానాకాలంలో పాడైపోతున్నాయి. ఎప్పుడో 80 సంవత్సరాల క్రితం వేసిన పిఠాపురం చలం రోడ్డు ఇంకా అట్లాగే వుంది. కనుక అలాంటి రోడ్లు గట్టిగా చెడిపోని మెటీరియల్ తో రోడ్లు వేస్తే కొంతకాలం పాటు బాగా వుంటాయి. కనుక రోడ్లు వేసేటప్పుడు చక్కని మెటీరియల్ వాడి మంచి రోడ్లు వేసేట్లుగా చర్యలు తీసుకోవాలి. ప్రైవేటు కంట్రాక్టర్లకు ఇస్తే వారు శ్రద్ధ తీసుకోరు, వారిపై సరైన అజ్మాయిషి లేండేట్లుగా చెర్యలు తీసుకోవాలి. భిమిలీ బీచ్ రోడ్డు ఎప్పుడో కరువు కాలంలో వేశారు. అది టూరిస్టులకు, షేపలు పట్టుకొనే వారికి ఆవసరమైన రోడ్డు. కోస్టల్ ఆంధ్రా రోడ్డు ప్రపోజల్‌లో వున్నట్లు తెలుస్తున్నది. దానికి అది కలిసేరోడ్డు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆయినా నిధులు తెచ్చి ఆ రోడ్డును బాగు చేయాలని కోరుతున్నాము. అలాగే ఆరకు టు పాడేరు రోడ్డు చేపట్టాలి. విశాఖపట్టణంలో తగినన్ని రెస్టు హౌసెస్ లేవు. ఆర్, అండ్ బి. వారు మంచి గెస్టు హౌస్ కట్టాలని కోరుతున్నాను. నేషనల్ హైవే రోడ్డును అయిధడుగుల రోడ్డుగా వేయాలి. గాజువాక రేవాడ రోడ్డును ఆర్, అండ్ బి తీసుకున్నది కాని ఇంతవరకూ అభివృద్ధి చేయలేదు కనుక దానిని వెంటనే చేపట్టాలని కోరుతున్నాను. విశాఖపట్టణంకు స్టీల్ ప్లాంట్ రాబోతున్నది కనుక రోడ్డును కూడా డెవలప్ చేయవలసి వుంది అలాగే మచిలీపట్నం, కాకినాడ రేవులను కూడా డెవలప్ చేయవలసి వుంది. తమిళనాడులో, కర్నాటకలో మిన్సిపల్ కార్పొరేషన్స్ వున్నాయి. కాని మన రాష్ట్రంలో అలాంటిది లేదు కనుక మన ప్రభుత్వం కూడా మిన్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా ఎలుమతులు అయ్యేట్లు చూడాలని ప్రభుత్వం తరపున సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. బి. తిరుమలయ్య (వికారాబాద్): అధ్యక్షా, ట్రాన్స్‌పోర్టు మినిష్టరుగారు, రోడ్స్ అండ్ బిల్డింగ్స్ మినిష్టర్ గారు ప్రవేశ పెట్టిన డిమాండులను బలపరుస్తూ కొన్ని విషయాలను వారి దృష్టికి తీసుకురాదలచుకొన్నాను.

ముందుగా ఆర్.టి.సి. విషయం చెప్పాలంటే చాలా పాతబస్సులు త్రిప్పుతూ వుండటంవల్ల ఎక్కడ బస్సులు అక్కడ ఆగిపోతున్నాయి. వికారాబాదులో బస్ స్టాండ్ లేదు. 1972 నుండి నేను చెబుతున్నా ఇంతవరకూ అక్కడ బస్ స్టాండు ఏర్పాటు చేయలేదు. వికారాబాదు మోమినిపేట, దదూరు బస్సు రూట్‌పై చెట్లు కూడా లేనందువల్ల ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు పంగిడపల్లి నుండి వికారాబాదు పోయే రోడ్డు చాలా అధ్వాన్న పరిస్థితిలో వుంది కాని దానిని పి.డబ్ల్యు.డి. వారు టేకప్ చేసి బాగుచేయించడం లేదు. తాండూరు రిజిస్ట్రాయరుకు లెండర్స్ పిలిచారు. అటు బస్సులు అటు, ఇటు బస్సులు ఇటు నిలిచిపోతున్నాయి ఆ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను వికారాబాదులో ఒక బస్ షెడ్ కట్టాలని నేను రెండు నెలల క్రింద అప్లికేషన్ ఇచ్చాము. మన్నెగూడా క్రాస్ రోడ్స్ దగ్గర స్థలం వుంది. అక్కడ కట్టాలని కోరాము. బోమినిపేటలో సమితి స్థలం ఇస్తామని చెప్పినా ఇంతవరకూ చర్యలు తీసుకోలేదు. తాండూరు దగ్గర అనంతగిరి ఘాట్ రోడ్డు వుంది. రోడ్డు సరిగా లేకపోవడంవల్ల అనంతగిరి గుట్టకు వెళ్ళే బస్సులు ప్రమాదానికి గురిఅవుతున్నాయి. కనుక వీటి విషయాల్లో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రంగారావు :—అధ్యక్షా, ఇప్పుడు మూడు డిమాండులు ఒకేసారి ప్రవేశపెట్టడం వల్ల మైము అంతా ఒకే డిమాండు మీద మాట్లాడడానికి సరిపోయింది... అందుకని పోర్టు మీద మాట్లాడే అవకాశం లేకుండాపోతున్నది. నేను బస్సుల గురించి మాట్లాడదలచుకోలేదు. ఓడ రేవుల గురించి మనవి చేస్తాను.

1-20 p. m. రవాణా గురించి సూచనప్రాయంగా చెబుతాను. మాణిక్‌రావుగారు శ్రద్ధ కలిగిన మంత్రిగారు. నష్టాలు ఎందుకు వస్తున్నాయో చెబుతాను. నా అనుభవములో చెబుతున్నాను. డబ్బు ఎక్కువ, తక్కువ అనేది కాదు, దుర్వినియోగం జరుగుతున్నది. 30 ఏండ్లుగా మన ప్రభుత్వం పరిపాలన చేస్తున్నది. ఏ కాంగ్రెస్ అయినా ఒకటే కాంగ్రెస్. 30 ఏండ్లుగా పట్టుకున్న శని ఏమంటే దుర్వినియోగం జరుగుతున్నది. అలా జరగకుండా యువకులు అడ్డుగోడ వేస్తారని ఆశిస్తున్నాను. ఎప్పుడైనాసరే ఒకదానికి సాంక్షన్ ఇస్తే మంచి కాలము అంతా గడిచిపోయిన తరువాత మార్చి వరకు చూచి దుర్వినియోగం చేసి ఎలా ఏంచుకుంటారో వేరే చెప్పవలసిన అవసరం లేదు. ఫ్యాక్టస్‌లో చెప్పగలను. పి డబ్లు డి ద్వారా యిండ్లు కట్టినా, రోడ్సు వేసినా ఏది చేసినా ఎక్కడైనా సరే ఆ విధంగా జరుగుతున్నది. అసలు ఫిబ్రవరి 28 నాటికి వర్కు అయిపోవాలి. మార్చిలో చెకప్ మిగిలిపోవాలి. మార్చిలో పని చేయకూడదు. చెకప్ చేయడానికి పేమెంటు చేయడానికే మార్చిలో మైము తీసుకోవాలి. అందుకని దేశములో వున్న సంపదను సద్వినియోగము చేయడానికి ప్రయత్నం

చేయండి. ఇది నేను పరిపాలకులను కోరేది. ఇంతకుమించి రోడ్ను గురించి క్లైము తీసుకోను. చిన్న రేవుల గురించి మాట్లాడుతాను.

నేను మచిలీపట్నం అర్బన్ ఏరియా నుండి వచ్చాను. భారతదేశములో ఒకప్పుడు మచిలీపట్నం చాల ప్రఖ్యాతి గాంచిన ఓడరేవు–మన ప్రభుత్వం వచ్చిన తరువాత బాగుపడవలసింది పోయి యీ రోజు పత్తెటూరుగా మారిపోయింది. ఈ దుర్గతి నుండి ఆ పట్టణాన్ని రక్షించండి పూర్వము స్థితికి తీసుకురాలేకపోయినా రక్షణ కల్పించండి. ఏమిటి ? కాకినాడ సమృద్ధిగా అభివృద్ధి చెందింది. ఓడరేవుగా అభివృద్ధి చెందింది. దానికి అక్కడి యం పి. గారు లేక మరెవరైనా కారణం కావచ్చు అది అభివృద్ధి చెందింది గాబట్టి నెక్స్ట్ మచిలీపట్నమును తీసుకొని ఎక్కువ ఫండ్సు కేటాయించాలని కోరుతున్నాను ఇది ఎంత దుస్థితిలో వుందో యీ రిపోర్ట్సునుబట్టి తెలుస్తున్నది. 1971 లో 184 లక్షలు సాంక్షన్ చేస్తే ఖర్చు పెట్టింది చాలా స్వల్పం. ఒక్కొక్క సంవత్సరం అయిదు లక్షలు ఖర్చు పెట్టారు ఎంత చిన్నచూపు చూశారో దీనినిబట్టి తెలుస్తున్నది. తక్కువ ఖర్చు పెట్టడంవల్ల ఆ ఖర్చు చేసింది కూడ వృథా అయిపోయింది. పని జరగలేదు. ముందు కొంత పని జరిగివుంటే తరువాత పని చేసుకోవచ్చు కాని అట్లా జరగలేదు. మొత్తం డబ్బు అంతా వేస్ట్ అయిపోయింది. కోటి రూపాయలు బకాయ వుండిపోయింది. ఈ బకాయ డబ్బును ఒకటి రెండు సంవత్సరాలలో ఖర్చు పెట్టాలి. కొత్తగా మంజూరు చేయమనడం లేదు. ఇంతకు ముందు సాంక్షన్ చేసినదానిలో కోటి రూపాయలు రావలసి వుంది. సంవత్సరానికి మూడు లక్షలు, అయిదు లక్షలు గాకుండా రెండు సంవత్సరాలలో లేకపోతే పిలైతే ఒక సంవత్సరములో ఖర్చు పెడితే వుపయోగపడుతుంది. లేకపోతే యీ సొమ్ము అంతా వేస్ట్ అయిపోతుంది. ఓడరేవు అభివృద్ధి చెందదు. ముఖ్యంగా యువకులు, కృష్ణాజిల్లాకు చెందినవారు మంత్రిగా వున్నారు. వారుతప్ప మరొకరు రక్షించడానికి లేరు. రక్షిస్తారని ఆశిస్తున్నాను.

ఇకపోతే కృష్ణా జిల్లాలో తవుడు నుండి నూనె తీసే మిల్లులున్నవి. ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. గోడౌన్సు లేక ఓడలు రావడం లేదు. అక్కడి నుండి నూనెను ఎగుమతికై కాకినాడ, విశాఖపట్నం, మదరాసులకు పంపించడం జరుగుతున్నది. దగ్గరలో వున్న మా రేవుకు రాకుండా వందల మైళ్ళు ప్రయాణం చేయవలసి వస్తున్నది గోడౌన్సు లేకపోవడమే ప్రధాన కారణం. ఏది లక్షలు ఖర్చుపెట్టి గోడౌన్సు నిర్మాణం చేస్తే ఆదాయం కూడ వస్తుంది. రేవును అభివృద్ధి చేయడానికి వీలుంటుంది. పోతే ఏ రోడ్డు ఓడరేవు వద్దకు లేదు. అందువల్ల బండ్లు వెళ్ళాలన్నా, కాంటాక్టర్సు రావాలన్నా ఇబ్బందిగా వుంది 8 లక్షలు ఖర్చు పెడితే రోడ్సు పూర్తి అవుతాయి. అప్పుడు బండ్లు, ట్రాక్టర్సు సముద్రపు ఒడ్డునకు వెళ్ళడానికి వీలవుతుంది. అలాగే ముఖ్యమైనది, కంటిన్యూన్‌గా ఓడలు రావడానికి డ్రెడ్జింగు పని పూర్తి కాలేదు, దయచేసి శ్రద్ధ తీసుకొని డబ్బు కేటాయించితే మా ఓడరేవు అభివృద్ధి చెంది తద్వారా ఉచ్చ స్థితికి వస్తుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఆర్. వెంగారెడ్డి (నాగరి) :—అధ్యక్షా, రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు, రవాణా శాఖ మంత్రిగారు ఇద్దరు తమ డిమాండ్లను ప్రవేశపెట్టారు. వాటిని సమన్వయపరిచి సభలో మాట్లాడడం చాలా అభినందనీయంగా వున్నప్పటికి వాటిలో కొన్ని లోపాలు లేకపోలేదు. ముఖ్యంగా పుత్తూరు, నగరి ప్రాంతాలలో రోడ్డు రవాణాను మొన్నమొన్నే జాతీయం చేశారు. ఇదివరకు ఎన్ని బస్సులు అయితే ప్రైవేటు యాజమాన్యం క్రింద వుండి నడిచాయో అన్ని లేకుండా పోయాయి. మొన్న రెఫ్యూ మీటింగులో, జాతీయం చేసిన తరువాత ఎన్ని బస్సులు నడుస్తున్నాయంటే డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్టు కమీషనరుగారు సరైన సమాధానం చెప్పకపోవడం చాలా విచారకరమైనటువంటి విషయం. నేషనలైజేషను తరువాత సుమారు 10, 15 బస్సులు తక్కువ కావడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఆ ఇబ్బంది వల్ల జరిగిన కొన్ని సంఘటనలను పత్రికలలో చూచి వుంటారు.

రోడ్సు అండ్ బిల్డింగ్సుకు సంబంధించి చెప్పాలంటే, రెండు మూడు సంవత్సరాలుగా తుఫాను వచ్చినందున రోడ్సుకు దిక్కే లేకుండా నిలిచిపోయినవి. కైలాసనాథస్వామి, కాజ్ వే వుంది, రావుగేటు వద్ద కాజ్ వే వుంది. రెండు మూడు సంవత్సరాలుగా సుమారు 20, 25 మైళ్ళు దూరము తిరిగి బస్సులు పోవడం జరుగుతున్నది. బస్సులు మదరాసుకు పోతున్నాయి. ఇంటర్ స్టేటు బస్సులరూట్సును కూడ ప్రభుత్వం స్వాధీనపరచుకొని నేషనలైజ్ చేసి బాగా నడిపితే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని సూచన చేస్తున్నాను. అదేవిధంగా ఇంటర్ స్టేట్ రోడ్సును, బోర్డర్ రోడ్సును తీసుకోవాలని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఇవన్నీ తీసుకుంటే మనం తమిళనాడు రాష్ట్రంలోని రోడ్సుకన్నా ఎక్కువగా బాగుపడతాయని మనవిచేస్తూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

1-30 p. m. శ్రీ కె. వి. సిద్దయ్య :—ఈ బస్‌లు, రోడ్సు, పోర్టులు—ఈ మూడు డిమాండ్లు గ్రామీణ ప్రాంతాలకు సంబంధించినవి. ఈ గ్రామీణ ప్రాంతాలలో నూటికి 80 మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ డిమాండ్సు చర్చ నిమిత్తం ఒక రోజు కేటాయించడం చాలా విచారకరం. కనీసం రెండు రోజులైనా కేటాయించి ఉండే బాగుండేది. ఈనాడు చాలామంది గౌరవ సభ్యులు బస్ ప్రయాణికుల యొక్క ఇబ్బందుల గురించి వివరించారు. బస్‌లను జాతీయం చేస్తే ప్రజలందరికి సౌకర్యాలు పెరుగుతాయని, బస్ ఛార్జీలు తగ్గుతాయని ఆశించారు. కాని ప్రజలకు అటువంటి సౌకర్యాలేమీ ఒరుగలేదని ఈ సభలోని గౌరవ సభ్యులు చాలామంది చెప్పారు. జాతీయం చేయడంవల్ల ప్రజల ఇబ్బందులు ఇంకా పెరిగిపోయాయి. ఇంతకుముందు ప్రయివేటు యాజమాన్యం ఉన్నప్పటి కంటే ఇప్పుడు బస్ ఛార్జీలు ఎక్కువ అయినాయని కూడా గౌరవ సభ్యులు చాలామంది మనవిచేసారు.

నేషనలైజ్డ బస్‌లకు ముందు భాగాన ఒక బోర్డు ఉంటుంది, వెనుక భాగాన ఒక బోర్డు ఉంటుంది. అవి ఉన్నా ఆ బస్ ఏ ఊరు పోతుందని వాటిని

అడగవలసి వస్తున్నది. ఆ పద్ధతి పోవాలని నేను మనవిచేస్తున్నాను. ఒక ఊరు పోతుందని బోర్డు ఉంచే అది ఇంకొక ఊరు పోతుంది ఆ బోర్డులకు లైట్లు ఉండవు. ఆ బస్‌లు ఎక్కితే శుభ్రమైన బట్టలు వేసుకొనడానికి వీలులేదు. ప్రతి రోజు వాటిని ఎందుకు శుభ్రం చేయరో అర్థం కాదు. అటువంటి ఇబ్బందులు చాలా ఉన్నాయి. వీటన్నింటినీ చూస్తామని ప్రభుత్వం ఇదివరకే హామీ ఇచ్చింది. ప్రభుత్వం వచ్చిన ఆరు మాసాలలో ప్రతి గ్రామానికి ఒక బస్ వేస్తామని అన్నారు. ఆరు మాసాలై పోయింది కాని బస్‌లు గ్రామాలకు పోవడానికి రోడ్లకు బడ్జెట్‌లో కేటాయింపు లేదు. ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషనువారికి ఏమైనా ఎక్కువ కేటాయింపులు చేసారా అంటే క్రిందటి సంవత్సరం కంటె తక్కువ కేటాయింపు చేసారు. కాబట్టి ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏ విధంగా కలుగజేస్తారో, చెప్పవలసిందని మనవి చేస్తున్నాను. బస్‌లను నేషనలైజు చేసి ఇన్ని సంవత్సరాలు అయిందికదా. ఇప్పుడు గ్రామాలలోకి వెళ్ళి ఆర్.టి.సి బస్ కావాలా, ప్రయివేటు బస్ కావాలా అని అడిగితే ఆర్.టి.సి బస్‌లు అక్కరలేదనే పరిస్థితి ఉంటుంది.

బస్‌లు నియమిత వేళలలో పోవడానికి నేను కొన్ని సలహాలు ఇస్తున్నాను. వాటిని అమలు చేయాలని కోరుతున్నాను మొట్టమొదట డ్రయివర్సు, కండక్టర్సు రోజుకు 8 గంటలు పనిచేసే పద్ధతిని తీసివేయాలి. ఈ పద్ధతి ఉండడంవల్ల బస్ ఎక్కుతున్నాసరే ఆ 8 గంటలలో ఆ బస్, బస్ డిపోకు రావాలి. కాబట్టి ఆ పద్ధతిని తీసివేసి తమిళనాడులో ఉన్నపద్ధతిని ఆలోచించాలని మనవి చేస్తున్నాను. తమిళనాడులో వరుసగా ఒకటి, రెండు రోజులు కండక్టరు, డ్రయివరు పని చేస్తారు. రెండురోజులు పని చేసి మరల రెండు రోజులు విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆ పద్ధతి ఇక్కడకూడా ఉంచే వారు నియమిత వేళలలో బస్‌లు పోవడానికి అవకాశం ఉంటుంది. దానిని ఆలోచించాలని మనవి చేస్తున్నాము.

తమిళనాడులో కండక్టర్లకు డ్రైవర్లకు ఇన్ సెంటివు పద్ధతి పెట్టారు. సిటీ బస్‌లలో 8% అని, గ్రామీణ ప్రాంతాలకు పోయే బస్‌లలో వచ్చేదానిలో 5% అని పెట్టారు. అందువల్ల అక్కడున్న కండక్టర్లు, డ్రయివర్లు నియమిత వేళలలో బస్‌లను చక్కగా నడుపుతున్నారు. వాళ్ళలో వారు పోటీపడి చేస్తున్నారు. ఇంకొక కండక్టరుకు, ప్రయివేటువారికి ఎక్కువ ఆదాయం పోకండా, తమకు ఎక్కువ ఆదాయం వచ్చేటట్లు చూసుకొంటున్నారు. ప్రయాణీకులను గౌరవిస్తున్నారు. ఎంతమంది ప్రయాణీకులు ఉన్నా బస్‌ను ఆపి ఎక్కించుకొని పోతున్నారు. ఎందుకంటె వాళ్లకు ఎక్కువ కలెక్షను కావాలి. దానివల్ల వారికి ఎక్కువ ఇంసెంటీవ్ వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఇది కూడా మన ప్రభుత్వం ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

ప్రతి బస్‌కు చెకప్ రాత్రి సమయంలో చేయరు. ప్రతి డిపోలో పగలు రెండుగంటలు చెకప్ చేస్తున్నారు. దీనివల్ల గ్రామీణ బస్‌లన్నీ కూడా రెండు గంటలు డిపోలో ఉండడం జరుగుచున్నది. కాలం వృధా చేయడం జరుగుతున్నది. కాబట్టి ఈ బస్‌లను ప్రయాణం చేసేవేళలలో కాకుండా రాత్రిళ్లు చెకప్ చేయాలని మనవి చేస్తున్నాను.

ఈ దినం పోయే రూటులో ఈ దినం పోయే బస్ లేవుపోదు, ఒక దినం కండక్టరు, డ్రయివరు పోయే రూటు ఒకటైతే మరునాడు ఇంకో రూటులో వాళ్ళు పోతారు. ఇది మంచిది కాదు, దీనిని ఆలోచించి ఒక రూటులో ఒకే బస్ పోయేట్లు, ఆ రూటులో అదే డ్రయివరు, కండక్టరు వెలరోజులు పోతే అక్కడున్నటువంటి ప్రయాణీకులకు ఇబ్బందులు ఉండవని మనవిచేస్తున్నాను. వనరులు అధికంగా లేకపోవటంవల్ల, రోడ్లు సక్రమంగా లేకపోవడంవల్ల రాష్ట్ర రాజధాని నుంచి ప్రతి జిల్లాకు, రాష్ట్ర రాజధాని నుంచి ముఖ్యమైన కేంద్రాలకు, ప్రతి జిల్లా నుంచి తాలూకా కేంద్రాలకు ఆర్.టి.సి బస్‌లను నడిపి ఆర్.టి.సి తన స్థోమత పెంచుకుని అన్ని రూట్లలో బస్‌లు నిర్వహించగల శక్తి వచ్చేంతవరకు మిగిలిన చిన్న చిన్న రూట్లలో, గ్రామీణ ప్రాంతాలలో ప్రయివేటు బస్‌లు నడవటానికి అనుమతి నివ్వటంలో తప్పులేదని మనవిచేస్తున్నాను. కాబట్టి అటువంటి ఆలోచన చేయమని మంత్రిగారిని కోరుతున్నాను.

బస్‌లు అసలు శుభ్రంగా ఉండడంలేదు. వాటిని శుభ్ర పరచుటలేదు. బస్ స్టాండ్సు చాలా దుర్గంధంగా ఉంటున్నాయి. ఈ బస్ స్టాండ్సును శుభ్రంగా ఉంచేట్లు చూడాలని కోరుతున్నాను.

1-40 p.m. ఈనాడు రైళ్ళకు కాని ఎక్స్‌ప్రెస్ బస్‌లకుకాని క్లైం చేబుల్సు ఉన్నాయి. కాని గ్రామీణ ప్రాంతాలతో నడిచే బస్‌లకు క్లైం కేబిల్స్‌లేవు. ఏ బస్ ఎప్పుడు ఎక్కడికి పోతుందో తెలియదు ప్రతి డిపోలో ఒక క్లైం చేబుల్ ఉండాలి. జిల్లాకు ఒక క్లైం చేబులు, రాష్ట్రానికి ఒక క్లైం చేబుల్ ప్రింటు చేసి ప్రయాణీకులందరికీ సౌకర్యంగా ఉండేట్లు, ప్రయాణీకులందరికీ అందుబాటులో ఉండేట్లు ప్రింటు చేయించాలని మనవి చేస్తున్నాను. అక్కడ ఉన్న ఆర్.టి.సి. వారిని అడిగితే మాదేమి ఉంది మీరు ప్రైవేటు రారాజు వెడతారుకదా అక్కడ చెప్పండి, మాకు బస్సులను ఇవ్వమనండి వేస్తాము అంటారు. రోడ్డులను బాగుచేయించండి, రోడ్డులు లేకుండా బస్సులను ఎట్లా నడపుతాము అంటున్నారు. ఇప్పుడు మిత్రులు రత్తయ్యగారు చెప్పినట్లు మీరు ఈ రెంటినీ సమన్వయం చేయాలి. పంచాయతి సమితులకు, గ్రామీణ రోడ్డులకు చాలా తక్కువ మొత్తాన్ని కేటాయించారు. కనుక వారు అన్ని రోడ్డులను బాగుచేసే స్థితిలో లేరు. కనుక ఆర్ అండ్ బి అంటే ప్రజలకు నమ్మకం ఉంది. ఆర్ అండ్ బి ప్రతి చిన్న రోడ్డులను కూడా తీసుకునేట్లు చూడాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. నేను మరొక సూచన చేస్తున్నాను. ఏవిధంగా అయితే ఆర్ అండ్ బి కి ప్రత్యేకమైన డిపార్టుమెంటు ఉన్నదో అదే విధంగా గ్రామీణ రోడ్డులకు కూడా ఒక ప్రత్యేకమైన డిపార్టుమెంటు కావాలని ఆ గ్రామీణ రోడ్డులకు ఎక్కువ కేటాయింపులు జరగాలని సూచన చేస్తున్నాను.

కోర్టులలో కేసులు 10, 15 సంవత్సరాలు పెండింగు ఉంటున్నాయి. అలాంటి జాప్యం లేకుండా చూడాలి. కోర్టులకు వారి ఆఫీసర్లకు బిల్డింగు వసతులు కూడా సరిగా లేవు. ప్రభుత్వ సంస్థలు చాలా ఉన్నాయి. విద్యుచ్ఛక్తి బోర్డు, బ్యాంకులు మొదలైన ప్రభుత్వ సంస్థలకు అన్నిటికి కూడా ఒకే న్యాయవాది

ఉండే పద్ధతి ఉంది. ఆ విధంగా కాకుండా న్యాయవాదులందరికీ కూడా ఇవి అన్నీ కూడా వచ్చేటట్లు చూడాలి. ఈ అవకాశం ఇచ్చినందుకు నా ధన్యవాదాలు తెల్పుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ బి. రామారావు :—రోడ్డులు భవనాలు శాఖా మాత్యులు ప్రవేశ పెట్టిన డిమాండుని బలపరుస్తూ ముఖ్యంగా మా జిల్లా తరపున వారికి ధన్యవాదాలు అర్పిస్తూ ఉన్నాను. ఎందుకంటే కృష్ణా జిల్లాలో ఖమ్మంజిల్లాకు కృష్ణా జిల్లాకు సంబంధించినటువంటి వంతెన నిర్మాణానికి ఒక 29 లక్షలు రూపాయలు కేటాయించారు. అట్లాగే కృష్ణా జిల్లా తేలప్రోలు-వుయ్యూరు-వల్లూరు రోడ్డుకి ఒక 10 లక్షల రూపాయలు, అట్లాగే కృష్ణా డివిజను నుంచి విజయవాడ మచిలీ పట్టణం రోడ్డుకి ఒక 27, 28 లక్షల రూపాయలు కేటాయించారు. వారికి మా జిల్లా తరపున హృదయపూర్వకమైనటువంటి నమస్కారము అర్పిస్తున్నాను. కొన్ని లోపాలు మాత్రం వారి దృష్టికి తీసుకురాదలిచాను కృష్ణాజిల్లాలో తిరువూరు - రాజవరం రోడ్డు నిర్మాణంలో చాల అవకతవకలు జరిగాయి. గతంలో దీనిని మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. దానిపైన ఏమీ చర్య తీసుకున్నట్లు నాకు ఏమీ సమాచారం అందలేదు. ఏమి అయిందో నాకు తెలియదు. తిరువూరు నుంచి రోళ్ల పాడు వరకు గతంలో ఉన్నటువంటి అమాత్య శేఖరులకు అతి దగ్గర బంధువులు అయినటువంటి వారికి ఈ రోడ్డు కంట్రాక్టు ఇవ్వడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి క్వారీ విషయంలో వారి ఒకరికే దానిని అక్కడ ఉన్న ఇంజనీరుగారు మరి ఎట్లా శాంక్షన్ చేశారో ఆ క్వారీ అక్కడ ఉన్నటువంటి తతిమా కంట్రాక్టర్స్ అందరికీ కూడా ఆ క్వారీని శాంక్షన్ చేయలేదు. మరి చీఫ్ ఇంజనీరు ఏ దృష్టితో వారికి ఇచ్చారో నాకు ఆగమ్యగోచరముగా ఉంది. అట్లాగే ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ అతిథి గృహ భవన సముదాయ భవన నిర్మాణానికి ఒక కోటి 40 లక్షల రూపాయలు శాంక్షన్ చేసినట్లు ఉంది. అక్కడ చాల అవకతవకలు ఉన్నాయి. నేను వెళ్ళి చూశాను. అక్కడ అప్పుల పట్టిక చూసినట్లయితే మా పెద్ద రావూరి కాంతా అని మా పెద్దలు అంటూ ఉండే వారు, అట్లా ఉంది. చాలమంది పెద్దలు ఎగకొట్టినట్లు దాంట్లో ఉన్నది. దానిపైన ఏమి చర్య తీసుకున్నారో నాకు తెలియదు గాని మరి ఇప్పుడు అక్కడ ఉన్నటువంటి ఆ అతిథి గృహానికి డెయిలీ వేపు మీద 80 మందో 100 మందో పనిచేస్తున్నారని అనధికారకంగా నాకు తెలిసిన వార్త. అక్కడ ఏమి అవసరం వచ్చిందో. వచ్చిపోయేటటువంటి పెద్ద పెద్ద వారు తినేసి ఎగగొట్టి వచ్చేటటువంటి బిల్డింగులకు కోటి 40 లక్షలు రూపాయలు కేటాయించడం తతిమా రోడ్ల నిర్మాణానికి కేటాయించితే బాగుంటుందని నా అభిప్రాయం. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

(శ్రీ అంబళ్ల రాజారామ్ (బుగ్గారం) :—ఈ విషయంలో చాల బాధలు ఉన్నాయి. రవాణా సౌకర్యాలు చాల తక్కువ ఉన్నాయి. ఫిబ్రవరిలో పెట్టిన బస్సులు మార్చిలో ఎందుకు బంధు అవుతున్నాయి? మా నియోజక వర్గానికి వెడితే మమ్మల్ని తిడుతున్నారు. ఆ ప్రభుత్వం బస్సులు వేసింది,

ఈ ప్రభుత్వం తినేసింది అంటున్నారు. ఇక్కడ నుంచి అడిగితే దానికి జవాబు ఇవ్వడంలేదు, రెండవది బస్సు ఉన్నా అది ప్రమాద పరిస్థితికి దిగజారుతున్నాయి. మాకు ఒక డిపో పెట్టినారు. అందులో 12 బస్సులు ఇచ్చినారు. ఒక బస్సు రమీజా బీ ఉద్యమంలో పోయింది. ఎన్నో బస్సులకు బ్రేకులు లేవు. టైట్లు లేవు. అక్కడ మాట్లాడుదాము అన్నా టైము రావడంలేదు. కలుస్తామంటే ఆ మేనేజరు టైము ఇవ్వడు. మొన్న చెట్టు గుద్దుకొని నల్గురు చచ్చిపోయారు. 37 మంది గాయపడ్డారు. దీనిని 74 నోటీసు క్రింద ఈ మావురు దృష్టికి తీసుకు రావాలని పెడితే ఏమీ దురదృష్టమో గాని అధ్యక్షుల వారు రిజెక్టు చేశారు, నలుగురు చని పోయి 37 మంది గాయపడినా కనీసం మంత్రివర్యులు అక్కడకు వెళ్లి కనీసం ఎందుకు జరిగింది అని కనుక్కోలేదు. చైర్మన్ గారు అయినా కనీసం అక్కడికి వెళ్ళలేదు. ఈ రవాణా విషయంలో ఎంత చెప్పినా తరగదు. నలుగురు చివిపోయి 37 మంది గాయపడితే కనీసం అక్కడకు వెళ్ళి సానుభూతి చూపడం కూడా జరగ లేదు. ఇటువంటివి ఎన్నో ఉన్నాయి. లక్షా నాలుగు వేల జనాభాతో ఎన్నుకోబడి ఇక్కడకు వచ్చి మాట్లాడకపోతే మేము ఫేన్లు క్రింద కూర్చోడానికా, మాట్లాడడానికి మాకు అవకాశం ఇవ్వరు. సబ్జెక్టు మీద మాకు అవకాశం ఇవ్వరు. చర్చమీద మాకు అవకాశం ఇవ్వరు. ఆ ప్రక్కవాళ్ళకు మాత్రం అవకాశం ఇస్తారు. అధ్యక్షుల వారు దిగితే ఉపాధ్యక్షులు వస్తారు. ఎవరూ కూడా మాకు అవకాశం ఇవ్వరు. మేము ఎవరి దగ్గర చెప్పుకోవాలి? కాబట్టి మాకు కూడా టైము ఇస్తూ ఉండాలని కోరుతూ ఇప్పుడు టైము లేనందుకు విరమించుకుంటున్నాను.

శ్రీ పి. శోభనాధీశ్వరరావు :—ఈ బడ్జెటు డిమాండు ఎంత బాధ్యతా రహితముగా తయారయింది అంటే ఇంతకు ముందు గౌరవ సభ్యులు ప్రస్తావించినట్లు ఢిల్లీలో అతిథి గృహానికి కోటి 40 లక్షలు ఇస్తారు కాని ఉయ్యూరునుంచి తేలప్రోలు రోడ్డు మీద పట్టయ్యకోడు అనేటటువంటి ఒక డ్రయివేటు కెనాల్ మీద వంతెన లేకపోవడం మూలాన్ను సంవత్సరానికి 7 మాసాలు బస్సు ఆగిపోతూ ఉంటే పట్టించుకునే నాధుడు లేడు. అసలు కమ్యూనికేషన్ బ్లాకు అయిపోతున్నది. ఉయ్యూరు నుంచి తేలప్రోలు ఆ బ్రిడ్జి లేకపోవడం వల్ల ట్రాఫిక్ బ్లాకు అవుతున్నది. దానికి మహా అయితే 5 లక్షలు అయ్యేను అంతే; ఇంత చక్కని ఎస్టిమేటు తయారు చేసి దీనిని కట్టాలి అనే కార్యక్రమం జరగలేదు. రోడ్డుమీద కొన్ని చోట్ల వంతెనలకు రిపేర్సు ఆవి పెట్టారు. అవి కాటన్ టైములో కట్టినది అయినా ఏకువల్ గా వాటిని డిస్టర్బు చేయవలసిన అవసరంలేదు. అవి కూడా ప్రభుత్వం నాలుగు ఏళ్ళనాడు కట్టిన బ్రిడ్జిలకన్నా గట్టిగానే ఉన్నాయి. శుభ్రంగా పనిచేస్తూ ఉన్నాయి. అందుచేత ఈ పట్టయ్యకోడు అనేటటువంటి డైనమీద అత్యవసరంగా ఒక బ్రిడ్జి నిర్మించకపోతే ఆ ఉయ్యూరు తేలప్రోలు మధ్య బస్సు సౌకర్యం అంతా కూడా డిస్టర్బు అయిపోయింది. దయచేసి అధికారులకు ఈ విషయం తెలియపర్చమని కోరుతున్నాను. మేము దాదాపు

70 లక్షలు షుగర్ కేన్ సెస్సు ఇస్తూ ఉంటే మా లంకపల్లి మంటాడ రోడ్డు అట్లాగే ఉయ్యూరు, బుద్ధూరు వయా మెమకూరు రోడ్డు ప్రతి గజానికి ఒక్కొక్క గుంట ఉంటే, అక్కడ ఆర్. టి. సి బస్సులు ఎప్పటికప్పుడు రోజూ ఒక పాడయి పోవడం ఆగిపోవడం జరుగుతూ ఉంది. ఎవరూ పట్టించుకోవడంలేదు. 70 లక్షల రూపాయలు ఇస్తున్నామూ ఒక్క మా ఫ్యాక్టరీ జోన్ నుంచి, కానీ దురదృష్టం ఏమంటే ఆ డబ్బును ఇతరత్రా ఖర్చు పెట్టడమో లేక ప్రభుత్వ జనరల్ ఫండ్సులో కలిపడమో జరుగుతున్నది. ఈ పరిస్థితి ఎల్లకాలం జరిగితే రైతులు భరించలేరని, అనుభవించలేరని మంత్రి గారికి మనవిచేస్తున్నాను. ట్రాన్సుపోర్టు మంత్రిగారు మమ్మల్ని గౌరవంగా బ్రతకే పరిస్థితి లేకుండా చేశారు. ప్రతి ఊరుకు బస్సు వేస్తామన్నారు. అందరు శాసనసభ్యుల్ని ఏ ఏ బస్సు సౌకర్యం ఏ గ్రామానికి విస్తరింపచేయాలి అని అభిప్రాయాలు అడిగారు. సంతోషంతో మా వీరయ్యలో ఫలానా గ్రామానికి బస్సు వేయాలని వ్రాసి పంపించాము. కానీ దురదృష్టం ఏమంటే మేము పంపించిన డి. ఓ లెటర్సు ఎక్కడ ఉన్నాయో ఏ ఆఫీసులో ఉన్నాయో, ఏ చెత్తబుట్టలోకి వెళ్ళి పోయాయో మాకు తెలియదు. అక్టోబరు 2 గాంధీ జయంతి సందర్భంగా ఈ బస్సులు ప్రారంభం చేస్తామంటారు. మేము రిక్వెస్టు చేసిన రూట్ల విషయం ఏమైయింది ఇంతవరకు తెలియలేదు. మా ఉయ్యూరులో రోజూ 300 బస్సులు నడుస్తాయి 8000 మంది ప్యాసింజర్లు వెళతారు. 20 సంవత్సరాల క్రితం బస్సులు జాతీయం చేసిన కొత్తలో తీసుకున్న రూట్ మాది. కానీ అక్కడ ఆడవాళ్లు గానీ మొగవాళ్ళు గానీ నిలుచోడానికి షెల్టర్ లేదు బస్సు స్టాండుకోసం అడిగితే 5 ఎకరాల స్థలం కావాలంటారు. స్థలం ఉన్నచోట బస్సు స్టాండు కట్టరు. తిరువూరులో నెల రోజులు నిరాహారదీక్ష చేసి గగ్గలంతు చేస్తేగాని ఒక హామీ ఇవ్వలేదు చాల విచిత్రమైన పరిస్థితి ఈ ఆర్. టి. సి. లో ఉంది. లోగడ చనుమోలు వెంకటరావుగారు ఆర్ అండ్ బి మంత్రిగా ఉండగా ఉయ్యూరులో ఉన్న ఆర్ అండ్ బి ఇన్స్పెక్షన్ బంగళాను బస్సు డిపోగా కన్వర్టు చేస్తామని చెప్పారు. ప్రజలు అంతా కూడా 20 ఏళ్ళకు అయినా బస్సు స్టాండు పర్వాలేదు తప్పదని సంతోషించారు, అప్పట్లో ఆర్.టి.సి. వారు ఆర్ అండ్ బి వాళ్ళను అడగడం జరిగింది. ఇప్పుడు అడిగితే ఆరు ఎకరం స్థలం చాలదు అంటున్నారు. వాళ్ళ ఇష్టం వచ్చినట్లుగా విన్న ఒకటి చెబుతున్నారు. ఇవ్వాళ ఒకటి చెబుతున్నారు. రేపు ఏమి చెబుతారో తెలియదు. ఈ పరిస్థితి ఈ 20 సంవత్సరాలు సహించినా ఇకముందు ఎంతమాత్రం ప్రజలు సహించరు. దయచేసి ఆర్ అండ్ బి నుంచి ఆ ఇన్స్పెక్షన్ బంగళాను తీసుకొని స్టాండు చేయండి. ఎడురుగా ఉన్న జిల్లాపరిషత్తు స్టేట్‌లో రెండు సూట్సుతో బిల్డింగు కడితే ఉద్యోగస్తులకు సరిపోతుంది.

శ్రీ జి. సైదయ్య (గజ్వేల్):—అధ్యక్షా, మాగజ్వేల్‌లో బస్సు స్టాండు కడతామని బాగా చూశారు, ఇంతవరకు కట్టలేదు. ఇంతకు ముందు గజ్వేల్ వరకు బస్సులు వచ్చేవి, అవి బంద్ అయిపోయాయి. ప్రతివారికి చాలా ఇబ్బంది అవుతున్నది, పక్కనే ఉన్న రోడ్డు డాంబరు చేస్తామన్నారు. కాంట్రాక్టు ఇచ్చామన్నారు. అక్కడ బస్సులూ లారీలు పడిపోతున్నాయి ఆ పని వెంటనే 1-50 p.m.

చేయించాలని కోరుతున్నాను. ఊరు ఊరుకు కావలసిన బస్సులు పంపుతామన్నారు ఉన్న బస్సులు కూడా బందు అవుతున్నాయి. మెదక్ నుంచి బయలుదేరి నాచారం, యాదగిరిగుట్ట వెళ్ళే బస్సులు బందు అయిపోయాయి. కనుక నేను మంత్రిగారిని కోరేది ఏమంటే గజవీల్‌లో బస్సు స్టాండు వెంటనే నిర్మించాలని, రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయించాలని, అన్ని బస్సులు ఆటంకం లేకుండా గజ్వాలుకు వచ్చేట్లు చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఎన్. ఎన్. రెడ్డి:— అధ్యక్షా, రవాణా మంత్రిగారు అరచేతిలో వైకుంఠం చూపిస్తూ బస్సులు వేస్తామని చెప్పారు. కానీ బస్సులు వేయడం మాత్రం జరగలేదు. మేజర్ పంచాయతీ అయిన నక్కపల్లిలో ఎక్స్‌ప్రెస్ బస్సు ఆగడం లేదు. గంటలతరబడి బస్సు కోసం ఆగవలసి వస్తున్నది. అందువల్ల ఎక్కువ బస్సులు వేసి ప్రయాణీకుల ఇక్కట్లు తీర్చాలని కోరుతున్నాను. విశాఖ పట్టణం బస్సు డిపోలో బస్సు రాగానే మనుష్యులు పరుగెత్తుకొని వెళ్ళి ఎక్కడంతో ఏక్సిడెంట్సు జరుగుతున్నాయి. అక్కడ రైల్సు పెట్టి క్యూ సిస్టం పెట్టి, అడ్వాన్సు బుక్కింగ్ పెట్టినట్లయితే రద్దీ తగ్గుతుంది, ఏక్సిడెంట్సు తగ్గుతాయి కనుక ఆ విషయం ఆలోచించాలని కోరుతున్నాను. పోర్టు మంత్రిగారు విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో పోర్టు ఉన్నాయన్న సంగతి మరచిపోయారేమో అనుకుంటాను. భీమునిపట్నం పోర్టుగురించిగానీ, కళింగపట్నం గురించి గానీ వారు ఆలోచించకపోవడం శోచనీయం. ఆ పోర్టులు కూడా ఉన్నాయని గుర్తించుకొని వాటిని పోర్టుల క్రింద మారిస్తే అక్కడ అనేక లక్షల మంది ప్రజలు ఉన్నారు, వారికి కూడా సౌకర్యాలు ఏర్పాటు చేసిన వారము అవుతాము. విశాఖపట్టణంలో అనేక ఏక్షన్లు జరుగుతున్నాయి, ప్రజలు చనిపోతున్నారని బస్సులు అతి స్పీడుగా నడిపించడం జరుగుతున్నది. 200, 3000, 4000 రూపాయలు ఇస్తే వారికి లైసెన్సులు ఇస్తే ప్రజలు చనిపోయే పరిస్థితి వస్తున్నది. ఏ రకంగా అయితే రిజిస్ట్రారు ఆఫీసులో స్టాంప్సుకోసం ప్రభుత్వ డిపో పెట్టారో అదేవిధంగా కోర్టులలో కూడా పెడితే చాలా ఉపయోగకరంగా ఉంటుందని విశాఖపట్టణం బార్ ఎసోసియేషన్ వారు నిర్ణయించారు. అది చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

*శ్రీ వి. పద్మరాజు(బూరుగుపూడి):— అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన పద్దులను సమర్థిస్తూ నా నియోజకవర్గంలో ఉన్న కొన్ని ఇబ్బందులను చెప్పదలచుకున్నాను. పుసుపో త్తపట్టణం. వంగలపూడి, రామచంద్రపురం, సింగవరం అనే గ్రామాలు గోదావరి ఏటిగట్టు పొడువునా ఉన్నాయి. ఆ గ్రామాలకు రాకపోకల సౌకర్యం లేదు. రోడ్డు లేదు. ఆ ఏటిగట్టును వెడల్పు చేసి మెటల్ చేస్తే గానీ బస్సులు నడవడానికి వీలులేదు. దానిని వెంటనే చేయించాలని కోరుతున్నాను. కోరుకొండ నుంచి ములగాడకోనవరం, ముగ్గుళ్ళ అనే గ్రామాలకు ఒక మార్గం ఉంది. అది ఈ రోజుకు కూడా 7, 8 అడుగుల్లోతు దాకనీరు ఉంది, చిన్న తూములతో ఒక కల్వరు కూడా ఉంది. అది వెర్రద్ది పోవడం వల్ల మనుష్యులు, పశువులు కూడా అందులో చిక్కుడిపోయి చనిపోతున్నారు. కనుక ఆ బ్రిడ్జిని పొడువు చేసి, ఎత్తు చేసి, వెడల్పు చేసినప్పుడు

బస్సులు పోవడానికి, వాటర్ స్టేగ్నేషన్ కాకుండా ఉండడానికి ఎక్కువ తోడ్పడుతుంది. కనుక దానిని వెంటనే చేయించాలని కోరుతున్నాను. కోరుకొండ నుండి రాఘవపురం, బుల్లెద్దుపాలెంకు ఒక రోడ్డు ఉంది. ఆ రోడ్డును విశాలం చేసి మెటల్ చేసినట్లయితే, అది ఎజన్సీ ఏరియా కాబట్టి అక్కడ పిల్లలు చదువులకు, వైద్య దుపాయానికు వెళ్లేందుకు రాకపోకలకు ఎక్కువ వీలుగా ఉంటుంది. కాబట్టి ఆ రోడ్డును ఆర్ అండ్ బి కేటకన్ చేసి దానిని మంచి రోడ్డుగా చేయాలని కోరుతూ నెవుళీసకుంటున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ బి. సమ్మయ్య(పరకాల).— అధ్యక్షా, ఈరోజు రోడ్డు ట్రాన్స్‌పోర్టులో చాలా అవకతవకలు జరుగుతున్నాయని చాలామంది చెప్పారు. ఆర్. టి. సి. లో ఉన్న అశ్రద్ధ, అజాగ్రత్తవల్ల ఎన్నో ప్రాణాలు బలిగొనే పరిస్థితులు ఈనాడు ఎదురవుతున్నాయి. బస్సు బయలు దేరి దంటే అది ఎక్కడ చెడిపోతుందో ఎక్కడ ఏమయితోతుందో తెలియని పరిస్థితి ఉంది. ఉదాహరణకు మొన్న 4వ తేదీన వరంగల్లులో జరిగిన సంఘటన—రెండు బస్సులు ఢీకొనడం ఒక బస్సు జరుగు కావడంవల్ల ఇంకొక బస్సును గుద్దుకోవడం, దాదాపు 62 మంది గాయపడడం, 4 గురు చనిపోవడం జరిగింది. ఇద్దరు ఇప్పటికీ సీరియస్‌గా ఉన్నారు. ఆర్. టి. సి. వారు ఏదో తాత్కాలిక సహాయం చేసినందువల్ల ఆ కుటుంబాలకు అది ఏమీ సరిపోదు. పోయిన ప్రాణాలు తిరిగి రావు. అటువంటి అజాగ్రత్తగా ఆర్. టి. సి. ఉంచే ఎంతో మంది ప్రాణాలకు నష్టం కలిగే పరిస్థితి ఉంది. కాబట్టి అటువంటివి జరగకుండా చూడవలసిన బాధ్యత ఆర్. టి. సి. మీద ఉంది. నా నియోజకవర్గానికి సంబంధించిన కొన్ని విషయాలు మనవిచేయదలచు కున్నాను. పరకాల ఆర్. టి. సి. బస్ స్టాండుకి అవ్వటి ముఖ్యమంత్రి వెంగళరావు గారి చేత శంకుస్థాపన చేయించడం జరిగింది. కాని కోర్టు స్టే ఆర్డర్లవల్ల అది ఆగిపోయింది. ఆర్. టి. సి అధికారులు దీని మీద ఏమీ చర్య తీసుకోక పోవడం వల్ల నే ఇంతవరకు ఏమీ జరక్కుండా ఆగిపోయి దనే అభిప్రాయం పబ్లిక్‌లో ఉంది. ఇంకొక విషయం ఏమంటే, పరకాల—మొగిళ్లపల్లి, పరకాల—గరిమెళ్ళపల్లి బస్సు రూట్లు ఆర్. టి. సి. వారు అప్రూవ్ చేయడం జరిగింది. కాని గవర్నమెంటు ఇంకా అప్రూవ్ చేయలేదు. దాని రించి నేను ఎన్నో సార్లు రిప్రజెంటు చేయడం జరిగింది ఇది ఏదో కొంత మంది గుత్తాధిపత్యం వల్ల, వారి ఇన్‌ఫ్లూయన్సు వల్ల ఆగిపోయిందని పబ్లిక్ ఓపీనియన్ ఉంది. ఈ ప్రభుత్వం అయినా ఇనిషియేటివ్ తీసుకొని తొందరలో ఆర్. టి. సి. బస్సులు నడిపేలా చూడాలి. ఒక్కడ ఉన్న పైవేటు ట్రాన్సుపోర్టు బస్సుల లోపల ఖాళీ లేక కొందరు బస్సు టాపుల మీద కూర్చోవడం వల్లో ఆక్సిడెంటులు జరిగి ఒకరిద్దరు చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి తొందరలో ఈ స్కీమ్సు అప్రూవ్ చేసి ఆర్. టి. సి. బస్సుల్ను నడపాలని కోరుతున్నాను.

2.00 p.m.

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—అధ్యక్షా, సుమారు 20, 25 మంది ఈ పబ్లిక్ పైన మాట్లాడారు. ఈ రోజు మూడు డిమాండ్సు వరుసగా మూవ్ చేసినా కాని

it looks as though the entire House is after me, that shows the importance of the subject also. గ్రామాల్లో గాని, టౌన్సులోగాని సిటిలోనిగాని ప్రతి పౌరునికి సంబంధించినటువంటిది ట్రాన్సుపోర్టు సిస్టమ్. కొంతమంది ఆవేదనతో, కొంత మంది ఎమోషనల్‌గా మాట్లాడారు అందరితోను చాలామటుకు కాకపోయినా కొన్నిటిలో నేను వారితో ఏకీభవిస్తున్నాను. తప్పులు లేవని కాదు. రాష్ట్రం మొత్తం మైన ఇంత పెద్ద పబ్లిక్ అండర్ టేకింగ్, ఇంత మంది వర్కర్స్‌తో, ఇన్ని బస్సులతో పనినిసేటప్పుడు లేప్సెస్, డిఫెక్టు ఉంటాయి. ఉన్నాయని చేసు ఒప్పుకుంటాను. సెంటు పెరసెంటు పెర్‌ఫెక్టు అని చెప్పడం లేదు. ఇప్పుడు మిత్రులు మాట్లాడిన విషయాలలో ప్రధానంగా హైలైట్ చేసినవి ఓవర్ లోడింగు బసెస్ మెయిన్‌టినెన్సు, స్టెమింగ్సు మెయిన్‌టినెన్సు బిహేవియర్ ఆఫ్ ది పార్టు ఆఫ్ ది స్టాఫ్. మిగతా విషయాలు ఈ స్కీమ్సు కావాలని, మా ఊరికి ఇవ్వాలని, ఈ రోడ్డు కావాలని చాలా మంది మాట్లాడారు. వీటికి అంతా రూట్ కాజ్ ఒకటి ఉంది. ముఖ్యంగా ఈ సంవత్సరం అనుకున్నటువంటి విధంగా బస్సుల సప్లయి జరగలేదు. మనము ఈ రోజు ఆర్.టి.సి.కి బస్సులు తాతా బెంజ్, లేలెండ్ రెండు మంచి కంపెనీలని వారి దగ్గర నుంచి కొంటున్నాము. రెండిటికి స్పేర్ పార్టస్ 90 శాతం వరకు సప్లయి చేసేది టి.వి.యస్. గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్సు, టి. వి. యస్. వారు 8 నెలలు లాకవుట్ స్ట్రైకులో ఉండడం జరిగింది. ఆ లాకవుట్ వల్ల మొత్తం ఇండియాలో ట్రాన్సుపోర్టు వెహికిల్సు దెబ్బతిన్నాయి. అనుకున్నట్లుగా మనకు సప్లయి లేకపోయింది. దానివల్ల ఉన్న వెహికిల్సునే, అది ఓవర్ ఏజ్ అనండి, ఓవర్ మైలేజ్ కొట్టి వాటిని రన్ చేయించడం, చేస్తున్నా అకేండెన్సు లేకపోవడం, బ్రేక్ డౌన్సు ఉన్నాయి. సరయిన సప్లయి లేదు. బ్రేక్ డౌన్సు వల్ల నానా ఇబ్బందులూ ఏడినారు. ఓవర్ లోడింగును ఆర్.టి.సి. వారు ఎంకరేజ్ చేస్తున్నారని చాలా మంది మిత్రులు చెప్పారు. ఇది కరక్టు కాదు. ఓవర్ లోడింగు చేయడం చట్టం పరిధిలో తప్పు ఆర్.టి.సి. బస్‌లు రన్ చేసినా, ఏ బస్‌లు రన్ చేసినా మోటారు వెహికిల్సు రూల్సు ప్రకారంగానే రన్ చేయాలి. మీరు ఎంకరేజ్ చేస్తున్నారని గౌరవసభ్యులు పరుచూరామనాయుడు గారు చెప్పారు. కాని కొన్ని కొన్ని సందర్భాలలో-లాస్టు ట్రిప్పులలో, లేకపోతే సడన్‌గా ఒక జాతర వచ్చినప్పుడు పరిజల ఇబ్బంది పడకుండా వారిని తీసుకువెళ్ళాలి. లేకపోతే వాళ్ళు కండక్టరును, డ్రైవరును కొట్టడం లేకపోతే రోడ్డుకు అడ్డంగా ఆటంకం కల్పించడమ్ము చేస్తారు అటువంటి సందర్భాలు కూడా ఉన్నవి. కాని బస్ సార్వజనీ ఉండడంవల్ల, పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ ఎక్కువగా ఉండడంవల్ల ఎక్కువవుతూ బరుగుతోంది ఈ సంవత్సరం 500 ఎక్కువ బస్సులకు ఆర్డరు ఇచ్చాము. ఆ 500బస్సులు వస్తే ఈ అన్ని ఈవిల్సును దాటుకొని, అన్నీ మాఫ్ అయిపోతాయని అనుకుంటున్నాను.

డిఫెక్టు ఒకటి హైలట్ చేశారు. ఆర్.టి.సి. లో ఎచీవ్‌మెంట్సు కూడా లేకపోతేదు. లేప్సెస్ ఉన్నాయి. లేవని చెప్పడంలేదు. ఎచీవ్‌మెంట్సు మనము చూసినప్పుడు మన రాష్ట్రంలోని పబ్లిక్ అండర్ టేకింగ్సు కమిటీ వారు

దేశం అంతా తిరిగి ఆంధ్రప్రదేశ్ ఆర్. టి. సి. ఈజ్ ది బెస్టు అని బోల్డు లెటర్స్‌లో వారు వ్రాసి ఇచ్చారు. That is not the reason for our being complacent. I do not say that. ఇప్పుడిప్పుడు కర్ణాటక అసెంబ్లీలో వారు మంచినే ఎగ్జమ్ప్లరీగా తీసుకొని కోట్ చేస్తూ ఉంటారు. మన ఆర్.టి.సి లో ఎఫిషియెన్సీ ఉంది. కాని మన రాష్ట్రంలో వారు ఇంత బాధపడుతూ ఉంటే మిగతా రాష్ట్రాలలో ఉన్న ఆర్.టి.సి. ల వల్ల వారి బాధ ఇంకా ఎంత ఉంటుందో అండర్ స్టాండు చేసుకోవాలి. ఈ విలేజి లింకింగు స్కీము క్రింద బస్సులు వేసే విషయం గురించి నరసురామనాయుడు గారు, మల్లు స్వరాజ్యం గారు చిట్కాలు వేసి చెబుతున్నారని మాట్లాడారు. అదేమీ కాదని వారికి మనవి చేస్తున్నాను. గ్రామాలకు బస్సులు వేసి అక్కడ ప్రజలను సెర్వ్ చేయాలనే మీకు ఉన్న ఆశ, ఆవేదన కన్నా మాకు కూడా ఉంది. మీకు ఉన్నంత మాకు ఉంది.

(శ్రీ) ఎ. వాసుదేవరావు :—ఆవేదన తప్ప ఆచరణ లేదు.

(శ్రీ) ఎ. వెంగళరెడ్డి :—ప్రతి గ్రామానికి రోడ్డు వేస్తామని చెప్పారని చాలా మంది మాట్లాడారు కొన్ని ఊర్లకు రోడ్లు లేవు. బస్సులు ఎట్లా నడుపుతారన్నారు. నా కన్‌సెప్షన్, గవర్నమెంటు కన్‌సెప్షన్ అది కాదు. ప్రతి గ్రామానికి, వీలైనంతవరకు, మిగతా ప్రపంచముతో సంబంధాలు ఓపెన్ కాకుండా ఉన్న పాకెట్సు అన్నిటికి బస్ మార్గాలు వెడితే దాని వల్ల ఊరోజు ఇన్‌డైరక్టుగా ఎకనామికు ఏక్టివిటి వస్తుందని చెప్పి అన్ని గ్రామాలను ఐడెంటిఫై చేసి ఏ ఏ గ్రామాలకు బస్సులను వేయగలుగుతామో తెలియచేయమని నేను మొదట శాసనసభ్యులకు, వారి నియోజక వర్గాలలో ఉన్న గ్రామాల గురించి తెలియచేయమని, ఎక్కడ బస్సులు ఏర్పాటు చేస్తే బాగుంటుందో తెలియ చేయమని వ్రాశాను. దాని తరువాత ప్రతి తాలూకా లోను ఒక కమిటి చేశాము. ఆ కమిటీలో కన్సర్వర్డ్ శాసన సభ్యులు, అక్కడ ఉన్న తాసిల్దారు కూడా ఉన్నారు. ఆర్. టి. సి ఉద్యోగస్తులు, ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు ఉద్యోగస్తులు కూడా ఆ కమిటీలో ఉన్నారు. వారు కొన్ని ప్రపోజల్సు తయారు చేశారు. శాసన సభ్యులు వ్రాసినవి, కమిటీ నుంచి వచ్చినని సింక్రనైజ్ చేసి వాటిని కలక్టర్లకు పంపించి ఏ ఏ తాలూకాలలో ఎట్లా తీసుకురావాలి అన్నది వారి దగ్గర నుంచి ప్రపోజల్సు తెప్పించి అవి అన్ని కలిపి ఆర్. టి. సి వారికి అందచేయడం జరిగింది వారు తీసుకున్నారు. మెజ్జి మమ్ గ్రామాలకు unless they are inaccesible అన్నిటిని కలపాలని కొన్ని స్కీమ్సు వారు అప్పుడే తయారుచేశారు. పబ్లిష్ కూడా చేశారు. పబ్లిష్ చేసిన తరువాత పైకేటు ఆపరేటర్సు ఉంటే అబ్జక్షన్సు రావచ్చు, మిగతా చోట్ల అబ్జక్షన్సు ఉండవు. అక్టోబరు రెండవ తేదీన ఇనాగరేషన్ జరుగుతుంది. అన్ని రూట్లకు బస్సులు వేయలేకపోవచ్చు. If not more, definitely we do that. రేపు అక్టోబరు రెండవ తేదీకి వీలైనంతవరకు అన్ని రూట్స్‌లో బస్సులు వేసి ఆర్. టి. సి వారికి చేతకానివి, వీలుకానివి ఉంటే వాటిని ప్రయివేటు ఆపరేటర్సుకు ఇవ్వాలనే ఐడియా ఉంది. దానికి డిపెయిల్సు వర్కవుట్ చేస్తున్నాము.

ఏ ప్రాంతాలకు ఆపరేటర్సుకు ఇవ్వాలి, ప్రాయారిటీస్ ఏమిటి అవి అన్నీ చూడాలి. because we have to supply the vehicles all throu I promise you that we will definitely put all the routes with the buses ఈ డిసిసన్ తీసుకున్న తరువాత ఆర్.టి. వారిని ఒకటి అడగడం ఎరిగింపే. ఉన్న ఫ్లీట్‌తో కొత్త బస్సులు కాకుండా కొత్త రూట్లు ఓపెన్ చేసుకుంటే ఉన్న వాటితోటి మేగ్జిమమ్ రూట్లలో ఎన్ని గ్రామాలను కలుపవచ్చునని వారిని అడిగితే 1137 villages would be connected with the existing fleet of the R. T. C. itself అన్నారు. మళ్లీ కొత్త స్కీమ్స్ ఉన్నాయి. అక్టోబరు రెండవ తేదీ నుంచి పెడుతున్నారు. దానిలో ఆర్.టి.సి. ఎంత వీలు అయితే అంత చేస్తారు. మిగతావి ప్రైవేటు వారికి యివ్వాలని వున్నది పాసెంజర్స్ ట్రాన్స్‌పోర్టు గురించి ఆర్.టి.సి. ఫిగర్స్ డిగ్రేడ్ చేసి మాట్లాడుతూ ఉన్నారు గాని You can see the figures. How much increase is there There is 150% increase. 77—78 ప్లాను లో 88 కోట్ల రూపాయల పై చిల్లర పెట్టుబడి ఉంటే ఈ సంవత్సరం 85 కోట్ల రూపాయలు We can see the increase in income If you go through all the figures furnished, you will know the difference.

2-10 p m.

In regard to workers ratio per bus, I will give you certain figures ఫ్లీట్ 8000 బస్సులు ఉంటే ఈ రోజు 5000 ఉన్నాయి. ఎంప్లాయీస్ 49760 మంది ఉన్నారు. వెంకట్రామయ్యగారు అనుకుంటాను. వర్కర్స్ రేషియో బస్‌కు 10 మంది ఉన్నారు. చాల ఎక్కువ అయింది. ఇది ఎందుకు జరుగుతున్నది. ప్రైవేట్ ఆపరేటర్స్ యింత రేషియోలో రన్ చేయరు అని చెప్పారు స్కిల్డు అన్‌స్కిల్డు, టోటల్ ఆఫీస్ స్టాఫ్ ఆ విధంగా వస్తుంది. I do agree that there are some lapses. We do try to rectify all these things But at the same time we should not forget the advance made by the R T C. in different fields. Our income is more and expenditure is less In view of all these things, I request all of you to kindly withdraw all your cut motions and approve the Demands.

(శ్రీ) సి.హెచ్. జంగారెడ్డి:— రెండవ అక్టోబర్‌కు స్కీమ్స్ పబ్లిష్ చేసినారు. పబ్లిష్ చేసిన స్కీమ్స్‌లో 50 పర్సంట్ అయినా ఫుల్‌ఫిల్ చేస్తామని ఫ్లోర్ ఆఫ్ ది హౌస్‌పై ఎస్యూరెన్స్ యిస్తారా?

(శ్రీ) సి. నారాయణరెడ్డి:—మహబూబ్‌నగర్ డిపోలో 80 బస్సులు ఉంటే 60 బస్సులు చెడిపోయినాయి. అన్ని రూట్స్‌లో సరిగా లేదు. వాటినైనా సరిగా నడిపిస్తారా?

(శ్రీ) ఎమ్. ఓంకార్:— లోకల్ బస్సులలో స్త్రీలకు ఒక మార్గం పురుషులకు వేరే మార్గం వున్నది. ఇప్పుడు యిద్దరికి కలిపి యిప్పుడు ఒకటే మార్గం పెట్టారు. దీనితో గందరగోళాలు వస్తాయి. అది మానుకుంటారా? ఇప్పుడు సరిపోను బస్సులు లేవు. పాసింజర్స్ రద్దీ ఎక్కువ వున్నది. ఓవర్ లోడింగ్‌ను రెగ్యులరైజ్ చేయడం తప్పనిసరి అవుతుంది నేషనలైజేషన్‌కు సంబంధించి స్కీమ్స్ ఏవైతే ఉన్నాయో వాటిని ఎప్పటికప్పుడు వచ్చే నెలలో చేస్తాము అంటున్నారు. వరంగల్ జిల్లాకు సంబంధించినంత వరకు అక్టోబరు రెండవ తేదీనాటికి అన్నీ పూర్తి చేస్తారా?

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం:— బస్సులలో స్త్రీలకు మూడు వరుసలు మాత్రమే యిస్తున్నారు. అది చాలడం లేదు. ఎక్కువ చేస్తారా?

శ్రీ ఎస్. ఆళ్వార్ దాస్:— తమిళనాడులో లాగా కార్పొరేషన్స్ క్రింద డివైడ్ చేస్తారా? స్పేర్ పార్ట్స్ గ్రూప్ ఆఫ్ యిండస్ట్రీస్ మీద డిపెండ్ అవడం వల్ల యిబ్బంది వున్నది కాబట్టి యింజన్స్ వగైరా మాన్యుఫాక్చర్ చేస్తారా?

శ్రీ ఎన్. ఎతిరాజారావు (చిర్మూరు):— వరంగల్ లో 1977-78లో పబ్లిక్ చేసిన స్కీమ్స్ గవర్నమెంట్ ముందు వున్నవి. వాటిని అప్రూవ్ చేయడానికి ఎంత టైమ్ పడుతుంది?

శ్రీ ఎమ్. జగన్నాధం (వర్ధన్నపేట):—ఈ బస్సు ప్రమాదాలవల్ల ఘోర మరణాలు జరుగుతున్నాయి. మొన్ననే వరంగల్ లో ఆరుగురు చనిపోయారు. 72 మంది హాస్పిటల్ లో ఉన్నారు. అయిదారుగురు సీరియస్. ఇప్పటికి బ్రతుకు తారో చస్తారో తెలియదు. కాళ్లు పిగాయి. చేతులు విరిగాయి. బస్సు దగ్గరకు పోతే టైర్ బర్స్ట్ అయిందని చెపుతారు. ఒక్క ప్రయాణం చేసే ముందు మెకానిక్ వచ్చిచూసేది ఉన్నదా లేదా? టైర్ల కొరత వున్నది. వరంగల్ వచ్చే రిగ్రూపు టైర్స్. ఇతర పార్ట్స్ చౌకబారువి వస్తున్నాయి. వీటి విషయంలో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్ ఎస్. ఎన్ రెడ్డి:—విశాఖపట్నం జిల్లాలో రూట్ బస్ లను సిటీ బస్సులను ఎప్పటి నుంచి జాతీయం చేస్తారో మంత్రిగారిని చెప్పమని కోరుతున్నాను.

శ్రీ జి. వెంకటనారాయణరెడ్డి (మదనపల్లి):—చిత్తూరుజిల్లా ఆంధ్ర ప్రదేశ్ లో దక్షిణా పథంలో ఉన్న జిల్లా. అక్కడ నుంచి హైదరాబాద్ రావాలంటే 650 కిలో మీటర్స్ రావలసి వస్తుంది. రైల్ మెడ్ కూడ దగ్గర లేదు. పుంగనూరు, మదనపల్లి పలమనేరు ఈ ప్రాంతపు ఎమ్. ఎల్. ఎ. లు రావాలంటే బాధపడుతున్నాము. కాళ్ళు కూడ నేరుగా పెట్టుకోడానికి వీలు లేకుండా 43 సీటర్ బస్ రన్ అవుతున్నది. మదనపల్లి నుంచి చిత్తూరు నుంచి సూపర్ డీలక్స్ బస్ రన్ చేయాలని కోరుతున్నాను. విజయవాడకు ఆర్. టి. సి. బస్ రన్ చేస్తున్నారు. ఎందుకు నిలిపి వేశారో తెలియదు. కాబట్టి మంత్రిగారు మదనపల్లి డి.ఎమ్.కు, చిత్తూరు డి.ఎమ్.కు ఆదేశాలు యిచ్చి మదనపల్లి నుంచి తిరిగి రెండు బస్సులు రన్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య:—కోరట్ల బస్ డిపోలో 7, 8 బస్సులు ఉన్నాయి. అవి ఏమైనా ఎక్కువ చేస్తారా?

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి:—బస్ స్టాండ్ కు స్థలం తీసుకొన్నారు. కాంప్లిన్ అయిదని వచ్చింది. ఈ సారి తీపుకుంటారా?

(శ్రీ ఎ. వెంగళరెడ్డి :— వీరు రెయిజ్ చేసిన పాయింట్స్ అన్నీ క్వశ్చన్ అవర్‌లో కౌన్సిల్‌లో అసెంబ్లీలో రిపీట్ చేసి ఆన్సర్ యివ్వడం జరిగింది. వ్వే హితులు చాలమంది సజెషన్స్ చేశారు. I take note of them and immediate instructions would be given wherever necessary for rectification.

In regard to nationalisation of transport system in Districts I am to say that it would be definitely nationalises, but I cannot give a date. We have got our own limition But, definitely the entire transport system would be nationalised in our State. ఇవ్వాళ రేపు అని ప్రైమ్ చెట్టడం కష్టం.

(శ్రీ సి.హెచ్. లక్ష్మయ్య :— బస్సులలో ఫస్టు ఎయిడ్ బాక్స్‌లు అని ఉంటాయి. అవి ఉపయోగిస్తున్నారా? దాని మీద పెట్టె ఖర్చు దుర్వినియోగం చేస్తున్నారా? సద్వినియోగం చేస్తున్నారా? జిల్లాల నుంచి కాపిటల్ సిటికి వచ్చే ఎక్స్‌ప్రెస్ బస్‌లు థర్డ్ క్లాస్ బస్‌లకు డీలక్స్ బస్ అని వ్రాసి వున్నది. క్రొత్త బస్సులు వేస్తారా?

(శ్రీ సి. హెచ్. జంగారెడ్డి:— ఇది చిట్కాల రాజ్యంగా వున్నది. అక్టోబరు రెండవ తేదీకి పబ్లిష్ చేసిన స్కీమ్స్‌లో 50 పర్సంట్ అయినా చేస్తారా?

గౌరవ సభ్యుడు:— ఇంటర్ స్టేట్ బస్సులను జాతీయం చేస్తారా?

2-20 p.m.

(శ్రీ ఎం. మాణిక్‌రావు :—అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఆర్.టి.సి. బస్సులపై వుండే కోపాన్ని కొంత రోడ్లపైకూడా చూపించారు. 21 మంది సభ్యులు మాట్లాడరు. అందులో 16 మంది గౌరవ సభ్యులు, పెద్దలు నేషనల్ హైవే, జిల్లా పరిషత్తులనుంచి తీసుకున్న రోడ్లు పిటన్నింటి గురించి అనేక చక్కని సూచనలు చేశారు. నేను యింత సమయంలో యివన్నీ చేస్తానని చెప్పడం గాక,ఎంత త్వరగావీలయితే అంతత్వరగా చేస్తానని వారికి మనవిచేస్తున్నాను.వారు చక్కని సలహాలు యిచ్చినందుకు వారికి నా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అధ్యక్షా, 73-74 లో 21,861 కిలోమీటర్లు; 5 కోట్ల 92 లక్షల బడ్జెట్ అప్పుడు వుండినది. ఈ రోజున మన స్టేట్ రోడ్స్ 23,806 కిలో మీటర్లుకు పెరిగినది. గత సంవత్సరం 17 కోట్లు పెట్టుకుంటే, యీ సంవత్సరం 26 కోట్లు కేటాయించుకుంటున్నామని మనవి జేస్తున్నాను. ఈ రోడ్లను 85 డివిజన్లుగా విభజించడము జరిగింది. ఆయా సర్కిల్స్‌లో జరుగుతున్న పనులు, ఆ డిటెయిల్స్ అన్నీకూడా నేను నా బడ్జెట్ స్పీచ్‌లో చెప్పాను. అయితే, కేంద్ర ప్రభుత్వంలోని సెక్రిటరీ సెల్ చేసిన నార్మ్స్ ప్రకారంగా నయితే మనకు యీరోజున యీపనులన్నీ పూర్తి చేయడానికి, అనుకున్న పనులు చేయడానికి 85 కోట్లు కావలసి వుంటుందని మనవి జేస్తున్నాను. అయితే గత సంవత్సరం 17 కోట్లు కేటాయిస్తే యీ సంవత్సరం 26 కోట్లు కేటాయించామని, ఆ విధంగా పెంచుకుంటూ వెడుతున్నామని మనవి జేస్తున్నాను.

ఇంక జిల్లాపరిషత్తు రోడ్లు, 74-78 సం.ల మధ్య చూస్తే 9 వేల కిలో మీటర్స్ వచ్చాయి. 1959 లో మనం కాంపెన్‌సేషన్ లేకుండా భూములు తీసుకుని రోడ్లు వేశాము. ఆర్. అండ్ బి. స్టాండర్డ్‌కు ఈ రోడ్లను తీసుకురావడానికి మొత్తం 120 కోట్లు అవసరమవుతుంది. ప్రతి సంవత్సరం కొంత పని తీసుకుని ప్రభుత్వం చేస్తుందని మనవిచేస్తున్నాను. ఆయా ప్రాంతాల్లో అత్యవసరమైన రోడ్లగురించి సభ్యులు ప్రాపోసల్స్ పంపితే వాటినికూడా తీసుకుని ప్రభుత్వం చేస్తుందని మనవిచేస్తున్నాను. ఈ సంవత్సరం కొత్త రోడ్లు ఏమయినా తీసుకుంటారా, లేదా అని సభ్యులు అడిగారు. కొత్తవి తీసుకునే పరిస్థితి లేకపోయినప్పటికీ, ఎక్కడఅవసరముంటే అక్కడ జిల్లాపరిషత్తుద్వారా, జిల్లా కలెక్టరు ద్వారా రికమెండ్ అయి వచ్చిన రోడ్స్ తీసుకుంటున్నాము. రత్తయ్యగారు, సుబ్బయ్యగారు డామేజ్ అయిన రోడ్లగురించి చెప్పారు. కరీంనగర్ ప్రాంతంలోని మున్లాపూర్ విషయం చెప్పారు. పదిహేను రోజుల క్రిందటనే దాని రిపేరుకొంకు ప్రయత్నం చేశాము. మిత్రులకు తెలుసు—యింకో సంవత్సరంలో ఆ రోడ్డు మొత్తం ఖర్చవుతుంది. టెండర్లు పిలిచాము, వర్క్ చేయడానికి.

అలాగే నల్గొండ, ఆదిలాబాదు జిల్లాలలో టెండర్లు లయిచాలా సార్లు పిలిచినప్పటికీ కాంట్రాక్టర్లు రావడంలేదు. అందువలన అక్కడ అనుకున్నంత త్వరగా పనులు కావడంలేదు. అలాగే మిత్రులు అడిగినట్లు—శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ఆ బిట్ కాంట్రాక్టరుకు యిచ్చాము. నెల కిందటనే నేను ఇంజనీర్సును పిలిచి మాట్లాడాను. ఆ పని పూర్తి చేస్తామని మనవిచేస్తున్నాను.

ఇంక నేషనల్ హైవే ఉంది. ఈ సంవత్సరం కేంద్రప్రభుత్వాన్ని 4 కోట్ల 7 లక్షలు అడిగాము. ఆర్. అండ్ బి, సదరన్ మినిస్టర్సు కాన్ఫరెన్స్ యింతవరకు జరగలేదు. షిప్పింగ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ వచ్చినప్పుడు మన ప్రాంతంలోని అన్ని రోడ్ల విషయం మాట్లాడాను. ఈ రోజున వారు 9 వేలు పర్ కిలో మీటర్ యిస్తున్నారు వారి నార్మ్స్ ప్రకారమే 15 వేల వరకు అవుతుంది. వారి ఇంజనీర్సు ముందరే సారీ చెప్పారు. సదరన్ మంత్రులమందరం మనవిచేశాము ఎక్కడెక్కడ ఎన్నెన్ని లో మీటర్లు 2-30 p.m. రిపేర్స్ జరగాలో, ప్రతిదానికి మా స్కీములు, ఎస్టిమేట్లు తీసుకుని ఢిల్లీకి వెళ్లి కూర్చుని ఆరు నెలలు, సంవత్సరం ప్రయత్నంచేసినప్పటికి క్లియరెన్స్ కాకుండా ఎన్నో పనులు ఆగిపోయాయని మనవి చేస్తున్నాను. శ్రీకాకుళం వర్క్ మాదిరి ఎన్నో ఆగిపోయాయి. సదరన్ రీజినల్ ఆఫీసు పెట్టి ఒక కోటి రూపాయల వరకు పవరు ఇచ్చినట్లు యితే వర్క్స్ క్లియరెన్స్ కావడానికి బాగుంటుందని చాంద్‌రాం గారిని కోరాము. మద్రాసులో రీజినల్ ఆఫీసు ఉన్నప్పటికీ వారు నేషనల్ హైవేస్‌కు సంబంధించి 10 లక్షలు కంటే ఎక్కువ అధికారం లేకుండా ఉంది. దానికే పదిసార్లు మద్రాసుకుపోయి సి. ఇ. తిరగవలసి ఉంటున్నది. సీనియర్ ఆఫీసరైన సి. ఇ. కి ఎక్కువ పవర్స్ ఇవ్వాలని కోరినాము. క్రితం నవంబరులో సైక్లోన్ వచ్చి ఎన్నో జిల్లాలలో నష్టం జరిగింది. కృష్ణా, గుంటూరు, ఖమ్మం జిల్లాలలో బాగా నష్టం జరిగింది. అక్కడ నేషనల్ హైవేస్ రిపేర్సుకు ఇండియా

ప్రభుత్వాన్ని 72 లక్షలు అడిగాము. కొంత డబ్బు వచ్చింది. ఇంకా ఇస్తాము అన్నారు. పోయిన మాసం, ఆగస్టులో 13,14,15 తేదీలలో వర్షం వల్ల నేషనల్ హైవేస్‌కు ఒక కోటి ఐదు లక్షల రూపాయలు నష్టమైనాయి. వీటిని మేము ఈ రోజున అడిగితే I do not know by what time the Government of India will sanction the amount. మరల సంవత్సరం అవుతుందో, మరొక సైక్లోన్ వస్తుందో తెలియదు. మొన్న సమావేశం వల్ల వారికి ప్రత్యేకంగా మంచి అభిప్రాయం కలిగింది. ఇక్కడ ఉన్న సమస్యలు వారికి తెలిసాయి. అళ్వారుదాసుగారు కోస్టల్ రోడ్డు గురించి అడిగారు 1974 లో ఆరు మాసాలలో వరంగల్లు ఇంజనీరింగు కాలేజి వారినుంచి దానికై ప్రాజెక్టు రిపోర్టు తెప్పించాము. ఇచ్ఛాపురం నుంచి తడ వరకు సర్వే చేయించి టెక్నికల్‌గా ఎకనమిక్‌గా వయబుల్ అవునా కాదా మొదలైన అన్ని వివరాలతో తెప్పించాము. 97 కోట్లుకు అప్పుడు ఎస్టిమేటు అయినది, దానిని ఇప్పుడు రివైజ్ చేస్తే 194 కోట్లు అవుతుంది. ఇటీవలినే రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డిగారు వచ్చినప్పుడు మన ఇంజనీర్లను తీసుకువెళ్ళి వారు భారత రాష్ట్రపతిగా ఉన్నకాలంలో కోస్టల్ రోడ్డు వచ్చేట్లు చూడాలని కోరినాము. నాకు సంతోషం ఏమిటంటే వారు టూన్స్‌పోర్టు పిపింగ్ శాఖవారికి పంపించారు ఇది చేయాలని. దానికి ప్రిలిమినరీ సర్వే గురించి రిపోర్టు ఇవ్వడానికి తయారుగా ఉన్నాము. దీనికి పరిపంచ బ్యాంకు నుంచి లోను తీసుకుంటే బాగుంటుందని నాలుగు ఉత్తరాలు నేను వ్రాశాను. ప్రాజెక్టు రిపోర్టు పంపాలని అంటే ఆ ప్రయత్నంతోనే ఉన్నాము. ఈ కోస్టల్ రోడ్డును చేసే This is more important దీనికి ప్రత్యేకంగా ప్రాముఖ్యత ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మనవి చేస్తున్నాను. కృష్ణా బారేజి మీద రెండవ బ్రిడ్జి కావాలని కూడా మనవిచేసాను. దానిని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాము. 8 కోట్లకు ఎస్టిమేటు ఐనది. అది పూర్తి కావాలని కోరినాము. ఇంకా వివరాలు చెప్పాలంటే సమయము ఎక్కువ అవుతుంది. రోడ్లు అన్ని బాగున్నాయని నేను అనడం లేదు. అక్కడక్కడ బాగాలేవని నేను జిల్లాలకు పోయినప్పుడు స్వతంగానే తెలుస్తుంది. నేను జిల్లాకు పోయినప్పుడు అక్కడ ఉన్న శాసన సభ్యులందరిని, ఏ పక్షానికి చెందిన వారైనప్పటికీ, పిలిపించి మన ఇంజనీర్లతో పాటు కూర్చొని అక్కడ వర్క్సును మొత్తం రివ్యూ చేయిస్తున్నాను. ఎక్కడ వర్క్సు జరుగుతున్నాయి, ఎక్కడ జరగడం లేదు, ఎందువల్ల జరగడం లేదు, మొత్తం రివ్యూ చేయిస్తున్నాను. నేను ఇప్పటికి నాలుగైదు జిల్లాలకు పోయినాను ఈ విధంగా అక్కడ జరిగింది. నేను టూరు వచ్చిప్పుడు డిపార్టుమెంటు పనులు చూసుకోవడమే కాకుండా ప్రతి శాసన సభ్యుని లెటర్ వారిని కలెక్టరుతోను ఎస్.ఇ. లతోను కూర్చుని మొత్తం ఇచ్చిన డబ్బు ఎంత, ఎందుకు పనులు పూర్తి కావడంలేదు, ఏమి చిక్కులున్నాయి చర్చ చేయాలని ఉద్దేశం. ఇక్కడకు శాసనసభ్యుడు వచ్చి ప్రశ్నలు వేసిన తరువాత విషయాలు తెలియడం కంటే మూడు నాలుగు మాసాలకు ఒకసారి జిల్లాలోనే అన్ని ఆలోచించాలని నా ఉద్దేశం. గౌరవనీయులైన మిత్రులకు మనవిచేసేది ఏమిటంటే ఈ సంవత్సరానికి ప్లాన్, నాన్ ప్లాన్ లెక్కలు చూసుకుంటే రోడ్లకు 14 కోట్లు

ఎక్కడ చేస్తామని చెబుతున్నాము. అది పరిపోయిన తర్వాత చేస్తుంటాము. నేను శాసన సభ్యులకు మనవి చేసేది ఏమిటంటే వారివారి పార్టీలలో పర్క్స్ను జరిగేటప్పుడు కంట్రాక్టరు బాగా ఉన్నాడా లేదా, ఇంజనీరు బాగా పని చేస్తున్నాడా లేదా, పనులు అవుతున్నాయా లేదా అనే విషయాలపై దృష్టి ఉంచితే మాకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ఇంకా ఎవరైనా చేసినవారవుతారు. ఎవరి ట్రాన్స్ఫర్ కోసమో డిపార్టుమెంటు వద్దకు వస్తే మనకు భంగం కలిసి పనిచేసే కోడం జరుగుతుంది. రోజు మాకు ఎంతో అవకాశం ఇచ్చినందుకు, మీకు మాకు భగవంతుడు ఈ అవకాశం ఇచ్చినాడు. ఏ ఒకరి నుండి మంచి సూచనలు వచ్చినాయి. మీరందరు ఇచ్చిన కరెక్ట్ సజెషన్స్ పిగ్దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. ఓంకార్ :—కె క్లారిఫికేషన్ కావాలి. పర్క్స్ చార్జెస్, ఎన్ ఎమ్ ఆర్ ఎంప్లాయీస్ విషయం చాలాకాలంగా రావడానికి కష్టం మాదిరిగా తేలకుండా ఉంది మంత్రిగారి వద్దనే ఎక్కువ మంది వీయున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అక్టోబరు నెలలోపల వారి సర్వీసులు రెగ్యులరైజ్ చేసి సాధిస్తారా? అంతా వారి చేతులలో ఉంది. అటువంటి హామీ ఇస్తారా?

శ్రీ ఎమ్. జగన్నాథం :—కంట్రాక్టర్ల వల్ల ఇబ్బందులు వస్తున్నాయని మంత్రిగారు కూడా అంగీకరించారు. ఆర్ అండ్ బి వ్యవహారాలకు సంబంధించి ఒక కార్పరేషను ఏర్పాటు చేసే ఆలోచన ఉందా?

శ్రీ సి. జంగారెడ్డి :.. బెల్లంపల్లి — కొత్తగూడెం కోల్ బెల్ట్ రోడ్డుకు సంబంధించి ఒరిజినల్ ప్లాన్ డిపిరోట్ అవుతున్నట్లు తెలుస్తున్నది. హైబ్రిడ్ ఏరియా నుంచి పోవడానికి ప్రతిపాదన ఉంటే దానిని మార్చి ఉన్న రోడ్డు వెడల్పు చేస్తున్నట్లు వింటున్నాం. కన్స్ట్రక్షన్ కార్పరేషను ద్వారా గోధుమలను ఇచ్చే విధానం ఉపయోగించుకొని బాగు చేస్తారా? ఈ విషయాలపై చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ యం. మాణిక్ రావు :.—మా డిపార్టుమెంటులో పర్క్ చార్జ్డ్ 9 వేల మంది వున్నారు. మొత్తము ఆంధ్రదేశంలో పవర్ డిపార్టుమెంటు, ఇరిగేషను డిపార్టు మెంటు, పంచాయతీ రాజ్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటు అన్నీ కలిపి 45, 50 వేల మంది వున్నారు. ఓంకార్ గారు, సుందరయ్యగారు నన్ను కలిసినప్పుడు మనవిచేశాను విజయవాడలో జరిగింది. ఒక జీవో తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లో చేస్తారా అని అడిగారు. ఓంకార్ గారికి ఎంత కుతూహలం వుందో ప్రభుత్వం కూడ అంత కుతూహలంతోను వుంది. వారికి సహాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఏపద్ధతిలో చేయాలనే ఆలోచనవుంది. ఫైనాన్షియల్ కమిట్ మెంట్ తో కూడినది. 7 సంవత్సరాల ఎక్స్పీరియన్స్ వున్నవారిని రెగ్యులరైజ్ చేస్తే 8 కోట్లు అవుతుంది. It costs Rs. 2 crores If I want to regularise people with ten years service it will cost even more. ఆర్థిక ఇబ్బందులువున్నాయి. మేజర్ ఇరిగేషన్ మంత్రిగారు. మేము కలిసిమాట్లాడుతాము. అక్కడక్కడ కంట్రాక్టర్స్ లేనప్పుడు వీమి చేస్తారని అడిగారు. 2-40 p.m.

మొన్ననే నిర్ణయం తీసుకున్నాం. We want to have Roads and Buildings Corporation. కేంద్రము కూడా వత్తిడి చేస్తున్నది ఉత్తరప్రదేశ్, కేరళలోను ఆ కార్పొరేషన్లు వున్నాయి అని. కొన్ని కార్పొరేషన్లు నష్టములో నడుస్తున్నాయి. ఉన్న కార్పొరేషను వర్కింగ్ చూసుకుని కొత్త కార్పొరేషన్లు పెట్టినపుడు నష్టము రాకుండా ఎట్లా చేయాలనేది ఉద్దేశ్యము. నిర్ణయం తీసుకున్నాం. చేస్తాము కోల్ బేస్డ్ రోడ్స్ డైవర్టు చేశారని ఇంగారెడ్డిగారు అన్నారు. ముందు సర్వే చేసినదానికి ఇప్పుడు వున్నదానికి మార్పు ఏమీలేదు. ముందు చేసిన ఎస్టిమెటు ప్రకారమే పోతున్నది.

(శ్రీ ఇంగారెడ్డి (కోయిలకుంట్ల) :—ఆయకట్టు రోడ్స్ విషయం.

(శ్రీ యం. మాణిక్యరావు :— ఇరిగేషను డిపార్టుమెంటు అక్కడక్కడ కొన్ని రోడ్సు యిచ్చారు కొన్ని రోడ్సు తీసుకున్నాము.

యస్. భాస్కరరావు :—అధ్యక్షా, ఇది చాల చిన్న డిమాండు. రు. 1,46,62,000 ల డిమాండు. ఉపన్యాసాలు కూడ చిన్నగా వున్నాయి, సలహాలు కొద్దిగా వున్నాయి. నా రిప్లయి కూడ కొద్దిగానే వుంటుంది. మనకు 1000 కిలో మీటర్ల కోస్తా ప్రాంతము వుంది. 8 ఓడ రేవులు ఉన్నాయి. అందులో 7 మాత్రమే చిన్న తరహా ఓడరేవులు కాకినాడ, మచిలీపట్నం, కృష్ణపట్నం రేవులు డెవలప్ చేయడానికి 5 వ ప్రణాళికలోను, 6 వ ప్రణాళికలోను నిధులు కేటాయించడం జరిగింది. అదే విధంగా ముందుకు నడుస్తున్నది. 50 లక్షలు ఈ సంవత్సరం కాకినాడకు ఎలో కేట్ చేశాం. 20 లక్షలు మచిలీపట్నంకు, 5 లక్షలు కృష్ణపట్నం రేవుకు యిచ్చాం. ఈ విధంగా డెవలప్ చేయాలనే సంకల్పం ప్రభుత్వానికి వుంది. ఈ ఫండ్సు అన్నీ ఒకేసారి ఖర్చు పెడితే ఉపయోగపడుతుందని మచిలీపట్నం నుంచి వచ్చిన సభ్యులు చెప్పారు. అది ఎంతవరకు సాధ్యమో పరిశీలన చేయవలసివుంటుంది. ప్రతి సంవత్సరం 20 లక్షలు ఒక్కొక్క పోర్టుకి యిచ్చి డెవలప్ చేస్తున్నాం. ఈ మూడు రేవుల గురించే మాట్లాడుతున్నారు. మిగతా 4 గురించి మరచిపోయారని ఒక గౌరవ సభ్యులు అన్నారు. నిధుల కొరతవల్ల అపాము. నిధులు ఎంత త్వరగా దొరికితే అంత త్వరితముగా చేస్తాము. సెంట్రల్ గవర్నమెంట్ 52 కోట్లు ప్రణాళికలో సెపరేట్‌గా ఎలాకేట్ చేయాలని చూస్తున్నారు. వారినుంచి సహాయం అందితే అది తీసుకుని వేగంగా డెవలప్ చేయాలని చూస్తున్నాము. మచిలీపట్నంలో గోదాములు కట్టాలనేది పరిశీలన చేసి ప్రతిపాదనలు పంపాలని చెప్పాను. అవి రావడంతోటే చేస్తాం. ఓడరేవులను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యముతోనే ప్రభుత్వం ముందుకు పోతున్నది. కనుక ఈ డిమాండుని ఏకగ్రీవముగా పాస్ చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker :—Now I put the cut motions to vote the question is:

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

For the failure of the State Government to nationalise the transport in all over the State.

The cut motion was lost.

Mr. Deputy Speaker :—The Question is:

To reduce the allotment of Rs. 7,96,14,000 for Transport Department by Rs. 100/-

మార్కాపురం నుండి హైదరాబాదుకు, మాచెర్ల నుండి మార్కాపురంనకు, మార్కాపురం నుండి విజయవాడకు తగినన్ని బస్సులను వేయక ప్రజలను కష్టపెట్టు చున్నందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000 for Transport Department by Rs. 100/-

రాష్ట్రములో అన్ని రూట్లలో తగినన్ని బస్సులు లేక ప్రజలు నానా యిబ్బందులకు గురి అగుచున్నందున నిరసనగా -

The cut motion were lost,

Mr. Deputy Speakar :—The question is:

To reduce the allotment of Rs. 7,96,14,000 for Transport Department by Rs. 100/-

Since the Government have failed to provide adequate buses in the existing routes. provide bus facilities to all important villages. to nationalise all private bus routes in the State, to provide amenities and other facilities such as bonus, increments etc., to the APSRTC workers and employees.

Sri M. Omkar :—Pressed for division. The House divided thus Ayes 24, Noes: 53 Neutrals: Nil.

The cut motion was lost.

Mr. Deputy Speaker :—The questions is :

To reduce the allotment of Rs 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

బస్సులు ప్రకాశం జిల్లా మార్కాపురం తాలూకాలో ఎన్నియోసార్లు వేస్తామని వాగ్దానము చేసిన మార్కాపురం నుండి తంగిరాలపల్లి, ఆమాని గుడిపాడు మీదిండి కోలకుల రూటు మల్లంపేట నుండి గజ్జలకొండ మీదుగా కాలనూతల, గుండంచెర్ల బస్సు రూట్లకు యింతవరకు బస్సులు వేయక ప్రజలను యిబ్బందులపాలు చేస్తునందుకు.

To reduce the allotment of 7,96,14,S00 for Transport Department by Rs. 100/—

బస్సులలో ఓవర్‌లోడ్ లేకుండా ప్రయాణీకుల భద్రత మరియు పెరుగుచున్న ప్రయాణీకుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని ప్రతి రూటులో ఆగనపు బస్సులను ప్రవేశపెట్టుటలో విఫలత చెందినందులకు.

To reduce the allotment of Rs. 7,96,14,000 for Transport Department by Rs. 100/—

నిర్ణీతమైన కాలంలో రాష్ట్రం మొత్తంలో పూర్తిగా బస్సు రూట్లను జాతీయం చేయుటలో ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి—

To reduce the allotment of Rs. 7,96,14, 000 for Transport Department by Rs.100/—

ముఖ్యమైన బస్సుస్టాండులో ప్రజా ఉపయోగము నిమిత్తం నిర్మాణం చేసిన మగురు దొడ్లను మూత్రశాలలో సరియగు పారిశుద్ధ్యాన్ని మెయిన్‌టేయిన్ చేయడంలో విఫలత చెందినందుకు.

To reduce the allotment of Rs. 7,96,14,000 for Transport Department by Rs.100/—

పుత్తురు ఎ.పి యస్. ఆర్.టి.సి. డిపోకు తిరుమలలో వాడిన పాత బస్సులను కేటాయించినందున నిరసనగా.

To reduce the allotment of Rs.7,96.14, 000 for Transport Department by Rs. 100/—

పుత్తురు ఎ.పి.యస్. ఆర్.టి.సి. డిపోకు అవసరమైనన్ని క్రొత్త బస్సులు కేటాయించనందున నిరసనగా-

To reduce the allotment of Rs. 7,96.14,000 for Transport Department by Rs. 100/—

పుత్తురు తాలుకాలో పుత్తురు ఎ.పి.యస్. ఆర్.టి.సి, డిపో వారు నియమిత వేళ్ళలో బస్సులు నడపనందున నిరసనగా-

To reduce the allotment of Rs. 7,96,14,000 for Transport Department by Rs. 100/—

చిత్తురు జిల్లా, పుత్తురు తాలుకాలో నరసింహాపురం, కోదండరామపురం గ్రామములకు బస్సు సౌకర్యములు కల్పించినందున నిరసనగా-

To reduce the allotment of Rs. 7,96,14,000 for Transport Department by Rs. 100/—

పుత్తూరు నుండి సురేంద్రనగరం—యినుమలకుంద,అళ్ళమడుగు దేవళ్ళం పేట మీదుగా కొత్తపల్లె వరకు బస్సు సౌకర్యం కల్పించనందుకు—

To reduce the allotment of Rs. 7,96,14,000 for Transport Department by Rs. 100/—

చిత్తురు నుండి చాలగంగనపల్లి, నరసింహాపురం మీదుగా పాపిరెడ్డి పల్లెకు బస్సుప్రయాణసౌకర్యము కల్పించనంన నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000 for Transport Department by Rs 100/—

పుత్తూరు నుండి ఉదమలక.డితికి బస్సును వేయనందున నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/—for Transport dept. by Rs. 100/—

పుత్తూరు నుండి అనుపుల్లెకు బస్సు సౌకర్యము కల్పించనందున నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14'0 0/- for Transport Department by Rs. 100/-

పుత్తూరు నుండి పాదిరేడుకు బస్సు ప్రయాణ సౌకర్యము కల్పించనందున నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

పుత్తూరు నుండి శాలకృష్ణాపురము గ్రామమునకు పుత్తూరు మీదుగా బస్సును వేయనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

చిత్తూరు నుండి పుత్తూరుకు పాలముద్రం, చిలకండెగల మీదుగా బస్సును నడప నందున నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

తిరువళి నుండి నడవలూరుకు, రాయిల్ చెరువులు ప్రత్యేకమైన బస్సులు వేయ నందున ప్రయాణికులు బస్సుటాపులపై ప్రయాణం చేస్తు నానా యిబ్బందులకు గురి అవుచున్నందున నిరసనగా—

The cut motions were lost.

Mr. Deputy Speaker:— The question is.

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

వరంగిల్ జిల్లా వర్ధన్న పేట నియోజక వర్గంలో (1) హన్మకొండ టూ సన్నూర్ (2) హన్మకొండ తిర్మలాయపల్లి (3) బండేటూపురం, సాగరం (4) హన్మకొండ టూ చవిటిపలి, రామావురం, కోడూరు లకు బస్ లు నడపటానికి నోటిఫికేషన్ ఇంతవరకు చర్యలు తీసుకోనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

వరంగల్ జిల్లా నర్సంపేట తాలూకా చినపె కొండ టూ పర్వ తగిరి వరకు జిల్లా పరిషత్ మెటల్ రోడ్ వున్న ఆర్. టి. సి. వారు ప్రవేటు యజమానులకు తంకి బస్ లు వేయనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

హన్మకొండలో కొత్తగా నిర్మాణం అయిన బస్ డిపోలో టెలివిజన్ మరియు గామఫోన్ సెట్లు ఏర్పాటుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

వరంగల్ జిల్లా వర్ధన్న పేట నియోజకవర్గంలో ప్రసిద్ధమల్లికార్జున దేవాలయం ఉన్న అయినపూర్ కు ఆర్.టి.సి. మొదట బస్ వేసి తిరిగి రద్దు చేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Re. 1/-

ఆర్.టి.సి. వాండ్లు కేవలము ఎన్.జి. ఓలకు బస్ పాసు యిచ్చి మిగతా వుద్యోగు లైన ఉపాధ్యాయులకు బస్ పాస్ యివ్వనందులకు నిరసనగా—

To reduce the alloment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

వరంగల్ జిల్లా నుండి పర్కాలకు చామెర ద్వారా, మరియు మల్లారెడ్డిపల్లి ద్వారా బస్సులు నేటి వరకు నడుపనందులకు నిరసనగా —

To reduce the aliotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

వరంగల్ బిల్లాలోనివెద్దకొడెపాక (పర్కాల తాలుకా) మొగుళ్ళపల్లి, గుడిమిళ్ల గుళ్ళపల్లి, కొత పల్లి గారి, కొత్తపల్లి (మోదతల) ల వరకు బస్సులు నడుప నందులకు నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

హైదరాబాదు నుండి పర్కాల సూపర్ ఎక్స్‌ప్రెస్‌గాని సూపర్ డీలక్స్ గాని ప్రజలకు కోర్కెలను మన్నించనందుకు నిరసనగా —

The cut motions were lost.

Mr. Deputy Speaker. –The question is:

To reduced the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

గ్రామీణ ప్రాంతాలలో ఉద్యోగస్తులకు పట్టణ ప్రాంతములో మాదిరిగా బస్ పాస్ సౌకర్యము కల్పించనందుకు నిరసనగా —

Sri C Janga Reddy .—Pressed for division. The House divided thus. Ayes: 24, Noes: 54, Neutrals: Nil.

The cut motion was lost

Mr. Deputy Speaker· The question is :

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

వర్ధన్నపేట నుండి పర్కాలకు వరంగల్లు జిల్లాలలో తమామల్లంపల్లి ద్వారా బస్సు వేయనందులకు నిరసనగా —

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

వరంగల్లు జిల్లా పర్కాలకు అవసరమున్న బస్సులు నడుపకుండుటకు నిరసనగా —

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

వరంగల్లు (స్టేషను) నుండి పర్కాలకు బస్సు నడుపుమని ప్రజలు ఎన్ని విజ్ఞప్తులున్న నడపనందులకు నిరసనగా —

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

వరగంల్లు జిల్లాలో పరకాల కాలూకా జగ్గయ్యపేట గ్రామమునకు రోడ్డు బాగుగానున్న నేటి వరకు ఆర్ టి.సి. బస్సు వేయనందులకు నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

ఎరంగల్లు డిపో సూపర్ డీలక్స్ బస్సు వానకు కరిసినందులకు దానిని యింతవరకు బాగుచేయనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

సూర్యపేట డిపో, కడప డిపో వారు వరసగా 18-8-78 మరియు మే నెలలో బస్సులు వదుపకుండా ఆర్.టి.సి. ఉద్యోగులు చిన్న విషయములపై సమ్మె చేయుటకు నిరసనగా—

To reduce the allotment of Rs. 7,96,14,000/- for Transport Department by Rs. 100/-

For not providing sufficient amenities for passengers in the district level. Bus stations are not constructed at Badvel and Porumamilla in Cuddapah District.

The cut motions were lost.

Mr. Deputy Speaker : The question is:

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs. 100/-

For failure to construct a cause way across Sarada river at Venkupalem, hamlet of Sitanagaram, Anakapalli Taluk, Visakhapatnam District, so as to enable transportation of sugar-cane to the Thummapala Sugar Factory.

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs. 100/-

For failure to take up the construction of by-pass road at Anakapalli, Visakhapatnam district despite the acute congestion of traffic in the town.

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs. 100/-

The bad condition of the roads in the state including the National Highways.

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs. 100/-

To highlight the need to under take a crash programme of laying rural roads and connecting villages with the market centres within a period of 5 years.

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs. 100/-

To emphasize the urgency to take up the coastal road, if necessary with the help of International Agencies.

(శ్రీ పి. సుబ్బయ్య :—పది యాక్సిడెంట్సు జరిగాయి. దాదాపు 80 మంది చనిపోయారు. 150 మందికి గాయాలు తగిలాయి గత అయిదారు సంవత్సరాలలో. ఇది చాలా ప్రమాదకరమైన కనుమ. దీనిగురించి మంత్రిగారు తమ సమాధానంలో ఏమీ చెప్పలేదు.

To reduce the allotment of Rs. 10,42,10.000/- for Public Works by Rs. 100/-

ప్రకాశం జిల్లాలోని పొదిలి తాలూకా, కనుమల, కనుమ రోడ్డును తగినంత వెడల్పు చేయక, తగిన ఏర్పాట్లు చేయనందున ప్రమాదాలు జరుగుచున్నందున నిరసనగా—

To reduce the allotment of Rs. 10,42,10,000/,for Public Works by Rs. 100/-

Since the Government have failed to get the Narsampet Warangal P.W.D. road repaired which is in dialapidated condition.

To reduce the allotment of Rs, 10,42,10.000/- for Public Work by Rs. 100/-

Since the Government have failed to repair all National high-way roads state high-way roads and district high-ways roads in state in general in Warangal district in particular and for the failure of taking over the Z.P. Roads.

To reduce the allotment of Rs. 10,42,10,000-/-for Public Works by Rs. 100

మెదక్ జిల్లా నర్సాపూరు తాలూకాలోని గ్రామం కవుడిపల్లిలో ఉస్మానియా మెడికల్ కాలేజి శిక్షణ కేంద్రము భవన నిర్మాణములో జాప్యము జరుగుతున్నందుకు గాను నిరసనగా—

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs. 100/-

మెదక్ జిల్లా నర్సాపూరు తాలూకాలోని నూతనూరులోని వున్న హాస్పిటల్ భవనం రిపేరుచేయుటలో నర్సాపూరు హెడ్ క్వార్టర్స్‌లో వున్న పోలీసు స్టేషను రిపేరు చేయుటకు సంపూర్ణంగ విఫలమైనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 10,42,10,00/- for Public Works by Rs. 100/-

అవినీతి దుకారా, లంచగొండి విధానము అరికట్టటానికి తీవ్రమైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs. 100/-

మెదక్ జిల్లాలో, జిల్లా పరిషత్తు నుండి అప్పగించిన రహదారులకు అవసరమైన రిపేరును చేయుటలో వున్న మెటలింగు కాపాడుటలో తీవ్రంగ విఫలమైనందుకు నిరసనగా—

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs. 100/-

మెదక్ జిల్లా, నర్సాపూరు తాలూకాలోని చిటుగులాగు పట్నం చెర్వు వరకు వున్న రహదారిని రిపేరు చేయటంలోను, నిర్మించటంలో విఫలమైనందుకు నిరసనగా

The Cut motions were negatived.

Mr. Dy. Speaker : — The question is :

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs. 100/-

చిత్తూరు జిల్లాలో తడుకు రైల్వే స్టేషను నుండి సీతారామపురం-కవుంపాదుల మీదుగా అనుపల్లె వరకు వుండు రోడ్డును ఆర్ అండ్ బి వారు తీసుకొనుటలో విఫలమైనందున నిరసనగా—

To reduce the allotment of Rs.10,42,10.000/- for Public Works by Rs. 100/-

చిత్తూరు జిల్లాలో కొత్త పల్లె మీద నుండి పెదురుకుప్పం వరకు—పచ్చిక పల్లం నుండి తిరుపతి వరకు వున్న రోడ్డును ఆర్. అండ్ బి. తీసికొనుటలో విఫలమైనందున

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs. 100/-

చిత్తూరు జిల్లాలో గంగాధరం నెల్లూరు నుండి బలిజకండిగ వరకు వున్న ఆర్ అండ్ బి రోడ్డును మరమ్మత్తు చేయనందున నిరసనగా—

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs. 100/-

చిత్తూరు జిల్లాలో పడమాలపేట నుండి—నడవలూరు మీదుగా రామచంద్రాపురం వరకు వున్న రోడ్డును ఆర్ అండ్ బి లో చేర్చుకొనుటలో విఫలమైనందున నిరసనగా—

Sri K. B. Siddaiah pressed for division. Then the House devided thus · Ayes—24, Noes—54; Neutrals: Nil. The cut motion were negatived.

r Dy. Speaker · — The question is:

To reduce the allotment of Rs. 10,42,10,000/-for Public Works by Rs. 100/-

As the Government could not take up the construction of the following roads which have been taken from the Zilla Parishad vide G.O. Ms. No. 626, dated 22-9-77.

1. Olkullu to Madipalli link road.
2. Rangasaipet to Chinta Nakkarda

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs. 100/-

జిల్లా పరిషత్తుల నుండి తీసుకోబడిన రోడ్డుపై పనిచేయు గ్యాంగ్ మెన్స్‌ను తీసుకోకుండా రిటైర్ అయిన వారి స్థానములు భర్తీ చేయకుండా కొంపరరీగానూ కూతన గ్యాంగ్ మెన్స్‌ను నియమించుకొని వారికి హక్కు లేకుండా ప్రయివేటు యజమానులు ప్రభుత్వ చట్టాల నుండి తప్పించుకోజూచినట్లు వ్యవహరిస్తున్నా ప్రభుత్వ విధానానికి నిరసనగా—

To reduce the allotment of Rs. 10,42,10,000/-for Public Works by Rs 100·

జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితుల లోని రోడ్లను (ఆర్ అండ్ బి) స్వాధీనం పరచుకొని అవసరమైన ఇంప్రూవ్‌మెంట్స్ మరియు మెయిన్‌టెనెన్స్ కార్యక్రమములు చేపట్టుటలో ప్రభుత్వ వైఫల్యాన్ని గురించి

To reduce the allotment of Rs. 10,42,10,000/- for Public Works by Rs. 100/-

వరంగల్లుజిల్లాలో పి.డబ్ల్యూ.డి. ములుగు రోడ్డు అంకెపల్లి నుండి కరీంనగర్ కూరు పి.డబ్ల్యూ.డి. రోడ్డు వరకు మరియు పి.డబ్ల్యూ.డి రోడ్ ములుగు నుండి పి.డబ్ల్యూడి రోడ్డు రాజపేటవరకు లింకురోడ్డు వరుసగా 14కి.మీ. 18 కి.మీ. లను పి.డబ్యూ.డి. రోడ్ పి. నుండి తీసికొని పూర్తిచేయనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 10,42.10,000/- for Public Works by Rs. 100/-

As no repairs and maintenance done for P.W.D Road from Malkajgiri Railway Station to Moulali ,Hyderabad District.

To reduce the allotment of Rs. 10 42,10,000/ for Public Works by Rs. 100/-

for not taking up the important road linking two pilgrim Centres vig. Ahobilam (Kurnool District) and Jyoth in Cuddapah (Dt).

The cut motions were negatived.

Mr. Deputy Speaker: —The Question is:

To reduce the allotment of Rs. 63,45,20,000/- Road Development by Re. 1/-

సూర్యాపేట నుండి దూపాడు వరకు వున్న రోడ్డు బస్సులు నడవని స్థితిలో పడి శాద పడుచున్న ఇప్పటికి మరమ్మత్తు చేయ బూనుకోని విధానానికి నిరసనగా –

To reduce the allotment of Rs. 63,45,20,000/- for Road Development by Rs. 100/-

కోల్ మెన్‌రోడ్ బెల్లంపల్లి నుండి కొత్తగూడెం వరకు వేయవలసిన రోడ్డును ప్రథమ ప్రతిపాదనకు వ్యతిరేకముగా వున్న రోడ్డునే గోదావరి ఖని పట్టూరు వాగారం వరకు విస్తరింప చేయుటకు నిరసనగా –

To reduce the allotment of Rs. 63,45,20,000/- for Roads Development by Rs. 100/-

నల్లగొండ జిల్లాలోని మూసిరోడ్డు చేపట్టకుండా జాప్యం చేస్తూ కట్టంగూరు నుండి ఈతలాం రోడ్డు, కడపర్తి నుండి గురిజాల రోడ్డు మరమత్తులు చేసి ఆర్.టి.సి. బస్సుల రాకపోకలకు తోడ్పడని విధానానికి నిరసనగా—

To reduce the allotment of Rs. 63,45,20,000/- for Roads Development by Rs. 100/-

for the failure of the Government in alloting necessary funds for laying Black top roads between (i) Mantada and Lankapalli via Krishnapuram (ii) Vuyyuru and Iluru via Penamakuru which are at present in worst condition and most essential for transportation of Sugar cane to K.C P. Sugar Factory at Vuyyuru.

To reduce the allotment of Rs. 63,45,20,000/- for Roads Development by Rs. 100/-

for not Providing funds for widening of Guntur Kurnool Road and for forming any new road in Vinukonda taluk.

The cut motions were negatived.

Mr. Deputy Speaker :—The question is:—

"That the Government be granted a sum not exceeding Rs. 7,96,14,000 under Demand No. XI—Transport Department.

"That the Government be granted a sum not exceeding Rs. 10,4210,000 under Demand No. XVI—Public Works.

"That the Government be granted a sum not exceeding Rs. 63,45,20,000 under Demand No. XLVIII—Road Developm nt.

"That the Government be granted a sum not exceeding Rs. 1,46,62,000 under Demand No XLVIII—Minor Port Development."

The motion was adopted and Demands granted.

Announcement

re : Extention of time for receipt of withdrawals of nominations for the financial committees.

Mr. Deputy Speaker :—On a request made by some Hon'ble Members, I am to extend the time for receipt of withdrawals of nominations for the financial committees, upto 1.30 p.m. on the 8th September, 1978 I hope the House has agreed for this proposal. The poll, if necessary, will take place on the 11th September 1978 between 10-00 a.m. and 1-30 p.m. in the committee room of the Assembly Buildings as already announced

Now the House stands adjourned to meet again at 4-30 p.m. to-day. (7-9-1978).

The House then adjourned to meet again at 4-30 p.m. on 7-9-1978.

7—00 p,m. (The House reassembled at 4-30 P.M.)

(Mr. Speaker in the Chair)

Discussion on the report of Muktadar Inquiry Commission

Sri Ch, Parasuram Naidu :—Speaker Sir, that the police incharge of the Nallakunta Police Station have committed the most henious of crimes against society itself, is now beyond our reasonable doubt. They have not only committed crime against the honour of humanity/womanhood, they have committed a crime against the life itself, that such a crime. . . .

(interruptions to speak in Telugu). .

Sri Ch. Parasuram Naidu :—I want the Hon'ble members to bear with me. . . . This happened in the city of Hyderabad in a Police Station by men who are supposed to be our guardians. who are supposed to be the guardians of Law and Order, our safety, our honour and the morality of society.

It is these men, that have committed most heinous of Crimes and apart from that. . . . one of them assaulted the liberty of mankind the liberties of the citizens. . .

Sri Boola Subbaiah :—I raise a point of order Sir,

Sri Ch. Parasuram Naidu :—Please Excuse me, and kindly bear with me. . . Sir, there is no point of order. . .

Mr. Speaker :—Not that I am not able to bear with you Mr.Naidugaru' I can very well bear with you or anybody in the House But the House is not able to bear with you. . . How can you say that there is no point of order. . .

శ్రీ పూల సుబ్బయ్య :—ఇక్కడ ఇదివరకు తమరే ఒక రూలింగు ఇచ్చారు వారు ఇగ్లీషులో అయినా మాట్లాడడానికి హక్కు ఉంది, లేదనే కాదు, ఈ హౌస్ కన్వీనియన్సు కోసం, అందరినీ కాన్ఫిడెన్సులోకి తీసుకోవడం కోసం, ఆ సబ్జక్టు అందరికీ తెలియడం కోసం, అందరూ చర్చలో పాల్గొనడానికి అనువుగా తెలుగులో మాట్లాడాలని రూలింగు ఇచ్చారు. తెలుగు రాకుండా ఉన్నవారికి దానిలో మినహాయింపు ఉంటుంది. కాని ఆయన తెలుగులో మాట్లాడగలరు. అందువల్ల తెలుగులో మాట్లాడితే అందరికీ అనుకూలంగా ఉంటుంది. అందరికీ తెలియడానికి తెలుగులో మాట్లాడితే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :—పరశురామనాయుడుగారు ఇంగ్లీషులో మాట్లాడగలరు. అలాగే తెలుగులో కూడా అనర్గళంగా మాట్లాడగలరు. వారు చాలా అనుభవ ముస్నిటు వంటి పార్లమెంటేరియన్. ఇక్కడున్న సభ్యులందరికీ తెలియటంకోసం తెలుగు వచ్చిన వారందరూ తెలుగులో మాట్లాడాలని ఇదివరకు ఒక సంప్రదాయం పెట్టుకున్నాము. కాబట్టి మీరు తెలుగులో మాట్లాడితే సభ్యులందరూ ఫాలో కావడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) :—శ్రీ పరశురామనాయుడుగార్కి, వారి పార్టీకి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరి ఇష్టం వచ్చిన భాషలో వారు మాట్లాడుకోవచ్చు అని కన్వెన్ పెట్టగలచుకుంటే మంత్రివర్గంలోని వారిని కాని, సభ్యులను కాని తెలుగులో మాట్లాడండి అని అడగకుండా ఉండేటానికి మనకు హామీ ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ :—ఏదో ఒక సాంప్రదాయం పెట్టుకున్న తరువాత ఆ సాంప్రదాయానికి విరుద్ధంగా మాట్లాడతాను అంటే మనం ఏమీ చేయగలము ? దానికి మార్గం ఏమీ లేదు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (పాణ్యం) :—వారు చాలా బాగా తయారై వచ్చారు. పెద్ద పెద్ద ప్వైంట్లతో తయారుచేసుకొని వచ్చారు. ఎక్సెప్షన్‌గా 4-40 p.m. మాట్లాడాలనే అభిలాషకలది ఇంగ్లీషులో మొదలు పెట్టారు. ఎప్పుడైనా every rule must have an exception. There should be an exception.

మిస్టర్ స్పీకర్ :—మీరు ఇప్పుడు ఇంగ్లీషులో మాట్లాడితే తరువాత ఇతరులు సభ్యులనీ అడగడానికి వీలులేక ఇబ్బంది కదా ? తాత్కాలికంగా తెలిసి ఇంగ్లీషులో మాట్లాడినప్పటికీ ప్రతివారూ అలవాటు లేని తెలుగులో మాట్లాడడానికి చెబుతున్నారు. ఆ రూలు మీకు వర్తించకుండా ఎక్సెప్షన్ ఎలా ఇవ్వగలము ?

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—రూలుకు ఎక్సెప్షన్ అడుగుతున్నాము. అప్పుడప్పుడు మా ఉత్సాహాన్ని, మా ఉద్రేకాన్ని, మా భావాన్ని ప్రేమపూర్వకంగా చెప్పడంకోసం ఇంగ్లీషులో మాటలు దొర్లిపోయాయి.

Mr. peaker :—Charity begins at home—such exceptions will become habits—and rules.

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు :—అయ్యపురెడ్డిగారు చెప్పినట్లు ఇంగ్లీషులో మాట్లాడాలని అనుకుంటే చాలా కష్టపడి కసరత్ చేసి ప్రిపేజులు తయారు చేసుకోవాలని అన్నారు. అంతకన్నా ప్రకృతి సిద్ధంగా కడుపులో నుంచి తెలుగు భాష వస్తుంది. వారు చాలా సులువుగా, స్పష్టంగా, సూటిగా తెలుగులో మాట్లాడగలరు. కాబట్టి వారు తెలుగులో మాట్లాడాలని కోరుతున్నాను.

మిస్టరు స్పీకర్ :—గౌరవసభ్యులందరియొక్క కోరికను అయినా ఇప్పుడు తెలుగులో మాట్లాడండి,

Sri Ch. Parasuram Naidu :—I request all the members to bear with me..Sir, anyway.. 19 సంవత్సరాల వయసు కలిగిన, గ్రామం నుంచి వచ్చిన ఒక అమాయకమైన ఆడమనిషిని దారిలో చూసి పోలీసువారు తీసుకొని పోయారు. అసలు వారి దుర్బుద్ధి ప్రారంభంలోనే వచ్చినట్లు ఉంది. ఆవిడ రిక్షా వాడితో పోట్లాడిందని, శరీరాన్ని ఎక్స్‌పోజ్ చేసిందని, సోలిసిటేషను జరిపిందని పోలీసువారు చెప్పగా అవన్నీ అబద్ధమని కమిషనువారు స్పష్టంగా ఫైండింగ్సు ఇచ్చారు. పోలీసువారు దారిలో కనబడిన ఒక ఆడమనిషిని తీసుకొని పోయి పోలీసు స్టేషనులో పెట్టి అసభ్యత అంతా జరిపారు. ఆ జరపడం అనేది సిటిజనుయొక్క లిబర్టీకే భంగం వచ్చింది తరువాత రేప్ చేయడం, కొట్టడం మొదలైనవన్నీ జరిగాయి. మనం లిబర్టీ అనేదానికి విలువ ఇస్తున్నాము. రాజ్యాంగంలో దానికి ప్రథమ స్థానం ఇచ్చాము కటువంటి అకారణంగా ప్రతి గ్రామంలోనూ జరుగుతున్నాయి, వారికి సమయానికి డబ్బులు దొరకకపోతే ఎక్కడో ఒకచోట ఎవరినో ఒకరిని తీసుకొని వెళ్లి పోలీసు స్టేషనులో పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నటువంటి ఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇప్పుడు ఈ రమేజాబీని కొట్టడం మానభంగంచేయడం భర్తను చంపడం కాకుండా ఈమె దగ్గర నుంచి 400 రూపాయలు కూడా తీసుకున్నారు. వారు చేసిన నేరాలు గురించి నేను అధికంగా మాట్లాడదలుచుకోలేదు. అంతకన్నా ఎక్కువ నేరాలు చేసిన పోలీసు సిబ్బంది యావత్తు గురించి నేను మాట్లాడుతున్నాను. హైదరాబాదులో ఉన్నటువంటి పోలీసు ఉన్నతాధికారులు అంతా కలసి కుట్రచేసి ఈ నేరాన్ని వీధిలోకి రాకుండా చేయడం అనేది అంతకన్నా పెద్ద నేరమని మనవి చేస్తున్నాను. దీనికి రుజువు. సాక్ష్యాలు కావాలని కోరుతారు. నా అంతట నేను ఈ ఆరోపణ చేస్తున్నానా ? ఈ రిపోర్టులోనే దానికి సాక్ష్యాధారాలున్నాయని ప్రభుత్వం గమనించాలి. ఇక్కడున్నటువంటి సభ్యులు యావన్మందీ ఇది పార్టీ వ్యవహారం కాదని భావించాలని మనవిచేస్తున్నాను. ఒక ఇన్నోసెంటు సిటిజనును ఆకారణంగా తీసుకొనిపోయి మానభంగం చేసి, భర్తను చంపి, డబ్బు తీసుకొనిపోయినటువంటి నేరాన్ని కప్పిపుచ్చడానికి అసిస్టెంటు కమీషనరు మంచి హాయస్టు మెడికల్ ఆఫీసరు నుంచి వ్యవహారం చేసినటువంటి విషయం ఈ కమీషను రిపోర్టులో ఉంది. I just draw the attention to para 151....of the Report....and also page 86....ఇది బేసిస్. అటువంటి ఇన్నోసెంటు సిటిజనును తీసుకొని వెళ్లారు. ఇందులో పోలీసు అధికులు కాపమి చేసారనేది

ముఖ్యమైనది. పోలీసు స్టేషనులు ఏవిధంగా దిగజారి పోతున్నాయో చెప్పడం కష్టం. ఈ నేరాన్ని కప్పిపుచ్చడానికి ఏమి చేసారనేది చాలా ప్రధానమైన విషయం.

50 వ పేజీ చూడండి. "... entry No 31. which is Ex. C-12(n), 4-50 p.m. was incorrect not only with regard to the time but also with regard to the circumstances mentioned therein and the application of Section 68 of the City Poice Act. When nothing whatsoever is mentioned in that entry to suggest even remotely that Rameza Bee was exposing her body indecently in public or making indecent gestures for purposes of prostituion. In the light of the evidence discussed above..." So. Sir,

అసలు జనరల్ డైరీ దిద్దేశారు. జనరల్ డైరీ అనేది పోలీసు స్టేషనులో ఉంటే చాలా ప్రధానమైన డాక్యుమెంటు. తమకు తెలుసు. దీంట్లో మొట్ట మొదట ఆ నేరం క్రింద వచ్చినటువంటి భోగట్టా అంతా కూడా ఎక్కించాలి.అది కరెక్టుగా ఎక్కించాలి కరెక్టుగా వ్రాయాలి. అటువంటి దాన్ని దిద్దేశారు. పైగా హైదరాబాదులో ఈ జనరల్ డైరీని. పోలీసు అధారిటితో, పోలీసు సీలు తో ఉండవలసిన ఈ డాక్యుమెంటుని ప్రయివేటు షాపులో కొనవచ్చుట, అట్లా కొనడానికి అవకాశం ఉందని కొన్నామని సాక్ష్యంలో పోలీసు సిబ్బంది చెప్పారు.

Now let us refer to Para 8 of Page 99 Sir. "I shall consider the statement of Dr. Khandikar presently, suffice it to say that the Pronfessor of Forefesic Medicine has stoped down to the lowest depths at thc zenith of his career by making interpolations in the orginal reports in order to minimise the scriousness of the injuries with a view to show, in the case of the deceased, that the death was due to natural cause of coronary thrombosis and in the case of Rameeza Bee that no rape was committed on her. To my mind, this is certainly unbecoming of the Professor of Forensic Medicine to indulge in these acts which if brought to the notice of the Indian Medical Council would result in his being debarred from practising as medical practitioner, a they definitely amount to professional misconduct."s

సర్, ఇది కమిషన్ వారి తాలూకు అబ్జర్వేషన్. మరి సెక్సట్ అబ్జర్వేషన్ కూడా తమకి, ఈ డాక్టర్ గురించే తమ నోటీసుకి తీసుకువస్తున్నాను. Para 3 of page 102 : "It is extremely regretable to note that the officers of the Department of Forensic Medicine who are supposed to perform their duties with utmost dedication and service to humanity could stoop down to such depths to help and save the skin of some who have openly committed the henious crimes by taking advantage of their authority and position and the help-lessness of the victim. It is sad to note that a department which has been established to bring out truth is manned by officers of questionable integrity who could suppress or distort truth to accommodate criminals. The earlier

the department of Forensic Medicine gets rid of such officers the better it would be for Indian citizens.', చాలు ఇంత స్ట్రాంగు అబ్జర్వేషను, హైండింగు ఆఫ్ది కమిషన్ ఉంటే ఈ ప్రభుత్వం వారు తీసుకున్నటువంటి ఏక్షన్ వారి మెమోరాండంలో ఉన్నది సిగ్గుచేటు అనేటటువంటి ఏక్షన్ అని మనవి చేస్తున్నాను. ఇంతకంటే అన్యాయమైనటువంటి బాధ్యతా రహితమైనటువంటి ఏక్షన్ ఇంత విషయ గ్రాహ్యము లేకుండా ఏ ప్రభుత్వము కూడా చేయదు అని మనవి చేస్తున్నాను. కమిషన్ ఏమి చెప్పారు? వెంటనే ఇండియన్ మెడికల్ కౌన్సిల్ కి పంపించి ఈ డిపార్టుమెంటులో లేనటువంటి చర్యలు తీసుకోమని చెబితే ఈ రిపోర్టు చదివే బాధ్యత లేకపోయిందా ప్రాసిక్యూషన్ వారికి? ఇప్పటికీ రిపోర్టు చూశారా? ఇతనిమీద ఏక్షన్ తీసుకునేదానికి ఏమి ప్రపోజు చేశారు. చేయబోయేది ఏమిటి అంటే ఎప్పుడో డాక్టర్ ఖాండిల్‌కర్ గారికి, ట్రిబ్యునల్ కేసులు అన్నీ అయిపోయిన తరువాత పోలీసు చిన్న సిబ్బంది మీద విచారణ పూర్తి అయిన పిమ్మట, విచారణలు అన్నీ చూసుకున్న పిమ్మట నీరిమీద డిపార్టుమెంటల్ ఏక్షన్ అప్పుడు ఇన్‌స్టిట్యూట్ చేస్తాము అని చెప్పడం అనేది ఎంత బాధ్యతారహితమైన విషయమో నేను మనవి చేస్తున్నాను ఈ ప్రభుత్వం అనేది నిజంగా ప్రభుత్వంగా నడవదలచితే ప్రభుత్వం మీద ప్రజలలో మర్యాద ఉండాలి అంటే వీరియందు ఇటువంటిది చూపడం ఇట్లా అర్థము చెప్పడం అనేది అసభ్యము అని మనవి చేస్తున్నాను. డాక్టరు అన్నీ పరిశీలించి నిజాన్ని చెప్పవలసిన వాడు అబద్దము చెప్పాడు కాబట్టి ఇంతకంటే హీనమైన పని మరొకటి లేదు కాబట్టి అతనిమీద వెంటనే ఈ డిపార్టుమెంటులో లేకుండా చర్య తీసుకోమంటే మీకు సస్పెండు చేసే అధికారం లేదా? ఇంత చాతగాని తనమా? అసలు మీ మోరల్ ఇంపల్‌నెస్ ఏమి అయ్యాయి? ప్రభుత్వము వారికి మోరల్ ఇంపలెనెస్ లేదా? ఒక హైకోర్టుజడ్జి అబ్జర్వేషన్ చేసి ఉంటే హైకోర్టు అబ్జర్వేషను ఉన్నా కూడా, ఈ రిపోర్టు చదివిన అందరికి ప్రతి ఒకరికి గగుర్పాటు పొడిచే విషయం అయి ఉంటే ఇట్లా ఊరుకోవడం ప్రభుత్వం యొక్క నైతిక స్థాయికి చాలా అగౌరవము అని మనవి చేస్తున్నాను. ప్రజలయొక్క నైతిక స్థాయికి కూడా చాల అగౌరవమని మనవిచేస్తున్నాను. ఈ పాథాలజిస్ట్ కండేల్‌కర్ మీద. It is a case of suppression of material evidence in a criminal case of murder, and so, he sheuld be hauled up as a criminal. He should be first sent to jail. He should be first dealt with dismissal immediately. You are just proceeding against him by department action, somewhere at a time which is yet to be known. Is this the responsible attitude the Government representing the people should adopt? I am vety sorry Sir.

I will next go to another aspect Sir. This Forensic Expert, this man, a very high officer of the Medical Department has committed this crime of correcting the medical report, by making interpolations in the original reports by making distortions—all this to show that there is no rape committed and that the death had occurred out

of natural cause. How could he have committed this crime? Sir, there is evidence in the report to show that the Assistant Commissioner of Police with the Dy Commissioner of Police who are in the chambers of this gentleman, this Doctor, discussed with him about this certification. Unfortunately after the certification this sort of crime of interpolation had taken place. So, Sir, the certificate had been manipulated at the instance of the Assistant Commissioner of Police and the Dy. Commissioner of Police,

(Bell)

Sir this is a very important subject and this is one of great public importance and this is the case which is taken note of by so many and therefore allow me to say for some more time Mr. Speaker Sir.

It is not a question of party, it is not a question of a section. It is the question of the society as well. So far as the police culpability is concerned, please allow to bring to your notice. Please look to page 93 :

5-00p.m.

వాళ్ళు అంతా కలిసి ఈ నేరం చేయడానికి ఎస్తే రేపు ఇటువంటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ల మాటలు మేము ఎలా నమ్మడం అని జుడిషియల్ ఆఫీసరు తన రైట్‌యస్ ఇండిగ్నేషన్ తెలియచేశాడు. వాళ్ళకు పరిభుత్వంవారు ఎంతదయతో, ఎంతముద్దుతో, ఎంతజాగ్రత్తతో, ఎంతకరుణతో, కటాఉంతో చేయబోతున్నారో, చూడండి. ఇది ఏమన్నా బాధ్యత ఉన్న పరిభుత్వమా? లేక పరిజల పరిభుత్వం కాదా? ఏదో ఎన్నిక అయిపోయాము కాబట్టి అయిదేళ్ళు కూర్చుంటాము, మమ్మల్ని ఎవరూ ఏమీ అనలేరు అనేటువంటి రీతిలో బాధ్యతారహితంగా వ్యవహరిస్తారా? ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ రమణారెడ్డి గురించి ఏమి చాసారంలే ఇతను ఈ డిపార్టుమెంట్‌లో ఉండడానికి తగడు. ఇతను నేరాన్ని సవెర్ చేయడానికి పరియత్నం చేశాడు. ఎవిడెన్సెస్ అంతా కూడా మార్చేశాడు అని ఫైండింగ్స్ ఉన్నాయి. ఖండల్కర్ గురించి ఫైండింగ్ ఉంది. రమణారెడ్డి అంజాశి, రంగా రెడ్డి వీరు వచ్చి దోరిహులు కిందివ్యవహారం చేశారని ఫైండింగ్ వుంది

To a question put by the Commission, this witness stated; , After I left the chambers of Dr. Khandilkar, I noticed Mr.Veerabhadra Rao, the Assistant Commissioner of Police and the R. D. O. going in the room of Dr. Khandilkar. I did not observe as to how long these two gentlemen were with Dr. Khandilkar.

In Page 97: "It would thus be seen that if Ex. C-14 is read him conjunction with the evidence o; C. W. 3, it would become clear that the injuries mentioned in Ex. C-13 have undergone radical changes at the instance of the professor of Forensic Medicine Dr. Khandilkar. The presence of the police officers in his office leaves

no room for doubt that these changes were made to accommodate the police.' So, absolutely there is no doubt that Assistant Commissioner of Police and the Deputy Commissioner of Police and the Revenue Divisional Officer had helped in the suppression of evidence. Therefore, my tonest question is who could have noticed these people to do it? Could they do it in the face of public opinion? Could be done on ly at the instanee of still higher bosses of the Government. Theer conscience shall state because there is no direct evidence in this report.

I now, Sir, come to the Memorandum. The memorandum is a hopeless piece of the gross failure of the Government and shows the utter irresponsibility on the part of the Government.

The Commission itself has stated that 'our conscience is shocked that persons who are placed to investigate into the offences having been comitted the offence. This Ramana Reddy, the Inspector of police—it is not that I am making the allegations, it is the report of the judiciary. If we have no respect for the judicial functioning, I do not think we are entitled to sit in the Treasury Benches. The State has a moral impact and the judicial authority has stated it. We have respected it I cannot see how you have proposed without any sense of respect that there would be an enquiry long after the disposai of the case. They have said in their memorandum in para 3: "to take departmental action against Dr. Khandlikar Professor of Forensic Medicine, SriRamana Reddy and Sri Ambaji, Inspectors of Police, and Sri Ranga Reddy, Sub-Inspector of Police, after the completion of the investigation of the cases against the above mentioned Police personnel and their disposal in court."

What a pity what a moral fall of the Government to rise to the occassion. They have failed in the discharge of their duty. I think, the Chief Minister at the time when he made the Statement to the House and when the debate has taken place, he himself had failed to comprehend and place before the House. ఈ డి. వై. ఎస్. పి ఈ సి. బి. సి ఐ. డి. లు, ఈ ఇద్దరు ఎస్. ఐ. లు వీళ్ళ ఇన్ వెస్టి గేట్ చేసేది? అసిస్టెంటు కమీషనర్ అంతటివాడు, డెప్యూటి కమీషనర్ అంతటివాడు బవినియస్‌గా తప్పుడు పనులు చేసి, నేరాన్ని కప్పిపుచ్చడానికి చూస్తుంటే మళ్ళీ వీళ్ళ ఇప్పుడు విచారణ చేసేది? సి. బి. ఐ., సి. ఐ. డి. కావాలి. లేకపోతే అంతకంటే పెద్ద ఆఫీసర్లు కావాలి. లేకపోతే బౌట్, సైడ్ ది స్టేట్ వారు ఈ ప్రాసిక్యూషన్‌కు ఉండాలి గానీ ఇంత ద్రోహం జరిపి, దీనిని ప్రజల కళ్ళు కప్పడానికా మేము రిపోర్టు ఏక్సెప్టు చేశామని చెప్పడం. ఏ ఫైండింగ్స్ ఏక్సెప్టు చేశారు? ఏ ఏక్షన్ తీసుకోబోతున్నారు? మొత్తంమీద ప్రభుత్వంవారు తమ బాధ్యత నిర్వహించలేదు కాబట్టి న్యాయంగా దీనికి సంబంధించి నటువంటి మంత్రులు రాజీనామా చేయాలని కోరుతున్నాను.

(శ్రీ కె వెంకట్రామయ్య :—అధ్యక్షా, ఈ రమిజాబీ కేసులో కమిషన్ రిపోర్టు చూసినట్లయితే కొన్ని విచిత్రమైన సంగతులు బయటికి వచ్చాయి. కొ

అభిప్రాయం ఏమంటే ఇది జనతాపార్టివాళ్ళుచేసిన నేరారోపణతో, రాజకీయంగా మోటివేటెడ్ అనే అభిప్రాయంతో స్టేట్ మెంట్స్ ఇచ్చి, ఈ కథను రంగంలోకి లాగి, ప్రభుత్వాన్ని ఏదోవిధంగా అనర్థాలపాలు చేయాలనే అభిప్రాయంతో వాళ్ళు మోటివేట్ చేస్తూ స్టేట్ మెంట్స్ ఇచ్చినటువంటివని నిరాధారమైనవని, పొలిటికల్లీ మోటివేటెడ్ అని స్పష్టంగా కమిషన్ రిపోర్టులో తెలియచున్నది తేటతెల్లంగా తేలుతున్నది కాని నా అభిప్రాయం ఏమంటే 81 వ పేజీలో జనతాపార్టికి చెందిన నరసింహారెడ్డిగారి స్టేట్ మెంట్ ఉన్నది. అది చాలా ముఖ్యమైన స్టేట్ మెంట్, ఎక్కడో ఏదో ఒక సంఘటన జరిగితే, ఎక్కడో ఒక నేరం జరిగితే ఇంత పెద్ద దేశంలో దానిని రాజకీయాలకు గుదికట్టి జనతాపార్టి వాళ్లు ఈ విధంగా అభాండాలు వేసి ప్రభుత్వాన్ని రచ్చకులాగి, ఈ విధంగా అశాంతిని రెచ్చగొడితే దేశం ఎట్లా బాగుపడుతుంది ? న్యాయరీత్యా, చట్టరీత్యా కమిషన్ ఏర్పాటుచేసిన తరువాత కమిషన్ రిపోర్టులో తేటతెల్లంగా తేలింది ఏమంటే 81 వ పేజీలో స్టేట్ మెంట్ మీరు చూడండి. In the statement filed by Narasimha Reddy, Secretary of the Janata Party it is stated that it would be the endeavour of the Janata Party to assist the Commission It is then stated that on coming to know of the incident a group of legislators including the Janata Party leaders visited the Adikmet Police Station and examined the General Diary of the Police Station. The information collected by these legislators discloses that the police had tried to manipulate the records with a view to cover up the heinous incident of the police in committing an offence against Rameeza Bee and her deceased husband. The inquiries made by the Janata Party also further revealed that the said Rameeza Bee was raped in the Police Station and her deceased husband was subjected to severse beating resulting in his death. The Hon'ble Home Minist r Sri M.M. Hashim took an active part in seeking to suppress the truth. He had gone out of the way in visiting the doctor at the dead of night along with top ranking police officials. The Chief Minister. Dr. M. Channa Reddy in the statement made by him in the Assembly seems to have had discussions with the Home Minister and the Home Secretary and other Police Officers and coutinued the line of action intitiated by the Home Minister. It is submitted that there are grounds to believe that the Home Minister and the Chief Minister were more interested in saving their own prestige and the prestige of their party instead of seeing to it that the mystery is unravelled. Having regard to the aforesaid, it is prayed that the Commission may be pleased to unearth the truth and fix the identity of the persons guilty of indiscretion, impropriety and illegality,recommend measures to punish those who are found guilty and also to recommend remedial measures to prevent incidents of such nature."

"A perusal of the statement of the Janata Party would show that the police records were manipulated to cover up the heinous incident. The statement, if any, made by the Chief Minister in the Assembly show would that he had made it on the basis of information supplied to him bythe police and if that data supplied by the police was in-correct, it would be the police officials who deserve the blame for furnishing wrong data, and the Chiei Minister cannot be blamed in

that respect. The prayer of the Janata Party is beyond the scope of the Commission of Inquiry and, therefore, it would not be proper on part of this Commission to Inquire into the prayer set out by the Janata Party in its statement." కమిషను యొక్క అభిప్రాయము ఇలాగ ఉంది.

In page 152, para (8) reads like this:

"There is not only enough evidence but it is an admitted fac that the body of the deceased was brought to the police station by Malan Bee and Rameeza Bee on the advice of the neighbours at 4-30 P.M. on 30th March 1978 and it was not at all politically motivated".

This sentence is most important "It was not at all politically motivated".

When this is so, we cannot tolerate the allegations against the Chief Minister. They Could not prove.

(Interruptions from the Opposition Benches)

5-10 p m అధ్యక్షా, ఇది సర్వసామాన్యంగా పొలిటికల్ మోటివ్‌తో చేసినదని చెప్పడానికి ఇంకొక ఉదాహరణ ఉంది. కమిషను ఏర్పాటు జరిగిన తరువాత వారు విచారించి తమ రిపోర్టును పంపినారు. పంపించిన తరువాత ఆ రిపోర్టు గురించి ఎవరికీ తెలియకూడదు రిపోర్టు వచ్చాక అది ఈ హౌస్ యొక్క ప్రాపర్టీ, హౌసు తెలుసుకొనే వరకు ఎవరూ బైట పెట్టకూడదు. కాని ఘోరమైన విషయమేమిటంటే, జనతా పార్టీ నాయకులు గౌరవనీయులైన శ్రీ లచ్చన్నగారు ఈ రిపోర్టులో యథార్థము అంతా బైట పెట్టినారు. ఆయన బయట పెట్టాక ఆ స్టేటుమెంటు హౌసులో వచ్చింది, ప్రెస్‌లో వచ్చింది. అది ఈ విధంగా వచ్చింది.

"At one stage, Mr. G, Latchanna said that a responsible person in High Court have told him that the Judge who enquired into the matter...

Sri G. Latchanna:—Let me clarify about that, Sir.....

Sri K. Venkatramayya:—The Chief Minister said that it was considered to be a confidential document and as such he wondered how somebody could inform the Member as such.
కాబట్టి నా అభిప్రాయములో.. ..

శ్రీ గౌతు లచ్చన్న:—వారు చెప్పిన మీదట నేను వాస్తవం చెప్పాలి. తరువాత ముఖ్యమంత్రిగారు తెలుసుకొనే ఉంటారని నా నమ్మకం. అయితే చెప్పినది ఎవరో కాదు, ప్రైవేటుగా చెప్పినది కాదు. నేను ఇన్‌ఫర్‌మేషన్ ఇస్తున్నాను మిమ్ములను కాంట్రాడిక్టు చేయడం లేదు. హైకోర్టులో ముక్తదర్ గారు ఒక కేసు విచారణ సందర్భంలో డిక్లేర్ చేసిన ఫాక్టు అది. అందువల్ల హైకోర్టు వారికి తెలిసింది. హైకోర్టు ద్వారా నాకు తెలిస్తే నేను చెప్పాను. అ ఆథరిస్‌పాన్సిబుల్ స్టేటుమెంటు కాదు. It was a fact and responsible sta ment. That is my explanation,

శ్రీ కె. వెంకటరామయ్య :—అధ్యక్షా, అది రెస్పాన్సిబుల్ స్టేట్‌మెంటో, ఇర్రిస్పాన్సిబుల్ స్టేట్‌మెంటో, ఏది ఫాక్టో, ఏది కాదో నేను పూర్తి— ఇప్పుడు గౌరవ సభ్యులు చెపితే సమంజసంగా ఉంటుంది. ఇందులో ఏమీ ఉన్నట్లేదు. ఈ సంఘములో ఎన్నో నేరాలు జరుగుతునే ఉన్నాయి. జరిగిన ప్రతి నేరాన్ని ప్రభుత్వానికి ముడిపెట్టి, ప్రభుత్వం ఏదో కట్టె పట్టుకొని కూర్చొని కొడుపుతోంది ధోరణిలో పరశురామనాయుడుగారు మాట్లాడారు. అది చాలా శోచనీయమైన విషయం. ఏదో మనకు హక్కు ఉంది. అపోజిషన్ పార్టీలో కూర్చున్నాము అని....we cannot speak as we like. You please see Rule No. 304, which reads like this—"304:—A Member while speaking shall not—(1) refer to any matter of fact on which a judicial decision is pending ఎంక్వయిరీ కమీషన్ వేశారు. మనము అంతా గోలపెడితే, ముఖ్యమంత్రిగారు ముందుకు వచ్చిది ఏమిటో తెలిసే మంచిదనే అభిప్రాయముతో, సహృదయముతో ఆయన కమీషన్ వేశారు. కమిషన్ వేశాక ఎంక్వయిరీ జరిగింది. ఏ ఏ పొలిటికల్ పార్టీలు దీనిలో చేతులు కలిపి ఏ విధంగా ఎవిడెన్సును కుక్ చేసి కమిషన్ ముందు పెట్టినది ఈ రిపోర్టులో తేటతెల్లముగా ఉంది. రిపోర్టు సబ్మిట్ చేసిన తరువాత చట్టరీత్యా ఆర్టికల్ 304 క్రింద ఆ రిపోర్టు గవర్నమెంటుకి వచ్చాక, గవర్నమెంటు యోచన చేసి ఈ హౌసు ముందుకు వచ్చేవరకు దాని గురించి చెప్పే అధికారం ఎవరికి ఉందో నాకుఅర్థం కావడం లేదు. కాని రిపోర్టు హౌసులో పెట్ట కుండానే పేపరులో వచ్చిందని అంతా లీకయిందని, బైటకు వచ్చిందని గవర్నమెంటును సెన్సార్ చేసే విధంగా మాట్లాడడానికి ఎవరికి అధికారం ఉంది. కాని రిపోర్టు బైటకు రాకముందే ఆ రిపోర్టులో కంక్లూజన్సును బైట పెట్టడానికి ఆయనకు ఏమి ధైర్యం ఉందో నాకు అర్థం కావడం లేదు. ఆయన పెద్ద వారే కావచ్చు గౌరవనీయుడే కావచ్చు, మనకు కూడా అభిమానం ఉంది. రిపోర్టులో ఉన్న అంశాలు హౌసులో చెప్పి ఆయన సాధించుకొని, సమర్థించుకుంటున్నారు అంటే నాకు అర్థం కావడం లేదు. అండర్ లయింగ్ ప్రిన్సిపుల్ ఏమిటంటే ఎప్పుడయితే గవర్నమెంటు రిపోర్టును ఎగ్జామిన్ చేస్తున్నదో, ఆ విషయాన్ని ఆయన అంతరంగికంగా కనుక్కోవలసిన పరిస్థితి ఏమిటి ? ఆయన జనతా పార్టీ నాయకుడు ఇక జనతాపార్టీ సభ్యుడు నరసింహారెడ్డిగారు ముఖ్యమంత్రిగారి మీద, హోమ్‌మంత్రి గారి మీద ఎలిగేషన్సు చేశారు. నేను చెపుతున్నాను ఇందులో ఎక్కువగా వారి హేండే వుంది. వారే దీనికి దారి తీసింది. ఎక్కడేనా చిన్న సమస్యఉంటే దానిని గోరింతలు కొండంతలు చేసి చెప్పి సంఘములో అశాంతి లేవదీసి ఈ విధంగా నాటకాలు ఆడితే మనము దేశానికి ఏమి సేవ చేస్తామో నాకు అర్థం కావడం లేదు. ఈ రిపోర్టు అంతా చదివిన తరువాత దీని వెనకాల నాటకం ఆడుతున్నది జనతాపార్టీవారేనని చెప్పడానికి వీమాత్రం సంకోచము లేదని చెప్పి చెప్పదలచుకున్నాను ఈ రిపోర్టులో వచ్చిన సారాంశము ఏమిటంటే It is not at all politically motivated. And our Chief Minister and police are having no hand. ఎక్కడేనా ఒక క్రయిమ్ మొదలు కాగానే పోలీసులను అరెస్టు చేయండి, వారి నందరినీ లాకప్‌లో

పెట్టండి అని చెప్పతున్నారు. ఎప్పుడేనా పోలీసుల కళ్లముందు హత్య జరిగితే వారు చూసినా ఇనము ఏదైనా చేస్తే లాకప్‌లో వేస్తారనే పరిస్థితి వస్తుంది. లేకపోతే జైళ్లలో వేస్తారనే భయముతో లా అండ్ ఆర్డరు కూడా డిటీరియరేట్ అయ్యే స్థితి వస్తుంది కాబట్టి బాధ్యత కలిగిన రాజకీయ పార్టీలు ఈ విధంగా హావుసులో ఉపన్యాసము చేస్తే వారు ఏమి చేయగలరు? లా అండ్ ఆర్డరు ఏమవుతుంది? ఈ ఇన్సిడెంటు జరిగింది. ఈ ఇన్సిడెంటు గురించి యథార్థము రిపోర్టులో వచ్చింది. దీనిని బట్టి చూస్తే పొలిటికల్ మోటివ్ లేదన్నప్పుడు, పొలిటికల్ పార్టీలు సహృదయముతో ఒప్పుకోక ఈ విధంగా మా నాయకుడి మీద హోమ్‌మంత్రి గారి మీద చెప్పడం ఏ మాత్రం సమంజసం కాదు. ఇది తేటతెల్లం అయింది. ఒక క్రయిమ్ జరిగింది ఈ సంఘములో ఎన్నో క్రయిమ్స్ జరుగుతున్నాయి. ఆ జరిగిన దానికి ప్రతి దానికి ముఖ్యమంత్రిగారు లోపాయికారిగా హోమ్ గారికి చెప్పారని ఈ మంత్రులకు ఏదో కూటమి ఉందని ఈ విధంగా స్టేటుమెంట్లు ఇవ్వడం it is very bad and unfortunate. జనతా పార్టీ కంకణము కట్టుకొని ఇందిరా గాంధీ ఆశీస్సులతో మోజారిటీతో ఏర్పడిన ఈ ప్రభుత్వాన్ని ఎప్పుడో ఒకసారి చెదరగొట్టాలి అని బేట్ బైటింగు చేసి సంఘములో విద్రోహ చర్యలు చేస్తే అది సమంజసమైన విషయం కాదు. ఈ రిపోర్టు చూసినట్లయితే, నిష్పాక్షికంగా యోచన చేసినట్లయితే it is not a politically motivated ore ముఖ్యంగా ఒక క్రయిమ్ జరుగుతూ ఉంటే బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి కాని, మంత్రులుకాని అక్కడికి వెళ్లడం తప్పా? వెళ్ళి విచారించకుండా గాజులు తొడుక్కుని ఇంటిలో కూర్చోవాలా? ఇదే వారి పోలీసీయా, ఇదే వారి పద్ధతా? సంఘానికి బాధ్యత ఉన్న ప్రభుత్వానికి అధిపత్యము చేతిలో పెట్టుకొన్న ముఖ్యమంత్రిగారు కాని మంత్రులు కాని చూడకపోతే ఎట్లాగ? చూసి మాట్లాడితే తప్పా. లివ్ సైట్‌గా ఉంటే మీరు మాట్లాడలేదు అంటారు. తప్పులు పడతారు, ఎందుకయినా ఆదేశము ఇస్తే, మీరు ఆదేశము యిచ్చి చేయించారు అంటారు. ఇది నిజముగా సమంజసమైన విషయం కాదు. కాబట్టి జనతా పార్టీ నాయకులు ఎప్పుడైనా నేరారోపణ చేసేదానికి ముందుగా దానికి బేసిస్ ఉండాలి. ఈ రిపోర్టును బట్టి నాకు తెలిసినది ఏమంటే ఇందులో పొలిటికల్ మోటివ్ లేదని వచ్చిన తరువాత కూడా సభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని రెచ్చగొడుతున్న దానిని చూస్తే అది సమంజసం కాదని చెప్పవలసి వస్తోంది. ఒకటి మాత్రం తేటతెల్లం నేరము జరిగి ఉండవచ్చును. దానికి కారకులు ఎవరయినది తప్పకుండా ప్రభుత్వం ఆలోచించి శిక్షించే దానికి మా ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వము సిద్ధముగా ఉన్నది అంటే, ఇది చాలదంటే ఎట్లాగ? దానికి ఏదో చారి ఉంది. దానికి ఒక ప్రొసీజరు ఉంది. శిక్షించవలసి ఉంటే తప్పకుండా శిక్షిస్తారు. ఈ రిపోర్టులో వచ్చింది ఏమిటంటే.. ...

The Report was submitted by the Enquiry Commission and it has to be scrutinised and further action has to be taken The matter is already nder the consideration of the Government, and the Government would certainly take suitable action.

ఈ విషయంలో యిది చాలదు అది కాదు అని మనం నిర్ణయం చేస్తు ఎప్పుడైతే 5-20 p. m.
పెండింగులో ఉన్న మాటర్స్‌లో మన యొక్క అభిప్రాయాలు మన యొక్క యిన్ వుయెన్సెస్ దానిలో యిరికించి తోడించి ఆ విధంగా నడవాల్సిందే నంటే మనం నడుపుతున్నామా, చట్టం నడుపు తున్నదా అనేది అర్థం కాదు. ఈ రిపోర్టు పొలిటకల్లీ మోటివేటెడ్ కాదు. జనతా పార్టీవారు చేసిన నేరారోపణ నిరాధారమైనదని ఘంటా పథంగా నొక్కి చెపుతున్నాను. ఈ సమయం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

శ్రీ పి. సుందరయ్య — అధ్యక్షా, నా కంటె ముందు మాట్లాడిన అధికార పార్టీకి చెందిన ఆయన యిదంతా జనతా పార్టీ లేకుంటే రాజకీయపార్టీలు చేశారన్నారు. మేము ఈ కమీషన్ యిచ్చిన సర్టిఫికెట్ మీద ఆధారపడాలిన అవసరం వున్నది. ముఖ్యమంత్రిగాని కాంగ్రెస్(ఐ) గాని రేవ్ చేయమని పోలీసులకు చెప్పి చేయించి దని మేము ఎవరమూ ఆరోపణ చేయలేదు. ఈ రోజు సమస్య అది కాదు. అటువంటి దురుగుతున్నది జరిగిందని జడ్జి చేశారు. ఆ జడ్జి పాక్షికంగా చేశారు, దానిని త్రోసి వేస్తాము అంటే అది వేరు సంగతి. నా ముందు మాట్లాడిన కాంగ్రెస్(ఐ) సభ్యుడు వారి పార్టీ మంత్రివర్గం ఆ కమీషన్ యొక్క నిర్ణయాలను ఆమోదించి అమలు జరుపుతాము అన్నప్పుడు, ఫలానిది మేము ఆమోదించడం లేదు, జడ్జి పక్షపాతం చేశాడు అంటే అది వేరు సంగతి. అదే కాకుండా జడ్జిపెట్టిన దానిలో నిజం వున్నది, న్యాయం వున్నది కాబట్టి దానిమీద తగిన చర్య తీసుకుంటాము అన్నప్పుడు ఈ రాజకీయ పార్టీల సంగతి రెండవ జడ్జి చాల స్పష్టంగా చెప్పారు. ముఖ్యమంత్రి గారి మీద, కాంగ్రెస్ (ఐ) పార్టీ మీద తెచ్చినప్పుడు ఈ మంత్రుల యొక్క వ్యవహారాలను గురించి మాట్లాడడం నాటరమ్స్ ఆఫ్ రిఫరెన్స్ కాదు. అందుచేత నేను దానికి పోవడం లేదు అన్నారు. ట్రాన్స్‌పోర్టు మంత్రి హోమ్ మినిష్టర్, చీఫ్ మినిష్టర్ వీరి మీద యాలిగేషన్సు ఉన్నాయి. కొంతమంది సాక్ష్యాలలో చెప్పారు. అది నా పని కాదు. అని ఆ విచారణలోకి పోకుండా ఉన్నారు. రాజకీయ పార్టీలు చేసినవా లేదా అనే సమస్య కాదు. దానికి వేరే వేదికలు ఉన్నాయి చెప్పుకోవచ్చు. నేను గవర్నమెంట్ యిచ్చిన మెమొరాండమును ఆధారం చేసుకుని ముఖ్యమంత్రిగారు, అధికారంలో ఉన్న ఆ పార్టీ ఆ కమీషన్ యొక్క నిర్ణయాలను ఒక ప్రక్కన ఆమోదిస్తాము అని చెపుతూ దాని నమసరించి తగిన చర్య తీసుకుంటామని చెప్పిన దానికి వారు చేస్తున్న పనికి ఎక్కడైనా సంబంధం వున్నదా, దానిని గురించి ఆమోదించి అమలు జరిపే పద్ధతి యిదా అని ఆలోచించడం ఒక యాస్‌పెక్ట్. రెండవది, ఈ ప్రభుత్వం గాని, ఏ ప్రభుత్వం గాని పోలీసు యిష్టం వచ్చినట్లు అన్యాయాలు చట్టవిరుద్ధ పనులు చేస్తుంటే దానిని అదుపులో కొంచెం అయినా పౌరులకు ముఖ్యంగా స్త్రీలకు, అందులో ముఖ్యంగా పోలీసు అధికారులు యిష్టం వచ్చిన వారిని అరెస్ట్ చేయడానికి అధికారాలు ఉన్నప్పుడు దానిని అదుపులో పెట్టి పౌర హక్కులతో ప్రజలు గౌరవంగా సమాజంలో బ్రతికే దానికి అవకాశం ఉన్నదా లేదా అనే

సమస్య తప్ప ఏ పార్టీలో ఏమి తప్పులు చేశారు అనేది సమస్యకాదు. ఆ దృష్టితో చూసినప్పుడు ఈ కమీషన్ రిపోర్టు అధ్యాగంగా తీసుకుంటున్నాము. ఈ కమిషన్ రిపోర్టు వచ్చి అబద్దాలు, దీనిని త్రోసివేద్దాము అంటే దానిని గురించి ఏమి చేయాలో ఆలోచిద్దాము. ఈ కమిషన్ యొక్క నివేదికను ఆమోదిస్తూ దానిని అమలు జరపలేదు. పరశురామనాయుడుగారు అవన్నీ చదివారు. 151, 152 అని. 1743, 448 కాన్స్టేబిల్స్ అక్రమంగా రమేజాబీని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తీసుకురావడం అన్యాయం. చట్టవిరుద్ధం. అందుచేత 344 సెక్షన్ క్రింద వారిని శిక్ష వేయాల్సి ఉంటుందని వారిద్దరిమీద అని చెప్పారు. సురేంద్ర సింగ్, మహమ్మద్ ఖాజా, మహమ్మద్ సుల్తాన్, ఒకాయన సబ్ యిన్‌స్పెక్టర్, రెండు కాన్‌స్టేబుల్స్. వీరు ఆమెను రేప్ చేశారు. 376, 323, 342 అక్రమంగా నిర్బంధించడమే కాకుండా రేప్ చేశారు. ఇది అన్‌డౌటెడ్. రేప్ చేసినందుకు వారందరిని ప్రాసిక్యూట్ చేసి శిక్షించమన్నారు. 5969 నంబరు ఉన్న హెడ్ కాన్‌స్టేబుల్ అధికారంలో ఉన్నప్పుడు యిన్వన్నీ జరుగుతూ ఉండడం వల్ల ఎబెటింగ్ చార్జు మీద అతనికి శిక్ష వేయాలి అన్నారు. డైరీలన్నీ తలక్రిందులు చేశారు. ఉన్న డైరీలను మాడలింగ్ చేసి తప్పుల తడికలుగా దిద్దేసి, తమ తప్పును కప్పిపెట్టుకొనే దానికి పోలీసు ఉద్యోగస్థులు చేశారు. రమణారెడ్డిగారు యింకో యిద్దరు యిన్‌స్పెక్టర్స్ చేశారు. ఇది బాధ్యతారహితమైన పని. అలాంటి ఉద్యోగస్థుల మీద తగిన చర్య తీసుకోవడమే కాకుండా 116 పేజీలో వారు కొన్ని సూచనలు చేశారు.

"It is also sad to note that Gazetted Officers of the Police force who are guardians of law and order have stooped down to the lowest depths in their endeavour to save their inferiors, knowing fully well that undoubtly they have committed heinous crimes. The sooner we get rid of these officers the better it would be for the police department." అది కన్‌క్లూజన్ చాప్టర్‌లో వ్రాశారా, ఆయన జడ్జిమెంట్ యిస్తూ వ్రాసిన దానిలో ఒక భాగమా అని కాదు. ఆ ఆఫీసర్ ఎవరో స్పష్టంగా సాక్ష్యాలు తీసుకొన్నారు. అది ఫైనల్ తీర్పు కాదు. ఫైనల్ తీర్పు అయితే జైలులో ఉండేవారు. మన మంత్రివర్గం చేయాల్సింది ఏమి లేదు. అలాంటి ఆఫీసర్‌ల మీద చర్య తీసుకోమన్నారు. దానితో పాటు యింకొకటి కూడ ఆయన చెప్పారు. డా॥ ఖండేల్కర్. ప్రొఫెసర్ ఆఫ్ ఫోరెన్సిక్ మెడిసన్. ఆయన కావాలని, జరిగిన అన్యాయాన్ని కప్పిపెట్టేదానికి తాను వ్రాసిన పోస్ట్‌మార్టమ్ రిపోర్టును తలక్రిందులు చేశాడు. దిద్దాడు. అటువంటివాడు డాక్టరుగా ఉండే దానికి ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌కు పంపించేదానికి అనర్హుడు.

"It is also extremely sad to observe that members of the noblest profession who are expected to dedicate themselves to the cause of humanity have knowingly committed acts tantamounting to criminal offence and professional misconduct simply with a view to accommodate the Police Officers, with the full knowledge that heinous crimes have been committed in this case. The sooner we get rid of these officers also

better it would be for our State." పోలీసు ఆఫీసర్స్‌నే కాదు. లాంటి మెడికల్ ఆఫీసర్స్‌ను కూడ the sooner we get rid of, the better it would be for our State.

ఇలాంటి పనికి మాలిన వైద్య ఉద్యోగులని పేరు పెట్టి యింకొకటి కూడ 102 వ పేజీలో చెప్పారు. ఎంతో ఆవేదనతో ఆయన చెప్పిన మాటలు. "It is extremely regretable to note that the officers of the Department of Forensic Medicine who are supposed to perform their duties with utmost dedication and service to humanity could stoop down to such depths to help and save the skin of some who have openly committed the heinous crimes by taking advantage of their authority and position and the helplessness of the victim. It is sad to note that a department which has been established to bring out truth is manned by officers of questionable integrity who could supress or distort truth to accommodate criminals. The earlier, the department of Forensic Medicine gets rid of such officers the better it would be for Indian Citizens."

ఈ కమిషన్ యిచ్చిన రిపోర్టులోని కన్‌క్లూజన్‌లో చెప్పారు, గ జూలీ 5-30 p. m. హాజ్‌బండ్‌ను తీసుకొచ్చి నురేంద్రసింగ్, ఇతరులు అతన్ని కొట్టిచ పారు అని, అతని కిడ్నీని కాలితో తన్ని పెట్టినప్పుడు అది పగిలి చనిపోయాడు అనేది కూడా చాలా క్లియర్‌గా 152వ పేజీలో ఆయన చెప్పాడు.

It is proved beyond doubt that the deceased died as a consequence of injury Nos. 6 and 7 in Ex. C-15 caused by Surender Singh Sub Inspector (II) and Syed Mahmood Ali, P. C No. 1248 and these injuries according to Dr. Nagaraj, CW-4, would cumulatively cause the death of the deceased in the ordinary course of nature. As such they would be considered to have committed an offence punishable under Section 302 read with Section 34 of the Indian Penal Code.

స్పెసిఫిక్‌గా ఫలానా ఆఫీసర్సు ఏ రీతిగా ఘోర నేరాలు చేశారో అది స్పష్టంగా ఆయన చెప్పారు. వారిని వెంటనే ప్రాసిక్యూట్ చేసి తగిన శిక్ష వెయ్యాలని ఆయన రికమెండేషన్స్ సారాంశం. కాని గవర్నమెంటు చేసింది ఏమిటి? ఈ రికమెండేషన్స్ మేము ఆమోదించాము అన్నారు. కాని, వారిని ప్రాసిక్యూట్ చేసినట్లుగా, యీ మెమొరాండంలోగాని, యితరత్రాగాని ఎక్కడా ముఖ్యమంత్రిగారు చెప్పలేదు వారిని ప్రాసిక్యూట్ చేశామని, వారిని జైల్లో పెట్టామని, అండర్ ట్రయల్ అని గనుక వారు యిస్తాడు చెబితే నేను చాలా సంతోషిస్తాను. కాని, మాకిచ్చిన మెమొరాండంలో వున్నది ఏమిటంటే ది గవర్నమెంట్ యాక్సెప్టెడ్... Tke Government accepted the findings of theCommission and decided to take further action as indicated above దీనిని అంగీకరించి, మేము యింకా యీ చర్యలు తీసుకోబోతున్నాం అన్నారు. ఏమిటవి? To entrust the cases against the officers found prima facie guilty by the Commission to an independent cell in the Crime Branch,

C.I.D., headed by a Deputy Superintendent of Police assisted by two Inspectors and 2 Sub Inspectors of Police drawn from outside the City for investigating these cased under the S.P.,C,B C.I.D, and the D,I.G. (Crimes).ఒక జడ్జిని వేశారు.ఆయన కొన్ని కన్ క్లూజన్స్ డ్రా చేశారు; ప్రైమా ఫేసి కేసు వుంది. వీరిని ప్రాసిక్యూట్ చేయమన్నారు. దానిపై గవర్నమెంటు ఎమిటంటున్నది? ఎంక్వయిరీ చేసి, తీసికోవలసిన చర్యలు తీసుకోవడానికి మళ్లీ కొందరు పోలీసు ఆఫీసర్సు వేస్తాము అంటున్నారు. అది మీ ప్రొసీజర్ కావచ్చు. కాని ప్రజలు కోరేది మీరు చర్య తీసుకోవడం గురించి, ఇక్కడ తప్పు చేసిన వారిని శిక్షించడం గురించి, కమిషన్ జూన్ నెలాఖరుకు రిపోర్టు యిచ్చింది. సరే మామూలుగా తీసుకుంటున్నట్లు మాసాలు తీసుకోకుండా, వారాలలోనే, ఆగస్టు మొదటి వారంలో అసెంబ్లీలో పెట్టారు. అయితే, వారు రిపోర్టు అందజేసిన వెంటనే దానిపై ఎందుకు చర్య తీసుకోలేదు? వారిని ఎందుకు ప్రాసిక్యూట్ చెయ్యలేదు? అనేది నా మెయిన్ పాయింటు. ఇందులో డైరక్ట్ అన్నీ తప్పు క్రిందులు చేసిన ఆఫీసర్సు వున్నారు. పోస్టు మార్టెమ్‌ను తప్పుక్రిందులుచేసిన డాక్టర్సు వున్నారు, వారందరూ అక్కడనే వున్నారు. వారి వారి స్థానాలలో వున్నారు. వారిపై ఎందుకని యాక్షన్ తీసుకోలేదు? వారు అక్కడనే వున్నారు. వారు తమ వైద్య వృత్తిని కొనసాగిస్తున్నారు తప్పుడు పోస్టుమార్టెమ్ రిపోర్టులు యిచ్చే పరిస్థితిలో వారిని యింకా వుంచారు. ఇంత ఘోర నేరాలు చేసిన వారిని కనీసం సస్పెండ్ కూడా చెయ్యలేదు. వెంటనే సస్పెండ్ చెయ్యాలనే ఎలిమెంటరీ ప్రిన్సిపుల్ కు కూడా మీరు ఏ ఒక్క కేసులోకూడా అమలు జరుపలేదు. ఇంకా ముందు ముందు కేసులు పెడతాం అంటున్నారు మీ మెమొరాండంలో ఆఖరున ఏమిటీ చెప్పారో చూడండి రమణారెడ్డి గురించి చెప్పారు. టు షిఫ్ట్ శ్రీ రమణారెడ్డి..... అన్నారు. ఏమిటి యీ షిఫ్ట్? పైకి షిఫ్ట్ చేస్తున్నారా, కిందికి షిఫ్ట్ చేస్తున్నారా? ఇలాంటి భాషను వుపయోగించి మీరు నిజంగా న్యాయం కలగజేస్తారని ప్రజలను నమ్మమంటారా? ఏ రమణారెడ్డి అయితే తన క్రింది ఉద్యోగులు చేసిన ఘోర నేరాలు కప్పి పుచ్చడానికి సర్వవిధాలా కృషి చేశాడో అతన్ని గురించి యీ విధంగా చెబుతున్నారు. ఒజ్జి మందు అన్ని అబద్దాలు చెబుతు వచ్చాడు. ఇలాంటి ఆఫీసర్ కనీసం సస్పెండ్ చెయ్యకు డాక్ట్ అంటున్నారు. ఎంత చక్కని ఇంగ్లీష్ లాంగ్వేజ్, అలాగే పోస్ట్ అనేమాటలకు కూడా చాలా అర్థాలు వున్నాయి ఒక స్టేషన్ నుంచి ప్రక్క స్టేషన్‌కు పంపినా, ఒక పోస్టునుండి పైపోస్టుకు పంపినా అది దీనిక్రిందకి అర్థం చెప్పుకోవచ్చు. ఇదేనా కమిషన్ రిపోర్టును ఆమోదించే పద్ధతి ? ఇంగ్లీషు భాషపై డిక్షనరి పెట్టుకుని దెబ్బలాడుకోవచ్చుగాని, యిదేనా చర్య తీసుకోవడమంటే ఇంక అన్నింటికంటే ఆశ్చర్యకరం— to take departmental action against Dr Khandlikar, Professor of Forensic Medicine, Sri Ramana Reddy and Sri Ambaji, Inspectors of Police, and Sri Ranga Reddy, Sub-Inspector of Police, after the completion of the investigation of the cases against the above mentioned Police personnel and their disposal in court.

ఇది నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి ప్రత్యేకంగా తీసుకువస్తున్నాను, అనేక విషయాలు, అనేక డిపార్టుమెంట్సు గురించి మీరు ఆలోచించవలసివున్నప్పటికి, అధికారాలు చెలాయించేది పోలీసు డిపార్టుమెంటు, దీనిపై మీ కంట్రోల్ వుందా, లేదా ? అని నేను అడుగుతున్నాను. ఈ డిపార్టుమెంటులోని అఫిషియల్ ఘోరనేరాలుచేశారు, హత్యలు చేశారు, దాచిపెట్టారు అని వచ్చినప్పుడు-ఇజ్జిని వేసిన తరువాత, వారు రిపోర్టు యిచ్చిన తరువాత యీ కేసెస్‌పై యిన్వెస్టిగేషన్ జరిగిన తరువాత కూడా పరిస్థితి అదేవిధంగా వున్నది అంటే, యీ జడ్జి చేసినదంతా నిరుపయోగం అన్నమాట. మళ్ళా మేము ఇన్వేస్టిగేట్ చేస్తాము. చేసి కేసు పెడతాము, ఫీలంటే, కోర్టు శిక్ష వేసిన తరువాత యింక మీ డిపార్టుమెంటు చేసే దేమిటి ? అంటే, కోర్టు విడుదల చేస్తుందనే హామీ తీసుకని, లేక ఆ ధైర్యం వుంది, ఆప్పుడు-కోర్టు కూడా ప్రోసిక్యూషన్ తోసివేసిన తరువాత మేము డిపార్టుమెంటు యాక్షన్ తీసుకుంటాం అనడం ఎంతవరకు సబబు ? కోర్టు తీర్పు యిస్తేయింక మీ డిపార్టుమెంటు చేసేదేమిటి ? ఎందుకు యీ విధంగా కమిషన్స్‌ను కమిషన్ రిపోర్టును వేళాకోళం చేసే విధంగా చేస్తున్నారు ? నేను చెప్పేదేమంటే-ఒక ప్రక్కన యీ కమిషన్ రిపోర్టును ఆమోదిస్తున్నామని చెబుతూ, దాని కంక్లూజన్స్ తోసిపుచ్చి, యీ పోలీసు డిపార్టుమెంటులోని ఉద్యోగులను ఒకరకంగా కాపాడడానికి, మీరు వాయిదా వేసే పద్ధతిగా యిది కనబడుతున్నదితప్ప మరొకటి కాదు మా పోలీసు పరువు పోతుంది అంటున్నారు. అసలు పోలీసు ఆలోచించవలసిన పద్ధతేనా యిది ? పోలీసు డిపార్టుమెంటుకు అధికారమిచ్చినప్పుడు తప్పు చేసిన వారిని వారు అరెస్టు చేసి, వారిపై కేసుపెట్టాలిగాని, మేజిస్ట్రేటుముందు ప్రవేశపెట్టాలిగాని, వారే తమకు యివ్వబడిన అధికారాలను దుర్వినియోగం చేసినప్పుడు వారిపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలి. ఈ ఆఫీసర్ యొక్క లక్ష్యం యీ విధంగా వుండాలి. నా క్రింది ఆఫీసర్ తప్పుచేస్తే, అది నా తప్పు అవుతుంది, ఆ తప్పు జరగనివ్వకుండా చూడాలి అని వుండాలిగాని వారిని కాపాడే ప్రయత్నం చేస్తూ. మా ఆఫీసర్స్ అంతా బుద్ధి మంతులు అంటే యింక ప్రజలలో విశ్వాసం ఎట్లా కలుగుతుంది ? ఇటువంటి వాటివలన ప్రజాతంత్రంలోనే ప్రజలకు విశ్వాసంపోతుంది.

ఈ సందర్భంలో మంత్రిగారిపై ఎలిగేషన్స్ వచ్చాయి, ఒక మంత్రిగారు ఆనాడు శాసనసభలో చేసిన స్టేట్‌మెంట్ వలన రెచ్చగొట్టిందని వాళ్ళు చెప్పారు. దానిని విరమించుకున్నారో, లేదో, రికార్డు చూస్తే వారి రిమార్క్సును అధ్యక్షుల వారు తీసి వేశారు. ప్రొసీడింగ్సు నుంచి తీసివేశారు. మేము ఏ క్రిమినల్‌లో చదివినది. ఇందులో ఏమి తప్పు చేసారనే దానిలోకి నేను పోవడం లేదు. అట్లా అయితే సమస్య ప్రక్కదారి పడుతుంది. తరువాత జరిగిన విషయాలు నేను కొంచెము చెప్పవలసి ఉంది. ఇంత అన్యాయం చేసిన పోలీసు డిపార్టుమెంటు మరల ఆమెను అరెస్టు చేసింది. ఆమె తారుపడగత్తే, వ్యభిచారానికై ముగ్గురు అమ్మాయిలను తీసుకువచ్చినట్లు కంప్లెయింట్ వచ్చిన మీదట ఆమెను అరెస్టు చేసాము అన్నారు. నాకూ కొన్ని విషయాలు తెలుసు. వారు చెప్పింది నిజమో కాదో నాకు అవసరం లేదు. ఆమెను పోలీసులు ఇదివరకు హరాస్ చేసి ఉన్నారు. ఆమె తప్పు చేసిందో లేదో నిర్ణయం చేయవలసింది నేను కాదు, మరొక జడ్జి వేయండి,

నిర్ణయిస్తారు. కాని ఇంతగా ఆమెను హింసించిన తరువాత, హైకోర్టు న్యాయ మూర్తిని కమిషనుగా వేసి విచారణ జరిపిన తరువాత, తిరిగి ఆమెను పోలీసులు తార్పుడుగత్తె అనే నేరంపై 10 సంవత్సరాల వయస్సుగల పిల్లలను వ్యభిచారము కోసం తెచ్చిందనేనేరంపై ఎటువంటిసంరక్షకులు ఎవరూలేని ఆమెను తిరిగి అరెస్టు
5-40 p.m. చేసి బెయిల్ లేకుండా చేయడం అంటే ప్రజలకు ఈ పోలీసులచేతిలో రక్షణ ఎక్కడ ఉందని అడుగుతున్నాను. తల్లిదండ్రులకు తెలియకుండా పిల్లలను తీసుకువస్తే అటు వంటి కంప్లయింట్స్ తల్లిదండ్రులనుంచివచ్చినప్పుడు పోలీసులు చర్య తీసుకోకుండా ఎట్లా ఉంటారని అడిగారు. నిజంగా తప్పు చేస్తే ఎట్లాగే చేయవచ్చు. ఈ ఘటనలో పోలీసుల వైఫల్యాన్ని ఎందుకు నమ్మాలి? పోలీసులు దుర్మార్గంగా ప్రవర్తించారని వారిపై చర్య తీసుకోవాలని జడ్జి ఇచ్చిన ఫైండింగ్స్ ఉన్నాయి. ఆమె వ్యభిచారి కావచ్చు. ఏమైనా కావచ్చు. ఆమె చరిత్రలోనికి నేను వెళ్ళడం లేదు. ఆమె వ్యభిచారి అయితే పోలీసు సేవనులో ఆమెను నిర్భంధించి లాకప్‌లో పెట్టి ఆమెను రేప్ చేసే అధికారం పోలీసులకు ఎవరిచ్చారు? రేప్‌చేసినట్లు స్పష్టంగా ఉంది కదా. ఆమె ముండాకోరు, అందరితో పోతుంది, అందుచేత నాకు హక్కు ఉంది అని పోలీసువాడంటే అదేమి మాట, అదేమి సాక్ష్యం అంటున్నాను. పోలీసులు ఆమెను ఎక్కడ అరెస్టు చేసారు, ఎందుకు అరెస్టు చేశారు? ఇక్కడనే అరెస్టు చేసారని ఒవాసీగారు అంటున్నారు అనుకోండి ఆ పిల్లల తల్లిదండ్రులు ఎక్కడ ఉన్నారు? ఆమెను రక్షించేది ఎవరైనా ఉన్నారా? ఒక స్త్రీ తప్పు చేస్తే దేశంలో ఆమెకు భవిష్యత్తులేదా?ఆమె ఫ్లాట్ లాయేనా?పౌరులకు ప్రొటెక్షన్ ఇవ్వవలసిన పోలీసులు చేయవలసిందేనా ఈ పని? అట్లాగైతే ఎందుకు ఈ స్త్రీ సంక్షేమ శాఖలు, అనాథ శరణాలయాలు, ఆఫ్టర్ కేర్ హోమ్స్? వీటిపై ఖర్చు చేయడం ఎందుకు? పోలీసు చెప్పినట్లు, ఆమె చెడ్డది అనుకున్నప్పటికి ఆమె దేశంలో జీవించడానికి హక్కు లేదా? ఒక పర్యాయం తప్పు చేసిన స్త్రీని రాళ్లు వేసి చంపడమేనా పోలీసుల కర్తవ్యమని అడుగుతున్నాను. ఆఖరుకు నేను ఒకటి చెబుతున్నాను— ప్రభుత్వంవెంటనే కమిషనుచెప్పిన ఆఫీసర్లు అందరిని సస్పెండ్‌చేయాలి. భవిష్యత్తులో చేస్తామనేది కానేకాదు. ఆ డాక్టర్లను సస్పెండ్ చేయాలి. రమీజాబీ ఎక్కడ వున్నా ప్రొటెక్షన్ ఇచ్చి బాధ్యత కలిగిన పోషల్ వేల్ఫేరు ఆఫీసరు క్రింద ఉంచండి. ఆమె బంధుమిత్రులను కలుసుకోకుండా జైలులోపెట్టి లాయర్లను కూడా చూడకుండా చేసే పద్ధతి సరైది కాదు. చిట్ట చివరన 150 వ పేజీలో ముక్తదర్ గారు చెప్పిన ఆఖరు వాక్యం తమ దృష్టికి తెచ్చి నేను ముగిస్తాను. దీనిని జాగ్రత్తగా పరిశీలించాలని కోరుతున్నాను. Before parting with this report, I would like to bring to the notice of Government that this Inquiry has brought to light the pitiable condition of suspect women particularly of poor class at the hands of the police in the police station. The discussions herein above would show the manner in which suspect women are treated by people in position and authority regardless of their physical torture and mental agony. I would, therefore, venture to suggest that some drastic action should be taken by Government to ensure that the personal safety of these poor ladies is safeguarded

so that in future these ladies although suspects may not suffer at the hands of the people in authority as has happened in this case. దీని గురించి ఏమి చర్య తీసుకుంటున్నారో మాకు చెప్పలేదు. ఇది మానభంగానికి సంబంధించిన సమస్య ప్రజాజీవితానికి సంబంధించిన సమస్య. పురుషులకు లేని డిస్ ఎడ్వాంటేజ్ స్త్రీలకూ ఉంది. బలాత్కరింపబడడం అనేది సమాజం ఒప్పుకొన్నది. ఇంత క్రూరంగా స్త్రీలను చూస్తే ప్రొటెక్షన్ ఏమిటి? నేను పురాణాలలోకి వెళ్లను. చెడిపోయిందని నేను అనను. ఎవడో దుర్మార్గుడు బలాత్కారం చేస్తే ఆమె చెడిపోవడం ఏమిటి? అటువంటి చిత్ర హింసలు చేసిన వానికి శిక్ష వేయాలి తప్ప ఆ స్త్రీని పతితగా చూసే సమస్య కానే కాదు. ప్రభుత్వం ఇచ్చే రక్షణ ఏమిటి అని నేను అడుగుతున్నాను ఈ విషయంలో ముఖ్యమంత్రి గారి ఆలోచన కాని వారి పార్టీ ఆలోచన కాని మాకు తెలియదు. పోలీసులు చేసిన అన్యాయం గురించి మాటికి మారు పాళ్లు అంగీకరిస్తారా లేదా అనేది సమస్యకాదు. పైగా మా ఛేసీ కేసు ఎస్టాబ్లిష్ అన తరువాత తప్పు చేసిన ఆఫీసరుపై చర్య తీసుకోకుండా ఉంచే అటువంటి ప్రభుత్వాన్ని సమర్థించరు. ఈ పెచ్చరిల్ చేసేముందు వెన్వెంటనే ఆ ఆఫీసర్లు అందరిని డాక్టరు ఖడేల్కర్ తో సహా సస్పెండ్ చేసి ప్రాసిక్యూట్ చేయాలని చెబుతున్నాను లేకపోతే ముక్తదర్ కమిషను రిపోర్టు ఆమోదిస్తున్నామని చెప్పిన మాటకు విలువ లేకుండా పోతుంది. ఏమైనప్పటికి ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు జుడీషియల్ ఇంక్వైరీ జరిపితే ప్రభుత్వంపై ప్రజలలో విశ్వాసం పెరుగుతుంది. పోలీసులుకూడా జాగ్రత్తగా ఉంటారు. తమ యిష్టంవచ్చినట్లు చేయడానికి లేదని గ్రహిస్తారు. క్రిందివారు తప్పుచేస్తే జుడిషియరీ బైట పెడుతుందని గ్రహిస్తారు. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి దృష్టికి మరొకవిషయం తెస్తున్నాను. కమిషనును వేసిన తరువాత, వాస్తవం తెలుసుకోడానికి కమిషనును ప్రభుత్వం వేసిందనే దృష్టిలేకుండా, కమిషను వాస్తవం తెలుసుకోడానికి తోడ్పడే బదులు తమకు తెలిసిన నిజానిజాలు కమిషను ముందు పెట్టడానికి బదులు, పోలీసు అధికారులు తప్పును కప్పిపుచ్చడానికి ప్రయత్నం చేయడం ఏమి పద్ధతి అని అడుగుతున్నాను. నిజానిజాలు తెలిసుకోవడానికి పై ఉద్యోగులు ఇన్స్ట్రక్షన్స్ ఇచ్చారా అవి కమిషన్ అడిగితే అటువంటి ఇన్స్ట్రక్షన్స్ ఏమీ లేవని ఒకరి తరువాత ఒకరు చెప్పారు ఇటువంటి పోలీసులుంటే ఒక ప్రక్కభయం రెండవ ప్రక్క కోపం, ద్వేషం ప్రజలలో ఉంటుంది దీనినుంచి మార్పు వస్తే తప్ప ప్రయోజనం లేదు. ప్రజలు ఏమి చేస్తారనే సమస్యకాదు. పోలీసులు చట్ట ప్రకారం న్యాయం చేస్తారనే విశ్వాసం పోయి వారి ఇష్టం వచ్చినట్లు చేస్తారనే భావం ప్రజలలో పెరిగినప్పుడు మనం నడుపుతున్న ప్రజా తంత్రంపైనే విశ్వాసం పోతుంది. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకోవాలని కోరుతూ విరమిస్తున్నాము.

శ్రీ శ్రీనివాసరావు:— అధ్యక్షా, ఈ రిపోర్టును ప్రభుత్వం అంగీకరించి యథార్థాన్ని బైటపెట్టింది. ఈ రిపోర్టును మనం చదివితే కొన్ని మౌలికమైన సమస్యలు సమాజం ముందు పెట్టబడ్డాయి. పోలీసు శాఖలో ఎంతో త్యాగాలు చేసి మేలు చేసిన వారున్నారు. వీనిని కాదనలేము. ఆ శాఖలో ఉండవలసిన అవసరం

ఎంతైనా ఉంది. కాని కొందరు పోలీసు అధికారులు తప్పుడు చర్యలు చేసి సమర్థించుకోడం కోసం ఎంత దూరం వరకు వెడతారో ఈ ఉదంతం. రిపోర్టు కళ్ళకు కట్టినట్లు చూపుతుంది.

5-50 p.m. అయితే దీనిని నివారించడం ఎట్లా? వారు చట్ట ప్రకారంగా ప్రవర్తించే టట్లు చేయడం ఎట్లా? తప్పుడు పనులు చేయకుండా చేయడం ఎట్లా? పోలీసు శాఖ ఏ ఉద్దేశాలకొరకు ఏర్పాటు చేయబడినదో అవి నెరవేరేటట్లు చేయడం ఎట్లా? దొంగ నేరాలు బనాయించి అబద్ధపు రికార్డులు సృష్టించినవారిమీద చర్య తీసుకొనడానికి పోలీసుశాఖకు సంబంధించిన చట్టములో ఏమైనా మార్పులు తీసుకు రావలసిన అవసరం వుందా అనేది గమనించాలి. పోలీసు మాన్యువల్ వుంది. స్టాండింగ్ ఆర్డర్సు 1956 తరువాత యిక్కడ ప్రింట్ చేయించారు వాటిని నూతన పరిస్థితులకు అనుగుణంగా మార్చబడినవా అంటే మార్చబడలేదు. పోలీసు వాడు తప్పు చేస్తే కఠినమైన శిక్ష దొరుకుతుందనే భయము వుంటే ఇటువంటి తప్పుడు పనులు చేసే ధైర్యము వుండదు. కాబట్టి మౌలికమైన సమస్యలను గమనించి ప్రభుత్వం వైపునుంచి తగు చర్యలు తీసుకుని పౌరులకు వారు ఏ పార్టీలో వున్నా సరే న్యాయంకొరకు పాటుపడేవారి పైన అన్యాయముగా కేసులు మోపబడకు డా చూడవలసిన బాధ్యత ప్రభుత్వముపైన వుంది. అయితే ప్రభుత్వము ఏ స్వరూపములో ఈ సమస్యను పరిశీలన చేస్తుంది? హైలెవెల్‌లో కమిటీని చేస్తుందా? హౌస్ కమిటీని వేస్తుందా? హౌస్ కమిటీని చేస్తుందా? ఎక్స్‌పర్టు కమిటీని వేస్తుందా? అఖిలపక్ష కమిటీని వేస్తుందా అనేది ఆలోచించి, ఒక మార్గము ఆలోచించి చట్టాలను తగురీతిగా సవరించడం అవసరమైన కట్టుదిట్టలు చేయడం అవసరము. షాద్‌నగర్ తాలూకా లోని ఒక ఉదంతం మనవి చేస్తాను అమరనాథ్ రెడ్డి గారనే అడ్వకేట్ 11 సంవత్సరాలు సమితి అధ్యక్షులుగా పనిచేశారు. ఎన్నడూ తప్పు చేయని పెద్ద మనిషి. వారిపైన దొంగ కేసు బనాయించారు నేను డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుకు చెప్పాను. వారు నాకు బాగా తెలుసు వారి పైన దొంగ కేసును బనాయించడం అన్యాయము అని చెబితే 5 గురు సాక్షులు చెప్పారని పోలీసువారు అన్నారు. ఆ గ్రామానికి వెళ్లండి, 500 మంది అయినా వారు ఎంత మంచి వారో చెబుతారు అంటే వారు వినలేదు. వారిపైన దొంగ కేసును బనాయించారు. నిందితుడిగా వారిపైన కేసువుంది. చాల గౌరవం కలిగిన పెద్ద మనిషి. విద్యావేత్తను అవమానపరుస్తున్నారు. వారు ఎంతో అవమానానికి గురి చేయబడినారు. అందువల్ల పోలీసు శాఖను కొంచెము అదుపులో పెట్టడం అవసరం.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—అధ్యక్షా, ఆరోజు నల్లకుంట పోలీసు స్టేషనులో ఒక దురంతం జరిగింది. ఇది ఘోరమైన సంఘటన, మేము ఆనాడు అసెంబ్లీలో దీనిమీద చర్చిస్తున్నప్పుడు ప్రభుత్వాన్ని విమర్శించలేదు, ప్రభుత్వాన్ని ఖండించలేదు. కేవలము ఒక్క సంఘటనను మాత్రమే విమర్శించం జరిగింది. ఖండించడం జరిగింది. జుడిషియల్ ఎంక్వయిరీ కావాలని కోరడం జరిగింది.

నిందితులమీద చర్య తీసుకోవాలని చెప్పడ జరిగింది. కాబట్టి ఈ తగిన నిర్ణయం చెల్లించాలని చెప్పడం జరిగింది. రాజకీయాలను దృష్టిలో పెట్టుకొని పరిశీలన చేయడం గాని, పరిపాలనా పాలుకు ఉద్దేశ్యము కాదన్న విషయం నాడే ఉద్యోగులు వెలిగిన రోజునే చాల నిగ్రహముతో పరిశీలన చేశామని విజ్ఞప్తి చేశాము అని మనవి చేస్తున్నాను. ఒక పోలీసు స్టేషన్‌లో అనుకోకుండా కొంత మంది అధికారులు చేసిన దుర్న్యాయము అనుకుంటే ఈ రోజున ఒదే కాదు మొత్తం డిపార్టుమెంటు, దీనితోపాటు మెడికల్ డిపార్టుమెంటు ప్రభుత్వము అంతా దీనిని బలపర్చడానికి, కప్పిపుచ్చడానికి, ఏ కమీషన్ అయితే వేశారో, దానికి నిజానిజాలు తెలియకుండా, న్యాయము బయటకురాకుండా చేయడానికి మొత్తము ప్రయత్నము చేశారని దీనిలో బుజువు అయినది. అందుచేత ఆ రోజు మేము చేసిన ప్రసంగాలలోవున్న వాఖ్యానాలను యివాళ ఉపసంహరించుకుంటున్నాం. ఆ రోజు చెరుకుముద్దుగా జరిగిన సంఘటనకు సంబంధించి ఈ నాడు మొత్తము ఈ ప్రభుత్వాన్ని విమర్శ చేస్తున్నాను. డిపార్టుమెంటులోని ఒక్క అధికారి ఎంతో బిందోబస్తుగా నిజాన్ని బయటకు రానియలేదు. నిజము చెప్పలేదు. ఈ కమీషను రిపోర్టును చూడండి. నిజము చెప్పినట్లు దీనిలో వున్నదా అంటే ఎంత మాత్రము లేదని చెప్పగలం. ఎందుకు ఈ పేర్షిజేషి భావము? ఎవరిపైన ఆరోపణ చేశాము? ఎవరో పొరపాటు చేయవచ్చు వారిపైన చర్య తీసుకుంటే సంతోషమే కాని విచారణ పైము‌లో పోలీసువారి ప్రవర్తన ప్రభుత్వానికి కళంకం వచ్చే పద్ధతిలో జరిగిందని యివాళ ఆరోపణ చేస్తున్నాను ఎక్కడో జరిగిన సంఘటన మొత్తము ఒంటికంతా పులుముకుంది ప్రభుత్వాన్ను. అది ప్రభుత్వ ధోరణి. ఒక కమీషను చేత విచారణ చేయిస్తామని చెప్పినపుడు నమ్మాము. నిజము బయట పెట్టడం అవసరం తప్పు చేసినవారి మీద చర్య తీసుకోవడం అవసరం ప్రభుత్వము ఎందుకు వెనుకాడుతుంది? వారి ఉద్దేశ్యాన్ని శంకించలేదు. కమీషన్ని వేశారు కాని నిజము మాత్రము బయటపడకుండా అడుగడుగునా అడ్డు తగులుతారు తప్పుడు సాక్ష్యాలు చెప్పిస్తారు అని దీనిలో తేలిపోయింది. ఇది ప్రభుత్వానికి మాయని మచ్చ. తొలగని కళంకము అని, ఏ ప్రభుత్వమూ ఈ రకంగా వని చేయడం సబబు కాదని మనవిచేస్తున్నాను. రమేజాలీ విషయంలో ఒక్కటి వాదన ప్రభుత్వానిది. ఆమె ప్రాస్టిట్యూట్ అని. ఆ రోజు పోలీసు స్టేషనుకు ఆమెను తీసుకువెళ్ళేటప్పుడు ఆమె ప్రాస్టిట్యూట్ అని చెప్పారు. మొదటి నుంచి కొసవరకు వాదన చేశారు, వారి అభిప్రాయం చెప్పవచ్చు. కొసవరకు వాదన చేయవచ్చు. కమీషన్ మొత్తము ఇచ్చిన సాక్ష్యాలు అన్నీ విచారణ చేశారు. ఆమె ప్రాస్టిట్యూట్ కాదని నిర్ధారణ చేశారు. ప్రాస్టిట్యూట్ అని చెప్పిన వాదన అబద్ధం అని బుజువు చేశారు. ఈ విట్ నెసెస్ కంకాక్ట్ చేశారు. ట్యూటరింగ్ అన్నారు. ఎన్నో చెప్పారు. ఆమె ప్రాస్టిట్యూట్ కాదని చెప్పారు. ఇప్పుడు జరిగింది ఏమిటి? ఆమె ప్రాస్టిట్యూట్ అని కమీషన్ రిపోర్టు వచ్చిన తరువాత ఆమెను బయట అరెస్ట్ చేశారు. 10 ఏండ్ల బాలికను ఆమెతో తీసుకువచ్చిందని అరెస్ట్ చేశారు. ఏ కమీషన్‌ని అయితే ప్రభుత్వము వేసినదో ఆ కమీషన్ రిపోర్టుమీద స్టాండ్ తీసుకొని ఆమె ప్రాస్టిట్యూట్ కాదని కమీషను

చెప్పినా అది నిజము కాదని నిరూపించడానికి ఆమెను అరెస్ట్ చేశారు అసెంబ్లీలో చర్చ జరగక పూర్వం విమర్శ జరుగుతూ వుంది. కమీషన్ రిపోర్టుయందు ప్రభుత్వం ఇచ్చిన గౌరవభావం ఎటువంటిదో దీనివల్ల స్పష్టమవుతోందని మనవిచేస్తున్నాను. ఇదికూడా సరియైనది కాదని మనవిచేస్తున్నాను. ఇందులో వాదన అంతా ఏమిటి? రమేశ్‌బాబును రేప్ చేశారా లేదా? రేప్ చేయడం జరిగింది నలుగురు రేప్ చేశారు కాదని చెప్పడం వాదం సరియైనది కాదు అని కమీషను రిపోర్టులో తేలిపోయింది.

6 00 p m ఇక రెండవ విషయం ఏమిటంటే—భర్త ఏవిధంగా చనిపోయాడు? దానిపై కమీషన్ తీర్పు ఇచ్చింది మర్డర్ అని వారు చెప్పారు. కొట్టి చంపారు అని కమీషన్ ఇచ్చిన తీర్పు, దానిలో వారు చెప్పింది Therefore, to my mind, Syeed Ahmed, H.C, 5969, (C.W-13) and Surender Singh, Sub-Inspector (II) are liable to be proceeded against under Section 342 of the I P.C. As such they could also be proceeded against under Sec 342 read with Sec. 34 of the I P.C. అందుచేత ఇది కేవలం మర్డర్ అనే మాట వారు చెప్పడం జరిగింది పోరబాటుకో, దుర్ఘటనకో ఆ రోజు జరిగిన సంఘటన గురించి నేను వ్యాఖ్యానించడం, కాని, విమర్శించడం కాని చేయదలచుకోలేదు. కాని విచారణ చేస్తున్న సందర్భంలో ప్రభుత్వం వున్న అధికారులు ఏవిధంగా ప్రవర్తించారు అనే విషయం చూస్తే 137 వ పేజీ నుండి పన్నెండు పేజీలు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రమణారెడ్డి సాక్ష్యం గురించే కమీషన్ వారు కేటాయించారు. వారు చెప్పిందేమిటంటే— ".... I leave it to Government to decide whether it would be still proper to retain such a person in position which he is now occupying, in as much as the destinies of Indian citizens, if they are placed in the hands of such officers, would definitely be at stake. . ." భారతీయులకి వారి చేతుల్లో ఏవిధమైన సేఫ్టీ లేదని చెప్పారు 149 వ పేజీలో It would be very difficult for the judiciary to rely upon the testimony of police officers of such cadre when they are being produced as investigating officers in cases involving heinous crimes. Therefore, I have no hesitation in holding that these officers after taking oath have made false statement knowing them to be false. Hence, it is upto Government to take whatever appropriate action they consider proper and desirable against the police officers in question." పోలీసు ఆఫీసర్స్ యొక్క సెక్షన్ మోని ఇక మీదట నమ్మటానికి వీలులేదని ఇంత ఘోరమైన మాట, ఇటువంటి అప్రతిష్టకరమైన మాటను ఎందుకు తీసుకువచ్చారు? ఇటువంటి మాటను అప్పాజిషన్ సైడ్ నుండి ఎప్పుడైనా చెప్పడం జరిగిందా? అక్కడ జరిగిన సంఘటన బాగా లేదని చెప్పాము కాని మొత్తం డిపార్టుమెంటును మేము అనలేదే? ఆ మాట అనిపించుకోనేటట్లుగా ప్రభుత్వం ఎందుకు ప్రవర్తించిందో దానికి బాధ్యులు ఎవరు? విచారణ జరిగిన తీరులో ప్రభుత్వోద్యోగులు ప్రవర్తించిన తీరు ఇది అని మనవి చేస్తున్నాను. 131 పేజీలో సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రమణారెడ్డి గురించి చిట్టూ To my mind, this witness ought not to have taken

this risk of coming to the Commission and make incorrect statements on oath' which does not befit a police officer and is most degrading. అన్నారు. ఇదే గాక 1 6వ పేజీలో వారు చెప్పింది మరీ దారుణంగా వుంది

It would be sad to note that Gazetted Officers of the Police Force who are guardians of law and order have stooped down to the lowest depths in their endeavour to save their inferiors, knowing fully well that undoubtedly they have committed heinous crimes. The sooner we get rid of these officers the better it would be for the police department గెజిటెడ్ ఆఫీసర్స్ మొత్తం అందరూ నిజం చెప్పిన మనిషి ఒక్కడూ లేదు. మొత్తం అంతా అబద్ధం చెబుతున్నారు వీరి మాట ఎన్నడు నమ్మకూడదు అని అన్నారు ఎందుకు ఇటువంటి కళంకం డిపార్టుమెంటువారు తీసుకువచ్చారు? ఎవరినో రక్షించబోతే ఎవరో గోతిలో పడ్డారు? ఒక్క పోలీసు డిపార్టుమెంటుకు సంబంధించిన అంశమే కాదు. మెడికల్ ఆఫీసర్స్ గురించి చెప్పుకుంటాము. అది వారి విచిత్రంగా వుంది. చనిపోయిన తరువాత పోస్ట్ మార్టమ్ జరగాలి. అది జరిగినప్పుడే కాజ్ ఆఫ్ డెత్ తెలియవచ్చు. రెండు రోజులు ఆగితే ఆధారాలు చనిపోతే కారణాలు తెలుసుకోవటానికి వీలవుతుంది. వారు చెప్పింది It is also sad to note that Gazetted Officers of the Police Force అంటే ఏమి చెప్పాలి? డిపార్టుమెంటు సరైన పద్ధతిలో కనబడటం లేదు దానిని రిపోర్టు తయారుచేస్తారు, ఇవాళ రాసింది ఒకటి, రేపు రాసింది ఒకటి. పోస్ట్ మార్టమ్ చేసే ముందు ఒకటి, చేసిన తరువాత ఒకటి డాక్టరు గారు చెప్పారు. పేజి 78 లో వారు చెప్పింది

About Medical Officer in regard to cause of death : "The manner in which the slides have been prepared by an untrained person in the most improper manner, and further no record of the pathological examination was maintained, is deplorable. It was nothing more than a mockery." అని, నిందలు పడకుండా అటు డాక్టరును, ఇటు మెడికల్ డిపార్టుమెంటును ఉపయోగించుకున్నారు. వారు మొత్తం అబద్ధం చెప్పారు. వారు చెప్పిన కాజ్ ఆఫ్ డెత్ It is a matter of great pity that such an important department like the Forensic Medicine which ought to have been scientifically upto date is in such a deplorable state where neither the reports are properly maintained nor the procedure for scientific investigations and evaluations are carried out. They never thought that they would be questioned on these documents in a court of law or in a Commission of Enquiry.

"It is a matter of great regret that sufficient care was not exercised in performing the post-mortem examination of the deceased to prove the cause of death scientifically."

పోస్టుమార్టమ్ ఎగ్జామినేషన్‌లో నిజం, బయటపడకుండా చేశారు. ప్రభుత్వం ఎవరిమీద చర్య తీసుకోవాలో వారిమీద చర్య తీసుకోలేదు. లోతుగా తీసుకోవాలని సుందరయ్యగారు చెప్పారు. అది అవసరమే, దానితో

పాటు నేను ఇంకో మాట కూడా చెబుతున్నాను. ఒక రోజు పొరబాటో, దురన్యాయమో, దుర్ఘటనో పోలీసు స్టేషనులో కొంత మంది పోలీసు ఉద్యోగుల వల్ల జరిగితే అది వారికి మాత్రమే పరిమితమైన ఘటనలు కాని విచారణ సందర్భంలో తేలింది ఏమిటంటే మొత్తం ప్రభుత్వం అంతా నిజం బయట పెట్టకుండా ఈ తప్పును కప్పిపుచ్చటానికి ఎన్నో అవాంతరాలు చేశారు. ఎస బ్లీలో అడిగిన తరువాత జ్యుడిషియల్ ఆఫీసర్‌ను ఎప్పాయింట్ చేసి విచారణ ని .....

శ్రీ కె. వెంకటరామయ్య :— మొత్తం ప్రభుత్వం అని సభ్యులు అనడం న్యాయం కాదు

మిస్టర్ స్పీకర్ — నథింగ్ రాంగ్.

శ్రీ ఇ. శ్రీరామమూర్తి :— సామాన్యుడికి దిక్కు ఉందా, సామాన్యుడికి దారి వుందా, వారేమో తాగి, ఈ విధంగా సామాన్యుడు ప్రతకటానికి వీలులేని పరిస్థితులలో మొత్తం ఈ డిపార్టుమెంట్ను నడిపిస్తున్నప్పుడు దుర్ఘటన జరుగుట వడిన తరువాత ఈ ప్రభుత్వానికి ప్రజలను పరిపాలించటానికి మోరల్ రైట్ కోల్పోయిందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

* శ్రీ వి. వెంకటేశ్వర రావు (మెట్టపల్లి) :— అధ్యక్షా, మొత్తం కమిషను రిపోర్టుపై చర్చ సందర్భములో ఆలోచించవలసిన విషయాలు—కమీషనుకు ఏ రెఫరెన్సెస్ ఇవ్వబడింది. వాటిపృష్ఠ్యా కమీషను ఫైండింగ్స్ ఏవి. వాని చర్చనీయాంశాలు అని అభిప్రాయపడుతున్నాను. ఇందులో రెమిజా బీ రేప్ చేయబడినదా, చేస్తే ఎవరు చేశారు అనే విషయం మరియు ఆ సందర్భములో ప్రొఫెసరు ఆఫ్ ఫోరెన్—సిక్ మెడిసిన్ యొక్క ఫైండింగ్స్ విషయం గురించి మాట్లాడదలచుకున్నాను. రెమిజాబీ మొదటిసారి R D. O దగ్గర, తరువాత మెట్—నిటీ హాస్పిటల్‌లో ఆ తరువాత అంబాజీ, సర్కిల్ ఇనస్పెక్టరు ఎదుట ఒకే వ్యక్తి రేప్ చేశాడని చెప్పింది. ఆ స్టేటుమెంటు ఇచ్చేప్పుడు ఆమెకు సరైన స్టేటు ఆఫ్ మైండు లేదని కమీషనువారు అభిప్రాయం వ్యక్తపరిచినారు. కాని యీ మూడు స్టేటుమెంట్సు ఒకేసారి ఒకే సమయములో ఇవ్వబడలేదు. వేర్వేరుగా, వేర్వేరు వ్యక్తుల ముందు ఒకే వ్యక్తి రేప్ చేశాడని స్టేటుమెంటు ఇచ్చింది. సబ్సిక్వెంటుగా ఆమె స్టేటుమెంటును మార్చుకొని నలుగురు అని చెప్పింది. కమీషను తమ ఎంక్వయిరీ రిపోర్టులో ఆమె మొదట చెప్పినట్లు ఒక వ్యక్తి అని, గాకుండా తరువాత చెప్పినట్లు వలుగురు అని గాకుండా ముగ్గురు మాత్రం రేప్ చేశారని, ఆమె నలుగురు చేశారని చెప్పింది వాస్తవం కాదని ఫైండింగ్ ఇవ్వడం జరిగింది. అందులో నలుగురు కాదని బలమైనటువంటి కారణం రిపోర్టులో కమీషనువారు చూపించ లేదు. పోలీసును డిఫెండు చేయడానికి లేకపోతే వారు చేసిన పని మంచిదని చెప్పడానికి నేను ఇక్కడ నిలబడ లేదు. పెద్దలు సుందరయ్యగారు చెప్పినట్లు ఆమె టూస్టి ప్రాస్టిట్యూట్, లేడీ ఆఫ్ లూజ్ కేరక్టర్

అయినా ఎవరైనా గాని యీ విధంగా చేయడానికి పోలీసులకు ఏ మాత్రము అధికారం లేదు. చేసినవారు ఎవరు? ఎంతవరకు బాధ్యులు అనేది గాకుండా జనరల్‌గా, మొత్తం పోలీసు ఆఫీసర్సు సాధ్యం నమ్మే వీలు లేదని, వారు చెప్పింది నమ్మదగింది గాదనే స్వీపింగు రిమార్కును పాస్ చేయడం సమంజసం కాదని అభిప్రాయపడుతున్నాను. ఆమే నలుగురు అని చెప్పినంతటికి ముగ్గురు అని కమీషను అభిప్రాయపడుతున్నదానికి బలమైన కారణాలు చూపించబడలేదు. ఏమైనా "I cannot simply rely upon the statement of the R. D. O I cannot simply rely upon the statement of the Circle Inspector . . . . అని అనడమే గాని ఎందుకు Rely చేయడం లేదనే దానికి కారణాలు ఏమిటీ అనేది వివరీకరించ లేదు. రెండవది, ముఖ్యమైన విషయం. ఇంతవరకు పెద్దలు చెప్పారు ప్రొఫెసరు ఆఫ్ ఫారిన్‌సిక్ మెడిసిన్ పోలీసులు చేసిన హీనమైనటువంటి చర్యకు అన్ని విధాల సహకరించారు. అయన కూడ అదే విధమైన నేరస్తుడు ఆయనకు కూడ అటువంటి శిక్షే వేయాలని కోరారు. దానిని నేను సంపూర్ణంగా వ్యతిరేకిస్తున్నాను ఫారిన్‌సిక్ ప్రొఫెసరుగారు యిచ్చిన అభిప్రాయం, expert ఓపీనియన్. అది నేటుమెంటు గాదు. ఇందులో నేటుమెంటుగా తీసుకోబడింది. Expert ఓపీనియన్ అని ఏ మాత్రం విలువ చూపించినట్లు అగుపడడం లేదు దానికి గల కారణం తెలియడం లేదు.

ఈ రిపోర్టు అంతా చదివినతరువాత కొన్నిప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. వాటికి జవాబులు పొందడం వల్ల డాక్టరు ఎంతవరకు బాధ్యుడనేది స్పష్టం అవుతుంది. ఒకటి, What is the procedure of Forensic Medical Examination of a rape case or conducting the postmartem ? Was it adopted in this Case ? అది చేయబడినదా లేదా ? ప్రొసీజరు ప్రకారం చేయబడిందా? లేదా ? అనే విషయం వివరంగా చెప్పబడలేదు. Exam చేసినది నమ్మకం లేదు. మొదట ఒకటి వ్రాశాడు, తరువాత తిరిగి వ్రాశాడు, additions చేశాడు, పైనలు రిపోర్టు యిచ్చాడని చెప్పడం తప్ప ఏదైనా పోలీసు అధికారులను రక్షించడానికి ఆ విధంగా చేశాడా ? మోటివ్ ఏమైనా వుందా ? గ్రాఫ్ తీసుకున్నాడా ? లేక ప్రభుత్వం ద్వారా ప్రెషరు చూపించడం జరిగిందా ? లేక పోతే పెద్ద పదవులు యిస్తామని ఆశ చూపించారా ? ఎందుకు ఆయన చేశాడు ? Is it not within his powers to examine as his mind reads ? Because he is an expert, He gives the expert opinion It is not for any one to question his expert opinion except to refer to the superiors for their expert opinion about the findings in this report. అది చేయబడలేదు గనుక స్వీపింగుగా డాక్టరు ఓపీనియన్ సరైనది కాదని చెప్పడం సరైనది కాదని మనవి చేస్తున్నాను. రెండవది, Was there any delay on the part of the Forensic Department either in examining the raped victim or conducting the post-martem examination of the deceased ? ఏ విధమైనటువంటి డిలే జరుపలేదు వచ్చిన వెంటనే పోస్ట్ మార్టం చేశాడు, ఎగ్జామిన్ చేశాడు. ఏ విధంగా ఆలస్యం జరగకుండా చేసిన మాట వాస్తవం. దానిగురించి, రిపోర్టులో, ఆలస్యం చేశాడనీ. తెల్లవారి చేశాడని, రెండు రోజులు ఆపుకున్నాడని ఆ విధంగా మార్పులు చేర్పులు చేశాడని

నిరూపణ చేయలేదు. మూడవ క్వశ్చన్. While preparing the Forensi Report is there any practice of preparing rough notes and then finalising the report ? అని చేయబడుతుందా లేదా ? రఫ్ నోట్స్ మొదట తీసుకొని తరువాత ఎక్స్‌పెర్ట్ ఒపీనియన్ అతుకున్నే విధంగా అన్ని విధాల ఆలోచన చేసి సమగ్రమైనటువంటి రిపోర్టును యిచ్చే ఆచారం వుందా లేదా? రఫ్ నోట్సు పట్టుకొని యిందులో ఆ విషయం లేదు. యీ విషయం లేదు అని పాపం డాక్టరును బాధించడం మంచిది గాదని అభిప్రాయ పడుతున్నాను. నాలుగవది, What were the complaints of the deceased before taking into the Hospital Was he taken to the hospital to attend to the sustained injuries because of the beating of the Police-men or any other com plaints? రెమిజాబీ తన భర్తను మొదట తీసుకొని వెళ్ళినప్పుడు చెస్ట్ పెయిన్ వుందని చెప్పింది. దెబ్బలు భరించలేక తీసుకొని వచ్చామని చెప్పలేదు. డాక్టరు చెస్ట్ పేన్ గురించే ఆలోచన చేశాడు. ఆ రిపోర్టుతో స్పష్టంగా చెప్పాడు. అంతకుపూర్వం ఆమె స్టేటుమెంటు ఆలాగే యిచ్చింది. ఆయనకు చెస్టు పేన్ వచ్చిందని, అమ్యుతాంజనం వగైరా రాశామని చెప్పింది. మేన్ కాజ్ థ్రాంబిసిస్ (thromboses) అన్నాడు. అంతేగాకు డా this has been precipitated by injury and mentally upsetness. ..... అని కూడ చెప్పారు. అందులో దాపరికం ఏమి చేశాడు? ఇంజ్యూరీస్ అని చెప్పాడు, ఎమోషనల్ అప్సెట్, యివి అన్ని కలిపి హృద్రోగానికి కారణం అని చెప్పాడు. ఏ విషయం దాచలేదు; ఆయన రిపోర్టులో. what is the procedure adopted with the finding of the Forensic Medical Report was it challenged or whether the second information was sought from an expert? No. the opinion of the relatively inexperienced expert is accepted? ఇందులో కూడ కమీషను ఏమి చేసిందంటే ఒక సుపీరియర్ ఓపినియన్‌కు రెఫర్ చేయకుండా ఆయన డిపార్టుమెంటులో పని చేసే క్రింద తరగతి వుద్యోగి, డా॥ నాగరాజ్ అభిప్రాయం ధృడంగా తీసుకొని అది సరైనదని ప్రొఫెసర్ ఆఫ్ ఫారెన్‌సిక్ మెడిసిన్ అభిప్రాయం సరైనది కాదని అభిప్రాయ పడడడానికి దాని వెనుకాల కారణాలు మాపించ లేదు. ఈ ఫారెన్సిక్ ఎక్సపర్టు కంటే పెద్ద ఎక్స్‌పెర్టుకు కేసును రెఫర్ చేసి యీయనది సరైన అభిప్రాయం కాదని చెబితే బాగుండేది. ఆ డిపార్టుమెంటులో పని చేసే చిన్న వుద్యోగి అభిప్రాయం తీసుకొని యీయన చేసింది సత్యం. ఆయన చెప్పింది అబద్ధం అని చెప్పడం కూడ న్యాయం కాదు. Whether slides prepared by the Forensic Medicine Deparment. Osmania Medical College from the various organs of the deceased person were submitted for an expert opinion for a confirmity evidnce on the post–martem report? Even that was not done. ఇవి అన్ని దృష్టిలో పెట్టుకుంటే డాక్టరు నిర్దోషి అని ఆయన intentional గా ఏదో చేయాలనిరాత్రి పది గంటలు దాటిన తరువాత పోలీసులను కాపాడాలని వేరే విధంగా అభిప్రాయపడి చేసింది గాదని, ప్రశ్నలన్నింటికి జవాబులు ఆలోచిస్తే అవి అన్ని రుజువు చేస్తాయి. ఈ డాక్టరుకు 27 సంవత్సరాల సర్వీసు వుంది, మంచి landable రికారు కలిగిన వ్యక్తి. ఆయన

సర్వీసు రికార్డులో ఒకసారి కూడ ఎప్పుడు ఎటు కదలేయింటు గాని రిమార్కుగాని పాసు చేసింది లేదు. Forensic Report ను దాని ని 6-20 p.m, ఒక ఎక్స్‌పర్టుకు నివేదించకుండా ఒక చిన్న డాక్టరు అభిప్రాయం తీసుకొని, దాని మీద ఆధారపడి ఈ డాక్టరు ఎన్నో తప్పులు చేసాడ పోలీసులను కాపాడే ప్రయత్నం చేసాడు అని రకరకాల అభిప్రాయాలువెలిబుచ్చడం సరైన పద్ధతి కాదు. డాక్టరుపట్ల సానుభూతితో ఈ విషయాన్ని పరిశీలించి నేను కోట్ చేసిన questions సరైన విధంగా లేదు అలోచించి ఏదైనా చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. మంచి అనుభవం గల డాక్టరుకు ఇటువంటి అపవాదు పెట్టి అతనిని హింసించే ప్రయత్నం చేయడ మర్యాద కాదని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్ జైపాల్ రెడ్డి :—పాయింట్ ఆఫ్ ఆర్డరు సర్. వారు వారి అభిప్రాయాన్ని చెప్పవచ్చు. కాని జడ్జి ఏదో డాక్టరుపైన ఆరోపణ చేస్తున్నాడు అని చెప్పడం మంచిది కాదు. He has cast many aspersions and reflections when the Government has accepted the Report..A member of that Party has cast reflections on the Judge..So, Mr. Speaker Sir, this can be expunged ..అతని ఉపన్యాసంలో యాస్పర్సన్‌ను ఎక్స్‌పంజు చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker :—I do not agree with you. It is his opinion. ఆయన అభిప్రాయాలను ఆయన వెలిబుచ్చాడు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—మీకు తోస్తే అభిప్రాయం లేకపోతే రిఫ్లక్షన్ అంటారు.

మిస్టరు స్పీకరు —ఆయన ఒపీనియన్ ఆయన చెప్పాడు, ఆ ఒపీనియన్ మీరు చెప్పారు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—జడ్జి చాలా పార్షియల్‌గా ప్రవర్తించాడని చెప్పారు.

మిస్టరు స్పీకరు :—పార్షియల్‌గా ప్రవర్తించాడని ఆయన చెప్పలేదు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—అతనిని హింసించాలనే ప్రయత్నం చేసాడని అన్నాడు. అది ఏమిటి? మీ రూలింగు చాలా స్వీపింగుగా ఉంది. అది న్యాయంగా లేదు.

శ్రీ ఇ.అయ్యపురెడ్డి :—ఈ రిపోర్టు సమర్పించినటువంటి జస్టిస్ ముక్తాదార్ గారిని అభినందించాలి. ప్రభుత్వం వారిని అభినందించాలి. ఆయన ప్రభుత్వం వారికి మేల్కొలుపు పాడారు. పోలీసు శాఖకు జాడ్యం పట్టినదని మేము పదే పదే చెబుతూ వచ్చాము. చాలాకాలం నుంచి చెబుతూ వచ్చాము. కాంగ్రెసులో ఉన్నప్పుడు కూడా చెబుతూ వచ్చాము, కాని ఆ మాటలు అధికార భధిరత్వంతో వారికి వినిపించలేదు. పోలీసులయొక్క అవినీతిని, వారు ఇస్తున్న దర్యాప్తులలో

జరుగుతున్నటువంటి అవకతవకలను, రికార్డు బనాయింపులను, దొంగ సాక్ష్యాలను సృష్టించడ లోను-పీటినన్నింటిని గురించి కోర్టులలో జడ్జీలు ప్రతిరోజు చెబుతున్నారు అది పరిపాటై పోయింది. నూటికి 95 కేసులు రుజువు కాకుండా వెళ్ళిపోతున్నాయి ఏదో 5% దిక్క, మొక్కు లేనివారిపైన కన్‌విక్షన్స్ వస్తున్నాయి. పైదరాబాద్ చుట్టూ ఎన్నో ఘోరమైన హత్యలు జరిగుతున్నాయి నూటికి 5 మందికి కన్‌విక్షన్స్ వస్తున్నాయి మిగిలినవన్నీ పోతున్నాయి. పోలీసు డిపార్టుమెంటుకు పెద్ద జాడ్యం పట్టింది. దానిని గురించి తగిన చర్య తీసుకోవాలి అంటే తీసుకొనడం లేదు. పోలీసును అలక్ష్యం చేసామా అంటే నాకు తెలిసినంతవరకు ఏమీ చేయలేదు 1972లో పోలీసు బడ్జెటు 17 కోట్లు. ఈ రోజు పోలీసు బడ్జెటు 70 కోట్లు. మనకున్నటువంటి ఆదాయంలో 70, 75 కోట్ల రూపాయలు పోలీసు డిపార్టుమెంటుకు ముట్టచెబుతున్నాము తిండికి తిప్పరాజు పనికి పోతురాజు. క్రయిం అండ్ డిటెక్షన్స్ విషయం గురించి ముఖ్యమంత్రిగారు స్టాటిస్టిక్సు తీసుకొని చూడాలని కోరుతున్నాను. ఇంసులో పోలీసు డిపార్టుమెంటుకు 20 మార్కులు కూడా రావు, 10మార్కులు వస్తాయి. ఇంక లా అండ్ ఆర్డరు గురించి మనకందరికి తెలుసు. ఏ చిన్న గొడవ జరిగినా మనం సైన్యాన్ని తెప్పించుకోవలసి వస్తున్నది. నేను ఇప్పుడన్నటువంటి ప్రభుత్వాన్ని కాని ముఖ్యమంత్రిగారిని కాని పోలీసు శాఖామాత్యులను కాని తప్పులు పట్టడం లేదు. 2, 3 రోజుల క్రింపట ఒక డి ఐ జికి ఇద్దరు డి.ఎస్.పి లకు ఛార్జ్ మెమోను జడ్జిగారు ఒక సంవత్సరం శిక్ష చెప్పారు, స్వాతంత్ర్యం వచ్చి 30 సంవత్సరాలైనా పోలీసు డిపార్టుమెంటు రోజు రోజుకు ఎందుకు తీసింపోతున్నదో సింహావలోకనం చేసి సరైన చర్య తీసుకోకపోతే ఈ డిపార్టుమెంటు అసలు ప్రభుత్వానికే ముప్పు తెస్తుందని నేను చెబుతున్నాను. ఈ డిపార్టుమెంటు ప్రభుత్వానికి ముప్పు తెచ్చే ప్రమాదం ఉంచని చెప్పగలను. రాజ్యాంగ చట్టంలో నిర్దేశించిన కొన్ని హక్కులను రక్షించవలసిన బాధ్యత ఎగ్జిక్యూటివ్‌కు వదిలాము. కోర్టులు కొంతవరకు సంరక్షిస్తున్నాయి. పోలీసు డిపార్టుమెంటులో మాత్రము కమిట్‌మెంటు ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ సిటిజన్స్ అనేటటువంటిది ఎక్కడా, ఏ కోశానా లేదు. సప్రెషన్ ఆఫ్ ఇమ్మోరల్ ట్రాఫిక్ యాక్టు అనేటటువంటిది తమకు కూడా తెలుసు. 1956 లో పార్లమెంటు యాక్టు పాస్ చేసింది. అంతకుముందు మన స్టేట్ లాస్ ఉండేవి. ప్రతి పోలీసు అధికారి, సబ్ ఇన్‌స్పెక్టరు, హెడ్ కానిస్టేబులుకు ఈ బ్రోతల్ అనేటటువంటిది తన రాజ్య పరిపాలనలో తనయొక్క హంగు, తానే సుప్రీం సావరిన్ అని అనుకుంటాడు. ఈ బ్రోతల్ అనేటటువంటిది ఇమ్మోరల్ ట్రాఫిక్ యాక్టు క్రింద తమ చేతులలో పదునైన ఆయుధం. ప్రాస్టిట్యూట్‌ను చూస్తే వారికి ఆమె ఒక వస్తువు. వారు ఫ్రీగా ఎప్పుడుబడితే అప్పుడు అనుభవించేదానికి సంపూర్ణమైన హక్కు ఉంది అనే నీతి పోలీసు డిపార్టుమెంటులో పూర్తిగా వ్యాపించి పోయిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఇది వారి హక్కుగా పరిగణిస్తున్నారు. ఈ పోలీసువారు చెప్పినట్లు వారు చేయాలని రూలు. గత 5, 6 సంవత్సరాల నుంచి ఈ ఇమ్మోరల్ ట్రాఫిక్ యాక్టును ఆయుధంగా తీసుకొని సాయంత్రం 10 గంటలనుంచి కొన్ని పోలీసు స్టేషనులు చాలా యాక్టివ్‌గా ఉంటున్నాయి. ప్రేమ పతులు పోతూఉంటే

వారు చాలా తెలివిగా పట్టుకుంటారు, చారి వెంట పడతారు, వారిని సతాయిస్తారు. Rameeza Bee's case is only a bit It is only an ice speak ఇటువంటివి చాలా కేసులు ఉన్నాయి. అద్భుతమైన కేసులు ఉన్నాయి. కొన్ని కోర్టులకు వచ్చిన కేసులు కూడా నేను ఇవ్వగలను. మంచి సిటిజెన్స్ సొసైటీలో ఉన్నవారిని వేటాడటం అనేటటువంటిది నాకు తెలుసు. ఈ మధ్య ఏలూరు నుంచి ఒక స్త్రీ వచ్చిందట. ఒక డాక్టరు దగ్గర దిగంబరంగా పడుకొని ఉన్నప్పుడు ఒక పెద్ద పోలీసు ఆఫీసరు ఆ పడక గదిలోకి వెళ్ళాడు అయ్యాడు. ఇది తెలివితేటలు గల మన పోలీసు డిపార్టుమెంటు హత్యను. రాజ్యాన్ని నిలబెట్టుకోనలేక పోతున్నది. రాత్రి పది గంటలు దాటిన తరువాత పోలీసుడిపార్టుమెంటు పోలీసు స్టేషనులు చాలా ఏక్టివ్‌గా ఉంటున్నాయి అప్పటి 6-30 p.m. వరకు వుంజుకోరు అప్పటినుంచి వుంజుకుంటుంది ముఖ్యంగా సిటీలోవాళ్ళకి ఇది సంప్రదాయంగా వచ్చింది. నేను ఎవరిని వ్యక్తిగతంగా నెపము పెట్టి చెప్పడంలేదు, అది విషన్ సర్కిల్. రమీజాబీ కేసు చూస్తే ఎందుకు రమీజాబీని పట్టుకున్నారు. వారికి ఏమి అధికారం ఉన్నది? ఒక రిక్షాలో పోతూ ఉండటం, రిక్షావానితో కొట్లాడుతూ ఉండటం ఎంత వాడుగ ఇవ్వాలి అన్నదాన్ని పరిశీలించి, సిటీ పోలీసు ఏక్టు సెక్షన్ 68 క్రింద ఆ ఉమ్మాయిని అరెస్టు చెయ్యాలిట. సెక్షన్ 68, సిటీ పోలీస్ ఏక్టును ఒకసారి ముఖ్యమంత్రిగారిని పరిశీలించమని నేను వినయపూర్వకంగా కోరుతున్నాను. అది 1848 ఫసలీలో పాస్ చేసినటువంటి ఏక్టు. అంటే మనకు 1952 లో కాన్‌స్టిట్యూషన్ వచ్చింది. ఆ కాన్‌స్టిట్యూషన్ కంటే ముందు ఉన్నటువంటిది. అది నేను చదువుతాను. 68 ఉంది. 69 కూడా కాని సెక్షను 69 జోలికి వారు ఎప్పుడు పోరు. అసలు 68వ సెక్షను వాస్తవానికి అమలులో లేదు కూడా. ఎందువల్లనంటే సబ్‌వెషను ఆఫ్ ఇమ్మోరల్ ట్రాఫిక్ ఏక్టు వచ్చిన తరువాత ఇది లుప్తమయిపోయింది. అయినప్పటికి మన సిటీ పోలీసు వారు మాత్రం ఇది యింకా అమలులో ఉంది అనుకుంటున్నారు. Section 68 of the City police Act: whoever in any street or public place or place of public traffic or in a place within sight of any street or public place and in such manner has to be seen from there whether or not such place is a portion on of dwelling house or a buildings willfully and indecently expose his person, shall be punished with imprisonment for a term which may extend to 8 days or with fine which may extend to Rs 50." అంటే పిల్‌వుల్లీగా ఇండీసెంట్లీ ఎక్స్‌పోజు హాజ వెర్సన్ అంటే దానికి డెఫినిషన్ ఏమీ లేదు, చాల పురాతన కాలంలో ఎరదా సిస్టమ్ ఎక్కువగా ఉన్న కాలంలో పెట్టినటువంటిది. సెక్సన్ 69 కూడా చదువుతాను.

Section 69: "Whoever in any street or public place takes alms or directs or permit. children in his care to take alms want or expose to public ulcer or ailment or physical deformity with intent to receive alms or to force any person to give alms. shall be punished with imprisonment for a term which may extend to one month or with fine which may extend to Rs. 50 or with both".

దీనిక్రింద ఏ కేసు బుక్ చేయలేదు. సెక్షన్ 68 క్రింద ఏ కేసూ బుక్ చేయలేదు నాకు తెలిసి. 68 మాత్రము పోలీసులకు చాల ప్రీతిపాత్రమైనటువంటి సెక్షన్. దీని మీద పడుతూ ఉంటారు దీనిమీద ఇండిసెంట్లీ ఎక్స్‌పోజు అన్న దానికి డిఫినిషన్ లేదు కనుక, ఎవరిని అయినా బుక్ చేయవచ్చు ఏ డ్రైనా బుక్ చేయవచ్చు అయితే ఇష్టపడున్నటువంటి సివిలిజేషన్ ప్రకారం [illegible] మందిని బుక్ చేయవచ్చు. 48లో ఉన్నటువంటి దృక్పథాన్ని బట్టిచూస్తే. కాని ప్రతి ఒక వీధిలో ఉన్నటువంటి సినిమా పోస్టర్లు చూసిన తరువాత ఈ సెక్షన్ ఎందుకు ఉంచుకున్నామో నాకు అర్థం కాలేదు ఈ ఏక్టులో కమిషనర్ యొక్క ఉద్దేశ్యం పొందినవారే ఈ సెక్షన్ 68 క్రింద కాగ్నిజెన్స్ తీసుకోవచ్చు. కమీషనర్ అనుమతి లేని పోలీసు ఆఫీసరు కాగ్నిజెన్స్ తీసుకోడానికి లేదు. ఒక పోలీసు కానిస్టెబుల్ కాగ్నిజెన్స్ తీసుకోడానికి అవకాశం లేదు కాని అక్కడ ఉన్నటువంటి పోలీసు కానిస్టెబుల్ దమీజాబీని పట్టుకొని వచ్చాడు ఆమె బాడీ ఎక్స్‌పోజు చేసిందని చెప్పాడు. ఆమె ఎక్స్‌పోజు చేసినట్లు ఎక్కడం లేదు ఊరికే వాదులాడుకుంటూఉంది వాదులాడుకుంటున్నంత మాత్రం చేత పోలీసు స్టేషనుకు తీసుకొనిపోయే అధికారం ఎక్కడిది నేను ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి గారికి విన్నవించేది ఏమిటంటే ఈ సిటీ పోలీసు ఏక్టు, డిస్టిక్టు పోలీసు ఏక్టు, పోలీసుకి సంబంధించినటువంటి ఏక్టులు అన్నీ కూడా ఒక సారి రివ్యూ చేయాలి కాలం చాలా మారింది. మోడరన్ టైము. అప్ టు డేటుగా ఉండాలి మనం పాశ్చాత్య దేశాలలో ఉన్నటువంటి పోలీసు ఎనాక్టుమెంట్సుని తీసుకుంచి పరిశీలన చేసి మన యొక్క అవసరాలకు వీలయ్యే పద్ధతిలో సిటీ పోలీసు ఏక్టు తీసుకు రావాలి మన కాన్‌స్టిట్యూషన్‌లో ఉన్నటువంటి ఫండమెంటల్ రైట్స్‌లో ఇంటర్ ఫియర్ కాకుండా ఉండే పద్ధతిలో చేయాలి. సప్రెషన్ ఆఫ్ ఇమ్మోరల్ ట్రాఫిక్ ఏక్టులో కూడా పార్లమెంటు వారు, న్యూయార్క్‌లో చేసినటువంటి అంతర్జాతీయ ఒడంబడికను అనుసరించి ఈసప్రెషన్ ఆఫ్ ఇమ్మోరల్ ట్రాఫిక్ ఏక్టు అనేటటువంటిది అమలులోనికి తీసుకువస్తున్నాము అని చెబుతూ ఒక స్పెషల్ పోలీసు ఆఫీసరు మాత్రమే ఆ కేసుని దర్యాప్తు చేసుకునేదానికి అధికారం ఇచ్చారు. స్పెషల్ పోలీసు ఆఫీసరు మాత్రమే ఈ ఇమ్మోరల్ ట్రాఫిక్ ఏక్టుని గురించి తరువాత మిగతా ఏక్టుని గురించి అమలు జరిపే దానికి అవకాశం ఇవ్వాలి గాని ప్రతి ఒక పోలీసు కానిస్టెబులు పోయి తీసుకువచ్చేదానికి వీలు కల్పించరాదు.

ఇక క్రైమ్ అండ్ డిటెక్షన్ గురించి. పోలీసు స్టేషనులలో జరుగుతున్న పద్ధతులను అమలులో ఉన్నటువంటి పద్ధతులను ఒక సారి మీరు సిటీ క్రిమినల్ కోర్టుకి వచ్చి చూస్తే తెలుస్తుంది. ఏ పద్ధతిలో జరుగుతుంది. ఎంత అన్యాయంగా జరుగుతుంది, ఎంత ఘోరముగా జరుగుతున్నది అన్నటువంటిది. నేను ఒకటి చెబుతున్నాను. రమీజాబీ ఈజ్ సింబాల్. దేనికి సింబల్? 30 సంవత్సరాలయి స్వతంత్రం వచ్చిన తరువాత ప్రాసిక్యూషను, పావర్టీకి సింబలా ? లేకపోతే మన పోలీసు శాఖలో ఉన్నటువంటి శక్తి సామర్థ్యాలకు, నీతికి అవినీతికి సింబలా? కనుక జస్టిస్ ముక్తదర్ అనేటటువంటిది ఒక అలాంటి బెల్ అనుకోండి. మనలో

నిర్లక్ష్యమైనటువంటి వైఖరిన్యాన్ని మళ్ళీ వెళ్ళకుండా నిర్వాహలోకనం చేసుకొని తగినటువంటి చర్యలు తీసుకొని తగినటువంటి రిఫారమ్ తీసుకురావాలి, పోలీసు ఎడ్మినిస్ట్రేషన్‌లో. పోలీసుకి నేను వ్యతిరేకినిగాను. పోలీసు ఎడ్మినిస్ట్రేషన్ ఎఫిషియంట్‌గా ఉండాలి కాని ఇన్నాళ్ళు పటుత్వం ఏమాత్రం లేదు దీంట్లో. ఇద్దు మాత్రమే చెడుతూన్నాము అందుగ ఇద్దు ఎక్కువ చెడుతూన్నాము గాని దీనిని గురించి తగిన ఎవరంటి జాగ్రత్త తీసుకోవలసిన అవసరం ఉన్నది అండివిద్యు వల్ గా ఎక్స్, వై, జడ్ రిట్టినా, నాన్ గిల్టినా అనేటటువంటిది కాదు They are only symbolics symbols, They symbolise the entire Department which are not exceptions. They are not abnormal exception but they symbolise the entire department. If the Government takes this as a caution, certainly they can improve the standards of our police and also our administration.

శ్రీ బి. సీతారామయ్య (సుజాత నగర్):—అధ్యక్షా, ఈ రిపోర్టు విషయంలో ముఖ్యంగా ప్రభుత్వం ఈ నివేదికను ఏక్సెప్టు చేసింది. ఎవరైతే తప్పిదస్తులుగా భావించ బడినారో ఆ ఉద్యోగస్తుల పైన చర్య తీసుకోడానికి ప్రభుత్వము సిద్ధముగా ఉన్నదని ప్రభుత్వము వాగ్దానం చేసింది. అయితే ఇక్కడ ముఖ్యంగా ప్రజల్లో కొన్ని అనుమానాలకు కొన్ని సందేహాలకు ఈ రిపోర్టు తావు ఇచ్చింది కూడా ఏది ఎట్లా ఉన్నా ప్రభుత్వము దీని ఆమోదించిన తరువాత రిపోర్టు మెరిట్స్‌ను గురించి గాని డిమెరిట్స్‌ను గురించి గాని ఇక్కడ చర్చించిందు వల్ల ఏమీ ప్రయోజనం ఉండజాలదని నేను అభిప్రాయపడుతున్నాను. ముఖ్యంగా ఈ క్రిమినల్ కేసుల్లో తమకు కూడా తెలుసు అధ్యక్షా, ఫారన్సిక్ ఎక్స్‌పర్టు ఎవరైతే ఉన్నారో ఆ డాక్టరు పాత్ర చాలా ముఖ్యమైనటువంటిది దురదృష్ట వశాత్తు ఎవరైతే రమీజాబీని ఎగ్జామిన్ చేశారో ఆ ప్రొఫెసర్ ఆ రిపోర్టును మార్చడం కొన్ని అల్టరేషన్స్ ఇంటర్‌పొలేషన్స్ చేయడం దాని వల్ల కమిషన్ దృష్టిలోనే కాకుండా ఆదరి దృష్టిలో కూడా చాలా అనుమానానికి హేతువు అయింది. అంత ముఖ్యమైనటువంటి ఒక క్రిమినల్ కేసు నిందితుని యొక్క అదృష్టాన్ని నిర్ణయించే నిర్లేతగా ఉన్నటువంటి ఈ డాక్టరు, ఈ ప్రొఫెసర్ ఎవరైతే ఉన్నారో వారు అలా ప్రవర్తించడం చాలా దురదృష్టకరం అని భావిస్తున్నాను అదే కాకుండా కమిషన్ ఫెండింగు ఆలాంటి అధికారులు ఉన్నట్లయితే ఆ డిపార్టుమెంటుకే చాలా ప్రమాదం, స్టేటుకి కూడా చాలా ప్రమాదం అనే దృష్టిలో వారు వ్రాశారు. వారిపైన ప్రభుత్వం తిరిగి తగు చర్యలు తీసుకోడానికి పరిశీలన జరపడం మంచిని నేను భావిస్తూ ఉన్నాను. ఈ పోలీసు డిపార్టుమెంటు ఉంది. అది ఎన్నో తరాలు నుంచి ఆ డిపార్టుమెంటుకి ఉండే రివ్యూలేమో ఏదో ఉంది. అది అందరికీ తెలుసు. కారణం ఏమంటే 6-40 p. m. వాళ్ళు ఒక్కొక్కసారి ప్రజలకు చాలా కష్టం కలిగించే డ్యూటీ నిర్వహించ వలసి వస్తుంది. పూర్తిగా పోలీసు డిపార్టుమెంట్ అంతా చెడ్డదని అవలేము. కానీ వారి చరిత్ర పరిశీలించినట్లయితే వారు చేసిన మంచి పనులు రికార్డ్సులో ఉండవు. చెడ్డ పనులు మాత్రమే రికార్డ్సులోకి వస్తాయి. ప్రతివారు పోలీసు వాని దూషించడం జరుగుతుంటుంది. ఇవ్వుడు పోలీసు ఆఫీసర్లు ఎవరైతే

ఉన్నారో వారు మంచివారని చెప్పడం నా ఉద్దేశ్యం కాదు. వారిపైన అందుకే ప్రభుత్వం చర్య తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. అయితే ప్రయిమాఫేసీ కేసు ఉండగానే వారిని సస్పెండ్ చేయాలి, ప్రజలకు ఒక సదభిప్రాయం కలుగ జేయడం మంచిదని చాలా మంది సభ్యులు అభిప్రాయ పడుతున్నారు. అయితే ప్రభుత్వం దృష్టిలో ఈ రిపోర్టు విషయంలో ఏమి అభిప్రాయం ఉన్నది తెలియదు. ప్రభుత్వం దానిని ఆమోదించింది క్రిమినల్ కేసు పెట్టి తగు చర్య తీసుకునే నిర్ణయానికి ప్రభుత్వం రావడంలో ఎవరిని కాపాడాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని అర్థం అవుతున్నది. నేరస్తులైన వారి మీద మాత్రం చర్య తప్పదనే నేను భావిస్తున్నాను. ముఖ్యంగా ఈ ప్రొఫెసర్ నివేదిక మీదనే శిక్షలు పడడం గానీ, విడుదల కావడం గానీ జరుగుతుంది. అలాంటి బాధ్యత కలిగిన ఉద్యోగి ఈ విధంగా ప్రవర్తించినందుకు ఆయన మీద తగుచర్య తీసుకోవాలని నేను ప్రభుత్వానికి విన్నవిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی :-- مسٹر اسپیکر سر - مقتدر کمیشن رپورٹ آج ایوان میں بحث کے لئے پیش ہے۔ حیدرآباد میں پچھلے دنوں جو واقعات ہوئے ہیں اوسکی تاریخ میں مثال نہیں ملتی۔ وہ عجیب و غریب نوعیت رکھتے ہیں۔ ہماری جو تحریریں ایوان میں آج تک ہوتی رہی ہیں وہ اس بات کی گواہی دیتی ہیں کہ ہم نے جو واقعات پیش کئے وہ صحیح ہیں۔ جب کبھی ہم نے ایوان میں متعلقہ منسٹروں کے علم میں باتیں لائیں تو انہوں نے یہی سمجھا کہ یہ لوگ ہر بات میں مبالغہ کرتے ہیں ۔ لیکن مقتدر کمیشن رپورٹ نے بتادیا کہ ہماری تحریروں میں کہاں تک حقیقت تھی ۔ یہ کسیدر سرماک بات ہیکہ پولیس کے ناکہ میں ایک عورت کے ساتھ زنا بالجبر کیا جائے ۔ اور وہ بھی وقت واحد میں چار چار آدمی نے کیا ہے۔ ہم نے سنتے تھے سور ہی ایک ایسا جانور ہے جسکی مادہ کے ساتھ کئی کئی سور وقت واحد میں اپنی خواہش پوری کرتے ہیں لیکن جب انسان بھی ایسا ہی کرتے ہیں تو اون انسانوں اور سوروں میں کیا فرق ہے۔ بڑے افسوس کا مقام ہے کہ ایسی شرمناک بات کی گئی ۔ آپ کہتے ہیں پولیس کا مورال گر رہا ہے اوسکو اٹھانا چاہئے۔ کہاں اٹھانا چاہتے ہیں کیا پولیس کے ناکوں میں اٹھانا چاہتے ہیں جہاں چار چار آدمی ایک عورت کے ساتھ زنا بالجبر کرتے ہیں ۔ آپ اندازہ کیجئے کہ ایک غریب عورت کے ساتھ ایسا سلوک کیا گیا۔ کمیشن کی رپورٹ نے بتا دیا ہے کہ وہ عورت نیک تھی لیکن اوسکے ساتھ جن لوگوں نے یہ حرکت کی ہے۔ یہ تو درندگی کی ایک حد ہوگئی ہے۔ ایسے عجیب و غریب قصے روزآنہ ہمارے اسٹیٹ میں پیش آرہے ہیں۔ ہر جگہ عورتوں پر حملے کئے جا رہے ہیں۔ میں نے اس تعلق سے ایک پولیس والے سے جو شریف معلوم ہوتا تھا پوچھا کہ بھئی آخر ایسے واقعات

کیوں رونما ہورہے ہیں۔ اوس نے کہا صاحب بات در اصل یہ ہے کہ ایک ایسے ہوم منسٹر صاحب آئے ہیں جو ہماری زبان میں بات کرتے ہیں اس لئے ہم بہت خوش ہیں اور خوشی میں ایسے واقعات پیش آ رہے ہیں۔ ہوم منسٹر صاحب پاسٹ بھی ہیں وہ ہاتھ بھی دیکھا کرتے ہیں۔ جس وقت وہ منسٹری کا حلف لے رہے تھے اوس وقت اونہیں دیکھنا چاہئے تھا کہ آیا یہ شبھ گھڑی ہے یا نہیں۔ آپ کے آتے ہی رمیزہ بی کا قصہ اٹھ کھڑا ہوا۔ کچھدنوں کے بعد شہر میں فساد ہوا پھر بودھن میں فسادات ہوئے اوس کے بعد ویزاک میں گڑبڑ ہوئی اور پھر حیدر آباد میں فسادات کا سلسلہ شروع ہو گیا۔ معلوم ہوتا ہے کہ جس گھڑی آپ نے حلف لیا وہ شبھ گھڑی نہیں تھی اس لئے بہتر یہی ہے کہ آپ اس وقت ریزائین کر دیجئے اور پھر کسی شبھ گھڑی کے وقت دوبارہ حلف لیکر منسٹری میں آ جائیے۔ اسپیکر صاحب میں بھی چوتھی مرتبہ اس اسمبلی میں منتخب ہو کر آیا ہوں اور میں دیکھ رہا ہوں کہ یہاں بھی ہمارے ساتھ اچھا سلوک نہیں کیا جاتا۔ مثال کے طور پر میں بیان کروں گا کہ جب کبھی جئے پال ریڈی صاحب ہماری خاطر انگریزی میں تقریر کرنا چاہتے ہیں تو اوس طرف سے آواز آتی ہے کہ تلگو میں تقریر کیجئے۔ میں یہ پوچھنا چاہتا ہوں کہ منسٹروں کے نام کے آگے تو انگریزی میں ایم۔ این۔ وائی وغیرہ لکھا جاتا ہے وہاں انگریزی کو ہٹا کر تلگو میں کیوں نہیں لکھا جاتا جب وہاں انگریزی کا استعمال ہے تو یہاں بھی انگریزی میں بولنے دیجئے۔ جب رمیزہ بی کا واقعہ پیش آیا تو حکومت نے بہت اچھا اقدام کیا کہ ایک کمیشن کو بٹھادیا۔ لیکن ہمیں دیکھنا چاہئے کہ اسکا انجام بھی ٹھیک ہو۔ جب اتنا بڑا سنگین واقعہ رونما ہوا ہے اور کمیشن نے بعض لوگوں پر سخت ریمارک کیا ہے تو میں کہونگا کہ جو لوگ اس واقعہ میں ملوث ہیں انہیں فوری معطل کردیا جائے۔ جس وقت رمیزہ بی کا واقعہ ایوان میں زیر بحث آیا تو کہا گیا کہ اموشن میں آکر مبالغہ آرائی سے کام لیا جا رہا ہے۔ اوس وقت کہا گیا کہ یہ سب نکسلائٹ اور کمیونل فیلنگس رکھنے والوں کا کام ہے۔ ہوم منسٹر صاحب نے غلط بیان دیا کہ رمیزہ بی فاحشہ عورت ہے۔ کم از کم اس کے بعد آپ اس الزام کی تردید کردیتے تو بہتر تھا۔ آپ کو غلط انفرمیشن دی گئی تھی آپ نے اوس پر یقین کرلیا۔ اسکا نتیجہ یہ ہوا کہ پولیس والوں میں یہ غلط تاثر پیدا ہو گیا کہ ہم جو چاہے کر سکتے ہیں۔ اور ایک غلط قسم کا ماحول شہر میں پیدا ہو گیا میں اون تلخیوں میں جانا نہیں چاہتا۔ لیکن اتنا ہی کہنا چاہتا ہوں کہ اب جبکہ مقتدر کمیشن کی رپورٹ آ گئی ہے تو اوس کی بناء پر خاطیوں کو فورا معطل کر دیا جانا چاہئے۔ ورنہ آپ نے کمیشن بٹھا کر جو اچھا اقدام کیا ہے وہ ضائع ہو جائیگا۔ اور ایسا ہی ہوگا کہ گھڑا بھر دودھ دے کر اوس میں مینگنی ڈال دی گئی اور پورا دودھ خراب کردیا گیا۔ اس لئے میں یہ کہونگا کہ جبتک آپ ان لوگوں کو معطل نہیں کرینگے اس وقت

تک کمنشن کے کام کا مقصد پورا نہیں ہوگا۔ میں یہی کہونگا کہ ان واقعات کی تحقیقات سی - آئی - بی کے ذریعہ کرائی جاکر اون لوگوں کے خلاف مقدمات دائر کئے جائیں۔ اگر اون ہی لوگوں سے تحقیقات کرائی جائینگی تو وہی مثل ہوگی کہ چچا چور بھتیجے قاضی - چچا نے چوری کی بھتیجے اوس کی تحقیقات کررہے ہیں اس سے کچھ فائدہ نہیں ہوگا - پولیس ان لوگوں کو بچانے کے لئے پوری پوری کوشش کریگی - آپ اون لوگوں پر کیسے بھروسہ کرسکتے ہیں جنھوں نے خود یہ ہنگامہ کھڑا کیا۔ اس لئے میں کہوں گا کہ سی - آئی - بی کے ذریعہ اس سلسلہ میں مزید تحقیقات کروائی جائے - یا نہیں تو اسمبلی اور کونسل کے ممبران کی ایک تحقیقاتی کمیٹی قائم کیجائے - اور انکی نگرانی میں تحقیقات کروائی جائے - ورنہ پولیس گواہوں کو توڑ لیگی اور شہادت خراب ہوجائیگی - میں پھر یہ کہونگا کہ جو لوگ ان واقعات کے ذمہ دار ہیں اونکو فوراً معطل کیا جائے اورغیرجانبدارانہ طریقہ پر تحقیقات عمل میں لائی جائے - اور اس کا اختتام اچھے پیمانہ پر کیا جائے۔ یہ کونسی عقلمندی ہیکہ ایک ایسا کمیشن بٹھانے کے بعد پھر اوس کے کام کو خراب کیا جائے - بلا وجہ کی بدنامی کیوں حکومت اپنے سر مول لینا چاہتی ہے۔ یہ بدنامی کا ٹوکرا کیوں حکومت اٹھانا چاہتی ہے۔ اس لئے میں یہ کہونگا کہ اس تحقیقات کو ایک غیر جانبدارانہ ادارے کے حوالے کیا جائے - اس کے علاوہ میں ایک بات اور کہنا چاہتا ہوں چونکہ رمیزہ بی کے شوہر ہلاک ہوچکے ہیں اس لئے انکی گذر بسر کے لئے وظیفہ مقرر کردیا جائے تاکہ وہ آئیندہ اپنی زندگی سکون سے گذار سکیں - اس کے ساتھ ساتھ میری تجویز یہ بھی ہے کہ برسوں رمیزہ بی کے ساتھ ایک نیا ہنگامہ کھڑا کیا گیا ہے اس سلسلہ میں خود چیف منسٹر صاحب اس معاملہ کو اپنے ہاتھ میں لیکر تحقیقات کریں اور دیکھیں کہ کس کس طریقہ سے ایک مظلوم عورت کو پریشان کیا جا رہا ہے۔ میں چاہونگا کہ پولیس کے جو لوگ غلط انفرمیشن دیئے ہیں اور جن پر کمیشن نے الزام عائد کیا ہے اونہیں فوری معطل کیا جائے - اور سی - آئی - بی کے ذریعہ ان لوگوں کے خلاف تحقیقات مکمل کی جائے - میں ہاشم صاحب سے گذارش کرونگا کہ وہ بھی اس معاملہ میں غیرجانبدارانہ طریقہ سے کام لیں۔ اس وقت وہ بہت سست معلوم ہو رہے ہیں اور تھکے ہوئے نظر آ رہے ہیں .....

شری ایم - ایم ہاشم - میں بھی آپ کو اچھی طریقہ سے جواب دے سکتا ہوں لیکن اس وقت مناسب نہیں سمجھتا -

شری سلطان صلاح الدین اویسی - مجھے ہاشم صاحب سے ہمدردی ہے اونکے تعلق سے زیادہ بولنا نہیں چاہتا صرف اتنا ہی کہنا چاہتا ہوں کہ اللہ اون کے حال پر رحم کرے -

శ్రీ పి. గోవర్ధన రెడ్డి (మునగాడ) :—అధ్యక్షా, ఈ రిపోర్టు మొత్తము చదివిన తరువాత నాకు ఏమి అనిపించింది అంటే పోలీసు డిపార్టుమెంటు ఒక్క ఆర్డినేషెడ్ బేసిస్‌తోగాని ప్రూపర్‌గా గాని మొత్తము ఎంక్వయిరీ చేసినట్లు నాకు కనిపించడం లేదు. ఎందుకంటే ఈ రిపోర్టులో ఏమి వచ్చినది అంటే మొత్తముగా she is innocent. పోలీసులు ఎక్సెస్ చేసినట్లు కనిపించింది. What is the fact అన్నది ఏ విధంగాను దీనిలో కనపడ లేదు. అంతా కమిషన్ యొక్క తప్పని మాత్రం నేను చెప్పడం లేదు. ఈ పోలీసు డిపార్టుమెంటు ఈ విషయంలో కమిషన్ ముందు పెట్టినది కూడా సక్రమంగా పెట్టడం జరగలేదు. ఎందుకంటే ప్రైవేటు ఎంక్వయిరీ గాని లేకుంటే ముక్తదర్ గారి రిపోర్టు తరువాత జరిగిన విషయాలు అన్నీ చూస్తే she is not innocent కమిషను ముందు ఆమె ఇన్నో సెంటని ప్రూవ్ అయింది. Because Police department was not able to put all these things before the Commission. తరువాత, అధ్యక్షా, మీకు తెలుసు. నాకు అర్థం కావడం లేదు. ఎందుకు ఈ విధంగా వీరు ఫెయిల్యూర్ అయినారో కాని ఈ ఉపంతము వెనుక నిజాన్ని తరువాత జరిగిన కొన్ని విషయాలు చూస్తే మాత్రము అనవసరంగా ఈ గవర్నమెంటును, ఈ డిపార్టుమెంటు పతనము చేసే విధంగా కొన్ని పరిస్థితులు కమిషన్ ముందు వచ్చాయి. మొత్తం పోలీసు డిపార్టుమెంటులో అందరూ మంచి వారని అనడం లేదు. అందులో కొంతమంది చెడ్డవాళ్ళు ఉన్నారు. కాని పోలీసుడిపార్టుమెంటును డిమోరలైజ్ చేసే విధముగా మనము ఇక్కడ మాటాడడం కాని వ్యవహారాలు నడపడం కాని చేస్తే దానివల్ల మాత్రము ఎవరికీ ప్రయోజనం లేదని నేను మనవి చేస్తున్నాను. తప్పు చేసిన వారిని తప్పకుండా శిక్షించాలి. కాని డిమోరలైజు అయ్యే విధంగా చేస్తే, ఇప్పటికే దేశములో పరిమాణాలు బాగా దెబ్బతిన్నాయి. ముందు ముందు రాబోయే కాలములో పోలీసు వారు ఎవరూ సక్రమంగా, సమర్థ వంతముగా పనిచేస్తారని గాని దోహదం చేస్తారని గాని అనుకోడానికి అవకాశం లేక పోవచ్చు. ఈ కమిషన్ పైన అసలు ఇంత చర్చ ఎందుకు జరిగిందో తరువాత ఇంత ఇంటరెస్టుగా దీనిపైన ఎందుకు చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. ఏమయినా కమిషన్ రిపోర్టుపైన గవర్నమెంటు తగు చర్య తీసుకోవాలి. సభ్యులను నేను, ఈవేళ దేశములో శాంతి భద్రతలు ఉండాలని, మనము అనవసరంగా లేనిపోనివి చెప్పి డిపార్టుమెంటులో మంచి ఆఫీసర్సును కూడా డిమోరలైజు చేయకుండా ఉండాలని ప్రార్థిస్తున్నాను. దేశములో చాలా విపరీతమైన పరిణామాలు వస్తున్నాయి. ఇప్పటికే నాకు తెలుసు, మొన్న జరిగిన అల్లర్లలో పోలీసు ఆఫీసర్లు గాని, పోలీసు పరసొనల్ కాని ఎవరూ కూడా సరయిన బాధ్యత తీసుకోలేదు. వారు కూడా ముందుకు వచ్చి సక్రమంగా పనిచేయలేదు. దాని వల్ల లా అండ్ ఆర్డరును హైదరాబాదులో బోర్డర్‌గా కంట్రోల్ చేయలేక పోయాము. ఇప్పుడు ఢిల్లీలోకూడా జరుగుతున్న విషయం అదే. మొత్తం భారతదేశములో జరుగుతున్నదే అది. కాబట్టి అనవసరముగా దీనిపైన చర్చ జరిపి పోలీసు వారిని ఇంకా డిమోరలైజ్ చేయడం మంచిది కాదని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

6.50' p.m.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, ఈ వేళ ఈ చర్చ చాలా ప్రధానమైనటువంటి సాంఘిక సమస్యపైన జరగడం, దాని ద్వారా విలువైన గుణపాఠాలు అన్ని వర్గాలు తీసుకోవడం, దాని ఫలితంగా, తద్వారా మనము చేసే కార్యక్రమాలకు మార్గదర్శకమైనటువంటి అనుభవముగా, గుణపాఠాలుగా స్వీకరించాలనే ఉద్దేశముతోనే నేను మాట్లాడుతున్నాను. గౌరవ సభ్యులందరూ అదే ఉద్దేశములో మాట్లాడాలని, ముఖ్యముగా అధికార పక్షము వారు ఇంకా ఎక్కువ బాధ్యత స్వీకరిస్తారని నేను ఆశిస్తున్నాను. ఇలాంటి అవకాశాన్ని కల్పించి చర్చలలో చాలా వెలుతురు ప్రసారం చేసినట్టి జస్టిస్ ముక్తదార్ గారికి నేను అభినందనలు చెప్పక తప్పదు. అయితే వారు చెప్పిన ప్రతి అక్షరము తు. చ. తప్పకుండా ఏకీభవిస్తున్నానని కాదు. కొన్ని విషయాలలో, వివరాలలో అనేక లేడాలు ఉండవచ్చు కొన్ని మౌళికమైన అంశాలను ఎత్తి చెప్పినందుకు సాహసంగా కొన్ని అభిప్రాయాలు వెలిబుచ్చినందుకు తప్పకుండా వారు అభినందనీయులని చెప్పి నేను కూడా అనుకుంటున్నాను. అయితే ఇందులో ఎవరయినా అధికార పక్షము తప్పు చేసినదని, పోలీసులు చేసినటువంటి దుర్మార్గమునకు అధికార పక్షము బాధ్యత వహించాలి అని ప్రతిపక్షాల వారు అనుకుంటూ ఉన్నారని అధికార పక్షం వారు అనుకుంటే వారికి సక్రమమైన అవగాహన లేదని అనుకుంటున్నాను. ప్రతిపక్షం కూడా ప్రయత్నం చేయకూడదు చేస్తున్నదని నేను అనుకోను. ఈ పక్షాలకు అతీతంగా ఉండి రాజకీయాలకు అతీతంగా ఉండి ఈ సాంఘిక సమస్యను అర్థము చేసుకొని ఎవరి బాధ్యతను వారు గుర్తించి సమస్యలు పరిష్కరించే దృక్పథముతో ఉండాలని మరొకసారి మీ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాను. ఏవో కొన్ని కారణాల వల్ల ఈ ఘటనలు జరగడం వల్ల, ఈ పరిణామాలు ఏర్పడ్డాయి. వివరాలు రిపోర్టులో వచ్చాయి. దీనిలో మన సంఘములో ఉన్నటువంటి, మన వ్యవస్థలో ఉన్నటువంటి, తరతరాలుగా వస్తున్నటువంటి సాంఘిక ఆర్థిక రాజనీతి, తరువాత న్యాయ వ్యవస్థ పరిపాలన వ్యవస్థ, అనేక వ్యవస్థలకు సంబంధించినటువంటి బలహీనతలు. చేరుకొనిపోయిన బలహీనతలు, గూడు కట్టుకొనిపోయిన బల నతలు అన్నీ కూడా ఒకటి తరువాత ఒకటి పేలుళ్ళు పగిలి బైటకు రావడం ఈ మధ్య కాలములో మనము చూస్తున్నాము, ఇందులో ఈ ఘటన చాలా ముఖ్యమైనది. రమీజాబీ క్రిమినల్, లేకపోతే ఏ మాత్రం నేరము చేయని అబల అవే పద్ధతిలో కాకుండా ఆమె ఈ సంఘములో తిని పాఠం వేయబడినటువంటి. గాలిలో కొట్టుకు పోతున్న ఒక విస్తరాకే కావచ్చు. అమాయక అబల కావచ్చు, ఏమీ అన్నెము పున్నెము ఎరుగని అమాయకురాలే కావచ్చు, ఈ నాడు సంఘములో ఉన్నటువంటి, అలాంటి స్త్రీలకు ఇలాంటి పద్ధతిలో సాగుతున్న అత్యాచారాలను, అకృత్యాలను మన దృష్టికి తెవడానికి అవతరించినటువంటి ఒక పాత్రధారిణిగానే మనము చెప్పవలసియున్నది. రమీజాబీ ఇప్పుడు అటువంటి స్థానాన్ని అలంకరించింది అమె తరువాత రెండవ ప్రాతినిధ్యం వహించినది— రమీజాబీని లేక ఇలాంటి స్త్రీని సంఘము లో పరిస్థితుల్లకు నెట్టివేయబడిన స్త్రీ లోకాన్ని ఈ సంఘాన్ని, ఈ స్త్రీలోకపు ప్రత్యేక ఇబ్బందులను, బాధలను అర్థము చేసుకొని రక్షించి సంఘములో వారి అవసరాలకు తగినటువంటి ఉన్నతమైన

స్థానం సంపాదించి పెట్టవలసిన గురుతరమైన బాధ్యత గలిగిన ప్రభుత్వము, దాని యొక్క ఆయుధమైనటువంటి పోలీసు డిపార్టుమెంటు యొక్క పాత్ర స్పష్టముగా ఆపరేషన్ టేబిల్ పైన అన్ని పొట్ట విచ్చినట్టుగా స్పష్టంగానే కనబడుతుంది. ఎవరూ కూడ తమ స్వంత ప్రభుత్వం యొక్క డిపార్ట్‌మెంట్ అని ముఖ్యమంత్రి గారు కూడ అనుకోరని నేను అనుకుంటున్నాను. అనుకోకూడదు. పరంపరంగా వచ్చిన పోలీసు డిపార్ట్‌మెంట్. నిజాం నవాబే కాదు. అంతకుపూర్వం నుంచి ఫ్యూడల్ సమాజం నుంచి సాంప్రదాయాలను అంది పుచ్చుకొని పోషించుకుంటూ అందులో పుట్టి పెరిగిన పోలీసు డిపార్ట్‌మెంటు. సామ్రాజ్యవాదుల వలస వాదంలో ఈ దేశం ప్రజాసామాన్యము నంతా శత్రువులుగా భావించి 7-00 p.m.
ఎవరిని పడితే వారిని సర్వ నాశనం చేయడానికి ఆయుధంగా, హింసకుఆయుధంగా ఉపయోగించిన పోలీసు డిపార్ట్‌మెంట్ వారసత్వాలు వీరికి ఉన్నాయి. ఈ మధ్య కాలంలో అంతర్జాతీయంగా దేశంలో పెట్టుబడి దారీ సమాజం తరువాత వచ్చి వంటి పరిణామాల వల్ల కూడ దీనని ఉపయోగించుకొని వారివారి స్వార్థాలు వారివారి అవకాశాలు దక్కించుకోడానికి కూడ ఉపయోగించుకొన్నటువంటి దుష్ట సాంప్రదాయాలు కూడ ఈ డిపార్ట్‌మెంట్ నెత్తి మీద ఉన్నాయి ఇవన్ని స్పష్టంగా కనబడుతున్నాయి. ఇతర డిపార్ట్‌మెంట్స్‌లో లేవు అని కాదు. మన ముందుకు చర్చకు వచ్చి చాల ఏల్‌నరబుల్ డిపార్ట్‌మెంట్. చాల ముఖ్యమైన డిపార్ట్‌మెంట్. చాల గురుతర బాధ్యత గల డిపార్ట్‌మెంట్. అంతా ఆ డిపార్ట్‌మెంట్ వారి పైన వున్నది. ఈ కేసులో ట్రయల్ చేయడం ఈ మచ్చుతునక చాలదా? రమేజాబీ పై సాగిన దుర్మార్గం, హింస, దౌర్జన్యం. ఇద్దరు యిన స్పెక్టర్లా, ఒక యినస్పెక్టరా, యిద్దరు కానిస్టేబిల్సా, ఒక హెడ్ కాన్‌స్టేబుల్ ఒక డాక్టరా యిందులో యిన్‌వాల్వ్‌అయిన వారు ఎంతమంది కాదు. ఆరుగురో ఏడుగురో నిందితులు వీరు నిందితులు కారని గుండెమీద చెయ్యివేసుకొని చెప్పడానికి ఎలాంటి ఆస్కారం లేదు. ఈ నిందితులపై కమిషన్ రిపోర్ట్ వచ్చినది. కాబట్టి వెంటనే అరెస్ట్ చేసి సస్ పెండ్ చేసి జైలులో కుక్కి పారేయాలని, కుక్కి పారేయకపోతే వీలులేదని చెప్పడానికి నేను తయారుగా లేను. వెంటనే ఎంక్వయిరిచేయాల్సి ఉంటుంది. అన్ని సిస్టమ్స్‌తో పాటు జుడిషయల్ సిస్టమ్ కూడ సాంప్రదాయ సిద్ధంగా వచ్చినది. ప్రజా జీవితాన్ని నూతన వెలుగులలో నూతన పద్ధతులతో నూతన వెలుగులలో తీర్చి దిద్ది కొత్త సమాజాన్ని వృద్ధిచేయడానికి, విర్మించడానికి ఉపయోగించే టటు వంటి. జుడిషయరి సిస్టమ్ కాదు మనమంతా నేర్చుకొన్నటువంటి ఈ కూడా పేర్ల రంగరిగిన పరుగుపాత పెట్టిన విద్య. తేరాన్ని డిఫాంచి ప్రిమెచ్ చేయడానికి అవసరమైన నిభంధనలు విధులు యిందులో లేవు. నేరం జరిగితే బియాండ్ ఆల్ రీజనబుల్ డౌట్ ప్రూవ్ అయితే అప్పుడు వీరువచ్చి శిక్ష తీసుకొనిచేసే బూర్జువా జుడిషియరి సిస్టమ్. ఈ నాడు చెన్నా రెడ్డిగారికి అదే వున్నది. దాని వెలుతురులోనే కమిషనర్ గారు అలోచించారు. దాని పరిధిలోనే మార్గ సమాధానం యిస్తున్నారు. ఈ చట్టాన్ని బట్టే నేను మీతో వాదిస్తే ఒప్పు కుంటారు. లేకపోతే లేదు. ఈ బూర్జువా జ్యూడిషియల్ ప్రొసెస్స్ తొలగించి నేవీ

నిజమైన సోషలిస్ట్ జూరిస్ప్రుడెన్స్ వస్తే తప్ప, నూతన పద్ధతులలో నూతన పునాదులపైన క్రొత్త సిస్టమ్ వస్తే తప్ప యింకేమి సాధ్యం కాదు. మేము ఏమి చేయాలి అని ముఖ్య మంత్రిగారు చెపుతారు. ఈ పరిధులలో మెకానికల్‌గా ఆలోచించే కంచె సాహసంతో ఈ అధికారిపైన చర్య తీసుకోలేదు. ఒకరిపైన చర్య తీసుకోబోతున్నాము అన్నారు. డిపార్టుమెంటు ఎంక్వయిరీ అన్నారు, మిగతా వారిపైన కూడ డిపార్టుమెంటల్ ఎంక్వయిరీ చేసి అవసరమైన ఎఫ్ ఐ.ఆర్ యిస్యూ చేసి వారిని ఎరుస్టు చేసి వారి పైన కేసులు పెట్టడానికి అవసరమైన సమయం వున్నది ఈ సిస్టమ్ పరిధిలో కూడ అవకాశాలు ఉన్నాయి. కాని మళ్లీ ఏమి చేస్తున్నారు. ఈ సిస్టమ్‌లో ఉన్న బలహీనతను అసరాగా చేసుకొని ఈ నిందితులను కొంతకాలం రక్షించడానికి, కొంత కాలం తప్పించుకొని తిరగ డానికి, మరొక రకంగా దొడ్డిదారిలో అనేక ప్రయత్నాలు. ఇంకాకొన్ని ప్రయత్నాలు చేసి రమేజాబీ పైన ఈ గడబిడలో మసిపూసి మారేడుకాయ చేసి దిగజార్చే పద్ధతులు కనబడుతున్నాయి. కాబట్టి ఏ పరిస్థితులలో కూడ నిందితులు ఏ మోతాదులో వారు నిందితులో ఆ మేరకు వారి పైన తగిన చర్య తీసుకో డానికి అవకాశం వున్నది. ఈ పరిస్థితులలో కూడ తీసుకోవచ్చు ఆది మాత్రం తప్పించుకోడానికి వీలు లేదు. ఆలస్యం జరుగుతున్నది. డిపార్టు మెంటల్ ఎంక్వయిరి అంటే మేము అడగడానికి లేదు. జరుగుతున్నది. సాగుతోంది. తరువాత ఎఫ్.ఐ.ఆర్ యిస్యూ చేయాలి. ఆ తరువాత పోస్టుమోన్ మెంట్ తప్ప యింకేమీ లేదు. ప్రజల చైతన్యానికి, బైట ఈ గందర గోళంతో బాధ పడుతున్నటువంటి ప్రజా సామాన్య జీవితాన్ని, ప్రజాస్వామ్య వాదుల అభిప్రాయాలను సంతృప్తి పరచడానికి, వాళ్ల లో ఈ దేశం ముందుకు పోయే కార్యక్రమాల పట్ల విశ్వాసం కలిగించాలంటే ఏ విధంగా కూడ ఈ పద్ధతులు సంతృప్తి పరచకుండా వారందరిలో అనుమానాన్ని. మరింతగా కల్పించే విధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయి తప్ప ప్రభుత్వ చర్యలు సాహసంగా ధైర్యంగా అన్యాయాన్ని ఆరికట్టే విధంగా ఉన్నాయని అనడానికి వీలులేని పరిస్థితి ఈ నాడు ప్రభుత్వం కల్పిస్తున్నది. అందుకొరకే వీరిపైన కఠిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. నాకు తెలుసు. చర్చించటానికి తయారుగా లేను. అనేక కథలున్నాయి రమేజాబీ చుట్టూ. నందికొట్కూరు నుంచి యిక్కడికి తీసుకొని వచ్చారు. చాల తెలివైన పోలీసు అధికారులు. డిటెక్టివ్స్. వారు చెప్పే కథలన్నీ, యిక్కడ వారు యిందులో చేస్తున్న కథలు వింటేనే కర్ణానందంగా రెండు గంటలు వినవచ్చు. చాల జాగ్రత్తగా చాల నిర్దుష్టంగా, యుక్తితో కూడిన పద్ధతులలో అనుభవశాలురైన యినస్పెక్టర్స్ కూర్చుని ఒక స్టోరి తయారు చేస్తున్నారు. వింటున్నాము. ఆ కథలు యిక్కడ నేను వినివించడానికి తయారుగా లేను. చాల విచిత్రంగా ఉన్నాయి. మళ్ళీ రమేజాబీ ముగ్గురు అమ్మాయిలను తీసుకొని హైదరాబాద్ వచ్చినది. అందులో యింకో ఆమె రమేజాబీ వున్నది. రెండవ అమ్మాయి పేరు పేరీం. మూడవ అమ్మాయి రంగమ్మ. హిందూ ముస్లిమ్ ఐక్యత. ఈ ముగ్గిరి వివరాలు బాదగ్గర ఉన్నాయి. వీరి తల్లి దండ్రులు, చుట్టు ప్రక్కల వారో, దగ్గరవారో,

దాయాదులో వారు రమేజాబీ లాంటి పరిస్థితులలో వున్నవారే. కొద్దోగొప్పో తమ తమ తేడాలు. 9 సంవత్సరాలు అమ్మాయి మొదలుకొని 16 సంవత్సరాలు, 14 సంవత్సరాల అమ్మాయిలు ఉన్నారు. ఈ వాతావరణంలో ఈచర్చలుఈ గోష్ఠి అంతా వారు వింటూనే ఉన్నారు. చూస్తూనేవున్నారు మధ్యాహ్నం ఒంటిగంటకు నందికొట్కూరునుంచి బయలుదేరి హైదరాబాద్ చేరుకున్నది. ఆమె తల్లి, తల్లి తల్లి సాగనంపారు. ఒక ఖయన పెద్ద మనిషి ఆమీద్ పాషా. డాక్యుమెంటరి రైటర్. హైదరాబాద్ నుంచి రమేజాబీ అమ్మమ్మ దగ్గరకు వెళ్ళి నీమనుమరాలి గురించి పెద్ద పిక్చర్ తీయబోతున్నారు. హైదరాబాదులో ఆమె గురించి డిమాండ్ ఉన్నది. ఆమెను పంపిస్తే డబ్బు వస్తుందని ఆకర్షణ చూపించడం వల్ల ఆమెను తయారు చేసి బస్ స్టాండ్‌కు వచ్చి నందికొట్కూరు నుంచి బస్ ఎక్కించి హైదరాబాద్ సాగనంపారు. హైదరాబాద్ చేరుకోగానే ఈ కథ అల్లినారు. ఈ ముగ్గురు అమ్మాయిలు, ఆమె పైన యిన్‌వెస్టిగేషన్ సాగుతున్నది ఇప్పుడు కైలులో పెట్టారు. ఈ అమ్మాయిలతో మాట్లాడినవారు నాకు తెలుసు. నాకు రిపోర్టు యిచ్చారు.అనేక అనుమానాస్పదమైన పరిస్థితులుఉన్నాయి. అనిమనవిచేస్తున్నాను. ఈసాంఘిక దురాచారాన్ని, ముక్తదర్ కమీషన్ ద్వారా వచ్చిన వాతావరణాన్ని ఎదిరించి నిజమైన మన యొక్క స్థాయిని, ప్రభుత్వం యొక్క శాధ్యతను ప్రజల పట్ల ప్రభుత్వం చేపే కార్యక్రమాలను యింకా మంచిగా ఆర్డం చేసుకొని ముందుకు పోవాలంటే ఈ పద్ధతులు, ఎవరైనా పోలీసు ఆఫీసరు పెట్టిన ఆలోచన గాని సరైన ఆలోచన మాత్రం కాదు. ఇదంతా నిజం కాదు, ఆబద్ధం అని చెప్పడానికి తయారుగాలేను. నాకు తోచిన భావాలు చెప్పవలసిన అవసరం వున్నది. చెపితే మంచిదని చేపుతున్నాను. ఒక స్టోరీకి యింతో సారీ వద్ధతులలో తయారు చేసి ముందుకు పోయి అసలు శాధ్యతలను అసలు సమస్యలను విస్మరించడానికి వీలు లేదు. ఇవ్వాళ రమేజాబీ ఉదంతం ద్వారా ముక్తదార్ కమీషనర్ పరిశీలన ద్వారా వచ్చినటువంటి విషయాలను మన ప్రభుత్వం యింతకంటే ఎక్కువ చొరవతో యింత కంటే ఎక్కువ సాహసం, ధైర్యంతో, సాంఘిక దృష్టితో నిందితులపైన కఠినమైన చర్యలు తీసుకొన్నట్లయితే ప్రజలు కళ్లతో చూచినట్లయితే, చెవులతో విన్నట్లయితే అప్పుడు మంచి ఉద్దేశ్యాలు వస్తాయి, వాళ్లలో మంచి పరిణామాం వస్తుంది తప్ప యింతో విధంగా కాదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం ముక్తదర్ కమిషన్ చూపించిన మౌలికమైన అంశాలను అంగీకరిస్తున్నామని కాగితం పైన చెప్పారు గాని ఆచరణలో అంగీకరించలేదు. అమలు పరచలేదు. సాచివేస్తున్నారు, దాటవేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అనే అనుమానాలు ప్రజలలో ప్రబలంగా ఉన్నాయని ఈ సభవి ప్రభుత్వం వెంటనే మార్చుకొని కఠినమైన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

7-00 p. m.

(శ్రీ) గౌతు లచ్చన్న :—అధ్యక్షా, ముందుగా నేను యీ యొక్క రిపోర్టు యీ రిపోర్టులోని విషయాలపైనే మాట్లాడదామనే తలంపుతో ఉంటిని. కాని, సభ గౌరవసభ్యులు కొంతమంది యిందులో జనసంఘ్, జనతాపార్టి రాజకీయ పార్టియో

జనాలిను దృష్టిలో పెట్టుకొని, అవసరమైన విమర్శలు, ఆరోపణలు చేసినది అని ఒక అవసరమైన ఆరోపణ చేయడం జరిగింది. అందువల్ల దానికి నేను కొద్దిగా మనవి జేసుకోవాలి.

అధ్యక్షా, మనకు తెలుసు, ముఖ్యమంత్రిగారికి, అందరికి తెలిసిన విషయమే. ఇది మార్చి 31 వ తేదిన జరిగింది- యీ దుస్సంఘటన-తెల్ల వారు ఝామున మన శాసనసభలో చర్చించుకున్నాం. 81 న కాల్పులు జరిగినవి. ఒంటవ తేదిన కాల్పులు జరిగినవి. రెండవ తేదిన కాల్పులు జరిగినప్పుడు -తమకు తెలుసు నేను గాని, ఆనాడు మన జనతాపార్టి అధ్యక్షులయిన విశ్వనాధంగారు గాని, మేము ఢిల్లిలో మా జనతా పార్టి సమావేశం సందర్భంగా, అత్యవసరంగా వెళ్ల వలసి రావడం వల్ల, మూడవ తేదిన అక్కడ మాకు జనతా పార్టి కేంద్రనాయకులతో సమావేశం ఉన్నప్పటికి, మధ్యాహ్నం రెండు గంటలకు యీ వార్త రేడియో ద్వారా, యితరతా తెలుసుకున్న వెంటనే హుటా హుటిన మేము ఢిల్లి నుంచి వరుగున రావడం, ప్రతిపక్ష పెద్దలందరితో-ఆనాడు వున్న వారందరితో మేము వెనువెంటనే ఒకరి ప్రమేయం, ఒకరి జోక్యం, ఒకరి సలహా లేకుండానే ప్రతిపక్ష వారందరం సమావేశం కావడం, దేశంలో తెల్ల వారేసరికి ఎన్ని కాల్పులు జరుగుతాయో, ఎన్ని ప్రమాదాలు జరుగుతాయో-అని ఆనాడు ఆ విధంగా దేశంలో వాతావరణం వున్న సందర్భంలో-తమకు యివన్నీ తెలిసిన విషయాలే వాటన్నింటినీ పురస్కరించుకుని మేము చర్చించుకున్నాం ప్రభుత్వం మమ్మల్ని పిలిస్తేనే వెళ్ళాలి, లేకపోతే వెళ్ల కూడదు. అనే ప్రమేయం పెట్టుకోకుండా ప్రతి పక్షపార్టీలు అన్నీ, అందరు ఏకగ్రీవంగా ఒక నిర్ణయం తీసుకుని. మా అంతట మేముగా ముఖ్యమంత్రిగారికి ఫోన్ చేసి-ఈ విషయంలో తెల్ల వారేసరికి రాష్ట్ర మంతటా కూడా సమ్మెలు చేయడానికి సిద్ధంగా ఉన్న సంగతి తమకు తెలుసు, అటు గుంటూరు నుంచి విశాఖపట్నం వరకు, యిటు ఆదిలాబాద్ వరకూ అన్నిచోట్లా కూడా సమ్మెలు చేయాలని యీ దుర్మార్గంవల్ల ఆంధ్ర ప్రదేశ్ లోని ప్రజానీకం యావత్తు కూడా తమ తీవ్రమైన అసమ్మతిని ప్రకటించడానికి సిద్ధమై వున్న సందర్భంలో, ఆ పరిస్థితిని చక్కబెట్ట వలసిన బాధ్యత ప్రభుత్వంతో బాటుగా మాపై కూడా వున్నదని మా అంతట మేము తీర్మానం చేసుకుని, సంప్రదించడానికి వస్తున్నామని మాఅంతట మేము కబురు చేసిన విషయం ముఖ్యమంత్రిగారు కూడా కాదు అనడానికి వీల్లేని సత్యమని నేను యీ నాడు ప్రత్యేకంగా చెప్పవలసిన పని లేదు. అది జరిగింది. ఆనాడు మేము బాధ్యతగా వహించామో, రాజకీయంగా వ్యవహరించామో-రాజకీయంగా వ్యవహరించి వున్నట్లయితే పరిస్థితుకు ఎట్లా వుండేవి అన్నది వేరే విషయం, అది యిప్పుడు అనవసరం, అందులోకి నేను వెళ్ల దలచుకోవడంలేదు. తమకు తెలుసు, ఈ మధ్య ఢిల్లీలో యిద్దరు చనిపోయి నందుకు, ఆదుర్మార్గానికి దేశమంతటా కూడా, ప్రపంచమంతటా కూడా, ప్రజ లందరూ, భారతజాతి యావత్తూ కూడా తమ యొక్క తీవ్రమైన అసమ్మతినిఅనేక రీతులుగా ప్రదర్శిస్తున్నది. ఈ జనతా పార్టి యొక్క పరిపాలన విఫలమైనదని రాజకీయ ప్రచారం చేసుకోవడానికి ఇందిరాగాంధీగారు తిరిగిన సంగతి మీకు తెలుసు ఇందులో రాజకీయ ప్రయోజనం ఎవరు చేసుకుంటున్నారు ? అనేది కొంచెం అర్థం

చేసుకోవాలి అని వినయ పూర్వకంగా మనవిచేస్తున్నాను. అందుచేత రాజకీయ ప్రయోజనం అని అంటే –దాని సంగతి వేరు, అంతేగాక, యిందులో, మనగౌరవ సభ్యులు వెంకటాస్వామయ్యగారు పొలిటికల్లీ మోటివేటెడ్ యీ జనతా పార్టీ వారు అని వాఖ్యానం చేస్తున్నారు. ఇది పొలిటికల్లీ మోటివేటెడ్ అని కమిషనర్ వారు తీర్పు యిచ్చారు అని ఒక పేరా చదివి వినిపించారు. ఆ పేరా నేను మరొక సారి చదువుతాను. దాని అర్థమేమిటో తమరే చెప్పాలి. నేనుయస్.యస్ యల్. సి ఆఫీసర్స్; వారు న్యాయవాది, తమరు న్యాయవాది, వారి అర్థమే తప్పో, నా అర్థమే తప్పో తమరే చెప్ప వలసి ఉంటుంది.

There is not only enough evidence but it is an admitted fact that the body of the deceased was brought the Police Station by Malan Bee and Rameeza Bee on the advice of the neighbours at 4-30 p.m. on 30th March, 1978 and it was not at all politically motivated. పొలిటికల్లీ మోటివేటెడ్–దీనికి వర్తిస్తుందా? వారు పొలిటికల్ మోటివ్ తో డెడ్ బాడీ తేవడం లేదని కమిషన్ ప్రకటించిన అభిప్రాయమని నాకు వున్న స్వల్ప జ్ఞానంతో నేను అర్థం చేసుకుంటున్నాను. ఇందులో పొలిటికల్ మోటివ్ వున్నదని మీరు చెబుతారా? చిత్రవిచిత్రమైన వ్యాఖ్యానాలు చేస్తున్నారు; రాజకీయాలు తెస్తున్నారు వెంకటాస్వామయ్యగారు యువకులు, న్యాయవాది. మంచి భవిష్యత్తువున్నవారు, వారు యిటువంటి వ్యాఖ్యానం చేసి ముఖ్యమంత్రిగారి మన్ననలు పొందదలచుకుంటే వాకు అభ్యంతరం లేదు:

(శ్రీ) కె. వెంకటరామయ్య:—నేను అన్నది వారు సరిగా అర్థంచేసుకున్నట్లు లేదు.

(శ్రీ) గౌతు లచ్చన్న:—దీనికి ఆయన చెప్పిన అర్థం కరెక్టా, నేను చెప్పిన అర్థం కరెక్టా అన్నది అధ్యక్షులవారే చెప్పాలి.

(శ్రీ) కె. వెంకటరామయ్య:—కోర్టులో ఫైల్ చేసిన ఎఫిడవిట్ దయచేసి వారిని చదవమనండి.

(శ్రీ) గౌతు లచ్చన్న:—అదేకాదు, కలెక్టరు రిపోర్టు కూడా తెచ్చారు. అది కూడా చదివి వినిపిస్తాను. వారు చెప్పినదానికే వస్తున్నాను దానికి రాకుండా నేను వెళ్ళిపోను, ఇక్కడ మా జనతాపార్టీ శాసనసభ్యులు నరసింహారెడ్డిగారు ఇచ్చిన స్టేటుమెంట్ పై వారు–రాజకీయాలు–అంటున్నారు. అధ్యక్షా, దాని గురించి మీకు నేను ఒకటి మనవిచేయాలి. నరసింహారెడ్డిగారు మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని విచారించండి, అని అడగడంలో తప్పు వున్నదని, రాజకీయం వున్నదని వారు భావిస్తున్నారు. నరసింహారెడ్డిగారు కమిషన్ దగ్గర–హోం మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని విచారించండి. సమన్ చేసి విచారించమని ఒక ప్రతిపాదన పెట్టారు. ఆ ప్రతిపాదనపై వారు–నేను పెట్టించే అవకాశం లేదు. వారి రిఫరెన్స్‌లో భాగం కాదు, కాబట్టి వారిని విచారించే పోక్కువులేదు, అని కమిషన్ దానిని తిరస్కరించారు. దానికి వీరు–రాజకీయ దురుద్దేశంతో హోంమంత్రిని, ముఖ్యమంత్రిని రాజకీయంగా, అప్రతిష్ఠపాలు చెయ్యడానికి నరసింహారెడ్డిగారు యీ ప్రతిపాదన తెచ్చారు అని

చెబుతున్నారు. అధ్యక్షా, తమకు నేను ఒకట మనవిచేస్తున్నాను. ఈ ఆర్.డి.ఒ. గారు కలెక్టరు గారికి ఒక రిపోర్టు యిచ్చివున్నారు. ఆ రిపోర్టులో ఒక భాగం నేను చదివి వినిపిస్తాను. ఇది కూడా పొలిటికల్ గానే యిచ్చారని వారు అభిప్రాయ పడినా నాకు అభ్యంతరం లేదు.

The hon'ble Home Minister requested her (Ramizabee) to speak. Then she narrated before the Minister that she and her husband went to see a picture late in the evening and were returning in a cycle rickshaw. At a place her husband stopped and has just gone to pass urine. But the police constables did not hear her words and took her to the police station at 3 a.m. She further stated, that in the police station she was undressed and she was beaten with a stick and after sometime she was asked to dress up and one person came to her room where she was kept and had a forcible sexual intercourse. ఈ స్టేట్‌మెంట్ హోం మినిస్టర్ గారి ముందు రమీజాబీ యిచ్చింది. ఆర్. డి. ఒ. గారు కలెక్టరుగారికి ప్రాసినపుడు, ఒకసారి హోం మినిస్టర్ గారిని పిలిపించమని అనడంలో తప్పు వుందని అంటారా? ఇందులో రాజకీయం వున్నదంటారా? నా కైతే అర్థం కావడం లేదు. ఆ రిపోర్టు మాజిస్టేరియల్ ఎంక్వయిరీ గురించి వేసిన ఆర్. డి. ఒ. గారు కలక్టరు గారికి ప్రాసి యిచ్చిన రిపోర్టు, ఈ రిపోర్టులో వారు స్పష్టంగా చెప్పారు. అంతేకాదు. One of the earlier statements made by Rami zabee to any responsible person, appears to be the Home Minister Mr M.M Hashim who according to R D O, Ramarao was on the track for Ramizabee on 30th evening ఇది ఆర్.డి ఒగారు యిచ్చిన రిపోర్టు, 30 సాయంత్రం మన హోం మినిస్టర్ గారు రమీజాబీ ఎట్లావున్నదో, ఆమె ముఖం చూడ్డామని వారు తిరిగి పట్టుకున్నారా? వేక ఎందుకు పట్టుకున్నారో వారికి తెలియాలి, నాకు తెలియదు. ఇది ఆర్.డి ఒగారు యిచ్చింది ఇది రాజకీయ మైన రిపోర్టు అంటారా? కమిషన్ ఒక విషయం విచారణ చేస్తున్నప్పుడు, ఆ కమిషన్‌కు సాక్ష్యం చెప్పడానికి ఫలానా వ్యక్తులను సంపూర్ణంగా విచారణ చేయడం అవసరం, ఫలానా వారిని కూడా పిలిస్తే మీకు పూర్తి నిజం తెలుస్తుంది అనే ప్రతివాదన చేశారు. అందుకాయన నా రిఫరెన్స్‌లో లేదు అన్నారు. దీనిని రాజకీయం అంటారేమిటీ? ఈ విషయంలో మీకు రాజకీయ ఉద్దేశాలు వుంటే, దాని చరిత్ర పేరు, మేము ఇక్కడ రాజకీయ ప్రతినిధులుగా పనిచేస్తున్నామా లేక లోకసభలో ప్రతిపక్షంలాగా పనిచేస్తున్నామా, అనేది కొంచెం అర్థం చేసుకోవాలి ఇప్పటికి ఆరు నెలలే అయింది, యింకా భవిష్యత్తు చాలా ముందు వున్నది.

7-20 p m.

శ్రీ కె. వెంకటస్వామయ్య:—థెరిటన్ చేయకూడదు. ముందున్నదని థెరిటన్ చేస్తే ఎట్లా?

శ్రీ గౌతు లచ్చన్న:—ఇంకా చాలా కాలం ఉంది అంటే అది బెదిరింపా? వారి వద్ద నేను పాఠాలు నేర్చుకోవలసిందే, వారు ఏమైనా చెప్పినా వెళ్లి నేర్చుకుంటాను, ఇందులో న్యాయాన్యాయాలు పరిశీలించండి హోం మంత్రిగారి విచారణకు పిలవాలి అనడంలో రాజకీయమైన కుట్ర ఏమీ లేదు. వాస్తవం

తెలుసుకోడానికి కమిషను వేసారు కదా. ముక్తదర్ కమిషను వారు వాస్తవం తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందనే మా ఉద్దేశం. ఈ సంఘటన జరిగి ప్రజలలో ఉద్రేకాలు పెచ్చినప్పుడు జుడిషియల్ ఇన్వెస్టిగేషన్ చేయించడం చాలా హుందాగాను గౌరవంగాను ఉంటుంది, ఉన్నతమైన న్యాయస్థానానికి చెందిన జడ్జి చేత విచారణ చేయిస్తే వాస్తవం బైటపడుతుందని మేమువెప్పినప్పుడు ముఖ్య మంత్రి గారు అంగీకరించినందుకు అందరం సంతోషించాము. మత దురభి ప్రాయాలు ఎవరికి రాకూడదనే ఉద్దేశంతోనే ముక్తదర్ గారిని ముఖ్యమంత్రి గారు కోరినారని నా నమ్మకం. ఆయనను నియమించారు. ముక్తదర్ గారికి రాజకీయ పార్టీల మీద అభిమానమా : ఆయన స్టూడెంటుగా ఉన్నప్పుడు ఎక్కడయినా అధికారములో ఉన్న పార్టీని ఎదిరించి సమ్మెలలో పాల్గొన్నారేమో నాకు తెలియదు. ముఖ్యమంత్రి గారికి తెలియాలి తెలిస్తే, వారు రాజకీయ ఉద్దేశాలతో రిపోర్టు వ్రాయించారని మేము అనుకోము. ఇప్పటికి అదే నమ్మకం. తనకు రిఫరెన్స్‌లో లేనిదే టెక్నికల్ కారణంచేత హోం మంత్రిని ఆయన పిలువ నక్కరలేదని నిర్ణయించారు. మంచిది. పిలిచి ఉంటే బాగుండేదని ఇప్పటికి మా నమ్మకం, ఇందులో తప్పు ఏమి ఉంది ? పోలీసు స్టేషన్లకు సంబంధించి At the police station Smt. Rameeza Bee was raped on the intervening night of 29th/30th March, 1978. ఇవన్నీ ఆయన ఫైండింగ్స్. ఎక్కువ కాలం హరించడం నాకు ఇష్టం లేదు. ఎంతో హుందాగా ప్రజాస్వామ్య ధర్మ సాంప్రదాయాన్ని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రిగారు ఈ విచారణకు ఒప్పు కున్నారని నానమ్మకం. వారి రిపోర్టు వచ్చిన తరువాత, ఇంతకు ముందే పెద్దలు చెప్పినట్లుగా, The Government have accepted the findings of the Commission and decided to take further action as indicated below అని ఎంతో గౌరవమైన పదం వ్రాసి దాని క్రింద హింసపాములు, వంగ నామాలు పెట్టే భాష ఎందుకు వాడారో తెలియదు సుందరయ్య గారు, అన్నపురెడ్డి గారు. శ్రీరామమూర్తి గారు, రాజేశ్వరరావు గారు పెద్దలం దరం చక్కగా ఎక్స్‌ప్లెయిన్ చేశారు. హైకోర్టు జడ్జి కమిషనుగా కూర్చుని విచారి చి ఫైండింగ్ ఇచ్చిన తరువాత డానిని అంగీకరించినామని మీరు చెప్పిన తరువాత మరల ఇన్వెస్టిగేషన్ ఏమిటి ? ఇంక్వైరీ ఏమిటి ? ప్రొసీజరు ఫాలో కాకూడదని నేను చెప్పడం లేదు. ప్రొసీజరు ఫాలో కావచ్చును. కాని మీరు రిపోర్టును అంగీకరించినప్పుడు అందులో ఎవరినైతే నేరస్థులుగా ముక్తదర్ గారు పేర్కొన్నారో వారిని వెంటనే సస్పెండ్ చేసి వారిపై ప్రాసిక్యూషన్ లేక్ చేయడానికి ఏ ప్రొసీజరు అడ్డురవస్తున్నదో నాకు తెలియదు. అటువంటి ప్రొసీజరు ఏదైనా ఉంటే చెప్పండి. హైకోర్టు జడ్జి పరిశీలించి విచారించి ప్రైమా ఫేసీ కేసు ఉందని ఎస్టాబ్లిష్ చేసిన తరువాత ఆయన ఈ విష యాలు పరిశీలించి చెప్పి ఉంటే బాగుండేదని గౌరవ సభ్యులు వెంకటేశ్వరరావు గారుచెప్పారు. ఆయన న్యాయవాదులు అనుకుంటాను. క్రిమినల్ కేసులు చాలా మందిమీద తప్పించి ఉంటారనుకుంటాను. నాకు తెలియదు. వారు చాలా చక్కగా ముఖ్యమంత్రి గారు ఈ రిపోర్టును యాక్సెప్ట్ చేసి ఉండవలసింది కాదని యాక్సెప్ట్ చేయడంలో ముఖ్యమంత్రి చాలా తప్పు చేసాడని ఆయన చక్కగా

కేసు బిల్డ్ అప్ చేసారు. వారికి ఉన్న కారణాలు బట్టి వారికి ఉన్న భోగట్టా బట్టి వారు అట్లా చెబితే చెప్పవచ్చును.

Sri V. Venkateswara Rao :— Point of order, Sir.

నేను చెప్పిన దానికి వారు చెప్పే ఇంటర్ ప్రిటేషన్ చాలా తప్పు. రిపోర్టును యాక్సెప్టు చేయరాదని నేను అనలేదు. నేరస్థులకు శిక్ష ఇవ్వవలసిందే. ప్రొఫెసర్, ఫారెన్సిక్ మెడిసిన్ స్వయంగా నేరం చేసారా, వారిని మిగతా వారిని సమాన స్థాయిలో చూస్తే అదే శిక్ష ఇవ్వాలంటే అది న్యాయమైనది కాదు. ఆయన పార్టీ పాటు లేదని డిఫెండ్ చేసాను.

7-30 p. m. శ్రీ గొతు లచ్చన్న :— నేను చెప్పిన ఇంటర్ ప్రిటేషన్ తప్పు అని ఆయన చెప్పిందే ఒప్పు అని చక్కగా చెప్పారు. వారు చెప్పిందే కరెక్టు అని అంటున్నారు. అదే నేనూ అంటున్నాను మొత్తం మీద సభకు డాక్టరు గురించి చెప్పారు. ఆయన ఎవరో నాకు తెలియదు రక్షక భటులు అనేది తెలుగు పదం. వారు రక్షించడానికి భటులా, భక్షించడానికి భటులా అనేది ప్రశ్న. పోలీసులు మొరేల్ పడిపోతున్నది, దానిని పెంచాలి అంటున్నారు పెంచవలసిందే. ఏ విధంగా పెంచ గలుగుతారు ? ఇటువంటి అరాజకాన్ని అవినీతి చర్యలు కప్పిపుచ్చి మొరేల్‌ను పెంచగలరా, నీతిని స్థాపించగలరా అని నా సూటి ప్రశ్న. రమీజాబీని తరువాత అరెస్టు చేయడం గురించి ఇప్పుడే చెప్పారు. ఆమె తిరుగుబోతు, వ్యభిచారి. వ్యభిచారం దోషమే. ఐతే అది ఒక్కరివల్లనే అవుతుందా ? ఏ స్త్రీ ఐనా తనంత తానే వ్యభిచారం చేసుకుంటుందా మన వంటి పురుష రక్షాల సంబంధం లేకుండా ? అటువంటి వారిపై చర్య తీసుకున్నారా? ఎందుకు తీసుకోలేదు ? ఒక అమాయకురాలైన వేద పిల్లపై ఇటువంటి ఆరోపణ చేయడం కంటె అనాగరికమైన, అవినీతికరమైన, అవమానకరమైన పని మరొకటి ఉంటుందా? కావాలంటే ఇందిరాగాంధీ గారిని రిఫర్ చేసి కనుక్కోండి. ఇంతకంటే అవమానకరమైన పని లేదు, దీనివల్ల బాధ్యత కలవారు ఏ ప్రతిష్టను సాధించుకున్నారు ? ఒక ప్రక్క విచారణ జరిగి హైకోర్టు జడ్జి నుండి రిపోర్టు వస్తుంటే ఆ పిల్ల చెడిపోయిందని మీరు అరెస్టు చేయిస్తే మీరందరూ పెద్ద మనుష్యులయిపోతారా ? ఇటువంటి పని పోలీసు వారు ప్రభుత్వం సలహా లేకుండానే వేసి ఉంటారని నేను అనుకుంటాను. కాని ప్రభుత్వానికి తెలియగానే పిలిచి చివాట్లు పెట్టవద్దా ? ఉన్న మర్యాద ఊరిలో పోతే మిగిలింది సంతలో పోయిందన్నట్లు ఏమిటి ఈ పని ? దానివల్ల ఏమైనా మీ ప్రతిష్ట పెరిగిందా ? మన రాష్ట్రానికా, ఆంధ్ర జాతికా, పోలీసు డిపార్టుమెంటుకా, ఎవరి ప్రతిష్ట పెంచారని వినయ పూర్వకముగా ప్రశ్నిస్తున్నాను. నీచమైన పని. పల్లెటూళ్ళలో పారాయి శాస్త్రిగి మాట్లాడుకునే పద్ధతిలో ఉంది. రాష్ట్రంలో అందరి క్షేమాన్ని శాంతి భద్రతలను సంరక్షించవలసిన పోలీసు చేయవలసిన పని కాదు ఇది. ఇంత ఇంతటి సిగ్గుమాలిన పని మరొకటి ఉందా ? సినీమాలో చేర్పిస్తాను అని చెప్పి వారిని తీసుకువచ్చిందని ఛార్జి పెట్టారు. ఒకరు నాకు స్వయంగా చెప్పినది ఉంది. ముఖ్యమంత్రి గారికి వ్రాశాను. విశ్వేశ్వర రావు అ సినీమా ప్రొడ్యూసరు చెప్పారు. ఈ రిపోర్టు బైట పెట్టకముందే

ప్రతిపక్ష నాయకుడు బాధ్యత లేకుండా ప్రవర్తించారని నా మీద ఆరోపణ. హైకోర్టులో ఒక మర్డరు కేసులో విచారణ జరుగుతుంటే జంచి మీద ఉన్న జడ్జి ఫలానా తప్పుడు పని జరిగిందని బహిరంగంగా కోర్టులో ప్రకటిస్తే ఆ విషయం ముందుగా చెప్పిన నన్ను అభినందించడం పోయి తప్పు అంటారేమిటి?

వారికి తెలియని భోగట్టా తెచ్చి యిచ్చాను కదా. ముఖ్యమంత్రిగారికి తెలిసివుండవచ్చు. కాబోయే మంత్రులకు తెలియకపోవచ్చు. ఏ సంగతి అయినా విన్నప్పుడు అది అప్రతిష్ట అయిన విషయం కానప్పుడు స్పీకరుగారి ద్వారా సభ ముందు పెట్టడానికి సభ్యులకు హక్కు వుంది అని రూల్స్‌ని చదువుకొని నేను అర్థము చేసుకొన్నది. ఇప్పటికైనా మించిపోయిందిలేదు. ప్రభుత్వము వారు రిపోర్టును అంగీకరించారు ఒక హైకోర్టు జడ్జి యిచ్చిన ఫైండింగ్స్. సి ఐ డి పోలీసు ద్వారా వాటిలోని నిజాలు పరిశీలన చేస్తారు అంటే హైకోర్టుకు యిచ్చిన మర్యాద ఏమిటి? ఈ ప్రభుత్వానికి మర్యాద ఏమిటి? అంతకంటే అవమాన కరమైనవిషయం ఏమి వుంది? ప్రైమా ఫ్రేషీ కేసు వుందని జడ్జి ఎస్టాబ్లిష్ చేశారు. ప్రభుత్వము అంగీకరించినది డౌట్ వుంది ఫర్థర్ విచారణ చేయిస్తాము అని అంటారా అది వేరు ఇన్ రెట్టింగ్ కమిట్ అయినారు దానికి క్రిమ్ బ్రాంచిలో ఒక సెల్ పెడతారట. ఆ సెల్ నుంచి ఏవి వస్తుందో. కాలయాపన చేసుకోవడం ఎందుకు? పోలీసు శాఖ తప్పు చేస్తే గవర్నమెంటు సహించదు. ఏ డిపార్టుమెంటు అయినా కాని. ఎంత పెద్ద ఉద్యోగి అయినా కాని, ఎంత లజ్జాధికారి అయినా కాని తప్పకుండా విచారణ చేసి శిక్షింపచేస్తాము అనే పద్ధతి అవలంబించి ప్రభుత్వ ప్రతిష్టను పెంచుకోండి. ఆత్మ విశ్వాసము పెంచండి. చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నము చేసి ఇంకొక 80 తప్పులు చేయకండి అంతకంటె అవమాన కరమైన పని వున్నదా? ఈ విషయములో The Government have accepted the findings of the Commission and decided to take furthtr action as indicated below: కామాలు, ఫుల్ స్టాపులు పెట్టి కత్తిరింపులు చేయవద్దు. ఎవరైతే బాధ్యులని ఎస్టాబ్లిష్ అయినదో వారిని సస్పెన్షన్ పెట్టి, ప్రాసిక్యూషన్ లాంచ్ చేయాలని ఆర్డర్సు జారిచేసినందు వల్ల దేశములో శాంతిభద్రతలను రక్షించడానికి దోహదకారి అవుతుందని మనవి చేస్తున్నాను.

డాక్టరు యం. చెన్నారెడ్డి:—అధ్యక్షా, ఈ రిపోర్టుపైన 8 గంటల సేపు చర్చ జరిగింది. చాల విషయాలు గౌరవ సభ్యులు చెప్పారు. నిజానికి ఓవర్ సింప్లిఫై చేసే ఉద్దేశ్యము నాకులేదు. ఆమెను ఎట్లా పట్టుకు వచ్చారు. ఏమి చేశారనే విషయం చర్చకు సంబంధము కాదేమో అనిపించింది. ఈ విషయా లన్నింటిని విచారణకు జుడిషియల్ కమీషన్‌కు అప్పగించాము. వారిచ్చిన రిపోర్టు యిక్కడ వుంది. సాధారణముగా జుడిషియల్ కమీషను రిపోర్టులమ ప్రభుత్వం సరిగా యాక్సెప్టు చేయలేదనే విమర్శలు చాల తక్కువ వుంటాయి. వుంటాయో లేదో వాకు తెలియదు. వున్నా తక్కువ వుంటాయని అన్నిస్తోంది. గౌరవనీయులైన ముక్తదర్ గారు చాల ఓపికతో, కష్టపడి ఎన్నో వివరాలు విని జాగ్రత్తగా రిపోర్టు యిచ్చారు.

వారికి ప్రభుత్వ పక్షాన పబ్లిక్‌గా కృతజ్ఞతలు చెప్పే సందర్భము యింతవరకు రాలేదు ప్రభుత్వానికి వారు రిపోర్టును అందచేయగానే వారికి వ్రాశాను. ప్రభుత్వము అభినందించకున్నా కృతజ్ఞతలు తెల్పుతున్నానని ఒక గౌరవ సభ్యుడు అన్నారు. రిపోర్టు రాగానే వ్రాసి వారికి పంపించాను. బహిరంగంగా చెప్పే సందర్భము రాలేదు. ఈ రిపోర్టులోని మంచి చెడ్డలు, వారి అభిప్రాయాలు, ఆలోచనలు వాటన్నిటిని విమర్శించే సందర్భము వుండదు. బహిరంగంగా ప్రభుత్వ పక్షాన, అసెంబ్లీ పక్షమున కృతజ్ఞతలు ముక్తదర్ గారికి తెలుపుతున్నాను. ఇందులో రెండు మూడు విషయాలపైన చాల లోతుగా వెళ్ళి చెప్పారు కొందరు. సాంఘిక మార్పులు వచ్చాయి. సాంఘిక సమస్యలు వున్నాయి. బూర్జువా భావాలతో వచ్చిన ఆనాటి చట్టాలను ఎన్ని రోజులు పెట్టుకుంటాము, ఆమాట ఈ మాట చెప్పి మా నోరు ఎందుకు కడతారు, పబ్లిక్ ఏమి అనుకొంటున్నది ఆలోచించాలి అన్నారు. వాటిని మార్చాలి. దానికి కూడ ఒక పద్ధతి వుంది. ఈ కేసులో ఈ చట్టము యిట్లా వున్నపుడు మార్చడానికి ప్రయత్నంచేస్తే సరిపోదు ఎవ్వరూ హర్షించరు. గౌరవ సభ్యులందరకు తెలుసు కేంద్ర ప్రభుత్వం ఒక నేషనల్ కమీషన్ పోలీసు గురించి ఏర్పాటు చేసినది. వారు వివరాలు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను కూడ వారు తీసుకుంటున్నారు. యదార్థముగా మన రాష్ట్రమేకాదు. దేశములో ప్రజా జీవనానికి సన్నిహిత సంబంధం వుండేది, ఇండైరెక్టుగా ఎఫెక్టు అయ్యేది ప్రతిభావంతమైన పోలీసు డిపార్టుమెంటే పోలీసుపైన కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. వారిపైన ఎక్కువ బడ్జెటు కేటాయింపు పుందని అయ్యపురెడ్డిగారు అన్నారు. రెండు రూపాయల బడ్జెటు వుంటే దాన్ని గురించి యింత పెద్ద బాధ పడము. సైజును బట్టి, రెస్పాన్సిబిలిటీని బట్టి, ప్రొపోర్షన్‌ని బట్టి కూడ యిది చాల ముఖ్యమయిన దని నేను కూడ ఒప్పుకుంటాను. వారు దీనిని ఎంత బాగా చూసుకొంటే, ఎంత మంచి పేరు సంపాదించుకుంటే అంతమంచిదనియిక్కడ చెప్పాను, బయట చెప్పాను. నేషనల్ కమీషన్ రికమెండేషన్స్ రావాలి. పునాదికి సంబంధించినమార్పులురావాలి.

It is merely a fact finding committee. It has nothing to do with investigation or trial. It is not an investigating or a trial commission. These two are very important points. We should not ignore. పెద్ద కమీషన్‌ని పెట్టారు, ఏమి చేశాడు అంటే ఏమీ చేయలేదని కాదు. అది ప్రాతిపాదికగా వుంది. గౌరవ సభ్యులు సుందరయ్యగారు చెప్పారు. రాజేశ్వర రావు గారు, లచ్చన్నగారు చెప్పారు. అసలు సంగతి ప్రక్కకు పెట్టి పునాదికి పోయిన పరిస్థితి వచ్చింది అది మారనంతకాలము మేము వున్నదానిప్రకారమే పని చేయవలసి వుంటుంది. వెంటనే యాక్షన్ తీసుకుంటే చెన్నారెడ్డి నిరంకుశంగా ప్రవర్తించాడు అని ఎన్నో అనవచ్చును. ఎన్నోసార్లు అవస్థ పడుతూ వుంటాం అది వేరుగా చెప్పవలసిన పని లేదు. రాజకీయాలను గురించి లచ్చన్నగారు అంత బాధపడవలసిన అవసరం లేదు. ఢిల్లీలో వారికి స్వయముగా కార్యక్రమము వున్నా వారు వచ్చారు. వారితోపాటు అందరు ప్రతిపక్షాల

నాయకులు చాల ఔదార్యముతో వచ్చారు. ఈ పూట ఈ సందర్భములో ఈ విషయాన్ని గుర్తుకు తెచ్చుకుని కృతజ్ఞతలు తెల్పుతున్నాను. వెంకట్రామయ్య గారు ఎఫిడవిట్‌లోని కొన్ని పేర్లు, వివరాలు ఇవ్వమని చెప్పారు. కాని అంత కంటె ఏమీలేదు. మీరు ఏమైనా తోడ్పడుతారేమో మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, గౌరవసభ్యులు ఒవేసిగారు ఇప్పుడిక్కడ లేరు. వారు 7.40 p.m. సీరియస్‌గానూ, నాన్ సీరియస్‌గానూ నూట్లాడుతూ వుంటారు అందుకే నేను వాటకన్నిటికి సమాధానం చెప్పను. హోమింగ్‌కి పొమిస్ట్ర్ ఇవ్వటి గుర్తువుందేమో. ఒవేసిగారు హోమ్ మంత్రిగారికి చేయి చూపించుకుని కన్సల్ట్ చేస్తే నాకభ్యంతరం లేదు. అటువంటి మాటలు కాదు, లచ్చన్నగారు ముఖం చూడటానికి వెళ్లాడా అనే మాట అనడం బాగా లేదు. ఏమి జరిగింపో మనవి చేస్తాను. చాలామంది గుంపుగా . .. ...

శ్రీ గౌతు లచ్చన్న :—ఆర్. డి. వో గారు కలెక్టరు ఇచ్చిన రిపోర్టులో హోమ్ మినిస్టరు ఎక్కడ వున్నదో తెలుసుకోటానికి వారంతర్ధానం తిరిగారు అని వ్రాసింది అసత్యం కాదు కదా పోలీసు విచారణ పూర్తవకముందే మంత్రిగారు అమెను కలుసుకోటానికి చేసిన ప్రయత్నాలలో వున్న ఉద్దేశం ఏమిటనేది తెలుసుకోవడంలో తప్పు వున్నదా ?

డాక్టర్ యమ్ చెన్నారెడ్డి :— ఆర్. డి. వో. ఎవిడెన్స్ సరైనది కాదని నేను డిస్‌ప్యూట్ చేయడం లేదు. ఆమె ముఖం చూడటానికి హోమ్ మినిస్టరుగారు పోలేదు అసలు ఏమి జరిగిందో మనవిచేస్తాను. చెప్పడం అనవసరం, అసందర్భం అయినా రికార్డుకు వచ్చినప్పుడు దానిని క్లారిఫై చేయడం కోసం చెబుతాను తప్ప అందులో నాకు డిస్‌ప్యూట్ లేదు. నేను బయటకు పోయినప్పుడు చాలామంది లారీలలో ఎజిటేటెడ్ పీపుల్ నా దగ్గరకు వచ్చారు అప్పుడు నేను గిన్‌ల్యాండ్‌లోనే వుంటూండేవాడిని. నేను ఇంటిలో లేనని తెలియగానే ఎదురుగా హోమ్ మినిస్టరుగారి ఇల్లు, అది వారి అఫిషియల్ రెసిడెన్స్. వుంది కనుక వారు అక్కడకు వెళ్లాయి. చాలాసేపు చర్చించి మీరు పోలీసు స్టేషనుకు రావాలి అని అన్నారు దానికి వారు మంచిది అన్నారు. ఇంతలో నేను తిరిగి వచ్చాను. హోమ్ మినిస్టరుగారు వారి దగ్గరకు వచ్చి ఇలా పోలీసు స్టేషనుకు వచ్చి చూడమంటున్నారు అని చెపితే అంత అవసరం లేదు. పోలీసు అసీనర్స్ చూస్తున్నారు కదా, When you have said that they will be satisfied if you go there. it is well and good పోయిరండి, చూసిరండి అని చెప్పాను, వారు అక్కడకు వెళ్ళిన తరువాత అక్కడివారు రమిజాబీకి బాగా దెబ్బలు తగిలాయి, లేవలేకపోతున్నది, అవస్థ పడుతున్నది మీరు చూడాపోతే ఎట్లా అని అన్నారు. ఇది నేను డిఫెన్స్ కోసం చెప్పడం లేదు. దెబ్బలు తగిలాయి, అవస్థపడుతున్నది అంటే పరామర్శించటానికి వెళ్ళాడు. ఆమె అక్కడ లేదు, డాక్టరు దగ్గర వుంది. అక్కడకువెళ్ళి ఎట్లా వున్నదని అడిగారు. ఆర్. డి.వో. రిపోర్టులోకూడా అదేమాట వుంది. ఇది చేయలేదు. అది చేయలేదు అని చెప్పలేదు. కమిషన్ రిపోర్టులో ఒకమాట అన్నారు, The Chief Minister

and the Home Minister were more interested in saving their own prestige. అనే మాట ఎందుకు అన్నారని వెంకయ్యనాయుడు గారు అనుకున్నట్లుగా నాకూ అనిపించింది. రాజకీయంగా జనతాపార్టీ ఏదో పుట్టించిందనే మాట కాదని మనవిచేస్తున్నాను. లచ్చన్నగారు జడ్జి డిస్‌క్లోజ్ చేసిన విషయంలో బాధ పడ్డారు. రిపోర్టు బయటకు రావాలి.

శ్రీ పి. సుందరయ్య – ముఖ్యమంత్రిగారు నరసింహారెడ్డిగారి స్టేటుమెంటును సమ్మరైజ్ చేస్తున్నారు కాని ముక్తదర్ కమీషన్ వారి మీదే ఆ రిమార్క్స్ చేసినట్లు అర్థం వస్తున్నది మీరు చెప్పిన మాటల్లో నా మీద చేయలేదు. ముక్తదరు కమీషన్ ఆరకంగా చేసిందని అనేవిధంగా అర్థం వస్తున్నది.

డాక్టర్ యం. చెన్నారెడ్డి :—నేను అట్లా అనడం లేదు. పేజి 82 లో ఫస్ట్ పేరాలో ఆయన అప్లికేషన్‌ను సమ్మరైజ్ చేశారు క్రింద ఇది నాకు సంబంధం లేదని అన్నారు. వారు వివరాలలోకి పోలేదు, ముక్తదర్ కమీషన్ ఏమీ అనలేదు, లచ్చన్నగారూ ఏమీ అనలేదు. నేను క్లారిఫై చేస్తున్నాను. జడ్జిగారు చెప్పి ది డిస్‌క్లోజ్ అయినదని, అది హౌస్ పిక్చర్ అని ఎవరో చెప్పారని లచ్చన్నగారు అన్నారు లచ్చన్నగారు చెప్పేవరకూ జడ్జిగారు ఏమి వ్రాశారో నాకు తెలియదు. లచ్చన్నగారిది తప్పు అనను, జడ్జిగారిది తప్పు అనను. జడ్జిగారు అతీతులు, వారు కోపంతో ఇంకో కేసు సందర్భంలో మాట్లాడితే దానిగురించి ఇక్కడ చెప్పటం సబబు కాదు.

శ్రీ గౌతు లచ్చన్న : –అది సబబు అవునో కాదో మరొక జడ్జికి రిఫర్ చేస్తే తెలుతుందేమో.

డాక్టర్ యం. చెన్నారెడ్డి :—వారి గాలి దగ్గరకు పోవడానికికూడా నాకు ధైర్యం లేదు, వారు కోర్టులో అని అన్నప్పుడు ఆయన కొత్తగా జడ్జి చెబితే ఆయన ఇక్కడ చెప్పింది కాదు, Sri Gowthu Latchanna has only conveyed this to this House. If he has said in the Cour of Law అక్కడ ప్రెస్ వుంటే కవర్ చేస్తారు, ప్రెస్ ఆరోజు అక్కడ వుందో లేదో కూడా నాకు తెలియదు. ప్రెస్ వెళ్ళి వుంటే పేపర్‌లో వచ్చివుండేది. మాకు రిపోర్టు రాకముందే పేపర్లో వ్రాశారు. ఆ పేపరు చెప్పను, నాకు తెలుసు. అసలు ఎట్లా లీక్ అయినదోకూడా నాకు రిపోర్టు వచ్చింది. రిపోర్టు కొన్ని చిక్కులతో కూడి వుంది. అధ్యక్షా, అది మీకు అందచేస్తాను, డి.ఐ.జి. గారి రిపోర్టు 3 రోజుల క్రితమే మాకు అందింది నేను మీకది అందచేస్తాను.

అధ్యక్షా, ఇక మూడవ విషయం రామకృష్ణ సూర్య కేసు. అది ఇదివరకే చర్చకు వచ్చింది. పిక్చర్ సమాచారం వుంది. సుప్రసిద్ధుడైన విశ్వేశ్వరరావు లాభ పడాలని ఆశీర్వదిస్తున్నాను. నాకూ సినిమా రంగంలో కొంత ప్రమేయం వుంది. ఈ కేసు అయనకు అంత బాగా ఎందుకు నచ్చిందో కాని నేను ఆ బొమ్మ, ఆ ఫోటో పేపర్లో చూశాను. ఇటువంటివి పిక్చర్‌లో పెడితే విశ్వేశ్వరరావు గోవిందా అవుతారని మనవి చేస్తున్నాను. ఆమె తెచ్చిన ముగ్గురు పిల్లలకు

ముఖాలు లేవు, మూతులు లేవు, అయినా ఈ విధంగా సమాచారం వచ్చింది. సమాచారం వచ్చినప్పుడు పోలీసులు ఏమి చేయాలి? ఎవరు ఈ సమాచారాన్ని ప్రతివక్షంవారికి అందచేశారో వారే కోర్టులో చెబుతారనుకుంటాను. నాకు వారు అందచేస్తే పోలీసు లెవెల్‌లో చేయగల్గింది చేస్తాను. కమీషన్ ముందు గవర్నమెంట్ ఎడ్వకేట్‌ను పెట్టలేదు గవర్నమెంటు ఎడ్వకేటు వున్నాడు కాని హియరింగ్ ఆన్ బిహాఫ్ ఆఫ్ దికమీషన్. మేము పెట్టే స్టాండు తీసుకోలేదు. మేము ప్రొస్టిట్యూట్‌గా చిత్రించటానికి ప్రయత్నం చేయలేదు. ఆమె ఎవరైనా కావచ్చు. మాకు తెలియదు. ఆమె ప్రొస్టిట్యూట్ అవునా, కాదా అనే ఫైండింగ్స్ ఆయన ఇవ్వలేదు. గవర్నమెంటు వారి రిఫరెన్సులో మూడు విషయాలు వున్నాయి. ట్లాచనిపోయాడు, బాడిఎట్లా వచ్చింది, ఏవిధంగా జరిగిందనేది వున్నాయి. బాడీ ఎట్లా వచ్చింది? బాడీ గురించి వారు చెప్పారు. we have nothing to say. 7-50 p.m. ఆమె తల్లి నైజరు సలహాతో వచ్చిందంటే మాకు ఆశ్చర్యంగా లేదు. ఏ కారణాలు లేవు. ఎవరు రాజకీయ చిక్కులు పెట్టడానికి తేలేదని స్పష్టపరిచారు. చాలా సంతోషము. వేదర్ షీ యాజ్ ప్రొస్టిట్యూట్ అనే క్వశ్చన్ మేము రేజ్ చేయలేదు. అలా అనడం లేదు. ఇంత పెద్ద రిపోర్టు, 500 పేజీల ఫైండ్ రిపోర్టు, పిర్యాదు అయింది చిన్నగా అనిపిస్తున్నది. If he has said so, we have nothing to clarify about it. నిజంగా చూస్తే She may be an innocent.. ఆమె తీసుకుని వచ్చింది. మేము చేసింది ఎమిటి? పట్టుకువచ్చారంటే కోర్టును తీసుకువెళ్లారు. Court is dealing with it and even now the Court is dealing with it. The Police question does not arise. పోలీసువారు చెప్పే సాక్ష్యం తప్పు అంటే it will be proved in the Court. ముక్తదార్ కమీషను జ్యుడిషియల్ రివ్యూజ్‌టేటివ్. దీనివల్ల ముక్తదారుకమీషను రిపోర్టుయొక్క పరిణామం ఏమి తగ్గదు. నిజంగా ప్రొస్టిట్యూట్ అన్నా కాదనా how does it make any difference, when he has already given a report. చాల మంది గౌరవ సభ్యులు చక్కని మాట చెప్పారు. Even we are not going to state, I can assure the House and the Public, that even if that is also established against her, we are not going to take a stand or believe that . O, she is like this. Even if she is a bad women, even if she is something wrong, nobody has a right, no individual officer or police have a right to misbehave as alleged to have been behaved. అది వుంది.

(శ్రీ గౌతు లచ్చన్న:—కోర్టులో ఆమె అపరాధి అని లేక నిరపరాధి అని చెప్పినా సంతోషమే, దానికి దీనికి ప్రమేయం లేదు అని ముఖ్యమంత్రిగారు నెలవిచ్చారు. సంతోషమే. ఉన్న పరిస్థితులలో ప్రజలలో అపోహ వచ్చింది. తాము యింతవరకు చేసిన దేశాన్ని కప్పి పుచ్చుకోడానికి ఆమె చరిత్రమీద

రాలని లోకానికి చాటడానికి పోలీసువారు యీ కేసును కల్పించారని లోకమంతా కోడై కూస్తూంటే ముఖ్యమంత్రిగారు నిజనిజాలు విచారించాలి. నిరపరాధి అయితే జైలులో వుంచే ప్రభుత్వానికి పాపం కట్టుకుంటుంది. అట్లా పట్టుకోకుండా నిజానిజాలు తెలుసుకొని అ విధంగా రాలేదని తెలిసినప్పుడు కేసు ఉపసంహరించుకోడానికి మీకు అభ్యంతరమా?

డాక్టరు యం. చెన్నారెడ్డి :—ఫలానా వ్యవహారములో ఫలానా పేరు వచ్చింది. ఆ వ్యక్తి యింకా ఏమి చేసినా యిమ్యూనిటి వుండదనే మాట సుందరయ్యగారు అన్నారు that there cannot be immunity on additional information వారికి కన్విన్సింగుగా వుండన్నారు, ఆలా ప్లాట్ వేశారన్నప్పుడు నా వద్దకు వస్తే నేను ఎంక్వయిరి చేస్తాను ఏమి వున్నా Let it take its own course and if in that process, if we can be helpful I will be more happy than Mr. Latchanna or anybody-else. మాకు ఏమి అభ్యంతరం లేదు.

(శ్రీ పి. సుందరయ్య :—రెమిజా బీ ని అరెస్టు చేసి జైలులో పెట్టారు. కోర్టు వుంది అంటే కోర్టు గురించి ప్రస్తావన అవసరం లేదు. పోలీసులు కేసు పెట్టిన తరువాత యీ కేసు వరకు ఆమె నిర్దోషి అని చెప్పుకోడానికి వున్న అవకాశాలు ఏమిటి? నా మీద అన్యాయం జరిగింది కేసు పెట్టారు. అని చెప్పుకోడానికి ఏమి అవకాశాలు యిస్తున్నారు? ఆమె యిష్టపడినటువంటి ప్రజలు ఆమోదించినటువంటి ఒక ప్రత్యేక వకీలును పెట్టి ఆమెకు కావలసిన ధన సహాయం చేస్తే రుజువు చేసుకుంటుంది. లాయరు లేకుండా తల్లి దండ్రులు లేకుండా జైలులో పెట్టి కోర్టులో నిరపరాధి అని రుజువు చేసుకోమ్మంటే ఏ రకంగా న్యాయం అవుతుంది.

డాక్టరు యం. చెన్నారెడ్డి :—నేను లాయరును కాదు మీరు లాయర్సు. నాకంటే ఎక్కువ ప్రొసీజరు మీకు తెలుసు. నేను చిన్నప్పటినుండి వినేదేమంటే బీదవాడు వచ్చి ఏమి లేదనే మాట చెబితే కోర్టు ఆ మాటకు The Court will direct for appointment of an Advocate at the cost of the Government. ఇదివరకే వున్నదనుకుంటాను. ఇప్పుడు అడిగితే మా ఆఫీసర్సు కూడా అదే చెబుతున్నారు.

(శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :—ఇది చాలా మందికి తెలిసిన అంశమే. ప్రభుత్వం యిలాంటి కేసుల్లో యిలాంటివారికి విద్యుక్తంగా సహాయం చేసి వారికి డిఫెండు చేసుకోడానికి అవకాశం యిస్తే మంచిది. న్యాయశాస్త్రరీత్యా ప్రభుత్వం ఎందుకు చేయకూడదు?

డాక్టరు యం. చెన్నారెడ్డి :—ఈ చార్జిషీటు చేసినప్పుడు అండర్ సెక్షన్స్ 363,366, and 363A, I P.C. filed in the Court J.F.C.M., Nandikotkur, on 8-8-1978 and taken on file in PRC., No. 13/78. The case is posted on 17th August యిది పాత రిపోర్టు అనుకోండి. For committal order. Three Advocates Sri Budhakavi, Sri A P. Babu and Sri P. Subrahmanyam filed the Vakalatname for defendant, Rameeza Bee. They have already filed and if they wanted our assistance, They could have asked

for. The accused has already appointed three Advocates....and if she had no advocate and asked for, there is a provision ..

Sri Ch. Rajeswara Rao.—The bail application should have been filed ...

Dr. M. Channa Reddy :—No Bail application has been filed..

(శ్రీ యం. ఓంకార్ .—ముగ్గురు అడ్వకేట్సు వున్న తరువాత బేల్ మీద విడుదల అయిందా? మర్డరు కేసుల్లో బేల్ దొరుకుతుంది.

డాక్టరు యం. చెన్నారెడ్డి :—నేను పూర్తిగా చదువ లేదు.

(శ్రీ గౌతు లచ్చన్న :—బేల్ అప్లికేషన్ పెట్టుకోడానికి ఎవరు లేరంటే అనాథరాలు అని ఋజువు అయిందిగదా.

మిస్టరు స్పీకరు :—ముగ్గురు అడ్వకేట్స్ వున్నారు. అడ్వకేట్ ప్రైమరీ డ్యూటి ఏమంటే బేల్ కొరకు పెట్టడమే. If they have failed to do it, how can the Government help it . . .

(శ్రీ పి. సుందరయ్య :—మీరు వున్న ప్రొసీజరు ప్రకారము లాయరు చేయవలసిన కర్తవ్యం గురించి చెప్పారు. అనుభవించాము మాకు తెలుసు. మా ముఖం చూడకుండా ఎన్ని రోజులు రిమెండులో పెట్టారో మాకు తెలుసు. లాయరు చేశారా అనేది కాదు. ఆమె మీద ఒక నేరం వచ్చింది. తన్ను తాను నిర్దోషిని అని రఱించుకునే తిలోలేదు. రెఫ్యూ హోమ్స్‌లో అంటే అవి అన్ రెఫ్యూ హోమ్స్ అవుతున్నాయి. వాటి గురించి కామెంటు చేయవలసిన అవసరం లేదు. ఆమెకు తగిన ఆధారము యిచ్చి బంధుమిత్రులతో కలసి వారికి అవకాశమున్న లాయర్సును యిచ్చేదానికి అవకాశం యిచ్చి దానికి కావలసిన డబ్బు యివ్వడం తప్ప లాయరు బేల్ పెట్టలేదు అంటే, బేల్ పెట్టని లాయరు ఎటువంటివాడు, పెట్టినా యివ్వనటువంటి కోర్టు ఎటువంటిది, కోర్టును విమర్శించడానికి లేదు. ప్రొసీజరు సంగతి కాదు. ఆమె, తాను నిర్దోషిని అని రుజువు చేసుకోడానికి అవకాశం కల్పించేదానికి తయారు అవుతున్నారా : రూల్సు ప్రకారము మా తప్ప వుందా అంటే ఏమీ లేదు. తప్ప అనేది కాకుండా నిరపరాధి అని చెప్పుకోడానికి.....

(శ్రీ గౌతు లచ్చన్న :—తప్ప జరుగుతూ వుంటే చూస్తూ వూరుకోవడం మరొక తప్పు.

మిస్టరు స్పీకరు :—ఆన్ రికార్డు ముగ్గురు లాయర్సు వున్నారు. ఎక్యూజ్డ్ తరపున. సాధారణముగా బేల్ అప్లికేషన్ వేయడమనేది ప్రథమ డ్యూటి. When once a man comes on record as an Advocate for the accused, primary duty of that gentleman is to file a petition for Bail. బేల్ రెఫ్యూజ్ చేస్తే వేరే సంగతి. That is a different matter altogether. What is the big idea in not filing any bail application . . .

(శ్రీ పి. సుందరయ్య :—లాయర్సు గురించి కామెంటు చేయదలచుకోలేదు ఆమె తరపున వకాల్తా యిచ్చారంటే బేల్ గురించి లేవ్వడం తమ డ్యూటిలో

విఫలం అయినారు. అటువంటప్పుడు వారిని నమ్ముకుంటే ఆమె నిరపరాధి అని ఋజువు చేయడానికి సాధ్యం కాదు. వారు అత్యంత బుద్ధిమంతులు కావచ్చు. అది అవసరం లేదు. జైలులో పెట్టి యితరులు చూడడానికి అవకాశం లేకపోతే మీరు వెళ్ళవస్తే నాకు అభ్యంతరం లేదని ముఖ్యమంత్రిగారు అన్నారు-జైలు వాతావరణ నుండి పోలీసుల వాతావరణం నుండి కోర్టు వాతావరణం నుండి సురక్షితంగా వుంటావు అనేది లేకపోతే ఎట్లా? ఆమెకు తగిన సౌకర్యాలు నిరపరాధి అని చెప్పుకోడానికి వుండాలి. నీవు నిరపరాధి
8-00p.m. వని కోర్టులో ఋజువు చేసుకో అంటే గవర్నమెంటుకు మానవత్వం కాని నిజానిజాలు, తెలుసుకునే బాధ్యత లేదా? ఇటువంటి ఘటనలు జరిగిన తరువాత పూర్తిగా విచారణ చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? అలాగ తెలుసుకొని ఇందులో కేసు ఉంది, మేము జోక్యం చేసుకోడానికి వీలులేదనే అభిప్రాయానికి వస్తే నేను ఏమీ చెప్పలేను కాని కేవలం ఆమె నిరపరాధి నని కోర్టులలో రుజువు చేసుకోవాలని చెప్పడం న్యాయంకాదు. ప్రత్యేకంగా ఇటువంటి నిర్భాగ్యుల విషయంలో న్యాయంకాదు. ఈ సినిమా కథ నాకు తెలుసు. దీని నిజానిజాలు తెలుసుకొనడానికి ప్రభుత్వానికి సి.ఐ.డి ఉంది. అధికారాలు ఉన్నాయి, గవర్నమెంటు మీది నాకు ఆ సినిమావారి మీద కోపం ఉంది, పోలీసుల మీద కోపం ఉంది. ఆమె అసలు ఆమె గ్రామంనుంచి ఎందుకు బయలుదేరి వచ్చిందో నాకు అర్థంకాకుండా ఉంది. ఇందులో కుంభకోణం జరిగింది దీనిలో పోలీసులకు బాధ్యతఉంది. అనవసరంగా కేసు పెట్టకపోతే మునిగిపోయేది ఏమీ లేదు. ఆమెను మర్యాదగా ప్రతకమని చెప్పవచ్చు. ఇందులోని నిజానిజాలు తెలుసుకొనడానికి నా దగ్గర మెషినరీ లేదు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—రమేజాబీకి ముగ్గురు అడ్వకేట్సు ఉన్నారని చెప్పారు. ఈ క్రిమినల్ కేసులో మొదట చేయవలసిన పని బెయిల్ పిటిషను పెట్టాలి. వారు పెట్టలేదంటే వారి క్లయింటు ఇనస్ట్రక్షన్సు ఇవ్వలేదేమో? అయితే రమేజాబీ జైలు బైట ఉండి పోలీసువారి వాత పడకుండా జైలులోనే సురక్షితంగా ఉండవచ్చుననే నిర్ణయానికి వచ్చి ఉండవచ్చు. లేదా ఈ అడ్వకేట్సు ఆమె అడ్వకేట్సు కాకపోవచ్చు. పరిశీలించడం అవసరం. నిర్భాగ్యులపట్ల పరిశీలించడం ఎప్పటికి ఒక కన్నువేసి వారికి న్యాయం జరిగేట్లు చూడాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఇది పరిశీలించాలని మనవిచేస్తున్నాను.

Sri S. Jaipal Reddy :-Sir, she appears to be a prisoner literally... ఎందుకంటే ఈ అడ్వకేట్సు కూడా పోలీసు ఏజంట్సువలె ఉన్నారు. We cannot underestimate the resourcefullness of the Police Department. ఈ ముగ్గురు అడ్వకేట్సు రికార్డులు పెట్టి బెయిల్ అప్లికేషనులు కూడా మూవ్ చేయడం లేదంటే the mistery around the fresh case is deepening Mr. Speaker Sir.

మిస్టరు స్పీకరు :—ఒక్కొక్కసారి ఎక్కువ్డ్ డెయిక్క ప్రశ్నలను దృష్ట్యా అడ్వకేట్సు కావాలని బెయిల్ అప్లికేషను మూవ్ చేయరు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి :—ఒక ఇన్ఫర్మేషను కావాలి. ఈ కేసుకు పోలీసు వాళ్లు క్రయిం నంబరు రిజిస్టరు చేసుకొనడం అనేటటువంటిది జరిగింది కదా. అసలు ఎవరు ఇన్ఫర్మేషను ఇచ్చారు? who is the first informant? ఎవరు విక్టిమ్సు? వారి తల్లిదండ్రులు ఏమైనా ఇన్ఫర్మేషను ఇచ్చారా? ఇన్వెస్టిగేషను పూర్తి అయిన తరువాత చార్జిషీటు పెట్టారా? ఎప్పుడు పెట్టారు?

శ్రీ ఎమ్. ఓంకార్ :—అసలు ఈ అడ్వకేట్సు ఎప్పుడు వకాలత్‌నామా ఫైలు చేసారు? పోలీసు కస్టడీలో ఉండగా కాని జైలులో ఉండగా కాని ఆమె దగ్గరనుంచి ఇప్పటి వరకు తయారుచేసుకున్న రికార్డ్సు. స్టేట్ మెంట్సు ఎన్ని ఉన్నాయి? ఈ కమిషనుకు ఆమె ఇచ్చిన స్టేట్ మెంట్సు అన్నీ కాంటడిక్టు చేస్తూ తయారు చేసుకున్నటువంటివి ఎన్ని ఉన్నాయి?

డాక్టరు ఎం. చెన్నారెడ్డి :—ఇప్పుడు క్వశ్చన్ ఆఫ్ డిస్కషన్ ఇది కాదు. ఎవరు ఇచ్చారన్నారు? లాస్ట్ సైం చెప్పాను. The Superintendent of Police, Kurnool has sen a message on 25-7-78 to the Commissioner of Police to the effect that on 22-7-78, Rameeza Bee of Nandikutkur had kidnapped three minor girls to Hyderabad and a case was registered at Nandikotkur on the same day. The parents of the Victims have complained to the Superintendent of Police and on that basis they have sent a message..that is what I have said....

ఇవన్నీ ఉన్నాయి. ఏమీ లేకుండా ముగ్గురు అడ్వకేట్సును పెట్టుకున్నదని అబద్ధం చెప్పవలసిన అవసరం లేదు. We have to allow the Law to take its own course. గౌరవసభ్యులు సుందరయ్యగారు చెప్పిన మాట నేను ముందరే మనవి చేసాను. ఏ యాటిట్యూడ్ తీసుకోవాలి అనే మాటపైన నాకు ఏమీ డిఫరెన్సు లేదు. ఇప్పుడు గవర్నమెంటు ఇటువంటి వాటిలో if they have moved for Bail, we do not oppose it అని ఇనస్ట్రక్షన్సు ఇస్తాము. అంతకు ముందు జడ్జికి యు రిలీజ్ హిమ్ ఆన్ బెయిల్ అని చెప్పే పద్ధతి ఉండదు, పబ్లిక్ ప్రాసిక్యూటరు. ఆర్ పోలీసు అడ్వకేటు ఆ విధంగా బోడు. మేము ఇనస్ట్రక్షన్సు ఏమి ఇస్తామంటే డోంట్ అపోజు ది బెయిల్ ఇన్ దిస్ కేసు అని ఇస్తాము. నిజంగా ఆమె బయట ఉంటే కొంప మునిగిపోయేది ఏమీ లేదు. లా అండ్ ఆర్డరు పోగొడుతుందని ఎవరూ అనడం లేదు. ఆమెకు ముగ్గురు అడ్వకేట్సు ఉన్నారు. వారు బెయిల్‌కు మూవ్ చేయలేదనే సమాచారం నాదగ్గర ఉంది.

శ్రీ సిహెచ్. పరుశురామనాయుడు :—ఆ ముగ్గురు అడ్వకేట్సును ఆమె పెట్టుకున్నదా?

మిస్టరు స్పీకరు :—వారంతట వారు వచ్చారేమో తెలియదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఒక కేసు ఆమె మీద మోపబడింది. దానిని హోం మినిస్టరుగారు సభముందు ప్రకటించారు. ఆమె ప్రాస్టిట్యూట్ అని నిరూపించడానికి ప్రకటన చేసారు. అటువంటి సందర్భంలో ఒక అభాగ్య స్త్రీని బుజువు చేసుకోమని చెప్పడం న్యాయంగా లేదు.

(శ్రీ సిహెచ్. పరుశురామనాయుడు :—ముగ్గురు అడ్వకేట్సు ఉండి బెయిల్ పిటిషను పెట్టలేదనే పరిస్థితి వచ్చింది. అది చాలా మిస్టీరియస్ పరిస్థితి ఇటువంటి నిస్సహాయ పరిస్థితిని గుర్తించి చీఫ్ మినిస్టరుగారు ఫైలు తెప్పించి ఎగ్జామిన్ చేసి అవసరమైతే కేసును విత్‌డ్రా చేయడానికి ఎందుకు ఆలోచించరు? ఇదివరకు ఉన్న గవర్నమెంట్సులో ఛార్జిషీటు పెట్టి విచారణలో చాలా ప్రోగ్రెస్ అయిన సందర్భాలలో కేసులను విత్‌డ్రా చేసారు, మర్డరు కేసులు కూడా విత్‌డ్రా చేసారు, మిసెప్రొప్రియేషను కేసులలో విత్‌డ్రా చేసారు. అయినప్పుడు ఈ కేసు గురించి చీఫ్ మినిస్టరుగారు ఫైలు తెప్పించి, ఎగ్జామిన్ చేసి ఎందుకు విత్‌డ్రా చేయరు? ఆమె నిస్సహాయ పరిస్థితిని గుర్తించి మేము చెప్పింది నిజమని తెలిస్తే ఈ కేసును ఎందుకు విత్‌డ్రా చేయరు?

(శ్రీ పూల సుబ్బయ్య :— ఈమెకు ముగ్గురు అడ్వకేట్సు ఉన్నారు. చాలా పెద్ద కూని కేసు అని ముగ్గురు అడ్వకేట్సు ఉన్నారా? బెయిలు అప్లికేషను పెడితే యాజ్ ఎ మాటర్ ఆఫ్ రైటు క్రింద బెయిలు వస్తుంది. ముగ్గురు అడ్వకేట్సు ఉండి పెట్టలేదు. అంటే ఒక అనుమానం వస్తున్నది. ముద్దాయికి బయట రక్షణలేదనే అభిప్రాయం అయినా అయిఉండాలి. లేకపోతే ఈముగ్గురుకేట్సు అడ్వకొల్యూడ్ అయినా అయి ఉండాలి ఈ రెండింటిలో ఏదైనా ఒకటిఅయి ఉండాలి. నా అభిప్రాయం ఏమిటంటే ఇది ఆమెకు రక్షణకాదు. మీరు కొల్యూజివ్ కాదు.

8-10 p.m. పోలీసువారే ఆమెను చాళ్ళ కస్టడీలో పెట్టుకొని ఉత్తరోత్తరా వారి కర్తవ్యాన్ని నిర్వహించుకునేదానికి అక్కడ పెట్టారేగాని ఇతరత్రాకాదని మనవిచేస్తున్నాను. It throws a doubt. It throws a suspicion.

మిస్టర్ స్పీకర్ :—కొన్ని క్రిమినల్ కేసుల్లో ఎక్యూజుడ్ తరపున ఎడ్వకేట్సు పరపస్‌ఫుల్‌గా వారి కేసులు స్ట్రెయిన్‌డెన్ చేసుకోడానికి బెయిల్ అప్లికేషన్ మూవ్ చేయకుండా ఉండడం కూడా కద్దు.

(శ్రీ పూల సుబ్బయ్య :—అది రైటే, అక్కడ ఉన్నటువంటి కేసు---

(శ్రీ గౌతు లచ్చన్న :—ఆయన బెయిల్ అప్లికేషను పెడితే పోలీసులు మళ్ళీ ఆమెను హింసిస్తారని భయమేమో.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, నేను మొదలే మనవిచేశాను. బెయిల్ అప్లికేషన్ ఉంటే మా పబ్లిక్ ప్రాసిక్యూటర్, గవర్నమెంటు ప్లీడరు ఎవరు ఉంటారో వారు ఇందులో ఇంటర్‌ఫియర్ చేయకూడదు, అబ్జక్షనును చేయకూడదు అని కూడా నేను మనవిచేశాను.— నేను పూర్తి చేసేంతవరకు గౌరవనీయ సభ్యులను ఇంటరప్టు చేయకూడదని ప్రార్థిస్తున్నాను, మీ అనుమతితో—ఈ రిపోర్టు వారు ఇచ్చినారు. ఇచ్చిన దానిని మేము ఒప్పుకున్నాము. కాని ఏమీ చేయలేదు అన్నారు. మీకు తెలుసు నేను ఇదివరకు మనవి చేసినట్లు ఇది ఫ్యాక్టు ఫైండింగు కమిషన్ తప్ప ఇది ట్రయల్ కాదు. మన చుట్టూ ఎన్నో కేసులు జరుగుతున్నాయి. ఢిల్లీలోగాని ఎక్కడైనా గాని ఫ్యాక్టు ఫైండింగు రిపోర్టు వచ్చిన తరువాత ప్రభుత్వము దానిమీద ఇన్వేస్టుగేట్ చేసి రిగ్యులర్ ట్రయల్

కోర్టుకు పోతుంది ఆటోమేటిక్ కోర్టు ఎట్లా ఉండాలి. ఏమి కథ, ఏ లెవెల్ కి పోవాలి ఆ సంగతి అంతా తరువాత వస్తుంది. మేము దానిని ఏక్సెప్టు చేశాము. కాబట్టి ఇప్పుడు మేము చెప్పింది ఏమిటంటే, మేము సస్పెండు చేసిన వారు ముగ్గురున్నారు. సుందర్ సింగును మేము అప్పుడే, జుడిషియల్ ఎంక్వయిరీ కమీషన్ పెట్టినప్పుడు అరెస్టు చేసినాము. ఇప్పుడు పి.సి. 1748 సయ్యద్ ముక్తాదా హుస్సేన్, పి. సి 4423 జి రామారావు ఈ ముగ్గురుని మేము సస్పెండు చేసినాము. ఇప్పుడు ఏక్షన్ ఏమీ జరగ లేదు అంటున్నారు. మేము రిపోర్టు వచ్చిన తరువాత, రిపోర్టులో తేలి, నిందితులు అని చెప్పబడిన ఎక్యూజ్‌డ్ పెర్సన్స్‌ని అరెస్టు చేసింది- హెచ్.సి: 5969 సైయద్ అహమద్, హెచ్.సి 3901 మహమ్మద్ సుల్తాన్, పి.సి. 3178 మహమ్మద్ ఖాజా, పి.సి. 2148 మహమ్మద్ అలీ, వీరి నలుగురిని సస్పెండు చేసినాము. సస్పెండు చేయడమే కాకుండా ఈ రిపోర్టు వచ్చిన తరువాత మేము సెక్షన్స్ ఆర్డరు చేసినాము. ఇప్పుడు మేము పెట్టిన సెక్షన్స్ వారు రెయిజ్ చేసిన పాయింట్స్ ప్రకారం 302, 376, 342, 342 323 రెడ్ విత్ 34 అండ్ 109 ఆఫ్ ఇండియన్ పీనల్ కోడ్. మీరు ఏమి ఏక్షన్ తీసుకున్నారు అంటే, మేము ఈ ఏక్షన్ తీసుకున్నాము. వాటి ఇన్వెస్టిగేషన్ జరిగి ఆ పని చేయాలి ఈ రిపోర్టు గవర్నమెంటు ఏక్సెప్టు చేయగానే ఇన్‌వెస్టిగేషన్ వెంబడే మొదలు పెట్టినాము. ఈ రిపోర్టు కాపీలు తీసుకోవాలి, ఇవి అన్నీ ఎంక్వయిర్ చేయాలి అవి అన్నీ విచారణ చేస్తున్నాము. హవుసు యొక్క ఆలోచన దృష్టిలో పెట్టుకొని దీనిని వీలైనత తొందరలో ఎక్స్‌పిడైట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. రమణారెడ్డి, డాక్టరు వీరిద్దరు ఎక్యూజ్‌డ్ కాదు. ఒక విషయం గమనించాలి. They are not accused They are witnesses. అధ్యక్షా, మీరు ఎడ్వకేటులు కావడం ఈ నిమిషం మాకు చాలా సుఖంగా ఉంది. వారు విట్‌నెస్‌లు, మీకు తినిని గురించి నేను చెబితే బాగుండదు. నేను కమిషన్ రిపోర్టు పేజి 109- I would refer your kind attention to that : "If I had some more evidence, I would have definitely issued notice against this witness, Ambaji, S.W.-5 under section 8 (b) of the Commission of Enquiry Act."

You have to give him a chance by issuing a show-cause notice under Section (b) of the Commissions of Enquiry Act.

"....questioning his conduct and informing him that his action would tantamount to an offence punishable under section 218 I.P.C. I am constrained to make these observations as I am empowered to say so under the provisions of Section 8 (b) of the Commissions of Enquiry Act, which provides that if, at any stage of the enquiry, the Commission considers it necessary to enquire into the conduct of any person or is of the opinion that the reputation of any person is

likely to be prejudicially affected by the enquiry, the Commission should give that person reasonable opportunity of being heard in the enquiry and to produce evidence in his defence, provided that nothing contained in this Section shall apply where the credit of a witness is being impeached. Hence, with a view to impeach the credibility of this witness, I am consrained to make the above observations"

I would also invite your kind attention to the last para of page 148 :—"In these circumstances which have been related in detail and discussed hereinabove, would it still be reasonable and proper to consider that the Investigating Officer is a competent officer to investigate into cases of a serious nature. I leave it to Government to decide whether it would be still proper to retain such a person in the position which he is now occupying, in as much as the destinies of Indian citizens, if they are placed in the hands of such officers, would definitely be at stake. This much I would venture to suggest that any further investigation, in the instant case, should not be conducted by this officer as he has already an opinion against Rameeza Bee and in favour of his colleagues. In this inquiry, three police offiicers have been produced as witnesses two of whom are Circle Inspectors and one is a Sub-Inspector. The two Circle Inspectors are Ambaji (S,W.5) and Ramana Reddy (S.W.7) and the Sub-Inspector is Ranga Reddy (P.C.W.7). A reading of their testimony would show that they, with a view to accommodate their subordinates and mislead the Commission have garlingly made untrue statements after taking oath before the Commission."

He should have given the opportunity to these people under Section 8 (b) of the Commissions of Enquiry Act or if it is left, who will do that type of investigation of the whole matter ? For the witness No.2 under section 8 (b) an opportnnity has been given. What we have done is he has been specifically directed that he should not conduct the enquiry. we have respected his wishes and we are immediately charging and we are now going to the Special Branch C.I.D. or enquiry and that is what is happenning.

Similarly about the Doctor,

గౌరవనీయులైన వెంకటేశ్వరరావు గారు చాలా చక్కగా చెప్పారు. ఎన్నో వివరాలు చెప్పారు. నేను ఇప్పుడు ప్లీ చేయడం కాదు. ఆయన గురించి మాకు డిఫెండు చేయవలసిన అవసరం కూడా లేదు. గౌరవ సభ్యులు చెప్పినట్లు జుడిషియల్ కమిటీ పెట్టిన క్రెడిట్ తీసుకొని మళ్ళీ మళ్ళీ మీ తలమీదకి లేనిపోని అప్రతిష్ట ఎందుకు తీసుకుంటారు అన్న సలహా చాలా మంచిది. దీనికి కూడా ఒక లిమిట్ ఉంది. ఆ రోజుల్లో పోలీసు కమిషన్, ఆయనకు ప్రొటెక్షన్ ఇవ్వవలసి వచ్చింది ఆ రోజుల్లో He was scared ఇప్పటిది కాదు. The Commissioner of Police who had come to know about this . . this is dated 15-4-1978 "to give protection" "It is learnt extremist elements harassed, threatened and intimidated him". ఇవి అన్నీ జరుగుతున్నాయి. వీటిని బట్టి కావచ్చు. లేదూ He has deliberately done it that will be investigated and necessary drastic action will be ta en మేము రిపోర్టు ఇగ్నోరు చేశాము లేకపోతే లెక్క చెట్టలేదు అనుకోవడం కాదు. I am with the House, I can tell you. I want to talk from the top of my voice that a time has come that the basic conception should be changed. అందుకని నేను ఈ రిపోర్టు మీద పక్షన్ తీసుకుంటానని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :—The House now stands adiourned till 8-30 a. m. tomorrow. 8.20. p.m.

(The House then adjourned to meet again at half past eight of the clock on Friday, the 8th September, 1978).